UNIVERSAL
LIBRARY
OU_204033
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIV. SITY LIBRARY

Call No. 192.8 / 349A

Accession No. 1[illegible]91

Author

Title Ambikaprasad Srivastava.

This book should be returned on or before the date last marked below.

హిందూధర్మశాస్త్ర గ్రంథమాల 14.

శ్రీ

ఆంధ్రకవి తరంగిణి

ఆఱవసంపుటము

రచయిత:

శ్రీచాగంటి శేషయ్య

హిందూ ధర్మశాస్త్ర గ్రంథ నిలయము

కపిలేశ్వరపురం, తూర్పుగోదావరిజిల్లా.

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి.
ప్రథమ ముద్రణము 1949.

మూడు రూపాయలు.

ప్రకాశకులు :
ఆంధ్ర ప్రచారిణీ లిమిటెడ్,
కపిలేశ్వరపురం,
గూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రకవి తరంగిణి ముద్రణమునకు విశాఖములోసంగిన

భాషాభిమానులు.

రా జ పో ష కు లు :

౧. శ్రీబలుసు బుచ్చిసర్వారాయుడు జమీందారువారు,
కపిలేశ్వరపురం, కేశనకుర్రి ఎస్టేట్లు, కపిలేశ్వరపురం.

ప్ర ధా న పో ష కు లు :

౧. శ్రీబిక్కని వెంకటరత్నముగారు, భూస్వామి ఎస్.ఎల్.ఎ. మాజీ మంత్రి, రామచంద్రిపురం లో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకి అధ్యక్షులు, చోడవరము.

పో ష కు లు :

౧. శ్రీబలుసు బుచ్చిపట్టాభిరామయ్యగారి కుమారులు అచ్యుతరామ
య్యగారు, భూస్వామి, కపిలేశ్వరపురం.
౨. శ్రీమద్దూరి సూరన్నగారు, వర్తకులు, గోపాలపురం.
3. శ్రీబెజవాడ రామచంద్రారెడ్డిగారు, భూస్వామి, బుచ్చిరెడ్డిపాలెం.
౪. శ్రీవాడ్రేవు విశ్వసుందరరావు బహద్దర్ వారు,
జమీందారు, వేగాయమ్మపేటయస్టేటు.

స హా యు లు :

౧. శ్రీ దేశరాజు వేంకటసుబ్బారావుగారు, భూస్వామి, కపిలేశ్వర
పురము.
౨. శ్రీ పోతాప్రగడ సూర్యనారాయణగారు, భూస్వామి, ప్రొప్రయి
టరు: సుజనరంజనీ ప్రింటింగువర్క్స్, రాజమహేంద్రివరము.

కపిలేశ్వరపురం కేళనకుట్టు యస్టేట్ల జమీందారువారగు
శ్రీ బలుసు బుచ్చిసర్వారాయుడుగారు

3. శ్రీ వట్టికూటి పట్టాభిరామయ్యగారు వునకనమిల్లియస్టేటు జమీం దారు, వెల్ల.

౪. శ్రీ బండారు చినవెఱ్ఱెయ్యఅనే రామకృష్ణయ్యగారు, భూస్వామి, వాడపాలెం.

౫. శ్రీ బలుసు వెంకటరామారావుగారిభార్య మాణిక్యంగారు, భూస్వామిని, కపిలేశ్వరపురము.

౬. శ్రీ కొరపాటి వెంకటాద్రియుడుగారి భార్య శ్రీమతి సత్యవతమ్మ గారు, భూస్వామిని, కపిలేశ్వరపురము.

౭. శ్రీ కేసాపట్నగడ వెంకటరమణరాజేశ్వరరావుగారు, భూస్వామి, అన్నంపల్లి.

౮. శ్రీ పోతాపట్నగడ కృష్ణమూర్తిగారు, పొగాకుమిటరు, మాస్టరు మాన్‌ఫ్యాక్చరర్సు, కాకినాడ.

౯. శ్రీ వాసిరెడ్డి రత్నేశ్వరరావుగారు, భూస్వామి, పసలపూడి.

౧౦. శ్రీ నెక్కంటి దొరయ్యగారు, భూస్వామి, కపిలేశ్వరపురం.

౧౧. శ్రీ నెక్కంటి రామయ్యగారు, భూస్వామి, అసిస్టెంటు యింజనీరు, కపిలేశ్వరపురం.

౧౨. శ్రీ బుద్ధవరపు మహాదేవుడుగారు, బి. ఎ. బి. ఎల్. వకీలు. రామచంద్రపురము.

౧౩. శ్రీ లక్కరాజు సుబ్బారావుపంతులుగారు, అడ్వకేటు, భూస్వామి, కాకినాడ.

౧౪. శ్రీ ఉప్పలూరి వెంకటరమణమూర్తిగారు, భూస్వామి, అడ్వకేటు, కాకినాడ.

౧౫. శ్రీ నెక్కంటి జగపతిరామయ్యగారు, భూస్వామి, పొగాకుమిటరు రైసుమిల్లు, వెదురుమూడి.

౧౬. శ్రీ ఏకా ఆంజనేయులుపంతులుగారు, భూస్వామి, గుంటూరు.

౧౭. శ్రీ కె. వెంకయ్యచౌదరిగారు, భూస్వామి, డివిజనలు యింజనీరు, ప్రస్తుతం కాకినాడ.

౧౪. శ్రీ ఏలూరిపాటి నరసింహసర్వతోముఖయాజులుగారు, భూస్వామి, బిళ్ళకుర్రు.

౧౫. శ్రీ తుడగా పురుషోత్తంపంతులుగారు, ఎమ్. ఎల్. సి. పలివెల.

౧౬. శ్రీ మల్లాడి సత్యలింగం నాయకర్ను చారిటీసువారు, సత్యలింగవరం, కాకినాడ.

౧౭. శ్రీ అయ్యగారి మోహనరావుపంతులుగారు బి. ఎ., బి. ఎల్., అడ్వకేట్, సీతానగరం, విశాఖపట్టణంజిల్లా.

౧౮. శ్రీ రావుసాహెబ్ పట్టమట్ట శేషగిరిరావుపంతులుగారు, పోస్టుపాయిటరు, జారిపెస్, కాకినాడ.

౧౯ శ్రీ వెంటూరు దొరయ్యగారు, భూస్వామి, కోటిపల్లి.

౨౦ శ్రీ బొప్పన దొరయ్యగారు, భూస్వామి, కందులపాలెం.

౨౧ శ్రీ వైట్ల వీరాజుగారు, భూస్వామి, కందులపాలెం.

౨౨. శ్రీ తురగా రామచంద్రరావుపంతులుగారు, భూస్వామి,
ఇన్ కమ్‌ట్యాక్సుఆఫీసరుగారు, కాకినాడ.

Sir C. RAMALINGAREDDY Kt.

M. A. (Cantab.,) Hon. D. Litt.,

Vice-Chancellor, Andhra University.

"I have read with much pleasure and appreciation Chaganty Seshayya's "Andhra Kavi Tarangini". It is a remarkably fine contribution to the History of our literature and our country. He has taken trouble to survey the late archaeological material available and make his treatment of the different Poets as scientifically accurate as possible

.....Sri Seshayya seems to be fitted both by knowledge of the subject and scientific spirit to present the Andhra world with an authoritative Lives of Andhra Poets.

He does not mix up Puranas with history and legend with truth and that is a rare and refreshing feature."

Dr. M. H. Krishna, M. A. D., Litt. (Lond.)

Director of Archaeology, Government of Mysore.

".....I find that it gives us a vast amount of information. I am sure that a copy of your entire work should be in our library.....Let me hope that you will succeed in pushing your gigantic work through."

THE HINDU:

Research into the records of the past brings forth continually new facts on the history of literature and the present book is the first of many volumes which the author proposes to bring out in an attempt to write a new history of Telugu poets. According to earlier historians the maximum number of Telugu poets would not exceed three hundred and fifty But the author has unearthed more whose names have hitherto lain hidden in the dark recesses of time. The author has unearthed considerable interesting material by an intensive study of inscriptions....

ANDHRA PRACHARINI LTD.,

KAPILESWARAPURAM

(*East Godavari*

ఆంధ్రకవి తరంగిణినిగూర్చిన కొన్ని అభిప్రాయములు :

కింకవీంద్రఘటాపంచానన, విద్వత్కవి, బాలసరస్వతి,
బాలకళానిధి, కళాపరిపూర్ణ,
మదాగ్రసు పరిభుత్వ అష్టానకవి,
శతావధాని **శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారి**

అ భి ప్రా యు ము :

ఆశీ రుభయకళా కోవిదా—

మీరు రచించిన "ఆంధ్రకవితరంగిణి" చాలభాగము చదివితిని. స్థూలదృష్టులకు మీపరిశ్రమము గోచరింపదేమో కాని తక్కిన యీవ ధాంధ్రకవులకే కాదు. పండితులకాదు. పామరులకాదు. వీరెల్లరుకన్నుల నద్దుకొందురనియే నా యాశయము. పరిపథమున

"మా గ్గ ద ర్శి మ హ ర్షి"

అనుచొప్పున శ్రీగారుజాడ వారీ యుద్యమమునకు పూనిరి. కొంత నటకే కృతకృత్యులయిరి. వారిని నేను ప్రత్యక్షముగా నెఱుగుదును. మాకంటె సర్వదాకొంతపెద్దలయినను సమకాలీనులమే. ఇప్పట వీరేక లింగము పంతులవారారంభించి చాలవఱకు కృతకృత్యులయిరి. తరు వాత మీరు దీనికి నుపక్రమించిరి. ఇప్పటికి వారిద్దరిని సూత్రికారులు గను, వృత్తికారులుగను, భావించుచో మీకు భాష్యకారస్థానములభిం చు ననుకొంటిని.....భవతు, ఇప్పటికి భాష్యకారస్థానము మీదే. మీయుద్దేశము సర్వదా జయపదమగు గాక ! విద్యాశాఖాధికారులు మీపరిశ్రమను గమనింతురుగాక !

ఇంతే. స్వస్తి.

శ్రీ ర సా గ ర బి ల్డి ంగ్సు
గవర్నరుపేట, విజయవాడ.

వెం॥ శా॥
శతావధాని

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు

"మీ కృషి ప్రశంసనీయమైనది. ఏతద్గ్రంథమును రచించుటలో మీరు చూపిన విమర్శనశక్తియు పరిశోధనాశక్తియు నాకు సంతోషమును గూర్చినవి. ..... ఇది పరిశోధకులకును, విద్యార్థులకును ఎక్కువ యుపయోగకరముగ నుండగలదని నా విశ్వాసము. ..... మీ 'ఆంధ్రికవితరంగిణి' ఆంధ్రికవులచరిత్రికంబును ప్రాధాన్యము వహింపగలదని నాతలంపు.

శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు

(ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రధాన పండితులు)

"మీగ్రంథము మీరుచేసిన కూలంకష పరిశ్రమకు ఫలము. కవిజీవిత కవిచరిత్రికారులు అనుగు పెట్టలేని గహనములలో మీరుగాఢ పెంటలు వైచితిరి."

శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు, మద్రాసు.

"...మీకవితరంగిణిని చాలవఱకు చదివితిని. అందు మీరుతీసికొనినశ్రమ అపారము. దానిప్రయోజన మపరిమితము. వెనుకటి విషయములనేగాక ఆమూలవులనుగూర్చి యిటీవలి విమర్శనలమూలముగాను శాసనాదిపరిశోధనల మూలముగాను బయలువడిన యనేకవిషయములనుగూడ పొందుపరచి యీకవులచరిత్రను సమగ్రము గావించితిరి. ఏవిషయమునను తీవ్రవాదములకు లోనుగాక నిష్పాక్షికమగు చారిత్రికదృష్టిని నెలకొల్పుటకు మీరుచేసిన ప్రయత్నము మిగుల ప్రశంసనీయము. తక్కిన భాగములుకూడ త్వరలో ప్రకటితములగునని యాశించుచున్నాడను..."

శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు

(ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రధాన పండితులు)

".....మీకవితరంగిణి కల్పాణుని రాజతరంగిణివలె సారస్వతములో ముఖతిలకంగా ప్రకాశింపకలదు.....ఆధారవస్తువిచేచనలో మీసమగ్రవిజ్ఞానమును ప్రమాణీకరణదృష్టి యుద్యోతకమగుచున్నది."

శ్రీ గంటి జోగిసోమయాజులుగారు: ఆంధ్రవిశ్వవిద్యాలయ పండితులు

"..... చాల మనోహరమ్ముగా నన్నయ విషయముల గూర్చి వ్రాసితిరి. ఇంత గొ[illegible] పూనుకొని వ్యయమునుపయో సమును లెక్కింపక సాధించుట మిక్కిలి గొనియాడతగినది ....."

శ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు

.....గ్రంథరచనమునందంతటను ప్రభూతపరిశ్రమము భవదీయము కానవచ్చుచునేయున్నది ..... పరమేశ్వరానుగ్రహమున మీ సంకల్పమున కెట్టి వికల్పము రాజాలదు. మీరుచేయుకృషి సఫలమగును.

శ్రీ నేలటూరి వేంకటరమణయ్యగారు

(మదరాసు విశ్వవిద్యాలయము రిసెర్చ్ పండితులు)

".....తమ గ్రంథమునలన పూర్వవిమర్శకుల దోషములకు నెదకి చూడవలసిన యావశ్యకత లేకపోయినది. ఆంధ్రకవినాటకంగిణి యందు తామవలంబించిన పద్ధతి యథునాతన చరిత్ర రచనాపద్ధతి వంటిది, మీయత్నము కడు ప్రశంసనీయము."

ఆంధ్రపత్రిక: "..... శేషయ్యగారు నిష్పక్షపాత బుద్ధితో యథార్థమింతయో గ్రహించుటకి అత్యధికంగా శ్రమపడ్డారు. అనుమాన ప్రమాణంతో కూడికొన్నచరిత్రకు యిదమిత్థమను నిర్ణయాలు మొండిగాచేసి చరిత్రకు అపకారం చేయకుండా చారిత్రక వస్తువుల నందించి సూచనమాత్రం తన ఊహనుచెప్పి పాఠకులకు నిర్ణయాలకు సదవకాశమిచ్చారు. వీరిప్రయత్నం ప్రశంసనీయమే."

ఆంధ్రప్రభ: "ఆంధ్రులకు సమగ్రమైన కవులచరిత్ర గ్రంథము లేని లోటు దీనితో తీరినట్లయినది. తక్కిన సంపుటములను కూడ త్వరలో వెలువరించడానికి తగిన ప్రోత్సాహం యివ్వవలసిన భారం ఆంధ్రుల పైనున్నది"

విషయసూచిక

69 శ్రీధరుఁడు 1
70 కృష్ణమాచార్యుఁడు 6
71 అయ్యలరాజు త్రిపురాంతకుఁడు 11
72 తాళ్లపాక అన్నయాచార్యులు 15
73 పిడుపర్తి నిమ్మయార్యుఁడు 24
74 పిడుపర్తి (మొగటి) బసవకవి. 27
75 పిల్లలమఱ్ఱి పినవీరన్న 33
76 పోలుగంటి చెన్నశౌరి 73
77 పిడుపర్తి సోమనాథకవి 75
78 బూబగుంట నారాయణకవి 78
79 దగ్గుబల్లి దుగ్గనకవి 94
80 మనుమంచిభట్టు 105
81 నంది మల్లయ్య; ఘంట సింగయ్య 113
82 కొఱవి గోపరాజు 139
83 బమ్మెర పోతనామాత్యుఁడు 155
(అ) ఇతనివంశవర్ణనము 155
(ఆ) భాగవతకృత్యాది 157
(ఇ) భాగవతకృత్యాది యందలిపద్యభాగములు ... 160
(ఈ) భాగవతము నెవరికిఁ గృతియిచ్చెను? 161
(ఉ) పోతనామాత్యుని నివాసము 162
(ఊ) పోతనయు శ్రీనాథుఁడును బావమఱదులా? ... 163
(ఋ) పోతనకాలము 169
(ఌ) సర్వజ్ఞసింగమహీపాలుఁడు భాగవతమును బాతి పెట్టించెనా ? 176

(౫) సర్వజ్ఞసింగమపరిభువును బోతనయు నేకకాలము వారు కారు. 180
(౬) భాగవతమును రెండవ సర్వజ్ఞసింగమ పరిభువు పాతిపెట్టించెనా ? 182
(ఎ) పోతన భోగినీదండకమును రచించెనా? ... 182
(ఏ) వీరభద్రవిజయకర్త పోతనయేనా? 190
(ఐ) పోతన భాగవతము నెంతవఱకు రచించెను? ... 196
(ఒ) పోతన నారాయణశతకమును రచించెనా? ... 97
(ఓ) పోతనకవిత్వగుణము 199
(ఔ) పోతనతత్త్వము 200
84 వెలిగందలనారయ 205
85 గంగనార్యుడు 210
86 ఏర్చూరిసింగన 213
87 ఈశ్వరఫణిభట్టు 221
88 సదానందయోగి 227
89 పెనుమత్స వెంకటాద్రి 228
90 పెనుమత్స గోపరాజుకవి 230
91 అడిదము నీలాద్రికవి 231
92 మాడయకవి 237
93 పిడపర్తి రెండవ బసవకవి 242
94 వేమన 246
95 రేవణూరి తిరుమలకొండ సూర్యుడు 264

శ్రీరామచంద్ర

ఆంధ్రకవితరంగిణి

ఆఱవసంపుటము

69. శ్రీధరుఁడు

ఇతనిచరిత్ర మేమియుఁ దెలియదు. ఈతఁ డొకఛందోగ్రంథమును రచించినట్లు లక్షణవేత్తలు తమలక్షణగ్రంథములయం దీతని పద్యముల నుదాహరించియుండుటచే నీతని పేరు తెలియవచ్చినది. ఈక్రిందిపద్యములు రంగరాట్ఛందము నందుదాహరింపఁబడినవి.

క. మగణం బెప్పుడు శుభకర
మగు నైనన్ క్రూరగణము నది డాసినచో
దెగి చంపు బుధుఁడు క్రూరుం
డగుగ్రహమును గడిసి క్రూరుఁడై చనుమాడ్కిన్.

క. సురనరతిర్యగ్గౌరన
వరగతు లగుభూసురాదివర్ణాక్షరముల్
గురులఘువులు నరసురగతు
లరిరాయవిభాల సోమయవనీపాలా!

క. అల్పప్రాణము లతిమృదు
జల్పోచితవచనపంక్తి రుచ ఘుఢ ధములౌ
నల్పకఠోరాక్షరముల
వల్పాటగునవి మహోయుతప్రాణంబుల్.

క. విదితముగ రాహుభుక్తికి
నోదవినపనుమూఁడు జీవయుక్తము లవి యు
న్నది మొదలు నెదుటితారలు
పదునాలుగు మృతము లనఁగఁబడు నెల్లెడలన్.

చ. వెలయ గ బొండుమల్లియలు వేనలి నంగమునన్ విభూషణా
వళులు ధరించి లేఁబసుపువన్నియపుట్టముఁ గట్టి కుంకుమం
బలఁది పసిండితామరలు హస్తములన్ వెలుఁగొంద భర్మని
ర్మలరుచిఁ బొల్చు వైశ్యకులమాతృక భూరిధనప్రదాయి య్యెన్.

గీ. కృష్ణులఁ ద్రత్వత్రయమ్మును దత్వమొకటి
యటులుగాక తవర్ణత్రయముఁ ద్రకార
మొకటి ప్రాసంబులుగ నిల్ప సుకవిచంద్రు
లవనిలోఁ ద్రివర్ణప్రాస మండ్రు శౌరి.

ఈతనిగ్రంథమునుండి యుదాహరణములను గైకొనకపోయినను, అప్పకవి యీతనిని దనగ్రంథమునఁ బేర్కొనియుండుటచే నీతఁ డప్ప కవికిఁ బూర్వుఁ డనుటనిశ్చయము-శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు శ్రీధరచ్ఛంద మళియరామరాయలముత్తాత కంకితమియ్యఁబడినదని బద్దెనీతిశాస్త్రముక్తావళిపీఠికలో వ్రాసియున్నారు. శ్రీధరచ్ఛందము నందు బద్దెనీతిశాస్త్రముక్తావళిలోనిపద్యము లుదాహరింపఁబడినవని రామకృష్ణకవిగారు వ్రాసియుండుటచే నాగ్రంథ మీయనయొద్ద నున్న దని యూహింపఁదగియున్నది. నాకు శ్రీధరునిగ్రంథము లభింపలేదు. అళియరామరాయలముత్తాత అరెవీటి బుక్క-రాజు. ఇతఁడు ప్రసిద్ధపురుషుఁడు. రామకృష్ణకవిగారు అరెవీటిబుక్క-రాయఁడని వ్రాయక అళియ రామరాయలముత్తాత యని యేఁ వ్రాసిరో తెలియకున్నది. బుక్క-రాయలు బాహుబలముచేఁ గీర్తిని సంపాదించినవాఁడుకాని కవిపండిత పోషకుఁ డనుకీర్తి యీతనికి లేదు. రామరాజభూషణుఁడును బింగళి సూరనార్యుఁడును బుక్క-రాయలనువర్ణించినపద్యముల నీక్రింద నిచ్చు చున్నాఁడను.

సీ. తనభవ్యధామంబు తనభవ్యధామంబు
కరణి మిత్రోన్నేషకరము గాఁగఁ
దనధర్మగుణములు దనధర్మగుణము ల
ట్లతులితక్షితిమార్గతతుల నెసఁగఁ
దనమహోహావదీక్ష దనమహోహావదీక్ష
ఫగిది నానావనీపకులఁ బెంపఁ

దనయంబకంబులు దనయంబకము లట్ల
పరభీరువిముఖతఁ బరిఢవిల్లఁ

గీ. బరఁగుఁ గఠినాది జడలు రజ్జరథకమత
కూటకిటిగూఢచరణదిక్కోటికరటి
కుటిలతాసమాభూసాఖ్యఘటన భూరి
భ జబలవిహారి యార్వీటిబుక్కశౌరి.

వసుచరిత్రము.

క. ఆచంద్రునివంశంబున
భూచంద్రుం డార్వేటిబుక్కనరేంద్రుం
డాచక్రవాళశైల
మొక్కచక్రసూచ్ఛత్తికీర్తిసాంద్రుఁడు పుట్టెన్.

క. అబుక్కనృపాలునిబా
హాబలము కొలంది తదసిహతరిపువీర
ప్రాబల్యనిరాకృతనల
కూబరునకుఁ దెలియుఁ దెలిసికొనఁ గలఁ డేనిన్.

చ. మతి నిజుఁడంచు రూపమున మన్మథుఁ డంచు నదోన్నతిన్ బృహ
స్పతి యనుచున్ వదాన్యతను భానుసుతుం డనుచు న్నుతించు నా
ర్యతతి "నిరంకుశాకవయ" యం చది యోర్చుట గాని బుక్కభూ
పతికి సముండు లేఁడు తలఁపన్ భువనంబుల నేగణంబులన్.

కళాపూర్ణోదయము.

అయిననురామకృష్ణకవిగారివాక్యములయందు గౌరవముంచి యీ కవిని బహునైదవశతాబ్దికవులలోఁ జేర్చితిని. వల్లభరాయకృతక్రీడాభిరామమండలియొకపద్య మీతనిచందోగ్రంథమునం దుదాహరింపఁబడినదని శ్రీ కే. రాఘవాచార్యులుగారు వ్రాయుండుటవలనను, వల్లభరాయమాత్యునికాలము క్రీ. శ. ౧౪౦౦ పైంత మగుటవలనను, శ్రీధరకవి పదునైదవశతాబ్దియం దుత్తరార్ధమున నున్నవాఁడని చెప్పవచ్చును. ఆరెవీటిబుక్కరాయలకాలముకూడ నదియే. ఈసందర్భమున రాఘవాచార్యులుగారు, "అళియరామరాజుముత్తాత యగుసోమభూపాలున

కంకిత మీయఁబడినశ్రీధరచ్ఛందమున ''మంచనవింటివో'' యనుకీడాభి రామములోనిపద్య ముదాహరింపఁబడినది'' అనివ్రాసియున్నారు. అభి యరామరాజుముత్తాత బుక్క-భూపాలుఁడుగాని, సోమభూపాలుఁడు గాఁడు సోమభూపాలుఁడు బుక్క-భూపాలునకు ముత్తాత. శ్రీధరచ్ఛంద కృతిపతి యాసోమభూపాలుఁడైనచో కీడాభిరామమందలిపద్య ముదా హరింపఁబడుట కవకాశము లేదు. శ్రీధరచ్ఛందమును జూచినఁగాని సత్యమునునిర్ణయింపఁజాలము.

ఈకిందిపద్యము శ్రీధరచ్ఛందములోనిదని లక్షణగ్రంథములలో నుదాహరింపఁబడినట్లు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులుగారు వ్రాసి యున్నారు.

క. మయరసతజభగణంబులు
నయ ధన భయ విలయ బంధన శ్రీ తేజో
జయములు క్రమమున నొసఁగును
ప్రియసరసవచోభిరామ ! పిన్నయసోమా !

దీనినిబట్టియుఁ బైనివ్రాసిన ''సురనర'' అనుపద్యమునుబట్టియు, శ్రీధరచ్ఛందకృతిపతి పిన్నయసోమభూపాలుఁ డని దెలియుచున్నది. పిన్నయసోముఁడు ఆరవీటివారిలోనున్నాఁడు. కాని యాతఁడు పైనిఁ జెప్పినట్లు బుక్క-రాయలకుఁ బ్రపితామహుఁడు. శ్రీధరచ్ఛందములోని దని పైనినుదాహరించిననాల్గవపద్యములో '' శౌరి '' యనిసంబోధన మున్నది. దీనినిబట్టి యీగ్రంథము సోమభూపాలునకుఁగాక దేవున కంకిత మీయఁబడియున్నదనియు, నీపద్యములు వేఱువేఱుగ్రంథము లలోనివయి యుండుననియుఁ దోఁచుచున్నది. పైనివ్రాసినట్లు గ్రంథ మునుజూచినగాని యిదమిత్థమని నిర్ణయింపలేము.

లక్షణదీపికనురచించినగౌరనమంత్రి శ్రీధరచ్ఛందమునుండి లక్ష్య ములను గైకొని తనగ్రంథమున నుదాహరించెనని కొంద ఱనుచున్నారు. ఆంధ్రసాహిత్యపరిషత్పునందు గౌరనలక్షణదీపికలు రెండుప్రతులున్న వనియు నందొకదానియందు శ్రీధరునిచ్ఛందమునుండి యుదాహరణము లున్నవనియు రెండవప్రతియందు లేవనియు, బ్ర. శ్రీ చిలుకూరి పాప య్యశాస్త్రిగారు ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికయందు వ్రాసియున్నారు.

దీనినిబట్టి లక్షణదీపికప్రతులలోఁ బాఠభేదములున్నవనియు, నిస్సందేహముగాఁ గాలనిర్ణయము చేయుటకు లక్షణదీపిక యాధారము గాఁ జాలదనియుఁ దేలుచున్నది

కవికాలనిర్ణయమునకుఁ దోడుపడునని ఆరవీటివారివంశవృక్షము నీక్రింద నిచ్చుచున్నాఁడను.

(౧) తాతపిన్నమ ౧౬౯౦

|

సోమభూపాలుఁడు ౧౩౨౦

|

రాఘవదేవ ౧౩౫౦

|

(౨) పిన్నమరాజు ౧౩౮౦

|

బుక్కరాయలు ౧౪౧౦

|

రామరాజు ౧౪౪౦

|

శ్రీరంగరాజు ౧౪౭౦

|

అళియరామరాజు ౧౫౦౦

అళియరామరాజు తనఁడెబ్బదేండ్లవయసున తళ్ళికోటయుద్ధములో క్రీ.శ. ౧౫౬౫ వ సంవత్సరమునఁ జనిపోయెనని చరిత్రకారులు నిర్ణయించియున్నారు దానినిబట్టియాతనిజననము ౧౫౦౦ ప్రాంతమగుట నిశ్చయము. దానిననుసరించి యాతనిపూర్వులజననసంవత్సరములఁ బైనఁ గనుపఱుచితిని

పైవంశవృక్షమునుబట్టి అళియరామరాయల ముత్తాతబుక్కరాయల నిస్పష్టమగుచున్నది. ఈవంశవృక్షములోఁ బిన్నమరాజులిరువురున్నారు. ఇందులో మొదటి పిన్నమరాజునకు సోమభూపాలుఁడనుతనయుఁడున్నమాట వాస్తవము. రెండవపిన్నమరాజునకు సోమభూపతి యనుకుమా

రుఁ డున్నట్లు తెలిపెడి యాధారములు నాకు లభింపలేదు. పైని నుదాహరించిన పద్యములనుబట్టి మొదటిపిన్నమరాజు కుమారుఁడైన సోమరాజునకు శ్రీధరచ్ఛందము కృతియిచ్చెనందుమేని, యీకాలము క్రీ శ ౧౩౫౦–౧౩౭౦ పర్యంతమై యీగ్రంథమునుండి గారనమంత్రి లక్ష్యములను గైకొనెనని తలంపవచ్చును. కాని క్రీడాభిరామమునుండి లక్ష్యములను గ్రహించెనని చెప్పవలసినపడదు. రెండవ పిన్నమరాజునకు బుక్కరాయలుగాక సోమభూపాలుఁడను నిఁకనొక తనయుఁ డున్నాఁడని ధ్రువపడి యతఁడే కృతిపతియయ్యెనేని యీకాలము క్రీ శ. ౧౪౫౦ ప్రాంతమై యుండును. ఆపక్షములో శ్రీధరుఁడు క్రీడాభిరామమునుండి లక్ష్యములను గైకొనెనని నొప్పును గాని గారనమంత్రి శ్రీధరుని గ్రంథమునుండి లక్ష్యములను గ్రహించెనని యనరాదు. శ్రీధరుని గ్రంథము లభించినగాని సత్యము బయటపడదు. భావిపరిశోధనమునఁ దెలియు విషయములనుబట్టి కవికాలమును స్థిరముగా నిర్ణయించుకొందము. శ్రీధరుఁడు పైని జెప్పినకాలములలో నేకాలమువాఁడైనను, బద్దెననీతిశాస్త్రముక్తావళినుండి లక్ష్యములనుగైకొనెననుట కభ్యంతరముండదు క్రీడాభిరామమునుండి లక్ష్యములను గైకొనెనని చెప్పుచున్నారు కావునఁ బ్రస్తుత మీతని గ్రంథకాలము క్రీ. శ. ౧౪౫౦ పర్యంత మనుకొందము.

---

70 కృష్ణమాచార్యుఁడు

ఈకవినిగూర్చి శ్రీ నిడదవోలు వెంకటరావుపంతులు M. A. గారు భారతి (పార్థివ–భాద్రపదము) లో నిట్లువ్రాసియున్నారు

"తెలుగున తొలివచనకావ్యకర్త యు, వచనసంకీర్తన వాఙ్మయమునకు మూలపురుషుఁడును, వైష్ణవభక్తాగ్రేసరుఁడు నగు కృష్ణమాచార్యుఁడు కాకతీయచక్రవర్తులలో కడపటివాఁడగు రెండవప్రతాపరుద్రుని కాలమున ననగా క్రీ. శ. ౧౩౯౫ నుండి ౧౩౯౬ వఱకుఁ గలకాలమున విలసిల్లెనని ప్రతాపచరిత్రమును, ఏకశిలానగరవృత్తాంతమును చెప్పుచున్నవి. తిరుపతిదేవస్థానమున సంకీర్తనాచార్యులలో ప్రథములు. తాళ్లపాక అన్నమయ్యగారు (క్రీ. శ. ౧౪౦౮–౧౫౦3) కృష్ణమాచా

ర్యుని తమసంకీర్తన లక్షణమున పేర్కొనుటచే పైకాలము ధ్రువమగు చున్నది. అన్నమయ్యగారి మనుమడు చిన్నన్న తనపరమయోగి విలాసమున నీతని ప్రశంసించియున్నాడు. ఇంతేకాక ఆచార్యసూక్తిముక్తావళియందు కృష్ణమాచార్య ప్రశంసకలదు. వీనినిబట్టిచూడ కృష్ణమాచార్యుడు వైష్ణవమతవాజ్మయమున కాంధ్రదేశమున ప్రథమాచార్యుడని చెప్పనొప్పును.

ఈతడు సింహాచలక్షేత్రనివాసియని సింహాచలనరసింహస్వామికి భక్తుడై యతనిపేర ననేకసంకీర్తనలు రచియించెనని సింహాచలక్షేత్ర మాహాత్మ్యచరిత్రము తెలుపుచున్నది సింహగిరినరహరి వచనములను నేర సంకీర్తనలు కృష్ణమాచార్యులవారివి నేటికిని వెలయుచుండుటచే నిది నిజమని చెప్పనొప్పును. ఆచార్యసూక్తిముక్తావళిలో—

కృష్ణమాచార్యుల కీర్తనలివియు
నిత్యభోగములయ్యె నేటికైన
మతికొన్నినాళ్లకు మల్కినేబనువాడు
స్వేచ్ఛాధిపతి వచ్చి మిన్నురాయు
దివ్యవిమానంబు తెగడార్చి కోవెల
బారచాపల తైలభాసితముగఁ
బట్టించి కాల్చిన సుడిసి యేడహామలు
కాలి భక్తోక్తిచే గదలకుండె

అని యొకయైతిహ్యము (విస్మరభీతి నీయైతిహ్యము నీయలేదు) కూడ పైవిషయమును ధ్రువము చేయుచున్నది.

మతియు తిరుపతిక్షేత్రముపై మహమ్మదీయులు దండెత్తివచ్చి నపుడు శ్రీవేంకటేశ్వరస్వామిని సంబోధించుచుచెప్పిన వేంకటాచల విహారశతకమునకూడ—

"కృష్ణమాచార్య సంకీర్తనంబులఁ జిక్కి
సింహాద్రియప్పని చేతగాదు"

అనువాక్యము కృష్ణమాచార్యుని సింహాచలక్షేత్రివాసమును, అతనిసం కీర్తనప్రశస్తిని తెలుపుచున్నది.

లక్షణశిరోమణి మతమున తెలుగున వచనరచన అయిదువిధములు ; (౧) గద్య (౨) బిరుదుగద్య (౩) చూర్ణిక, (౪) వచనము (౫) విన్నపము. వీనిలో కడపటిమూడు తెఱగుల రచనములను కృష్ణమాచార్యుడు రచియించియున్నాడు. కృష్ణమాచార్యునికి ముందు గద్య, బిరుదు గద్యలున్నను వచనములు, విన్నపములు, నున్నట్లు కానరాదు. కావునసే కృష్ణమాచార్యుని తొలివచన కావ్యకర్త యని వేరొక్కింటిని.

౧ చూర్ణికలు.

కృష్ణమాచార్యుడు వీనినిరచి యించినట్లు తాళ్లపాక అన్నమయ్య గారు సంకీర్తనలక్షణమున నిట్లుచెప్పినారు. చూర్ణికలక్షణము నీపద్యమున కలదు.

క. ధర కృష్ణాచార్యాదిక
పరికల్పితపదము తాళబంధచ్ఛందో
విరహితమై చూర్ణాఖ్యం
బరగును నిర్యుక్తనామభాసితమగుచుక్.

(౫౮ పద్యము)

౨ వచనములు.

ఇవి వచనశతకము లనిచెప్పనొప్పను. శతకములవలె వీనియందు మకుటనియమము, సంఖ్యానియమము నుండును. శతకములలో వృత్త జాతు లుండును. వచనములలో కేవల గద్యముమాత్రమేయుండును. శతకములలోవలె నొక్కొక్కమొడ సంఖ్యానియమము పడలుటగలదు. శతకములందువలె నిందు భక్తిరసము పొంగిపొరలుచుండును.

శైవవైష్ణవవాఙ్మయమున నిట్టిప్రశస్తరచనముగల వచనములెన్ని యేని కలవు. శైవమున పురాతన శంకరవచనము లనుపేర' నను రక్షింపవే భవానీమనోహరా' అను మకుటముగల వచనములు ప్రచారమున నున్నవి. వైష్ణవమున 'వెంకటేశ్వరవచనములు (వేంకటేశ్వరా!' అను మకుటముగలవి తాళ్లపాక తిరుమలయ్యగారివి) భారతి ఆసంపు ఆసంచికలో కొన్నివ్యాకటితములైనవి వాని నొకపరి చదువుము.

సింహగిరి నరహరివచనములు—"సింహగిరినరసింహా నమోనమో దయానిధీ" అనుమకుటముతోనున్న వచనములు కృష్ణమాచార్యరచితములు పాశ్చ్యలిఖితపుస్తకశాలలోఁ గలవు. ఇవియే విష్ణునామసంకీర్తన ఫలమను పేర తంజావూరిపుస్తకశాలలో నున్నవి.

3. విన్నపములు.

ఇవి 'నమోనమోలక్ష్మివల్లభా' అనుమకుటము గలవి. ఈవిన్నపములు శఠకోపమునిదాశ్రితవేదమునకు తెనుఁగు. కృష్ణమాచార్యుఁడీదాశ్రితవేదమును తెలుఁగు కావించినట్లు తాళ్ళపాకచిన్నన్న పరమయోగివిలాసావతారికలో నిట్లు చెప్పినాడు:

"శఠమతరాద్ధాంతసంహారి యైన
శఠకోపమునిబోలు శఠకోపమూని
వేదంబు తెనుఁగుగావించి, సంసార
భేదంబు మాన్పిన కృష్ణమాచార్య"

అని పరోక్షముగ పేర్కొనినాడు.

విన్నపము మచ్చుతునక.—

"అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా! మీకు పునఃపునఃపదక్షిణనమస్కారంబు చేసి నాతుచ్ఛమనస్సున మిమ్ముఁవర్ణించెద. వాక్పతి బృహస్పతి దివస్పతుల్గొనను వర్ణింపనలవికాని మీదివ్యతిరునామములు వర్ణించుచున్నాఁడనో దేవ! అచ్యుత! అనంత! ఆశ్రితరక్షక! అఖిలాండకోటి బ్రహ్మాండనాయక! ఆదిమధ్యాంతరహిత!.....

శరణాగతవజ్రపంజరా! నాదురితంబులు ఖండించి మీదాసానుదాసులకు దాసుండన్నె వర్ణించే బుద్ధిపుట్టించి నాదుగ్గుణంబులు చూడక మీపతితపావనబిరుదు పరికిస్తించి పతితుండన్నైన నన్నురక్షింపవే ఆశ్రితజనమందార! అఖిలలోకాధార! అఘసూర! నమోనమో లక్ష్మివల్లభా!"

తెలుఁగువాఙ్మయమున మధురకవితాశాఖకు చెందినయిట్టిరచనములకు పర్యాప్తమైన పరిశీలనమేని లేదు. ఈవచనములయందును విన్నపములయందును వెల్లివిరియుభావములు విశ్వజనీనములై రవీంద్రుని

గీతాంజలిని దలపించుచుండును. వైష్ణవమత వాఙ్మయమున నభిమానము గలిగిపరిశ్రమచేయువా రీవచనములను విన్నపములను సంపాదించి ప్రకటించిన భాషావాఙ్మయచరిత్రకారుల కవి యశ్శ్యంతోపాదేయము లగుటయేకాక భక్తజనులకు పారాయణయోగ్యములుగకూడనుండును.

కేవలమతసంప్రదాయపేటికలయం దడగియున్న యిట్టికృతిరత్నములను వెలికితీసి సాహితీసౌధములో ప్రకాశింపజేయుట సాహిత్యోపాసకులకర్తవ్యము. అప్పుడు కృష్ణమాచార్యుని కాంధ్రవాఙ్మయమున గలస్థానము కాలమే స్థిరీకరింపగలదు"

ఈకవి మూఁడవసంపుటమునఁ జేర్పఁదగినవాఁడుకాని, ప్రమాదవశమున నీతనిచారిత్రమును వ్రాసి మఱచియుంచిన కారణముచేతనికాలము ౧౩౯౫-౧౪౨౬ అని నేనువ్రాసికొని యుండుటచే నిప్పటివఱకును నీతనిచారిత్రమును బ్రకటింపలేకపోయితిని. ఈతని నాంధ్రపత్రికాముఖమున నాస్మృతికిఁదెచ్చిన శ్రీ"విద్యారత్న" పండితులకెంతయుఁ గృతజ్ఞుఁడను.

నేను బదునాలుగేండ్లవయసులో నున్నప్పుడు "భవానీమనోహరవచనము"లను "వేంకటేశ్వరవచనమాలను వ్రాసికొని యప్పుడప్పుడు పఠించుచుండెడివాఁడను. శ్రీవేంకటరావుగారనినట్లు వీనిని బ్రకటించుటవలన నాంధ్రలోకమునకు మితిలేనిమేలు చేకూరఁగలదు. ఒకటి రెండు వచనములను మచ్చున కిందు వ్రాయవలయునని యభిలషించితిని గాని సింహగిరినరహరి వచనములు నాకులభ్యము కాలేదు. సంపాదించి వాని ననుబంధముగనైన నీయఁ బ్రయత్నించెదను.

---

71 రాయకవి (అయ్యలరాజు) త్రిపురాంతకుఁడు (తిప్పయ్య)

ఈకవిని "అయ్యలరాజు త్రిపురాంతకుఁడని" పిలుచుచుందుము. ఈతఁడు బొంతిమిట్టరఘువీరశతకమును రచించెనని చెప్పుచు, వావిళ్ళవారు శతకమును ముద్రింపించియున్నారు. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున నీ శతకముయొక్క రెండు తాళపత్ర ప్రతులున్నవి. అందొకదానిఁగుంచు ౧౦౦ పద్యములును నొకదానిఁగుంచు ౮౦ పద్యములు నున్నవి. ఈ రెండుప్రతులును వావిళ్ళవారి ముద్రిత ప్రతిక మాతృకలు. ఈ రెండుప్రతులలోను గర్భితకర్తృ నామములుగల పద్యములేదు. తంజావూరు పుస్తకభాండాగారమునఁ దాళపత్రములపై వ్రాయఁబడిన రఘువీరశతకప్రతులు నాలుగు (391–395 సంఖ్యాకలవి) కలవనియు నందు 393 వ సంఖ్యాకల ప్రతిలో గర్భితకర్తృ నామముగల యీక్రిందిపద్యము కలదనియు, నాంధ్ర విశ్వవిద్యాలయమువారు ప్రకటించిన గర్భితముల పట్టికలో నున్నది.

మ. అతులప్రౌఢిమమీఱు రాయకవి యయ్యలార్యుఁ సత్పుత్రుఁడం
చితభక్తిం ద్రిపురాంతకుండు రచియించెం జల్లుపద్యంబులన్
శతకం బొక్కటి దీనినీకు నిరు మాచందార్యమై నిల్చు ప
ర్వతకన్యానుత యొంటిమిట్టరఘువీరా జానకీనాయకా!"

ఈపద్యము లభింపకున్నచో నీశతకము త్రిపురాంతకుడు రచించినట్లు చెప్పుట కాధారము లేకపోయెడిది. ఈపద్యమువఁన నీశతకక కృత్వ మీతనియందు ధ్వనిమైనది.

శ్రీకృష్ణదేవరాయల యాస్థానకవులలోనివాఁడనిచెప్పఁబడు అయ్యలరాజు రామభద్రకవి రచించినరామాభ్యుదయమునందలిగద్యము బట్టికూడఁ ద్రిపురాంతకకవి యొంటిమిట్టరఘువీరశతకమును రచించినట్లు స్పష్టమగుచున్నది. ఆగద్య యిది: —

"ఇది శ్రీమదొంటిమిట్టరఘువీరశతకనిర్మాణకర్మఠ జగదేకఖ్యాతిధు ర్యాయలరాజుతిప్పయమనీషి పర్వతాభిధానపౌత్రార్క–యార్యపుత్ర

పరిశీలిత సమిద్ధరామానుజ మతసిద్ధాంత మర్మ ముక్తకిమవరదాచార్య కటాక్షవీక్షాపాత్ర హృదయపద్మాధిష్ఠితశ్రీరామభద్ర రామభద్రకవి పరిణీతం బైన".

ఈగద్యమునుబట్టి కొందఱు రఘువీరశతక కర్తృత్వము రామభద్రునియం దారోపించుచున్నారు. ఈ గద్యకు రెండు విధములుగను నర్థము చెప్పుటకవకాశ మున్నది. కాని, పైపద్యములభించినపిమ్మట నీశతకక ర్త తిప్పయమనీషియని నిశ్చయమైనది. రెట్టమతశాస్త్రమును రచించిన అయ్యలరాజు, భాస్కరకవులు తమపుస్తకమునం దీశతక నిర్మాణకర్త తిప్పనార్యుఁ డనియే వ్రాసియున్నారు. కావున నీశతక కర్తృత్వ విషయమున నిఁక సంశయింపఁబని లేదు.

ఈశతకమునకుఁ బీఠిక వ్రాసినగన్నవరపుసుబ్బరామయ్యగారు "ఈకవి రామాభ్యుదయకర్త యగురామభద్రకవికి ముత్తాతయని వీరేశలింగముపంతులుగారు వ్రాసియున్నారు. అది సరియని తోఁపదు. తిప్పయమనీషి పర్వతాభిధాను లన్నదమ్ములు కావచ్చును. ఇట్లయినచో రామభద్రకవి కీతఁడు పెత్తాతయగును. ఈతఁడు శ్రీకృష్ణదేవరాయల కించుక పూర్వుఁ డగును" అనివ్రాసియున్నారు. కాని యీయూహ సరియైనది కాదనియు, వీరేశలింగముపంతులుగారి యూహయే సరియైన దనియు నాయభిప్రాయము రామభద్రకవి, తిరుపురాంతకునకు మునిమనుమఁడగునా? తమ్మునిమనుమఁడగునా యనుటనుగూర్చి రామభద్రకవిచారిత్రమున వ్రాసెదను

ఈతిరుపురాంతకకవి తనగోత్ర మేదియో యిందుఁ జెప్పలేదు. కాని, రెట్టమతశాస్త్రకర్తలు తాము కౌండిన్యగోత్రోద్భవుల మని చెప్పుకొని యుండుటచే నీకవి గోత్రమును కౌండిన్యగోత్రమే యని నిశ్చయముగాఁ జెప్పవచ్చును ఈగోత్రవిషయమైకూడ రామభద్రకవి చారిత్రమునవ్రాసెదను. రెట్టమతశాస్త్రకర్త లీతిరుపురాంతకుని వంశములోనివారే

ఈకవిగృహనామము గాయకవివా రైనట్లు పైపద్యములోఁ జెప్పఁబడియున్నది. అది సత్యమైనట్లు రెట్టమతశాస్త్రరచయితలుకూడ స్పష్ట

పరచియున్నారు. అందుతో సంబంధించినపద్యములను వారిచారిత్ర ములఁదిచ్చెదను.

శతకకవులచారిత్రిక ర్త లీకవిచారిత్రమున నీకవియింటిపేరును గూర్చియు, గోత్రవిషయమునను గొన్నివాక్యములను వ్రాసియున్నారు. అందుఁ గొంత పొరబా టున్నదనితోఁచుచున్నది. ఆవిషయములను గూడ రామభద్రికవిచారిత్రమునఁ జర్చింపఁదలఁచి యిటవిడచితిని.

ఈత్రిపురాంతకకవి కర్ణాటకమండలాధిపతియొద్ద నాస్థానకవిగా నున్న ట్లీశతకమందలియీక్రిందిపద్యములోఁ జెప్పియున్నాఁడు.

శా. ఆకర్ణాటకమండలాధిపతిచే నాస్థానమధ్యంబులో నా
నాకావ్యంబులు మెచ్చఁ జేసితివి నానారాజులుం జూడఁగా
నీకుం బద్యములిచ్చుచో నిపుణ నాణీదేవి నాజిహ్వకున్
రాకుం బెట్లు వసించుగాక రఘువీరా జానకీనాయకా. 3.

ఈకవి నాదరించినకర్ణాటాధీశుఁ డెవరో తెలియలేదు. ఈకవికి మునిమనుమఁ డైనరామభద్రకవి కీ. శ. 1612 ప్రాంతమున నున్న వాఁడనిచరిత్రికారులయభిప్రాయము. దానినిబట్టి యితఁడు కీ.శ 1570 ప్రాంతమునం దుండియుండును. ఆకాలమునఁ గర్ణాటకరాజ్యమును బరిపాలించుచున్న వాఁడు సంగమవంశములోనివాఁ డైన రెండవదేవరాయలు. ఆతఁడు కవిపండితపోషకుఁ డని, ప్రఖ్యాతికలదు. కావున మన కవి రెండవదేవరాయల యాస్థానకవి యనిచెప్పవచ్చును. ఈయూహ నుబట్టి యీతఁడు శ్రీనాథాదులతో సమకాలికుఁడై యుండునని తేలినది. ఈతఁడు రచించిన కావ్యము లెవ్వియో తెలియలేదు. రామభద్రకవి కేనియుఁ దెలిసినట్లు గాన్పింపదు.

ఈతఁడు రచించినశతకము "రఘువీరాజానకీనాయకా" అను మకుటముతో గంభమ్మేభశార్దూలవృత్తములతో నున్నది ఈమకుటము నకు ముందు "ఒంటిమెట్ట" యనుశబ్దము కొన్నిపద్యములలో మాత్రమే యున్నది. ఈశతకమునకు "ఒంటిమెట్టరఘువీరశతక" మనునామము మకుటమునుబట్టి రాలేదనియు, ఒంటిమెట్టయందుండు శ్రీ రామచంద్రు నిబట్టి వచ్చెననియుఁ దలంపవలసి యున్నది.

ఈతనికవిత్వశైలి యనర్గళమై మనోహరముగా నున్నది. శైలిఁ జూచుటకై కొన్నిపద్యముల నిట వ్రాయుచున్నాఁడను. అచ్చటచ్చట గొన్ని వ్యాకరణమంగీకరింపని ప్రయోగములు గానఁబడుచున్నవి.

మ. జనకుం డెవ్వఁడు నీకు, నీకడుపులో సర్వంబు నుండఁగ నీ
యనికిష్టానము దుగ్గవార్ధినడుమన్ యోగీంద్రహృద్గేహా! యే
మనివర్ణింపుదు నీమహత్త్వనులు సర్వాశ్చర్యముల్ పుణ్యవ
ర్తనరాజన్యయశోవిహార రఘువీరా ౮౩

మ. పరనారీకుచకుంభపాలికలపైఁ బొదాబ్జయుగ్మంబుపైఁ
గరమూలంబులపైఁ గపోలతటిపైఁ గంఠంబుపైఁ గొప్పపైఁ
బరువుల్ వాలెడునాతలంపులు మిమున్ భావింపఁగా జేసిస
ర్వరసాధీశ్వర నన్నుఁ బోఁగవు రఘువీరా! ౬౯

శా. బాలత్వంబునఁ గొంతకాలము వృథాపాఠంబు దుర్బుద్ధినై
చాలం జవ్వనమందు గర్వమతినై సంసారినై దుష్కృ-యా
జాలభ్రాంతిఁ జరింతుఁ గాని నినుఁ గాంక్షిం గొల్వలేదయ్య హే
రాళంబైనది చింత వంత రఘువీరా! ౭౩

ఈకవి గృహనామము, రాయకవివారుకారనియు, పైనినుదాహరించిన "అతులపోషిమిమాఱు" అనుపద్యములోని "రాయకవి" యనుశబ్దము అయ్యలరాజునకు బిరుదువాచకముగాని, గృహనామము కాదనియు, వీరియింటిపేరు పుట్టివారనియుఁ గొంద అనుచున్నారు. రాయకవిశబ్దము గృహనామమైనను గావచ్చును. లేదా బిరుదనామమైనను గావచ్చును. ఒకప్పుడు పౌరుషనామములే గృహనామములుగా మారిపోవుచుండును. దిట్టకవి, నిమిషకవి, అనునవి యిందులకు సాక్ష్యములు. అయ్యలరాజు పూర్వులెవరైన యీరాయకవి నామమును సంపాదించియున్నచో, వీరిగృహనామ మదివఱకే "రాయకవి"గా మాఱియుండును. లేదా, అయ్యలరాజు గొప్పకవి యైనచో, రాయకవియను బిరుదము నాతఁడు సంపాదించినను సంపాదించియుండవచ్చును ఈవిషయము లేవియుఁ బైపద్యమునుబట్టి యిదమిత్థమని నిర్ణయింపఁబడ జాలవు. కాని రామాభ్యుదయకర్త గవ్యలో ఒంటిమెట్టరఘువీరశతకమునుమా

త్రిమే స్మరియించి, యయ్యలరాజునుగూర్చి యేమియుఁ జెప్పకుండు టచే అయ్యలరాజు రాయకవిబిరుదమును బొందఁదగినంత గొప్పకవి కాఁడేమో యనిసంశయము కలుగుచున్నది. ఈవంశమువారియింటిపేరు పుత్తేటివారగునా కాదా? యనువిషయమును నిర్ధారణముచేయుట కీశతకము సాహాయ్య మొనర్పఁజాలదు. కావుననాయంశము నిట విడచి, రామభద్రకవిచారిత్రమునఁ జర్చింప యత్నించెదను. అవి రామభద్ర కవిచారిత్రమునఁ జర్చింపవలసినవగుటచే నిందు వ్రాయలేదు.

పైని నుదాహరించిన ఉపద్యమువంటి పద్యమొకటి భాగవత మున నవమస్కంధమున వామనావతారకథలో నున్నది. అదియిది—

శా ఆదిన్ శ్రీసతి కొప్పుపైఁ దనువుపైఁ నంసోత్తరీయంబుపైఁ
బాదాంబుల్పైఁ గపోలతటిపైఁ బాలింప్లపై నూత్నమ
ర్యాదంజెందుకరంబు క్రిందగుట మిన్దై నాకరంబుంట మే
ల్గాదే! రాద్యము గీర్యమున్ సతతమే కాయంబు నాపాయమే

ఈరెండుపద్యములకును సంస్కృతభాగవత మాధారమో లేక తిక్కపురాంతకునిఁ బోతప యానుకరించెనో తెలిసికొనవలసియున్నది.

---

72. తాళ్లపాక అన్నయాచార్యులు

ఈతఁడు ఋగ్వేది నందవరీక బ్రాహ్మణుఁడు. ఆశ్వలాయనసూత్రుఁడు; భారద్వాజగోత్రుఁడు. ఈయనకు అన్నమయ్య అన్నమయ్యం గారు, అన్నమాచార్యులు, అన్నయ్యగారువు, అన్నయార్యుఁడు అని నామాంతరములుకలవు. ఈతాళ్లపాకవారు బ్రాహ్మణులయినను, తిరు మల శ్రీవేంకటేశ్వరభక్తులై, తిరుమలయందు నివసించుచుఁ, బండితులై గురుపదము నొందినవారగుటచే, నచ్చటి శ్రీవైష్ణవులతోఁబాటుగవీరికిని నామాంతమున "ఆచార్య" 'అయ్యంగారు'అనుశబ్దములు చేరుచువచ్చి నవి. వీరుస్మార్తులయ్యును వైష్ణవమతమునం దభిమానముగలవారై, కొన్ని యాచారములలో వైష్ణవుల ననుకరించుచు వచ్చిరి.

ఈ యన్నయార్యకవి శ్రీవేంకటేశ్వరస్వామిభక్తుఁడై యాంధ్ర మున "అధ్యాత్మసంకీర్తనలు, శృంగారసంకీర్తనలు, శృంగారమంజరి,

శృంగారలక్షణము" అనుగ్రంథములను రచియించెను. ఈతఁడు గొప్ప గాయకశిరోమణి. ఈతఁడుకీర్తనలను గానముచేయుచున్నప్పుడు, శ్రీవేంకటేశ్వరస్వామి నృత్యముచేయుచుండువాఁడని భక్తులీతనిని వేనోళ్లఁగొనియాడుచుందురు ఈతఁడు స్వయముగా రచించినకీర్తనలనుబాడి తన్మయుఁడై చుట్టునున్నవారినిగూడఁ దన్మయులనుగాఁ జేయుచుండెడివాఁడఁట! ఇతఁడుభయభాషాపండితుఁడు. పంచరాత్రాగమ సార్వభౌముఁడు. సంగీతరత్నాకరము, సంగీతచంద్రిక, సంగీతచూడామణి, సంగీత సుధాకరాదిగ్రంథములందును భరతశాస్త్రమునందును జెప్పఁబడిన పదలక్షణములను బూర్తిగఁ దెలిసికొని, సంస్కృతభాషలో సంకీర్తన లక్షణము అనుగ్రంథమునుద్రవాసి, తదనుగుణముగఁ గీర్తనలనుద్రవాసెను. భగవత్సాన్నిధ్యము లభించుటకు భక్తిశృంగారరసములు రెండును సమప్రాముఖ్యములని యీకవులయుద్దేశము. భగవంతుని విలాసపురుషునిగా భావించి, భక్తిశృంగారములను సమ్మేళనమొనర్చి కీర్తనలను రచించిరి. కేవలహికసుఖమువలన భగవత్సాన్నిధ్యము చేకూరదని బోధించుచు నధ్యాత్మసంకీర్తనలను రచించిరి. ఈతాళ్లపాక యన్న యాచార్యకవియు సీతసితసయుఁడను రచించినగ్రంథములు రాగిరేకులపై వ్రాయఁబడి తిరుపతి దేవస్థానమునం దున్నవి. ఈనడుమనే యవి కొంతవఱకు ముద్రణభాగ్యము నందినవి. ఈకవికుమారులును, మనుమలునుగూడఁ గవులై యనేకగ్రంథములను రచియించియున్నవారు. ఈతాళ్లపాకవారివంశవృక్షము నీక్రిందనిచ్చుచున్నాఁడను. వీరందఱును గవులును బండితులునై శ్రీవేంకటేశ్వరస్వామివారి కట్టఁదపియభక్తులై తమధనమును శ్రీవేంకటేశ్వరున కర్పించుచు, వేంకటేశ్వరుని మహిమలను వేనోళ్లఁగొనియాడుచు గ్రంథములను రచియించియుండిరి. శ్రీవేంకటేశ్వరభాండాగారమునుండి యీకవుల కప్పుడప్పుడు గొంతద్రవ్యమీయఁబడుచుండినట్లు కన్పట్టుచున్నది. శ్రీవేంకటేశ్వరస్వామివారి యాస్థానమున వీరాస్థానకవులుగనుండి పారితోషికముల నందుచుండెడివారు.



ఈయన్నమాచార్యకవి క్రీ.శ. ౧౪౦౮ వ సంవత్సరమున జన్మించి ౧౫౩ సంవత్సరములపాయుమున ౧౫౦౩ వ సంవత్సరమునఁ గీర్తిశేషుఁడయ్యెనని తిరుపతి దేవస్థానమువారు ప్రకటించినగ్రంథములలో నుదాహరించియున్నారు. రాగిరేకులపై గ్రంథాదియం దిట్లున్నదఁట "స్వస్తి శ్రీజయాభ్యుదయ శాలివాహనశకవరుషంబులు ౧౩౮౬ అగు నేటికోధిసంవత్సరమందు తాళ్లపాక అన్నమాచార్యులు అవతరించిన పదాలు యేండ్లకు తిరువెంగళనాథుఁడు ప్రత్యక్షమైతే అది మొదలుగాను శాలివాహనశకవరుషంబులు ౧౮౨౮ అగు నేటిమందుభిసంవత్సర పర్యంత ము ౧౨ నిరుథానకు తిరువెంగళనాథదేవునిమీఁద అంకితముగాను తాళ్ళపాకఅన్నమాచార్యులు విన్నపంచేసిన అధ్యాత్మ సంకీర్తనలు"

దీనినిబట్టి క్రీ.శ.౧౮౨౪వసంవత్సరము మొద లీతఁడు ౧౫౦౨ వఱకు గేయములను రచించుట కారంభించెనని తెలియుచున్నది ఈకవి కవిత్వశైలి తెలియుటకై కొన్ని గేయముల నీక్రింద నిచ్చుచున్నాఁడను.

ఈకనిరచితములుమాత్రమే కాకుండ, తాళ్ళపాకవారిరచనము లన్నియు, రాగిఱేకులపై వ్రాయఁబడి ఆలయమునందలి యొకచిన్నగది యం దుంచఁబడినవఁట అన్నమాచార్యులు సంస్కృతాంధ్రములలో ముప్పదిరెండువేల కీర్తనములను రచియించియుండెను. అవియన్నియు ముద్రితముకాలేదు. ఇతఁడు జీవితమంతయు, గీర్తనా రచనమునందును వెంకటేశ్వరుని సేవయందును గడపి ధన్యతఁ గాంచెను. ఇతనికి భగవంతుఁడుప్రత్యక్షమగుచుండెడివాఁడని ప్రతీతికలదు. కాని యిప్పుడీవిషయమును నమ్మెడివారరుదు. భగవంతునిలీల లపారములు. సామాన్యమానవునిబుద్ధి కతీతములైన వన్నియు నసంభవములే యని తలంచెడు వారికన్నమాచార్యునివఁటి భక్తిపరుల యనుభవములు సంభవములుగాఁ దోపవు. కాని యవియసంభవములని తోర్పిసివేయరాదు. ఈసందర్భమున నాచిన్నతనమునాఁటి సంఘటనమొకటి స్మృతికివచ్చుచున్నది. దాని నిట వ్రాయకుండ నుండఁజాలను. నేను పండ్రెండేండ్లవయసులో నుండఁగా మాయింట శ్రీవెంకటేశ్వరుని దీపారాధనము జరిగినది. దీపారాధనకు మాయింట బాలులుసహా స్నానముచేసి శుచిగానుండి మంత్రపుష్పమును సమర్పించుట ఆచారము. కాని యానాఁడు నేనింట లేకుండుటచే నాదీపారాధనమునఁ బాల్గొనలేదు. మఱి రెండుమూఁడు దినములు గడచినపిమ్మట నాకించుకజ్వరము వచ్చినట్లుండెను. మా తండ్రిగారి కానాఁడు వెంకటేశ్వరుఁ డావేశమై మొన్నటిదీపారాధనసమయమున వీఁడులేఁడు. వెలికోతివలె నుండిపోయినాఁడు. రాఁబోవుశనివారమున వీనిచేఁ బ్రత్యేకము దీపారాధనముచేయింపుఁడని చెప్పెను. మాతండ్రిగారికప్పుడప్పు డిట్లావెంకటేశ్వరుఁ డావేశమగుచుండెడివాఁడు. ఆయనయాదేశానుసారముగ మఱుచటిశనివారమున నేను స్నానముచేసి దీపారాధనముచేయ నుద్యుక్తుఁడనైతిని. ఇంతలో మరల మాజనకుని కావేశమై "ఈరోజున దీపారాధనమువలదు. మీకుజాతాశౌచమువచ్చినది" అనియెను. మా యమ్మ మొదలగు నచ్చట నున్నవా రాశ్చర్య

మునొంది "పురు డెచ్చటనుండి వచ్చినది? ఎవరు పరిసవాడైరి" యని పరిశ్నించిరి. "చోడవరములో ఆదినారాయణభార్యపరిసవనైనది. మగ శిశువుకలిగెను" అనిపరిత్యుత్తరమిచ్చెను. "అయిన మేము పురుడు పట్ట వలయునా?" యనిమాయమ్మయనుగ "నేనుజెప్పినఁ బట్టనక్క-అలేదు. ఱేపు మధ్యాహ్నమునకు మీకు వర్తమానము వచ్చును." అనిబసులు చెప్పెను. ఇంతతో నానాఁడు మాతండ్రిగారి కావేశముతగ్గినది. నేను దీపారాధనము మానివేసితిని. స్వామిచెప్పినట్లే యామఱునాఁడు మధ్యాహ్నమునకు చోడవరమునుండి వర్తమానము వచ్చినది. మా గ్రామమున కాగ్రామము పండ్రెండుమైళ్లదూరములో నున్నది. అచ్చట మాపినతండ్రిపెదతండ్రి లుండెడివారు. పురుడు వెళ్ళినసిమ్మట దీపారాధనము చేసితిని. మాతండ్రిగారు జీవించియున్నంతకాలము దీపారాధనలు తఱుచుగా మాయింట జరుగుచుండెడివి. అప్పుడప్పుడు మాతండ్రిగారి కావేశమగుచుండెడివాఁడు మాతండ్రిగారు గతించినపెనుక శుభకార్యము లయినప్పుడు దక్క తఱుచుగా దీపారాధనలు జరుగుటయును లేదు మాయింటనెవరికిని నెంకటేశ్వరుఁ డావేశించుటయును లేదు. ఈసంఘటనముపై నేను వ్యాఖ్యానమును సేయను. ఇంచుకేనియు మార్పుచేయకుండ జరిగినది జరిగినట్లు వ్రాసితిని. ఇది యేఁబదియేండ్లనాఁటిమాట.

అన్నమాచార్యునికీర్తనలు వ్యాకరణనియమములకు లొంగవు. కాని భక్తిరసము వీనియందుపొంగిపొరలుచుండును భగవంతునితోఁ బ్రత్యక్షముగ మాటలాడునట్లుండును. ఈగాయకశిరోమణి సుప్రసిద్ధ భక్తాగ్రేసరులైన త్యాగరాజు క్షేత్రయ్యలకు మార్గదర్శకుఁడై కీర్తిం గాంచెను. అన్నమయ్య వెంకటేశ్వరభక్తుఁడు. త్యాగయ్య శ్రీరామ భక్తుఁడు. క్షేత్రయ్య గోపాలభక్తుఁడు. మువ్వురును తమారాధించిన స్వరూపములయందుఁ బరమేశ్వరునిఁ బ్రత్యక్షము చేసికొని యానంద మయులై సచ్చిదానందసాక్షాత్కారమును బొందఁగలిగిరి. మానవజన్మ మును సార్థకముగఁ జేసికొనిరి.

ఈకవి రచించినకీర్తనములలో జోలపాటలు, డిమ్మ్యాలపాటలు, తలుపులుదగ్గఱపాటలు, మేలుకొలుపులు, తుమ్మెదపదాలు, లాలిపదాలు

చిలుకపదాలు, కోకిలపదాలు, మంగళహారతులు, వెన్నెలలు మొదలగు ననేకవిధములగు గేయములను రచించి యనేకులకు మార్గదర్శకుఁడైన యీకవినిగూర్చి యెంతవ్రాసినను దనివిదీరదు—ఈకవి వేంకటాచల మాహాత్మ్యము, ద్విపదరామాయణమునుగ్రంథములనుగూడ రచి యించెనని యనిపదరు కాని నాకాగ్రంథములు లభింపలేదు.

శృంగారసంకీర్తనలు:—

ముఖారి—జంపెతాళం.

పల్లవి. జానామ్యహం తే సరసలీలాం
నానావిధ కపటనాటక సఖత్వం॥

చరణము. కిం కరోమి త్వాం కితవ పరకాంతాన
ఖాంకురప్రకటనమతీవ కురుషే
శంకాం విసృజ మమ సర్వం నకరుణం
కిం కారణం త్వైః ఖేలన మిదానీం॥
కిం భాషయసి మాం కితవ మానసతయా
డాంభికతయా విడంబయసి కిం
గాంభీర్య మావహసి కాతరత్వేన తవ
సంభోగ చాతుర్య సాదరతయా కిం॥
కిమితి మామనునయసి కృపణ వేంకటశైల
రమణ భవదభిమతసురత మనుభవ
ప్రమదేన మత్ప్రియం ప్రచురయసి మానహర
మమతయా మదన నిర్మాతా న కిం త్వమ్॥

కాంభోజి.

పల్లవి. తఱువాతి మాటలెల్లా దయ్య మెఱుంగు
యెఱుంగని దానంగాను యేమందునేను॥

చరణము. మంతనము లాడుకొంటా మంచముపై నేరుకొంటా
యంతతడవునుండరా యిద్దరు మీరు
అంతలో నేరాగాను ఆపెం జూపి యెవ్వతంటా
యెంతకెంత నన్నడిగే వేమందు నేను॥

అంగములొరసుకుంటా నాయములు ముట్టుకొంటా
యెంగిలి పొత్తందుకోరా యిద్దరు మీరు
సంగడి నేగూచుండరా సతి నాచెలి యనుచు
యింగితా నంబే రడిగే వేమందు నేను॥
రమ్మి కొంగిలించు కాయము లుబ్బించుకొంటా
యిమ్ములం గూడియుండరా యిద్దరు మీరు
పమ్మి నేదగ్గరగాను పైకొనికూడితి విట్టె
యెమ్మెల శ్రీవెంకటేశ యేమందునేను॥

అధ్యాత్మసంకీర్తనలు.

సామంతం.

పల్లవి. ఏవం శ్రుతిమత మిద మేవ త
ద్భావైతు మతః పరం నా స్తి॥

చరణము. అతులజన్మభోగసక్తానాం హితవైభవసుఖ మిద మేవ
సతతం శ్రీహరిసంకీర్తనం తద్వ్యతిరిక్తసుఖం వక్తుం నా స్తి॥
బహుళమరణపరిభవచిత్తానాం ఇహపరసాధన మిద మేవ
అహిశయనమనోహరసేవా తద్విహరణం వినా విధిరపి నాస్తి
సంసారదురితజాడ్యపరాణాం హింసావిరహిత మిద మేవ
కంసాంతక వేంకటగిరి పతేః పరిశంస్తవ పశ్చా దిహ నాస్తి।

వరాళి.

పల్లవి. ఏమి గలదిందు నెంత పెనంగిన వృథా
కాముకపురుషునకు గడ మొదలు లేదు॥

చరణము. వస్తిలోపలినూనెవంటిది జీవనము
విత్తుమీఁదట పొల్లువిధము దేహంబు
భక్తిసేయుట యేమి పాసిపోవుట యేమి
పొత్తులసుఖంబులకు వొరలుటలు గాక॥
ఆకాశపాకాశ మరుదైన కూటంబు
లోకరంజకము తమలోనిసమ్మతము
చాకిమణుగులఁజాడ చంచలపుసంపదలు

చేకొనిననేమి యివి చెదరిన నేమి॥
గాదె పోసినకొలుచు కర్మిసంసారంబు
వేడివిడువనికూడు వెడమాయ బ్రిదుకు
వేదనలనెడ తెగుట వేంక టేశ్వరుకృపా॥
మోదంబు వడసినను మోహంబు గనుట॥

శృంగారమంజరి:—

గతినొప్ప నిలువెల్లఁ గన్నులై యమరఁ
గాఁగినగందఁబు కిమ్మఁ బన్నీటఁ
దోఁగినచెంగావి దొడరి శైత్యమున
గ్రాఁగినహృదయంబు రతిరాజుచేత
మాఁగినమతియుఁ బ్రిమాదంబువలన
నీఁగినవగలును నేతాఁగిబుధార
లాఁగినతెప్పలు నైయున్నయింతి
గనుఁగొని కరుణావికాసచందికలు
నీలోత్పలాక్షిపై నిండంగఁ జల్లి
భామినియున్న పూఁబానుపు చేరి
చిట్టంటిచేతల సేదలు దీర్చి
చెదరినయలకలఁ జిక్కెల్లఁ దీర్చి
యెడలేనిపులకల నింపు పుట్టించి
కళలమర్మంబులకడ గానుపించి
యాలింగనాదిసౌఖ్యముల నొందించి
కరఁగించి మరగించి కలికిఁ గావించి
యుడివోని సురతాబ్ధి నోలలాడించి.

ఈమన్నయాచార్యుని నివాసము మొట్టమొదట కడపమండల ములోని రాజంపేటతాలూకాయందలి తాళ్ళపాక యనుగ్రామమని యు, నాగ్రామమునుబట్టియే వీరిగృహనామ మేర్పడినదనియు, నీతఁడు పిన్నవయసునందే స్వగ్రామమునువీడి తిరుపతికివచ్చి వెంక టేశ్వరభక్తుఁ డై కృమముగా వైష్ణవమతమునం దభిమానము హెచ్చినందున వైష్ణవ మతమును స్వీకరించె ననియుఁ దెలియుచున్నది.

ఈకవి చనిపోవునప్పుడు. శ్రీవెంకటేశ్వరునిపై ననుదినమును కీర్తనలను జేయుచుండుమని తనకుమారుడైన తాజ్జయిడై ననియు నాతీతి గనే పెదతిరుమలాచార్యులును తరువాతివారును కీర్తనలను రచించుచు వచ్చిరనియుఁ జెప్పెదరు.

ఈకవికాలములోఁ గర్ణాటరాజ్యమును, దేవరాయలు, మల్లికార్జునరాయలు, విరూపాక్షరాయలు, సాళువనరసింహరాయలు, తుళువనరసరాయలు, వీరనరసింహరాయలు, శ్రీకృష్ణదేవరాయలు అనువారలు పరిపాలన మొనర్చియున్నారు

ఇతఁడు "వెంకటేశ్వరా!" యనుమకుటముతో ౧౦౫ ఉత్పల చంపకమాలావృత్తములు గలయొకశృంగారశతకమును రచియించి, శ్రీయలమేలుమంగకుఁ గృతి యిచ్చెను. శతకాంత పద్యమిది.

ఉ. అమ్మకుఁ దాళ్లపాకఘనుఁ డన్నఁడు పద్యశతంబుఁ జెప్పెఁ గో
కొమ్మని వాక్ప్రసూనములఁ గూరిమితో నలమేలుమంగకున్
నెమ్మది నీవు చేకొని యనేకయుగంబులు బ్రహ్మకల్పముల్
సమ్మదమంది వర్ధిలను జవ్వనలీలల వేంకటేశ్వరా !

పెదపాటిజగన్నాథకవి యీశతకమునుండి యీక్రిందిపద్యమును నైకొని తనపరిబంధరత్నాకరమునఁ జేర్చుకొనియెను.

చ. అరిసెలు నూనెబూరెలును నెయ్యములుఁ బక్కెరమండెగల్ వడల్
బురుడలు వాలమండెగ లపూపము లయ్యలమేలుమంగ నీ
కరుదుగ విందుఁ బెట్టెఁ బరమాన్నశతంబుల సూపకోట్లతో
నిరతవినిర్మలాన్నముల నేతులసోనల వేంకటేశ్వరా!

ఈశతకమందలి ప్రథమపద్యమిది:—

ఉ శ్రీసతి నీల జాంబవతి శ్రీయమునాసతి సత్యభామ రా
తీసతి రుక్మిణీరమణి దేవియిలాసతి వీరలందఱున్
జేసినసేవఁజేసెదను జేకొను శ్రీయలమేలుమంగ నీ
మూసినముత్యమై యురముముంగట చెంగట వేంకటేశ్వరా!

ఇతని పదకవిత్వము నీతని పౌత్రుఁడైన చిన్నన్న మిక్కిలిగాఁ గీర్తించి యున్నాఁడు.

73 పిడుపర్తి నిమ్మనాథుఁడు (నిమ్మయార్యుఁడు)

పాలకురికిసోమనాథకవికిఁ బ్రియశిష్యుఁడై యిఁదులూరిఅన్నామాత్యునిచే డోకిపఱ్ఱును నగ్రహారముగా గ్రహింపఁబడిన పిడపర్తి శివరాత్రికొప్పయ్య కీనిమ్మనాథుఁడు మనుమనిమనుమఁడు. ఆడోకిపఱ్ఱును ప్రౌఢదేవరాయనిచే మరలసంపాదించిన పెదసోమయ్య కీతఁడు పౌత్రుడు. ఈకవితండ్రిపేరు పినసోమయ్య. గురుదీక్షాబోధను ద్విపదగా రచించిన పిడపర్తి(మొదటి)బసవకవికీతఁడు పెదతండ్రికుమారుఁడు. పద్యబసవపురాణమునురచించిన పిడపర్తిసోమనాథున కీతఁడు పెదతాతమనఁడు. ఈసోమనాథుఁడు తనపద్యబసవపురాణమునం దీనిమ్మనాథుని గూర్చి యిట్లు వ్రాసియున్నాఁడు.

సీ. శ్రీమన్మహాలింగసేవాసముద్భూత
పరమసుఖామృతవరపయోధి
కలితచతుష్షష్టికాలశివార్చనా
మహనీయనిష్ఠాసమన్వితుండు
భవిపాకవర్జన ప్రథితసువ్రతనిత్య
పావనచిత్తార్ద్ర భవ్యమూర్తి
శుద్ధాత్మ పిడుపర్తిసోమయదేశిక
సత్పుత్రిఁ డష్టభాషావిదుండు

తే. భవుల కెన్నఁడు కవితచెప్పనిఘనుండు
కాంక్ష లుడిగినసమలోష్టకాంచనుండు
శాంతిదాంతిమయస్వాంతసంయుతుండు
జగతిఁ బెంపారు నిమ్మయాచార్యవరుఁడు.

ఇందలి "అష్టభాషావిదుండు" "భవులకుఁ గవిత చెప్పనిఘనుండు" అను వాక్యము లీనిమ్మనాథుఁడు కవియని చెప్పుచున్నవి కాని యీతఁడు రచించినగ్రంథము లేవియో తెలుపుటలేదు. ఈనిమ్మయాచార్యుఁడు క్రీ.శ. ౧౩౯౦-౧౪౪౦ కాలమువాఁడు.

మదరాసు ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారమున "నిజలింగచిక్కయ్యకథ" యను యక్షగాన మొకటి యున్నది. ఆభాండాగారమునం

దలిపుస్తకములపట్టికలో నాగ్నంథకర్త పిడుపర్తినిమ్మనాథుడని వాని యుచు నీక్రిందిపదములనుదావరించియున్నారు. ఈగ్రంథపత్రితు లా భాండాగారమున నాఱున్నవి. (R. 279. D. 1891 to 1895) అందొక దానియందు బ్రౌనుపండితుడు ఇంగ్లీషుభాషలోఁ గథాసంగ్రహమును వ్రాసియుంచెను.

"గగనరూపగు చుండి కలికేశుపేర
శంకరపిడుపర్తి చతురకవిత్వ
పారాయణుండు పర్వతలింగఘనుఁడు
నెరయంగ పిడుపర్తి నిమ్మనాహ్వాయుఁడు
చిరతరనిజలింగచిక్క-న్న ....."

ఈద్విపదలనుబట్టి యీగ్రంథము చుండిగ్రామమందలి కలికేశ్వరున కంకితము చేయఁబడినట్లును, కవితండ్రిపేరు పర్వతలింగమైన ట్లును దెలియుచున్నది. చుండియనుగ్రామము నెల్లూరుమండలమునం దున్నది. కానిపిడపర్తినిమ్మనాథునినివాసము నిజామురాష్ట్రలోనిపిడ పట్టు. అచటనున్నవాఁడు నెల్లూరుమండలమందలిచుండికేవుని కంకిత మెసంగుట పొసంగదు. నిజామురాష్ట్రమున చుండి యనుగ్రామ మం డ్రనేమో తెలిసికొనవలసియున్నది. అయినను పిడపర్తినిమ్మయూర్యుని తండ్రిపేరు పినసోమయ్యగాని పర్వతలింగము కాఁడు. కావున నాగ్రంథ కర్త యీనిమ్మయూర్యుఁడనరాదు.

రెగళిగనిమ్మనాథుఁ డనునొకకవి గురునంబిచరిత్ర మనునొక యక్షగానమును రచించిరాచవీటియందలి వీరభద్రేశ్వరునికంకితము చేసెను. దానిపత్రితులు మూఁడు మదరాసుప్రాచ్యలిఖిత పుస్తకభాండా గారము నందున్నవి (D No. 1870, 1871, 1972) ఆనిమ్మనాథుఁడే పైని వ్రాసిననిజలింగచిక్క-య్యకథను రచియించెననియు, పిడపర్తినిమ్మన రచియింపలేదనియు నానమ్మకము. గురునంబిచరిత్రగ్రంథాంతమందలి యీక్రిందిద్విపదలను జూడుఁడు.

"ననిదక్షయజ్ఞాపహారునిపేర
మునుకొని విశ్వతోముఖమూర్తిపేర

వలనగు కళ్యాణవాసునిపేర
వినుతింప శ్రీరాచవీటినివాస
ఘనుభద్రకాళికాకాంతునిపేర
నంకితంబుగ సదాచారైకవర్తి
శంకరపిడుపర్తి సద్గురుమూర్తి
కరజాతుఁడగు చుండికలికేశుపేర
పరకపీశ్వరుఁడు పర్వతలింగసుతుఁడు
నిరుపమరెగళిగ నిమ్మనాథుండు
నరసురాద్భుతగురునంబిచరిత్ర
యుత్కృగానము చేసె ననుపమప్రీతి
దక్షత నాచందరాతారార్క-ముగను
నిది విన్నఁజదివిననీప్సితార్థములు
సదమలమతులకు సమకూర్చు శివుఁడు.

ఈద్విపదలును పైనవ్రాసినద్విపదలును నొక్క-పోలికగా నున్నవి. ఇవి వురును బర్వతలింగపుత్రుఁడే. ఈద్విపదలలోకొంచెము పొరపాటున్నట్లు కన్పట్టుచున్నది చుండికలికేశుఁడు శంకరపిడుపర్తిగురుమూర్తి కరసం జాతుఁడగుట అసంభవము. చుండికలికేశుఁడు మానవవ్యక్తి యనుట కవకాశములేదు. గురునంబిచరిత్ర గ్రంథాదిని—

క. భవళగిరి సన్నివాసుని
భవోరగభూషితాంగు భవభాంఘథరున్
భవళభసితతిర్పుండ్రుని
భవభాంగునిఁ జుండికలిక్-దైవముఁ గొలుతున్.

అనిచెప్పియుండుటచేఁ జుండికలికేశుఁడు దైవమనియునిమ్మనాథుఁ డాత నిభక్తుఁడనియు స్పష్టమగుచున్నది. రెగళిగనిమ్మనాథుఁడు పర్వతలింగ ము పుత్రుఁడనియు, పిడపర్తిశంకరగురునిశిష్యుఁ డనియు నీతఁడే నిజ లింగచిక్క-య్యకథనురచియించి చుండికలికేశునకును గురునంబిచరిత్ర మునురచియించి రాచకొండవీరభద్రదేవునకును. నంకిత మొసంగెనని యు మనము నిశ్చయింపవచ్చును. రాచకొండ నిజామురాష్ట్రములోని

దనుట నిశ్చయము. పిడుపర్తివంశములోనివాఁ డైనశంకరగురుపును నాతనిశిష్యుఁ డైనరెగళిగ నిమ్మనాథుఁడునుగూడ నిజామురాష్ట్రవాసు లనియుఁ జుండిగాని మము నిజామురాష్ట్రమునకే రాచకొండ సమీప మున నుండుననియు నిర్ధారణము సేయవచ్చును. రెగళిగనిమ్మనాథుని చారిత్రమును వేఱుగ వ్రాసెదను.

74 పిడుపర్తి (మొదటి) బసవకవి

పిడుపర్తివారు మొట్టమొదట నియోగిబ్రాహ్మణులు. పిమ్మట పాలకురికిసోమనాథునకు శిష్యులై వీరశైవమతమునాశ్రయించినవారు. సోమనాథునకుఁ బ్రియశిష్యుఁ డైనశివరాత్రికొప్పయ్య కుబసవకవి మనుమనిమనుమఁ డై యున్నాఁడు. వీరివంశవృక్షము నీకిందఁ జిచ్చుచున్నాఁడను.





ఈకవికిఁ బితామహుఁడైన పెదసోమయ్య క్రీ. శ. ౧౩౬౦ ప్రాంతమున జన్మించెనని పాలకురికి సోమనారాధ్యునిచరిత్రమున (3 వ సంపుటము ౧౩౯ వ పుట) వ్రాసియున్నాఁడను. దానినిబట్టి యీకవి ౧౪౨౦ ప్రాంతమున జన్మించి ౧౪౪౦ ప్రాంతమునుండి గ్రంథరచనముఁ జేసియుండును. ఇతఁడు గురుదీక్షాబోధ, పిల్లనైనారుకథ, బ్రహ్మోత్తరఖండము మొదలగు శైవగ్రంథములను రచియించియుండెను.

ఇతనికుమారుఁడైనసోమనాథకవి తండ్రిపోత్సాహముచేఁ బసవపురాణమును బద్యకావ్యముగా రచించి యందీకవినిగూర్చి యీక్రింది పద్యములనువ్రాసియున్నాఁడు. పైనిఁజూపిన వంశవృక్షమున కీపద్య బసవపురాణమే యాధారము.

సీ. గురునాథుఁ డగుపాలకురికిసోమేశుండు
చెప్పినకృతులెల్ల నిప్పుడమిని
బ్రకటింప వచ్చినపరిత్యక్తబసవేశు
డని భక్తజనులు వినుతి సేయ
భక్తిమర్మములు దప్పకయుండ నర్థముల్
చెప్పి శిష్యులను రక్షింపనేర్చు
నొనర దీక్షాబోధయును పిల్లనైనారు
కథయు బ్రహ్మోత్తరఖండమునను
తే. నాదిగాఁగల శివరహస్యములు పెక్కు
శివకవులు మెచ్చ ద్విపదలు చేసి భక్తి
సభల వెలయించి మించినసజ్జనుండు
బంధుసురమణి పిడుపర్తి బసవశౌరి.

సీ దక్షిణకర్ణాటాంధ్రయవనభూములఁ బేళ్ళ
గొన్నాఁడు పెక్కు-లు సన్నుతముగఁ
దలయెత్తినది మొదల్ ధరగల్గుమర్గాధి
పతులచేఁ బూజలు వడసినాఁడు
కాలకంఠరుని సత్క-మలంబుఁ బూజించుఁ
బంచాక్షరిజపించుఁ బాయకెపుడు
భవిపాకవర్జితపవిమలవ్రతుఁ డన్య
మంత్రాంగదాహముల్ మానినాఁడు

తే. కవిత భవ్యులకుఁ జెప్పనిసవినయుండు
బంధుజనములఁ బోవిఁ బాల్పడ్డవాఁడు
నిత్యజంగమపూజనానిర్వృతసుబుద్ధి
వసమె పొగడంగఁ బిడుపర్తి బసవఘనుని

గీ. అట్టిబసవనార్యుఁ డతులశివార్చనా
రతుఁడు ధర్మయుతుఁడు వ్రతియు నైన
వీరనకోటిమల్లవిభుపుత్రినాగాంబఁ
దగవివాహమయ్యెఁ దత్పురంధ్రి.

సీ. పాణిగ్రహనాజ్ఞకు నడు గెన్నఁడునుదాఁట
దత్తమామలసేవ నర్థిఁజేయుఁ
గలలోనైనను గల్లలాడద యెప్డు
వేదసాదలఁజాలనాదరించుఁ
బతిభక్తి గలపుణ్యసతులఁ బెద్దఁగఁజూచుఁ
గులటలఁ గన్న దవ్వులఁదొలంగుఁ
బతిసోదరులకడ భయభక్తిఁజరియించుఁ
గోడండ్రి నేరాండ్రిఁగూడి మెలఁగు

అ. శమదమాపయుక్త శాంభవపదభక్త
పుత్రిపౌత్రిముఖ్యభూరిసఖ్య
పుణ్యగణ్యగాత్రి భూరిక్షమాధాత్రి
సన్యగుణకదంబ నాగమాంబ.

ఈపద్యములనుబట్టి కవిసమర్థతయు, శీలమును, కవిరచించిన గ్రంథనామములును దెలియుచున్నవి. ఈకవిరచించినగ్రంథములన్నియు ద్విపదకావ్యములు. వానిలో గురుదీక్షాబోధ మాత్రమే ముద్రిత మైనది. తక్కినగ్రంథములిపు డెచ్చటను గన్పట్టుటలేదు. గురుదీక్షా బోధలోఁ గవి తనునుగూర్చి యిట్లు చెప్పుకొనియున్నాఁడు.

"పిన్నపాయమునఁ జెప్పితి శివకథలు
పిన్నన తెనుఁగునఁ బదరితికొన్ని
నడివయసునఁ బిల్లనయనారుచరిత
నుడివితి ద్విపదగా సూక్తులను
కాల మాసన్నంబు గాకటమునెన్ని
లాలితకావ్యకళాపాఢిఁ బేర్మి
సకలాగమపురాణసమ్మతమైన
యొకశివకథ నింక నొనరింపవలయు.

ఈగ్రంథమును దెలుఁగున రచింపఁజేయుమని వీరభూపాలుఁ డను వానితోఁగర్ణాటదేశమునందుఁడి శైవాగమవేది యైనవీరశైవదేశికుఁడు వచ్చిచెప్పెననియు నాభూపాలునిప్రార్థనపైఁ దానీగ్రంథమును రచి యించితిననియుఁ గవి కృత్యాది నీక్రిందిద్విపదలలోఁ జెప్పియున్నాఁడు.

"తెలుఁగుకవిత్వంబు తేటగాఁజెప్పు
బలియుండు పిడుపర్తిబసవనాహ్వయుఁడు
వానిచేఁ జెప్పింపవలయు నీచరిత
మారూఢి ద్విపదగా ననఁ దఃపోసి
వీరభాణాఢ్యమవిభుతిమ్మశౌరి
వీరభూపాలుండు వేడ్కఁ జెవార
ధీనిధి పిడపర్తిదేవతయ్యకును
మానిని మల్లమాంబకుఁ దనూభవుని
భవుభక్తులు నుతింపఁ బొల్పొడ్డసుకవి
భవులకు కవితఁ జెప్పనిశీలవంతుఁ
బరమమహేశ్వరపదసేవనైక
పరతంత్రపిడపర్తిబసవనాహ్వయుని.

ఈవీరభూపాలుఁ డేపరిదేశమునకుఁ బ్రభువో తెలియదు. ఇతని తండ్రి తిమ్మశౌరి యనియుఁ దాతవీరభాణుఁ డనియు, సూర్యవంశీయుఁ డనియు (రాజతేజుండు ప్రగహరాజునంశజుఁడు) భరద్వాజగోత్రుఁడనియు మాత్రమే కవి యీగ్రంథమునఁ జెప్పియున్నాఁడు. కర్ణాటకమునుండి వచ్చి వీరశైవుఁ డీగ్రంథమును రచింపఁజేయుమనియితనితోఁ జెప్పియుండుటచేతను కవి, నిజాముర్రాష్ట్రమందలి పిడపఱ్ఱునివాసుఁడగుటవలనను, నీవీరభూపాలుఁడుకూడఁ బ్రస్తుతమునఁ దెలంగాణమనిపిలువఁబడియెడి నిజాముర్రాష్ట్రీయాంతర్భాగమున నేపరిదేశమునఁనో చిన్నసంస్థానాధిపతియైయుండునని తోఁచుచున్నది వీరభూపాలీయమను నీకలక్షణగ్రంథముకలదు ఆవీరభూపాలు డీశఁడేమో యనిసంశయము కలుగుచున్నది ఈవిషయమునుగూర్చి తరువాతవ్రాసెదను.

కైరియపద్మరసు అనుకన్నడకవీశ్వరుఁ డీగ్రంథమును మొదట సంస్కృతమునను బిమ్మటఁ గర్ణాటకమున రగడగనురచియించెననియు దానిని దా నాంధ్రీకరించితిననియుఁగవి యీక్రిందిద్విపదలలోఁ నుడివియున్నాఁడు.

"భావింప నాజిహ్వ పావనంబయ్యె
భావశుద్ధుఁడు కైరియపద్మరసు తొల్లి
అకలంక వేదవేదాంతసిద్ధాంత
సకలాగమగ్రంథజాలమ ల్లూర్చి
సరవి. గావించె దీక్షావిధానంబు
గరిమ నాసంస్కృతగ్రంథార్థ మెల్ల
వారికిఁ దెలియంగ వశముగాదనుచు
బోరున నయ్యర్థములు కన్నడమున
నెరవార రగడ గావించె గ్రంథములు
వరుస సాక్షులుగా వ్రాసి చూపుచును
జరిపినబహుశాస్త్రసారంబు గాని
నరులు చేసినకల్పనాకృతికాదు.
కృతులకైవడి చమత్కృతులు బుట్టించి
చతురలు చేసినచరితంబు గాదు

పరమరహస్యంబు భక్తిసాధనము
దురితదూరంబు ముక్తులకుమూలంబు
గావున నిట్టిదీక్షాబోధకవిత
గా వేడ్క- తెనుఁగున గావింపఁగంటి.

ఇతనికవిత్వశైలి తెలియుటకై కొన్నిద్విపదల నిట నుదాహరించెదను.

"గురునాథుఁడును ముముక్షులకును దీక్ష
కరుణించి గతిఁజూపఁ గలవాఁడు గాక
వివరింపఁ గులగోత్రవిద్య లేమిటికి
శివునట్లు మాయఁ బాసినమహాత్మునకు.
నెన్నఁగా శివతత్వ మెఱిఁగియే భక్తులఁ
జెక్కఁగఁదొల. గనేర్చినవారికంటెఁ
జిత్తంబు శివునిఁ గూర్చినవారికంటె
నిత్తెఱంగున గురువు లెవ్వ రున్నారు. ౧ ఆ.
సంగతరసములు జంగమనాథు
నంగీకరించిన పాణిలింగమున
కనురక్తి నర్పించునది జంగమున
కన్నయంబు రుచులు సమర్పింపుటయ్యె
గురువరునాజ్ఞ గల్గి భక్తులనిజభావ
భరితుఁడైయుండెడిభావలింగమున. 3 ఆ.

ఈకవినివాసము నిజాము రాష్ట్రమందలి పిడపర్తి అనుగ్రామము. ఇతనికుమారుఁడును మనుమఁడునుగూడ కవులైగ్రంథములను రచియించినవారు. వారిచారిత్రములను వేఱుగ వ్రాయుచున్నాఁడను. ఈ పిడపర్తికవులనివాసము గుంటూరుమండలమందలి పిడపర్తియై యుండునని కొంద ఱూహించిరి. కాని యంతకంటె నిజామురాష్ట్రమందలి పిడపర్తి యనుటయే సమంజసమని న్యాయభిప్రాయము. ఆకాలమున గుంటూరుమండలముకంటె నిజామురాష్ట్రమునందే వీరశైవమత మెక్కువవ్యాప్తినందియున్నది. అందుచే నిట్టిగ్రంథము లాప్రాంతమున రచియింపఁబడియుండునని నిశ్చయింపఁదగియున్నది.

75 పిల్లలమర్రి పినవీరన్న

వాణీకటాక్షము నందిన మహాకవివతంసులలో నగ్రగణ్యుఁడగు నీతఁడు అవతారదర్పణము, నారదీయపురాణము, మాఘమాహాత్మ్యము మానసోల్లాససారము, శకుంతలాపరిణయము, జైమినీభారతము అను గ్రంథములను రచియించి వాసిఁ గాంచియున్నవాఁడు. ఈతనిరచన ములలోఁ దుదిరెండుపుస్తకములు దక్క- తక్కినవి నామమాత్రావ శేషము లైనవి. ఆగ్రంథము లింతవఱకు బయలుపడకపోవుట యాం ధ్రులదురదృష్ట మనిచెప్పవచ్చును.

ఇతనిరచనములు

ఈకవి తానురచించినపుస్తకనామములను శకుంతలాపరిణయము నందలి యీక్రిందిపద్యమునఁ గృతిపతిశలుకులుగాఁ బ్రస్తావియున్నాఁడు.

సీ. రచియించినాఁడవు రమణీయ వాగ్గీతి
నవతారదర్పణం బభినవముగఁ
బలికినాఁడవు తేటపడఁ జేసి నారదీ
యము సత్కవిశ్రేణి యాదరింపఁ
జెప్పినాఁడవు శేముషీవిశేషంబున
మాఘమాహాత్మ్యంబు మంజుఘణిఁ
గావించినాఁడవు ఘనబుద్ధి మానసో
ల్లాససారము సముల్లసితశయ్య
భారతీతీర్థయతిసార్వభౌమ గురుకృ
పాతిశయలబ్ధకవితావిభూతిఁ గలిగి
గారవము గాంచినాఁడవు కవులచేత
విపులచాటూక్తినిర్ణిదగ్ధి ! వీరభద్ర.

గీ. కలదు చాలంగఁ బ్రేమ నీవలన నాకు
వేడ్క- నడిగెదఁ గవు లెల్ల వేడ్క-పడఁగ

షట్సహస్రికలోద్భవసచివులందు
సుకృతిగాఁ జేయు నాకొకసుకృతిఁ జేసి.

పైపద్యమున జైమినీభారతమును జెప్పలేదు. దీనినిబట్టి శకుంతలాపరిణయమునకుఁ బిమ్మట జైమినీభారతమును రచియించిన ట్లూహింపఁదగియున్నది.

పైనిఁబేర్కొనినగ్రంథములలో నవతారదర్పణమునకు మాఱుగా నవరసదర్పణ మనిశకుంతలాపరిణయముదిగ్విజయతి యందున్నది. గ్రంథము లభింపకపోవుటచే నిజమైనపే రిదియని స్పష్టము చేయఁజాలము. ముద్రాపకులు అవతారదర్పణమనుట కంకె నవరసదర్పణమనుటలో నర్థ మున్నదని యోచించికాఁబోలు పద్యములో నవరసదర్పణ మని యుంచి 'నవతార' పాఠము నాపుటకడుగునఁ జేర్చినారు నవరసశబ్ద మువలన యతిభంగముకాదాయని యనుకొని కాఁబోలు నటఁ బ్రశ్నార్థసూచకచిహ్నము (?) నుంచినారు. మొత్తముమీఁద నవతారదర్పణ మని యుండుటయే యుచితమని తోఁచుచున్నది. భగవంతునిదశావతారముల నందుఁ గవి వర్ణించియుండి నేమో ! ఈతనివంశీయుఁడగు పినమల్ల సోమయాజీసూత్యుఁడు తన సీమంతినీ పరిణయమున నవతార దర్పణ మనియే చెప్పియున్నాఁడు.

శకుంతలా పరిణయము

శకుంతలాపరిణయము నాల్గాశ్వాసములశృంగారప్రబంధము. శకుంతలాదుష్యంతులపరిణయగాథ యిందు వర్ణితము. కవిత మెట్లుండవలయునో కృతిపతిముఖమున శకుంతలాపరిణయమునం దీక్రిందిపద్యములలోఁ గవి జెప్పియున్నాఁడు.

శా. ప్రఖ్యాతంబన మిశ్రబంధమన నుత్పాద్యంబనంగాఁ దిథా
వ్యాఖ్యాతంబగు వస్తు వందు మఱి యధ్యాహారముం జేయఁగాఁ
బ్రఖ్యాతం బితివృత్త మైనకృతి చెప్ప న్వక్తకు న్రోతకు
న్విఖ్యాతిం గలిగించుఁ బుణ్యమహిమ న్విశ్వంభరామండలిన్.

క. శృంగారము ముఖ్యంబగు
నంగియు నంగములుఁ దలఁప నష్టరసములు
న్నాంగమగునేనిఁ డంకము
బంగారముతోఁడి యొఱి పబంధము లొందున్.

గీ. కథ పసిదియు మిగుల శృంగారవతియుఁ
బొగడంపంగ శ్రీమహాభారతమునఁ
గథితమైనశకుంతలాఖ్యానభంగి
నది పబంధంబుఁ జేయు పఖ్యాతి నొంద

సీ. సరవి పువ్వులుగ మూలకరి పెక్కు-తొఱఁగులు
విరుల నెత్తులుగఁ గావించినట్లు
కర్పూరకస్తూరి కావస్తువితతిచే
శ్రీఖండచర్చ వాసించినట్లు
ఒడికంబుగా గందవొడికి నానాసూన
పరిమళంబులు గూడఁబఱచినట్లు
సరఘులు వివిధపుష్పమరందలవములు
గొనివచ్చి తేనియఁ గూర్చినట్లు

తే. భారతప్రోక్తకథ మూలకారణముగఁ
గాళిదాసుని నాటకక్రమము కొంత
తావకోక్తికి నభివశీ వహింప:
గూర్మిఁ గృతిసేయు నాకు శాకుంతలంబు.

పైపద్యములలో నుడివినట్లు కథనుభారతమునుండి గైకొని మహా కవికాళిదాసు రచించినయభిజ్ఞానశాకుంతలనాటకమునందలి యితివృత్తా దులను దీసికొని యీకవి యీయుత్తమపబంధమును రచించెను. వ్యాసకాళిదాసులవిజ్ఞానమును గ్రహించి తనయసాధారణబుద్ధికౌశల్య ముచేవన్నెవెట్టి పినవీరన రచించిన యీ పబంధమునందలి కవిత్వము మృసుపదభూయిష్ఠమై హృదయంగమముగా నున్నది.

ఇతిహాసరూపముననున్న భారతమునందలి కథను దృశ్యపబంధ రూపమున నున్న కాళిదాసునాటకమునందలి కథను స్వీకరించి పబం-ధ

మున కనుకూలమగునట్లు కథలోఁ గొన్నిమార్పులనుగావించి ఈమహా కవి యీ కావ్యమును రచించెను. కా దాసు తననాటకమున కభిజ్ఞాన శాకుంతలమని పేరిడెను. శ్రీనాథుఁడు నైషధమునకు శృంగారనైషధమని పేరిడినట్లే యీతఁడీశాకుంతలమునకు శృంగారశాకుంతలమని పేరిడియెను. భారతమున శకుంతల జననాదివృత్తాంతమును దుష్యంతునకు శకుంతల స్వయముగనే చెప్పి తనకుమారుని యువరాజునుగాఁ జేయఁ గోరెను. కాళిదా సీకథను శకుంతలయొక్క చెలికత్తెలచేఁ జెప్పించెను. పినవీరన తనకావ్యమునఁ గణ్వశిష్యులచేఁ జెప్పించెను. శకుంతలను దుష్యంతుఁడు మరల గ్రహించుటకు భారతమున నాకాశవాణియు నాటకమున నుంగ రమును బ్రిబంధమున నీరెండునుగూడఁ గారణములైనవి. ఇట్లే మఱికొం డుమూఁడువిషయములలోఁ బినవీరన మార్పులను గావించెను. వీనియు చితానుచితములవిమర్శించుట కిట తావుచాలదు ఇట్టివిమర్శనములను జేయఁబూనినచో నీగ్రంథము చాల పెద్దదగును. దేశకాలపాత్రాను సారముగఁ గవులు కావ్యనిర్మాణమును జేయుచుందురు. వాననన్నిటిని దెలుపుచుఁ గావ్యవిమర్శనముచేయుట కీగ్రంథ ముద్దేశింపఁబడలేదు. పినవీరనకవిత్వ మనర్గళధారకలిగి సమసంస్కృతాంధ్రపదసంయుతమై మనోహరముగా నున్నది.

శకుంతలా పరిణయకృతిపతి—చిల్లర వెన్నయమంత్రి

ఈశకుంతలాపరిణయము నీతఁడు చిల్లరవెన్నయమంత్రి కంకి తము చేసెను. కృతిపతి కౌండిన్యగోత్రుఁడు; ఆఱువేలనియోగిబ్రాహ్మ ణుఁడు; తండ్రినాగరాజు; తాత మేడనమంత్రి; ఎఱ్ఱయమంత్రి, వెన్న మంత్రి యనువా రీతనిపెదతండ్రిలు; వెన్నయ, మేడన, ఆడెన, ఎఱ్ఱన వీరభద్రుఁడు ననువా రీతనిసోదరులు. కృతిపతినివాసము సోమరాజుపల్లె. ఈగ్రామము నెల్లూరుమండలములోని బిట్రగుంటకు సమీపమున నున్నది. బిట్రగుంటయం దున్నభైరవస్వామి కృతిపతికి నిష్టదైవము భైర వస్వామిని గవి యీక్రిందిపద్యములో వర్ణించియున్నాఁడు.

సీ. పగడంపుఁ బగురుజొంపము సొంపు విహసింపు
కడునొప్పుఁ గుఱుచకొండజడలవాఁడు

విదియచందురుతోడ నీడుజో డాడెడు
రమణీయదంష్ట్రాంకురములవాఁడు
సీధుపానక్రీడఁ జెంగల్వపూఁజాయఁ
దొంగలించెడు కన్నుదోయివాఁడు
కొత్తనీలాలరంగునకు నించుక మించి
మెఱు గారు నల్లనిమేనివాఁడు

తే. పృథివి కవతంసమౌ నైనబిట్రిగుంట
దానకంబుగ నవతార మైనవాఁడు
భైరవస్వామి సకలసంపదల నొసఁగి
మనుచుఁ జిల్లర వెన్నయామాత్యవరుని.

కృతిపతినివాస మగుసోమరాజుపల్లిని గవి యీక్రిందిపద్యములలో వర్ణ నము చేసియున్నాఁడు.

సీ లవణాబ్ధివేలహేలాకాంచి యగునంధ్ర
ధరణిమండలికి ముత్యాలజల్లి
సంగ్రామపార్థరాజన్యరాజ్యశ్రీకిఁ
బెంపు మీఱిన జగజింపువెల్లి
దాతలు సముదంచితప్రసూనములుగాఁ
గామితార్థము లిచ్చు కల్పవల్లి
యనునదినాల్గువిద్యలకు నపూర్ణఘం
టాపథం బైనపట్టనమత్తల్లి

తే. పంటనృపకౌస్తుభములకుఁ బాలవెల్లి
కదనజయలక్ష్మి తొలుచూఁలు గన్నతల్లి
నిపులభుజగర్వదర్పితవిమతిరాజ
రాజహృద్బల్లి సోమరాజుపల్లి.

క ఆనగరము పైతామహ
మైననిజస్థానముగ సమంచితలక్ష్మిం
దానొంది మంత్రి మేడన
జానుగ భజియించె సప్తసంతానములన్.

పైపద్యమునందలి పంటనృపకౌస్తుభశబ్దము, ఈగ్రామము పంటరెడ్డి ప్రభువు పరిపాలనముక్రింద నున్నట్లు సూచించుచున్నది. కృతిపతిని నాతనివూర్వులను రాజాస్థానములయందు మంత్రులని యనేకపద్యములలో వర్ణించియున్నను, వా రేభూపతులకడ మంత్రులుగ నుండిరో చెప్పకపోవుటచే, వారొకప్రభువును గొలిచియుండలేదనియు, భూస్థితి గలవారై స్వతంత్రజీవనము చేయుచు, రాదకార్యములయందుఁ బ్రభువులకుఁ దోడ్పడుచుండువారనియు నూహింపఁదగియున్నది. కృతిపతిని, దత్పూర్వులను వర్ణించినముప్పదిపద్యములలోను, జాగ్రత్తమున కుపయోగించునంశములు లేనందున వానినివిడచి కృతిపతినివర్ణించిన రెండుపద్యములనుమాత్రము మీకిందవ్రాయుచున్నాఁడను.

నీ. విలసితం బైనకావలి వెన్నమారాధ్య
మణిద త్త యగుశైవమంత్రిశ క్త
సమధికస్ఫూర్తితో శాశ్వతైశ్వర్య
బీజం బైనశంభుపూజాఫలంబు
పరిమథాధిపతి.గూర్చి భక్తితోఁ గావించు
సోమవారవ్రతసుకృతగరిమ
యన్నమాంబిక కంధరాంతరంబునఁ జాల
శోభిల్లు మంగళసూత్రిలక్ష్మి

తే. సకలసౌభాగ్యములకును సాధనములుఁ
గారణంబులు; దగుబోధకములు గాఁగ
సచివసంఘంబులోనఁ బ్రశస్తిఁ గాంచె
విశ్వనుతకీర్తి చిల్లర వెన్నమంత్రి.

మ. వెలయం జిల్లర వెన్నయప్రభుఁడు దావేదోక్తసంసిద్ధివే
ళలఁ బ్రాసాదపుఁబంచవర్ణమునఁ గాలగ్రీవుఁ బూజింపఁగా
నలవాటై మఱి యొండెఱుంగవు తదీయశ్రీనివాసంబునం
బలుకుం బంజరశారికాశుకములు స్వంచాఱురీమంత్రిమున్.

ఈపద్యములనుబట్టి యీవెన్నమంత్రి శివారాధనతత్పరుఁడనియుఁ గావలివెన్నమారాధ్యునిచే మంత్రోపదేశము నొందినవాఁడనియుఁ దెలియుచున్నది.

జైమినిభారతము

ఇందుఁ గవిత్వలక్షణమును

ఉ. అల్లనవిచ్చు చెంగలువలఁదు రజంబను కప్పురంబుపైఁ
జల్లఁగఁ జల్లనై వలచుసౌరభముల్ వెదజల్లుభావముల్
పల్లవహస్త చన్నుఁగవ పయ్యెద జీబుగఁ దోఁచుభాతిగాఁ
బిల్లలమఱ్ఱి వీరన యభిజ్ఞుఁడు చెప్పఁగనేర్చు కబ్బముల్.

అని చెప్పియుండెను. ఆవిధముగానే యీతనికవిత్వము సౌరభములను వెదజల్లుచు నాకర్షణీయముగా నుండును. సంస్కృతభాషలో జైమిని మహర్షి వ్యాసభారతమువలెనే యొకభారతమును రచించెనని చెప్పుదురు. కాని యీతఁడు వ్యాసశిష్యుఁడగుజైమినికాఁడు జైమినికవి మహారాష్ట్రదేశస్థుఁడగునొకబ్రాహ్మణుఁడై యుండునని శ్రీకీర్తికుమ్మ అచ్యుతరావుగారు రచియించియున్నారు. (భారతి పుటవ మాఘ మాసము.) కాని యది యిప్పు డెచ్చటను లభించుటలేదు. అశ్వమేధపర్వ మొకటిమాత్రము ప్రచారములో నున్నది. దానినే పినవీరన యాంధ్రీకరించెను. సంస్కృతాశ్వమేధపర్వము నాకు లభింపకపోవుటచే నాంధ్రీకరణ మెట్లున్నదియుఁ జెప్పఁజాలను వ్యాసభారతాశ్వమేధపర్వము కంటె నిందుఁ బెక్కుకథ లధికముగా నున్నవి. (పినవీరన కవి వయసు చెల్లినపిమ్మట ననుభవజ్ఞాన మధికమైనతరువాత రచించిన దగుటవలనఁ గాఁబోలు శకుంతలాపరిణయముకంటె జైమినీభారతరచన ము పౌఢమై మనోహరముగా నున్నది. లక్షణగ్రంథకర్తలగ్రంథములనుండి పెక్కుదాహరణము లను గ్రహించి యుండుటచే నీతఁడు లాక్షణికకవులలో నెగ్గదగినవాఁడు. ఈతనిగ్రంథములయందు వ్యాకరణ మంగీకరింపనిప్రయోగములు కొన్ని యచ్చటచ్చటఁ గానవచ్చుచున్నవి కాని లక్షణవేత్తలు వానిని నెరసులుగాఁ బరిగణించియుండిరి.

కవిత్వముయొక్కయు జైమినిభారతముయొక్కయుఁ బ్రాశస్త్యమును గృతిపతిముఖమున నీక్రిందిపద్యములలోఁ జెప్పియున్నాఁడు.

ఉ. ఆదట సప్తసంతతులయంచను నొక్కొకకాలమందు వి
చ్ఛేదము గల్గు నాటికిఁ జెప్ప విశేర్యయ మేయుగంబునన్

లేము కవిత్వసంతతికి నిక్కము తత్కవితావిలాసమున్
జాతులు నిష్పత్తివము ప్రసాదము నౌ హరికీర్తనంబునన్.

ఈ నామది నిరతము భారత
రామాయణకథలఁ బ్రేమరంజిలు నందున్
జైమినిభారత మనఁగా
భూమి నపూర్వము పురాణముల గణియింపన్.

తే. ఆపురాణంబు గనఁ దెనుఁ గయ్యెనేనిఁ
జెప్పనేర్చినకవియుఁ బ్రసిద్ధుఁ డేనిఁ
దెనుఁగు నుడికారమున మించు గనియెనేనిఁ
గుందనము కమ్మవలచినచంద మగును.

జైమినిభారత కృతిపతిసాళువ నరసింహరాయలు

ఈజైమినిభారతమును గవి సాళువనరసింహరాజున కంకితము చేసెను. ఈనరసింహరాజు చంద్రవంశపురాజులలోనివాఁ డనిచెప్పుచు నాతనివంశము నీకవి యిరువదిపద్యములలో వర్ణించియున్నాఁడు. ఈసాళువవంశపురాజులతోఁ గవులచారిత్రమున మనకప్పుడప్పుడు పనియుండును కావున జైమినీభారతము ననుసరించి సాళువవంశవృక్షము నీకిందనిచ్చుచున్నాఁడను.

సాళువవంశవృక్షము





ఈవంశవృక్షములోఁ గనుపఱిచినసాళ్వమంగు, మహమ్మదీయులనుజయించి సాంపరాయనికి రాజ్య మొసంగి సాంపరాయరాజ్యస్థాపనాచార్యబిరుదమును వహించిన ట్లీక్రిందిపద్యములవలనఁ దెలియుచున్నది.

సీ దురములో దక్షిణాసురత్రాను నెదిరించి
కొనివచ్చి సంపరాయనికి నిచ్చి
సామ్రాజ్యమున నిల్పి సంపరాయస్థాప
నాచార్యబిరుదవిఖ్యాతిఁ గాంచె
శ్రీరంగవిభుఁ బ్రతిష్ఠించి యర్వదివేలు
మూడ లద్దేవు నుమ్మడికి నొసఁగె
మధురాసురత్రాణు మడియించి పరపక్షి
సాళువబిరుదంబు జగతి నెరపె

తే. గబ్బితనమునఁ దేజిమొగంబు గట్టి
తటిమి నగరంపుగవఁకులు వింతగఁ దోలి
తాను వేసినగారు నుద్దవిడిఁ దెచ్చె
సాహసంబున నుప్పొంగు సాళ్వమంగు.

ఈసాళ్వమంగు తిరుమలశ్రీవెంకటేశ్వరునగోపుర విమానమునకు బంగారపుశిఖర మెత్తించి వేయించిన శిలాశాసనము తిరుమలదేవాలయముయొక్క రెండవప్రాకారమందలి లోపలిగోపురమున కుత్తరపు గోడయం దున్నది. అందిట్లు వ్రాయఁబడియున్నది.

"స్వస్తిశ్రీ జయాభ్యుదయశకవరుషంబులు గతంబగు నేంటి విశారిసంవచర ఆషాడశుద్ధదశమిమందవారాన స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర మిూసరగండ మంగిదేవమహారాజులు తిరుమలదేవర కుపదినగగు సువర్ణాదిశిఖరమును ఎఱించెను. మంగళమహాశ్రీశ్రీశ్రీ" దీనిని

బట్టి యీసాళ్వమంగు క్రీ. శ. ౧3౫౯ సంవత్సరపర్యంతము నంచుండి నట్లు స్పష్టము.

కృతిపతికిఁ దండ్రి యైనగుండరాజును బినతండ్రి యైనసాళ్వతిప్ప రాజును నీక్రిందిపద్యములలోఁ గవి వర్ణించియున్నాఁడు.

ఉ. వీరలలోన నగ్రజుఁడు విక్రమకేసరి గుండధారుణీ
ధారుఁ డుదారుఁ డాతనిపరీతాపము దిక్కులఁ బిక్కటిల్లు దు
ర్వారవిరోధివీరనగరంబులకున్ హరుకంటిమంట లై
వైరినృపాలసైన్యవనవాటికి దావకృశానుపంటలై.

సీ. అమితవైభవముచే నసమానసైభవ
కుశలాయుధుల నదిగ్రహాల కినచె
దోఃపరీతాపంబుచేఁ దులితపరీతాపదా
వానిలాప్తుల నరణ్యములఁ దోచె
వినుతిధైర్యంబుచే విఖ్యాతధైర్యమం
ధానాద్రులను సముద్రముల ముంచె
ఘనకీర్తిచే సముత్కటకీర్తిచందులఁ
గడకొండ యవలిచీఁకట్లఁ గలిపె

తే. నోర మీసరగండ కటారి సాళ్వ
పంచముం గా నినాదాదిభయదబిరుద
కాహళారావసంపాతకంపితారి
దీప్తబలసీరి సాళువతిప్పభూరి.

ఈసాళువతిప్పరాజు, కర్ణాటరాజ్యపరిభవును సంగమవంశజుఁడు నైన రెండవదేవరాయసోదరి హరియమ్మను బరిణయ మాడెనని చరిత్రకారులు వ్రాసియున్నారు.

పైయుత్పలమాలలో వర్ణితుఁడైనగుండరాజే జైమినిభారతకృతిపతి యైననరసింహరాయలకుఁ దండ్రి. తండ్రిపేరుతోఁగూడఁ జేర్చి యీతనిని సాళువగుండనరసింహరాయ లందురు.

సాళువనరసింహరాయలు

ఈసాళువవంశపురాజులు కర్ణాటప్రభువులైనసంగమరాజులయొద్ద దండనాథులై యుండెడివారు. ఈనరసింహరాయలనుగూర్చి కొమ్మూరాజు లక్ష్మణరావుపంతులుగారు మహామ్మదీయమహాయుగమనవా సినమాటనిట నుదాహరించెదను.

"ఈసాళ్వమంగరాజు పుత్త్రుడు గొతరాజు; అతనిపుత్త్రుడు గుండరాజు. ఇతడు ద్వితీయహరిహరరాయలయొద్ద మంత్రిగను దండనాయకుడుగను నుండెను. అతనికుమారులిద్దఱు. తిమ్మరాజు, నరసింహరాజు. ఈనరసింహరాజే ప్రస్తుతకథానాయకుడు. ఇతనితండ్రి యగు గుండమరాజు విజయనగరరాజునొద్ద దండనాయకుడుగా నుండి కొంత రాజ్యము సంపాదించెను. సాళువనరసింహరాజు విజయనగరరాజ్యము యొక్క తూర్పుభాగమునకంతటికిని అధిపతిగానుండి యనేకయుద్ధములలోఁ దనపరాక్రమముఁ జూపి సర్వజనులచే నాయకుఁడుగాఁ బరిగణింపఁబడుచుండెను. విరూపాక్షరాజశేఖరరాయలకాలములో నితఁడు ప్రబలుఁడయ్యెను. విరూపాక్షరాయలప్రభుత్వకాలములో నుత్కలదేశాధీశుఁడగు పురుషోత్తమదేవగజపతి విజయనగరముమీఁదికి దండెత్తిరాఁగా, ఈనరసింహరాజు వాని నోడించెను. ఇట్లీతనిబలము దినదినాభివృద్ధిఁ జెందుకాలములో విజయనగరరాజులు విషయలంపటులై తమబలమును గౌరవమును పోగొట్టుకొనుచుండిరి. కడపటిరాజగువిరూపాక్షరాయుల యెడఁ బ్రజలందఱికిని ద్వేషము కలిగెను శత్రువులను జయింపలేకపోయి, ప్రజల రంజింపలేకపోయి రాజును బరభక్షునిఁజేయుటయే మంచిదని తలఁచి, సాళువ నరసింహరాజు, రాజుయొక్క దుశ్చేష్టితములు ప్రజలకుఁ దెలిపియు, దండనాయకుల కెల్లరకు బహుమతులొసఁగియు నందఱిని వశపఱచుకొని, విషయానందములో నిమగ్నుఁడైయున్న రాజును పట్టుకొనుటకుఁ దనసేనానాయకుని ముందుపంపెను. ఈవార్త రాజునకుఁ దెలిసినను, ఆవిషయాంధుఁడు దానిని నమ్మక వర్తమానము తెచ్చినవానినే చంపించెను. సాళువ నరసింహరాజుయొక్క సేనాసవచ్చి కోట నాక్రమించుకొని, తన్నెదిరించువారెవ్వరును లేక లోనఁ

బ్రవేశించెను. అప్పు డా రాజు మేల్కాని తనకు సహాయముచేయువా రెవ్వరును లేరని చూచి, దిడ్డితోవను బాటిపోయెను. సాళువనరసింహా రాజు రాజ్యారూఢుడై విజయనగరసామ్రాజ్యమునకుఁ బ్రభువయ్యెను. ఈరాజు పరాక్రమశాలియగుటచే నంతకుఁ బూర్వ మన్యరాజులచే నాక్రమింపఁబడిన దేశమంతయుఁ దిరిగి సంపాదించెను. కాని యంత్య కాలము సమీపించుటచే ఉదయగిరి, రాయచూరు, గొండవీడు అను మూఁడు దుర్గములనుమాత్రము సాధింపలేక పోయెను అంచుచే నతఁడు మరణసమయమున నీ దుర్గములను మీరు తప్పక సాధింప వలయునని తన మంత్రి కాజ్ఞాపించెను. ఈ రాజు న్యాయపద్ధతిని కలవాఁడై ప్రజలను బుత్రులవలె రక్షించుచు, విద్వాంసులను మిగుల గౌరవించుచు నుత్తమప్రభువని వన్నెకెక్కెను ఈసాళువవారు తెలుఁగువారుగాఁ గానవచ్చుచున్నారు. ఎందుకనఁగా వీరికిఁ బూర్వపురాజులు కన్నడపువారయినను, ఈ వంశపువారు రాజ్యారూఢులయినప్పటి నుండియుఁ దెలుఁగువారికి నుత్సాహత్వ మొసఁగుటయుఁ దెలుఁగుకవులకు నాశ్రయ మిచ్చుటయుఁ దటస్థించెను. సాళువ నరసింహరాజు నొద్ద నాదెళ్ల చిట్టి గంగనామాత్యుఁడను నియోగిబ్రాహ్మణుఁడు మంత్రిగా నుండెను. ఈతని కాలమునఁ బిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడను విఖ్యాతకవి యీతని యాస్థానకవిగా నుండి జైమినీభారత మను గ్రంథమును రచించి యీతని కంకిత మిచ్చెను. ఈరాజు ౧౪౯౦ వ సంవత్సరము లోనో, అప్రాంతమునసో మరణ మొందెను."

పైనివ్రాసినచారిత్రికవిషయములు క్లుప్తముగాఁ బినవీరనకవి రచించిన యీక్రిందిపద్యములవలనఁ గూడఁ దెలియవచ్చుచున్నవి.

నీ హితరిపుక్షితిర్యుండయ్యు సామ్రాజ్యంబు
గరిమఁ జేయని నాఁటికడమ యొకటి
యోగీంద్రవంద్యుఁడయ్యును నుగ్రసేనుని
నోలగించిననాఁటి యొచ్చె మొకటి
భువనైకవీరుఁడయ్యును విభాకరతనూజు
తాఁపుఁ గోరిన నాఁటితక్కు వొకటి

యాదిలఱిక్కినాథుఁడయ్యును బలిదైత్యు
నముగఁబోయిన నాఁటిహైన్య మొకటి

తే. తలఁచి మూర్ధాభిషిక్తుఁడై ధరణిపతులు
గొల్వ నసహాయశూరత వెలసి దాన
శక్తి నవతార మెత్తిన శౌరిగాక
క్షితిపమాతుఁడె సాళ్వనృసింహవిభుఁడు.

సీ. తిగుళభూములు తెంకులుగఁ జరించివదొడ్డ
జెవులపోతులనెల్లఁ జెండినేచి
ఘనమైన కండకొవ్వునఁ బాఱు తెంచిన
యొడ్డిని పెనులావు లూడఁదన్ని
పఱి తెంచి చక్కఁగఁ బాలదుర్గముమెట్టి
సుడివడ్డచామలఁ జుట్టుముట్టి
పెనుగొండకడ వాలి పిక్కిళ్ళు మొదలైన
పశితిపక్షులను హతాహతము చేసి

తే సత్కవుల తుష్టిపడుల్చువసంతవేళ
రాయమిూసరగండ ధరావరాహ
విజయవిఖ్యాత గుండభూవిభు నృసింహ
సార్వభౌముని బిరుదైననాళువంబు.

మ. పతివారంబును నారసింహధరణీపాలుండు భూమిూసుర
పతతిం గామితవస్తుసంపదల సంభావించుచోఁ దత్కరో
ద్ధతదానాంబుసరిత్తటీతృణసుఖోదంచన్మృగీలోచన
ద్యుతు లిందీవరదామసంపదలఁ జేయున్ దిక్పతిస్త్రీలకున్.

మ. కనకాద్రిపతిమానధైర్య! జగదేకస్తుత్యసౌభాగ్య ! మో
హనలీలానవపంచబాణ ! నిజబాహాశౌర్యవీరావిరా
జనయోపాయవిహార ! బోనగిరి, చెంచీకొమ్మ, ధారాపురీ
పెనుగొండాద్యఖిలైకదుర్గహరణప్రేంఖత్ప్రతాపోదయా !

ఈ పద్యములను నాశ్వాసాద్యంతపద్యములనుబట్టిచూచినఁ గృతి
పతి యైననరసింహరాయలు దండనాయకుఁడుగా నున్నప్పుడుగాక, విజ

యనగరరాజ్యసింహాసనము నధిష్ఠించి మూర్ధాభిషిక్తుఁడై సార్వభౌముఁడనిపించుకొనినపిమ్మటనే జైమినిభారతము గృతినందినట్లు కన్పట్టుచున్నది. ఈనరసింహరాయలు క్రీ శ. 1487 లో విజయనగరరాజ్యమును సంపాదించె నని యీక్రిందిపంక్తులలో లక్ష్మణరావుపంతులుగారు వ్రాసియున్నారు.

"విమర్శకుఁడగువిరూపాక్షరాయనిని అతనిపెద్దకుమారుఁడగురాజశేఖరరాయలు చంపించెను (గరఁ2ల) ఇతనిని ఈతనితమ్ముఁడగుచెండవవిరూపాక్షరాలు చంపించెను. కాని యీభ్రాతృహంతకుని పరిపాలన ప్రజల కిష్టమైనది కాదు. అతనిదండనాయకుఁడగుసాళువనరసింహరాజు సర్వజనులు తనకు ననుకూలురుకాఁగా రాజును వెడలఁగొట్టి రాజ్యమును ఆక్రమించుకొనెను (గరఁ2)

కవికాలము

ఈనరసింహరాయలు శ్రీతిరుమలవేంకటేశ్వరస్వామిభక్తుఁడైనట్లును, ఆస్వామియనుగ్రహమువలననే యీతనిరాజ్య మభివృద్ధి నొందినట్లును గవిపంచమాశ్వాసాదిపద్యములోఁ దెలిపియున్నాఁడు.

క. శ్రీవేంకటాద్రినాథద
యావర్ధితరాజ్య సన్నతార్థిజనమహీ
దేవాగ్ర్యవైరినృపరా
జీవనికరచంద్ర నారసింహనరేంద్రా!

ఈనరసింహరాయలు శ్రీవేంకటేశ్వరస్వామికి మూఁడుపేట, మంగోలు, వెలఁడ ఆలిపురము ననుగ్రామములను, మరికొంతద్రవ్యమును సమర్పించి, శిలాశాసనములను వేయించియున్నాఁడు. ఆశాసనములను గ్రంథవిస్తరభీతిచే నిందు వ్రాయలేదు ఆశాసనములు క్రీ. శ. 1456, 1467, 1468 (2) 1478, 1485 సంవత్సరములలోనివి. ఇంకు మొదటిదైనశాసనములలోను నరసింహరాయలపరిశస్తి. "శ్రీమన్మహామండలేశ్వర మేదినీమీసరగండ కరాటిసాళ్వ సాళువగుండయ దేవమహారాజుతనయుఁడైననరసింహదేవరమహారాజు" అనియున్నది. 1485 సంవత్సరపుశాసనములో "వీరగుండతిమ్మపతికుమారు లగుశ్రీమన్

సార్వభౌమనరసింహరాయ"లనియున్నది. దీనినిబట్టి 1485 వ సంవత్సర మునాఁటికే నరసింహరాయలు విజయనగరమహారాజ్యపట్టభద్రుఁడయ్యె నని తెలియుచున్నది. కావున, పినవీరనకవి, జైమినీభారతమును క్రీ. శ. 1485 సంవత్సరమునకు బిమ్మటను 1490 వ సంవత్సరమునకుఁ బూర్వమునను రచియించె ననిస్పష్టమగుచున్నది. సార్వభౌమ మండలేశ్వరపదముల కంతగా భేదము లేదని యు నీరెండును సనూనార్థమునందే శాసనములలో వాడఁబడియెనని యు నందుచే దీనినిబట్టి జైమినిభారత రచనాకాలమును నిర్ణయింపరాదనియుఁ గొందఱనుచున్నారు కాని యీ తనివిషయమున నీభేదము పరిగణింపఁదగినదియే యని నాయభిప్రాయము.

నాకుఁ దెలిసినంతవఱ కీకవిరచనములలో నిదియే కడపటిది. కావున నప్పటి కీతని కేఁబది యఱువదిసంవత్సరము లుండియుండవచ్చు ను. అందుచేత నీతనిగ్రంథరచనాకాలము పదునైదవశతాబ్దియం దుత్త రార్ధమై యుండునని నిశ్చయముగాఁ జెప్పవచ్చును,

శ్రీనాథమహాకవి నైషధమునాంధ్రీకరించి పినవీరనకవికిఁ జూపిం చినట్లును, అందలి "గమికర్మికృతన్నైకనీవృతః" అనువాక్యము నె ట్లాం ధ్రీకరించితివని యడిగి "గమికర్మికృతన్నైకనీవృతుఁడన్నె" యని చేసిన తెలిఁగింపును విని యాశ్చర్యము మొనర్చినట్లును నొకకథ ప్రచారములో నున్నది. ఇది కేవలము కల్పితము, నైషధాంధ్రీకరణము పూర్తియైన రెండుసంవత్సరములకుఁ బిమ్మటఁగాని పినవీరనకవి జన్మింపలేదు.

కవినివాసము

ఈతనినివాసస్థానమునుగూర్చి మనకు లభించినరెండుగ్రంథము లలోను గవియేమియుఁ జెప్పియుండలేదు. గృహనామమునుబట్టి నైజాం రాష్ట్రమునందలి పిల్లలమఱ్ఱియును, శకుంతలాపరిణయమునుబట్టి నెల్లూరు మండలమునందలి బిట్రగుంట పరిసరమునందున్న సోమరాజుపల్లెయునుఁ జైమినీభారతమునుబట్టి కర్ణాటరాజులకురాజధానీనగరమైన విజయనగర మును, నీకవినివాస మని నిర్ణయించుటకుఁ దగినపక్షదేశములు.

నాతలనాశ్రయించుసుకవులయొక్కయు, మధురసాస్వాదనమొ నర్చు పుష్పంధయములయొక్కయుఁ డెంకిపట్టులను గనిపెట్టుట సుకర

మగుకార్యము కాదు. ఈకవినివాసము సోమరాజుపల్లెయో తత్పరిసర గ్రామమో యైయుండునని శకుంతలాపరిణయపీఠికలో సరస్వతీపతికాధిపతులు వ్రాసియున్నారు. వా రట్లువ్రాయుటకుఁ గారణము, శకుంతలాపరిణయకృతిపతి నివాస మాగ్రామమై యుండుటయు నాగ్రంథమునం దాగ్రామమును గవి విశేషముగా వర్ణించుటయు నై యుండును కాని యంతమాత్రమునఁ గవినివాస మాయూరని నిశ్చయింపవలను పడదు.

ఈకవితండ్రి యైనగాద యోమాత్యునినివాసము పిల్లలమఱ్ఱియను గ్రామమని, యీవంశీయుఁడ ననిచెప్పుకొను పెనుమళ్లసోమయామాత్యుఁడు తనసీమంతినీపరిణయమందలి యీకింది పద్యములోఁ జెప్పియున్నాఁడు. ఇది సత్యమయ్యేనేని, పినవీరనజన్మస్థానము పిల్లలమఱ్ఱి యనుటకు సందియము లేదు.

సీ. కనివర్ణనీయుఁ డాగాదిరాజు వివేక
ఘనుఁడు పిల్లలమఱ్ఱి యనుపురమున
నధివసించుటఁ జేసి యాపేర విఖ్యాత
మై పరికాశించె నయ్యన్వయంబు
మహనీయకీర్తి నమ్మంత్రిశేఖరుఁ డంత
దనధర్మసతియందుఁ దగినయట్టి
సంతతి లే దన్నచింతాభరము పూని
యతిధైర్యసంపన్నుఁ డౌటకతన
శివునిగూర్చి తపంబు నేఁ జేసి పుత్రి
రత్నములఁ గాంతు నన్నట్టియత్నము గని
యాత్మగృహమున నన్నదానాదికార్య
భరము సోదరవర్గము పాలనునిచి.

పినవీరనకవియగ్రజుఁ డైనపెదవీరభద్రుఁడు కర్ణాటదేశమునకేఁగి డెబ్బదిరెండువేలసామంతుల కధికారియై రాయలవద్ద నున్న ట్లీకింది పద్యములలో సోమయామాత్యుఁడు చెప్పియున్నాఁడు.

సీ. అతిలాలితాకారు లాకుమారులు పెద
వీరభద్రు.డు పినవీరభద్రు.డ
న్ననామములచే నధికప్రసిద్ధులై
యభివృద్ధి గాంచి రనంతరమునఁ
బెదవీరభద్రు.డు పృథ్వీ ధీనుతకార్య
దక్షుఁడై కర్ణాటధరణి కరిగి
వాసిగా రాయసింహాసనమున నుండి
యధికులౌ రాయదాయాదులకును

మతిము డెబ్బది వేలసామంతులకును
దానె యధికారియై మహాస్థానులందు
సకలమంత్రివరేణ్యులు సన్నుతింప
భూనుతం బైనకీర్తివిస్ఫూర్తి గనియె.

దీనినిబట్టిచూచినను, పినవీరనకవినివాసము సోమరాజుపల్లియని స్థిరపడదు. శకుంతలాపరిణయరచనాకాలమున నెల్లూరుమండలము నందు పంటరెడ్డిప్రభువులు కవుల నాదరించుచుండుట నెఱింగి పినవీర భద్రకవి శకుంతలాపరిణయమును వారికిఁ గృతియీయదలంచి యచ్చటికి వచ్చి, నియోగిబ్రాహ్మణప్రభువైనవెన్నమంత్రి తనాదరించుటచేఁ దాత్కాలికముగఁ గొంతకాలము సోమరాజుపల్లి యందు డిన నుండి యుండును. పిమ్మటఁ గర్ణాటకమునకు వచ్చి జైమినిభారతమును రచించి సాళువనరసింహభూపతికిఁ గృతి నొసంగియుండును. ఈనని యన్నయైనపెదవీరన, యేకర్ణాటరాయలయొద్ద దండనాయకుడుగ నుం డెనో తెలిసికొనుటకుఁ దగినయాధారములు దొరకలేదు. కర్ణాటమును బాలించినసంగమవంశజు లగువిరూపాక్షరాయాదులయొద్ద నుండిన నుండవచ్చును. లేదా యీసాళువనరసింహరాయలయొద్ద నుండిన నుండవచ్చును.

కవిప్రభావమును దెలుపు కథలు

ఈకవిప్రభావమును సూచించుకథ లనేకములు కలవు. కాని యిందు రెండువిశేషప్రచారములో నున్నవి. ఈకవియన్నగా రైనపెద

వీరభద్రుఁడు జపముచేసికొనుచు నేకాగ్రచిత్తము లేనివాఁడై యప్పుడే తనభార్యకు నగలుచేయించువిషయము మనసునకు రాఁగా నందును గూర్చి యాలోచించుచుండె ననియు, నింతలో నెనలో పెద్దమనుష్యుఁ డొకఁడు వచ్చి పినవీరన్నను "మీరాయన్నగా రేమి చేయుచున్నా' రని' ప్రశ్నింప నాతఁడు జపము చేసికొనుచున్నాఁ డని చెప్పుటకు మాఱుగా మాయెుదినెగారికి నగలుచేయించుట కాలోచించుచున్నా రని ప్రత్యుత్తర మొసంగె ననియుఁజెప్పిరి.

సాళువనరసింహరాయలు జైమినీభారతమును రచించుటకుఁ గొంతకాలము గడు వాస్తంగె ననియు, నాకాలములోఁ బినవీరన గ్రంథరచనమునకై ప్రయత్నింపక విలాసముగాఁ గాలము గడుపుచుండె ననియు, నన్నగారు గడువు సమీపించుచున్నదని చెప్పినను లక్ష్యముచేయక కాలమును వ్యర్థముగాఁ గడపి, చేపటిదినమున గ్రంథమును సమర్పింప వలసినదినము కాఁగా నారాత్రి తనగది సలికించి ముగ్గు లేర్పరిపించి యావునేతితో దీపమును బెట్టిసరస్వతిని బ్రార్థించెననియు, నామె ప్రత్యక్షమై శతఘంటములతో గ్రంథమును రచించు చుండెననియు, బ్రాహ్మణసంతర్పణమున నొక్క-సారిగాఁ బూలు నములునప్పుడు కలుగునట్లున్న యాధ్వనినివిని యిది యేమియో యని పెదవీరభద్రుఁడు తలుపుసందునుండి చూడఁగా బావగారు వచ్చిరని చెప్పుచు సరస్వతి యదృశ్య యయ్యెననియు, నామె వాక్యంగా మిగిలిన స్వల్పభాగమును బినవీరన పూరించి మఱునాఁడు రాజసభకుఁ గొంపోయె ననియు గ్రంథరచనావిషయమున మాటపై మాటరాఁగా "వాణినారాణి" కాదా యని పినవీరన పలికినవాక్యములకు రాజును సభ్యులును గోపింప, సభలోఁ దెరవేయించిరేని వాణియే మీకుఁ బ్రత్యుత్తర మిచ్చు నని కవి యనియె ననియు రా జట్లుచేయింప సరస్వతి తనస్వర్ణకంకణహస్తమును దెరపైఁ జూపి "ఔను. ఔను"అని చెప్పెననియు నొకకథ పూర్వము నుండియుఁ జెప్పుకొనుచున్నారు. పినవీరనకవి భారతీమంత్రోపాసకుఁ డనియు, నా శుద్ధారగా కవిత చెప్పఁగలవాఁడనియుఁ జెల్లుట కీకథ నెవ్వరో కల్పించియుందురు. పినవీరనకవి భారతీమంత్రోపాసకుఁ డని జైమినీభారతమందలి యీక్రిందిపద్యము తెలుపుచున్నది.

సీ. పరిణవపీఠమున మంత్రిపరంపరలు గొల్వ
నుండు నేదేవి వేకోలగంబు.
బావజ్ఞులకుఁ బరాపశ్యంతి మధ్యమా
వైఖరు లేదేవి వర్ణసరణి
జపహారకీరపుస్తక విపంచిసమంచి
తంబు లేదేవి హస్తాంబుజములు
కుం దేందుమందారకందళీబృందంబు
చంద మేదేవి యానందమూర్తి

తే. కాంచె నేదేవి కాంచనగర్భచతుర
పూర్వదంతిక వాటవిస్ఫుటమనోజ్ఞ
చంద్రికాంతశిరోగృహస్థలవిహార
మన్మహాదేవి వాగ్దేవి నభినుతింతు.

ఈకవి యేశాఖాబ్రాహ్మణుఁడు ?

ఈపినవీరనమహాకవి బ్రాహ్మణుఁడు. ఏబ్రాహ్మణుఁడు ? ఏగోత్రి ముహాఁడు? అనువిషయములలోఁ బండితులు భిన్నభిప్రాయులై యున్నారు. కవిత్వవిషయమున నసమానప్రజ్ఞ గలవాఁడనియుఁ గవిత్రయ ములవారితోఁ దుల్యుఁ డనియు నాతనిరచనములే చాటుచున్నవి. ఆత డేశాఖవాఁడైనను, ఏగోత్రమువాఁడైనను, గవిత్వగౌరవమునకుఁ గొఱంత రానేరదు. అయినను శాఖాగోత్రములవిషయమున మూకీభావము వహించుటకంటె దెలిసినంతవఱ కున్నవిషయముల బాహటులనెదుట నుంచుట చరిత్రకారులపని కావున నాసంగతుల నిటఁదల్పి నిర్ణయము బాహకలోకమునకు విడచుచున్నాఁడను

ఈకవి తనసోదరునిగూర్చిగాని, తండ్రినిగూర్చిగాని, తనపూర్వ లనుగురించిగాని, మనకు లభించిన రెండుగ్రంథములయందుఁ బ్రత్యేక ముగ నేమియుఁ జెప్పియుండలేదు. ఈతని యితరరచనములగ్రంథముల కంటెఁ బూర్వరచనములు గనుక ప్రథమరచనలయం దేమయినఁ జెప్ప యుండెనేమో తెలియదు. అట్టిరచనలు లభించియున్నయెడల నీయభి ప్రాయభేదమున కవకాశమే యుండకపోవును. ఈతనిగద్యలలో "గాఁడె

యామాత్యపుత్ర" అనిమాత్రము వ్రాసికొనియున్నాఁడు. జైమినిభార తమందలిగద్య నీకిందఁ వ్రాయుచున్నాఁడను.

"ఇది శ్రీభారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్ర గాఁదెయామాత్యపుత్ర వినయవిద్యాసముద్ర పినవీరభద్రప్రణీతం బైనజైమినీభారతము" శకుంత లాపరిణయగద్యమునందు "వినయవిద్యాసముద్ర" యనుటకుబదులుగా "ఆగాధితామరవీరభద్ర" అనియున్నది. తక్కినదంతయు సమానము.

"అమాత్య" "మంత్రి" శబ్దములు నియోగబ్రాహ్మణసూచక ముగా గ్రంథములయం దుపయోగించుచుండుట సర్వసామాన్యవిష యము ఆపదవులను వహింపనివారికిఁగూడ నాపదముల నుపయోగిం చుట యనేకగ్రంథములలోఁ గాననగును. అందులకు శకుంతలాపరి ణయమే యొకనిదర్శనము. అమాత్యమంత్రిశబ్దములకు వ్యుత్పత్త్యర్థమేమి? ధర్మశాస్త్రములయందును రాజనీతిగ్రంథములయందును, నాశబ్దవా చ్యుఁ డెట్టివాఁడుగా నిర్ణయింపఁబడియున్నది? యనువిమర్శనముతో మనకిటఁ బ్రసక్తి లేదు. ఈశబ్దములు నియోగబ్రాహ్మణపరమున రూఢి యైయున్నట్లు బహుగ్రంథములవలనఁ దెలియుచున్నది. కావున నాయ ర్థమునే గ్రహించి విమర్శన మొనర్పవలసియున్నది. సామాన్యముగా వైదికబ్రాహ్మణులకుఁ బూజ్యార్థద్యోతకములగు "ఆర్య" "భట్ట" శబ్దము లను గ్రంథములయందు వాడుచుందురు. నియోగబ్రాహ్మణకవులలోఁ గొండఱికి "ఆర్య" "భట్ట" శబ్దము లుపయోగించినట్లు శ్రీనాథభట్టాదుల వలనఁ దెలియవచ్చుచున్నది. కాని "అమాత్య" "మంత్రి" శబ్దము లుప యోగించిన వైదికకవులు గానరారు. ఎక్కడనైన నొకరిద్ద ఱున్నను నది సామాన్యవిధి కాదు నియోగబ్రాహ్మణులలో నామాంతమున "రాజు" అనిచేర్చుట గన్పట్టును కాని వైదికబ్రాహ్మణులలో నట్టియాచారము గాన్పింపదు.

గాఁదెయామాత్యపుత్రుఁడ నని గద్యలో వ్రాసికొనియుండుటచే నీతఁడు నియోగిబ్రాహ్మణుఁ డని నిశ్చయింపవలసియున్నది.

ఇచ్చట సామాన్యవిధిని విడచి ప్రత్యేకవిధి నన్వయింపఁజేయ వలయు ననినచో గాఁదెయ వైదికబ్రాహ్మణుఁడై మంత్రిపదవి నధిష్ఠించి నట్లుచూపవలసియుండును. తనతండ్రియుఁ, దాతయుఁ గవులనిమాత్రమే

పినవీరన యీక్రిందిపద్యములోఁ జెప్పియున్నాఁడు. కాని మంత్రిత్వపదవి వహించినట్లు చెప్పియుండలేదు.

క. తాతయుఁ దండ్రియు నగ్ర
భ్రాతయునుం దాను భువనభాసురకృతిని
ఖ్యాతులు పిల్లలమఱ్ఱివి
ఖ్యాతునిఁ బినవీరు బోలఁగలరే సుకవుల్.

గాదెయ మంత్రిత్వమును వహించె నని చెప్పుటకుఁ దగినయాధారము లుగన్పట్టుటలేదు.

పినవీరనకవికి సమకాలికుఁడో, యించుకతరువాతివాఁడో యైన కొఱవిగోపరాజు పూర్వకవులను స్తుతించుటలో నియోగిబ్రాహ్మణక వులను మాత్రమే వర్ణించినయీక్రిందిపద్యములోఁ బిల్లలమఱ్ఱి పినవీరన్న నుగూడఁ జేర్చియున్నాఁడు.

చ. అనఘు హుళక్కిభాస్కరు మహామతిఁ బిల్లలమఱ్ఱి వీరరా
జును ఘను నాగరాజుఁ గవిసోమునిఁ దిక్కనసోమయాజిఁ గే
తనకవి రంగనాథు నుచితజ్ఞుని నెఱ్ఱని నాచిరాజుసో
మన నమరేశ్వరుం దలఁతు మత్కులచందుల సత్కవీంద్రులన్.

ఈపద్యమునుబట్టిచూచినను నీకవి నియోగిబ్రాహ్మణుఁ డనియే తేలు చున్నది. పినవీరనకవికిఁ దరువాత నూఱుసంవత్సరములలో నున్న ముద్ద రాజు రామన్న రాఘవపాండవీయమునకు వ్యాఖ్యానమువ్రాయుచు ప్రథమమిూఁదికచటతపలకు గసడదవ లాదేశ మగుననుసూత్రము ప్రాస స్థానమున నిత్యముగాని తదితరస్థలములయందు వైకల్పికమని దెలుపుట కుదాహరణముగఁ బినవీరన విరచితమైన శకుంతలాపరిణయమునందలి పద్యము నిచ్చుచు "పిల్లలమఱ్ఱి పినవీరమరాజుగారున్న" అనివ్రాసి యున్నాఁడు. దీనినిబట్టిచూచినను జిరకాలమునుండి యీకవి నియోగి బ్రాహ్మణుఁడుగనే పరిగణింపఁబడుచుండె నని తెలియుచున్నది.

పినవీరనవంశము లోనివాఁడ నని చెప్పుకొనిన పెనుమళ్ళసోమ యామాత్యుఁడు తనసీమంతిసీపరిణయములోఁ బినవీరనతండ్రిని "గాది రాజు" అని వ్రాసియున్నపద్యమును బైనివ్రాసియున్నాఁడను. మధ్య

నొకటిరెండుపురుషాంతరముల పేరులు తెలియక విడచిపెట్టినను, సోమయామాత్యుఁడు గాదిరాజు మొదలుకొని తాను తుదగాఁగల వంశమును పేరులతోఁగూడ వర్ణించియున్నాఁడు. పాఠకులకు సుబోధక మగునట్లు వంశవృక్షము నీకిందనిచ్చితిని.



గాదిరాజునకు సంతానము కలుగకపోఁగా నాతఁడు శివునారాధించి తనయులం గాంచెదనని శ్రీశైలసమీపారణ్యమునకుఁ బోయి కలబందపలుకులం దినుచు నుగ్రతపంబు సేసియుఁ గార్యంబు గానక నంతకంటె నిబిడారణ్యమున వేయిసంవత్సరములనుండి తపంబు చేసికొనుచున్నయొకసిద్ధుని నాశ్రయించి మంత్రోపదేశమునొంది బిల్వపత్రమూలాహారియై యామహామంత్రమును బునశ్చరణసేయుచు వీరభద్రేశ్వరునారాధించి యాదేవునితోఁ బోరాడి సంతానవరముఁ బడసి తదంశచే

నిరువురుగవలలగు పుత్త్రులం గనియెను వారే పెనవీరన, స్నివీరననామ ధేయులు. పినవీరన వీరభద్రావతారమగుటకు నిదర్శనముగ జనియించు సమయమునసే జడధరియించి పుట్టెనఁట ! తరువాత వీరిరువురకు సోదరియై భద్రకాళియంశమున నొక యాడశిశువుఁ గలిగెనఁట. ఈయంశములను దాదాపుగ ముప్పదిపద్యములలోఁ గవి చెప్పియున్నాఁడు. గ్రంథవిస్తరభయమున నాపద్యముల నిం దీయలేదు. పినవీరన కేడెనిమిదితరములలోనివాఁ డగుసోమయామాత్యుఁడు చెప్పినమాటలను విశ్వసింప కుండుటకుఁ గారణమగపడదు.

పైనివ్రాసినవిషయములను బట్టి పినవీరనకవి నియోగిశాఖాబ్రాహ్మణుఁడని స్పష్టమగుచుండఁగాఁ గొందఱితనిని వైదికశాఖాబ్రాహ్మణుఁడని వాదించుచున్నారు వారివాదమున కాధారములు రెండు. మొదటిది పినవీరనకవి శ్లేమనిభారతమునఁ బూర్వకవులను నుతించుచు వ్రాసిన:—

మ. కవులం బంకజగర్భసన్నిభులఁ వక్కాణింతు వల్మీకసం
భవుఁడన్ వ్యాసుని నాళిదాసు బిలహుణ్ బాణున్ మయూరున్ శుకున్
భవభూతిన్ శివభద్రు మల్లాణుని ఘుంటామాత్యునిం జోరు భా
రవి మానన్నయభట్టుఁ దిక్కనకవి నేఁ బ్రెగ్గడన్ సోమునిన్.

అనుపద్యములో నన్నయభట్టును 'మా' నన్నయభట్టు అని చెప్పుట. రెండవది శృంగారశాకుంతలమున;—

క. ఆసుకవిచేత శివభ
నాసక్తునిచేతఁ గశ్యపాన్వయుచేతన్
భాసురనవకవితాల
శ్లోసదనునిచేత వలయుఁ గృతి చెప్పింపన్.

అనుపద్యములోఁ గవి తాను కశ్యపగోత్రుఁడ నని చెప్పుకొనుట.

ఈ కవి గోత్రమేమి?

పిల్లలమఱ్ఱి యనుగృహనామము గలవారు వైదికబ్రాహ్మణుల లోను నియోగిబ్రాహ్మణులలోను గూడఁ గలరు. వైదికపిల్లలమఱ్ఱివారు కాశ్యపగోత్రులు. నియోగిపిల్లలమఱ్ఱివారు భారద్వాజగోత్రులు.

నన్నయభట్టుశబ్దమునకు, బూర్వ మందున్న 'మా' యనునక్షరము, పినవీరనను వైదికబ్రాహ్మణుఁ డనుటకు దగినంత సాక్ష్యము కాజాలదు నన్నయభట్టు వైదికబ్రాహ్మణుడనుట నిర్వివాదాంశమైనప్పుడిది కొంతఱ కైననుపయోగించునేమో కాని, యదియును వివాదాంశమైనప్పు డీవాదమువలన నుపయోగ ముండదు. ఇతరసాక్ష్యము వలనఁ బినవీరన నియోగిబ్రాహ్మణుఁ డనినిర్ధారణ యయ్యెనేనియప్పుడు నన్న యకూడ నియోగి కావలసివచ్చును. నన్నయను బ్రత్యేకముగా నుదిం చినశకుంతలాపరిణయములోని యీకిందిపద్యములో 'మా' యనునక్షరముగాని, ఆయర్థమును సూచించుమఱియొకయక్షరము గాని పదము గాని లేదు. అందుచే నన్నయ్యఁడు, దానును నేకశాఖకుఁ జెందినవార మనిసూచించుటకై పినవీరనకవి పైపద్యములోని 'మా' యనునక్షరము నుపయోగింపలేదని యెఱుంగవలయును.

క. ఇట్టుల మగుమతి భారత
ఘట్టమునకు నడవ యచ్చుఁ గట్టినకవితా
పట్టాభిషిక్తు నన్నయ
భట్టోపాధ్యాయుఁ దఁచి పరమప్రీతిన్.

నన్నయభారతమును బినవీరన జైమినీభారతమును నాంధ్రీకరించు టచే వారిగ్రంథములు భారతనామసామ్యము నొందినందున జైమినీభా రతములో 'మా' యుపయోగించెనేమో లేక 'నా' కుబదులు లేఖకులు ప్రమాదమున 'మా' యనివ్రాసిరో మా యని వ్రాసినను అంతమాత్రమున శాఖైక్యము నదిసూచింపదు. శ్రీనాథమహాకవి హరవిలాసములో వైశ్యుఁ డైనతిప్పయశెట్టిని "మా" తిప్పయశెట్టియని వ్రాసియున్నాఁడు. తిప్పయసెట్టి వైశ్యుఁడు శ్రీనాథుఁడు నియోగిబ్రాహ్మణుఁడు. ఇట్టి యుదాహరణములింకను జూపవచ్చును. కావునఁ "మానన్నయ భట్టు" అనువాక్యములోని 'మా' నుబట్టి పినవీరన వైదిక బ్రాహ్మణుఁ డని నిర్ణయింప నవకాశము లేదు.

ఇకను గాశ్యపగోత్రుఁ డనువిషయ మున్నది. పినవీరన జైమినీ భారతమున నెచ్చటను దనగోత్రమును జెప్పియుండలేదు. పైనిజెప్పిన కందపద్యమునఁ దప్ప, శకుంతలాపరిణయ గద్యయందుఁగూడఁ గని తన

గోత్రమును జెప్పియుండలేదు. పైపెచ్చు నీభారతమున గ్రంథాంతమున గద్యకుముందుఁ గవియొక్కయుఁ గృతిపతియొక్కయు నామాదికమును దెలుపుచు నొకసీసపద్యమును వ్రాసియున్నాఁడు.

సీ. నీకును మల్లమాంబాకుమారునకు సో
మకులాంబునిధిపూర్ణిమావిధునకు
భరతకీర్తికిఁ దులాపురుషాదిదానాంబు
జంబాలితాస్థానసాధునకును
బరరాజభీకరధరణీవరాహున
కాత్రేయపవిత్రగోత్రునకును
గుండయనరసింహమండలేశ్వరునకు
నభ్యుదయ పరంపరాభివృద్ధి

తే. కరముగా భారతీతీర్థగురుకృపాస
మృద్ధసారస్వతుఁడు సత్కవీంద్రసఖుఁడు
కుకవిమల్లకఱోల్లసత్కవిశరహ స్త
పల్లవుఁడు చెప్పెఁ బినవీరభద్రకవి.

ఈపద్యములోఁ గృతిపతియొక్కగోత్రమును జెప్పియుఁ గవి తన గోత్రమును జెప్పలేదు. పినమళ్ళసోమయామాత్యుఁడు పైనివ్రాసిన పద్యములలోఁ బిల్లలమఱ్ఱివారిని భారద్వాజగోత్రు లనియే చెప్పియున్నాఁడు. కశ్యపగోత్రుఁడనిచెప్పఁబడినకందపద్యమును సోమనామాత్యుఁడు చదివియుండలేదా ? చదివి యుండెనేని యీ వీరభద్రకవిని దన పూర్వునిగా వర్ణించుకొనుటయు భారద్వాజగోత్రుఁడని చెప్పుటయు సంభవింపదు. ఈ పద్యము నాతఁడు చూడకయుండవలయును లేదా యీ పద్యములేని ప్రతి యాతనికి లభించి యుండవలయును. అట్లయినచో నీపద్యము ప్రక్షిప్తమై యుండును.

సోమయామాత్యునిసీమంతినీపరిణయములోని వంశవర్ణనమును జదివినవారికి, శకుంతలాపరిణయములోని యైకందపద్యము నాతఁడు చూడలే దనుటకంటె నాపద్యములేనిప్రతి యాతనికి లభించియుండు ననుటయే సమంజసముగ నుండునని తోఁచును. అయిన నీపద్య

మును దొలఁగించినచో నర్థముచెడకుండ నాకథపట్టు సరిగా నుండునా? అని యోచింపవలసియున్నది. ఈకందపద్యము కృతిపతి కృతికర్తను వర్ణించుచుఁ గృతినొనఁటకై తనతలంపును వెల్లడిచేయుసందర్భమున నున్నది. కవి యిట్టిసందర్భమును జైమినిభారతమునందును గలుగఁజేసి యున్నాఁడు. ఈరెండుగ్రంథములనుండియు నాకథపట్టుల నిట వ్రాయుచున్నాఁడను. పఠకు లీక్రిందిపద్యములను జదివి పై కందపద్యము యొక్కయవసర మున్నదియు లేనిదియు నిర్ణయించెదరు గాక!

వ. ఆరాజపరమేశ్వరుం డొక్కనాఁడు ... పురాణేతిహాసకథాప్రసంగం బుల వినోదించుచు ... ... జై.భా. ౧౫

వ. ఆమంత్రిమందారం బొక్కనాఁడు పురాణేతిహాసప్రసంగంబుల వినో దించుచుఁ దనమనంబున ... ... శ. ప. ౧౫

ఉ. ఆదట సప్తసంతతులయందును నొక్కొకకాలమందు వి
చ్ఛేదము గల్గు నాటిటికిఁ జెప్ప విపర్య యమేయుగంబునన్
లేదు కవిత్వసంతతికి నిక్కము తక్కవితావిలాసమున్
జాతులు నిష్టదైవము ప్రసాదమునొ హరికీర్తనంబునన్.
జై. భా. ౧౬

శా. నల్లిల్లుం గుడియున్వనంబును నిధానంబుం దటాకంబు రం
జిల్లుం గొండొకకాలమేఁగ నవి విచ్ఛేదంబునుం బొందు నే
పొల్లుం బోనిది కీర్తికిం గృతియ పో భూమండలిం దానికిం
దెల్లం బిప్పుడు రామభారతకథాధీనప్రబంధావళుల్ ...
శ. ప. ౧౬

క. నామది నిరతము భారత
రామాయణకథలఁ బ్రేమ రంజిలు నందున్
జైమినిభారత మనఁగా
భూమి నపూర్వము పురాణముల గణియింపన్. జై. భా. ౧౭

సీ. వల్మీకసంభవు వాక్యసంపన్నత
దశరథాధీశనందనునికీర్తి
సాత్యవతేయు వాచావిలాసంబునఁ
గౌంతేయపంచకాగ్రణి ప్రశస్తి

చిత్తపవచనరాజినిబంధనంబున
ధారమహాపురాధ్యక్షు మహిమ
కాళివచోవిశాలతాపౌఢత
వికమాదిత్యభూవిభునిచరిత

తే. మఱియుఁ దత్తత్కవీంద్రిసమగ్రివాగ్వి
భూతిఁ దెలుపుచు నున్నది పూర్వరాజ
శీలదానాదిచర్యావిశేషములను
గీర్తి సదనంబు కృతియ తర్కింప ధరణి..... శ. ప. ౧౭

తే. ఆపురాణంబు గనఁ దెనుఁ గయ్యె నేనిఁ
జెప్పనేర్చినకవియుఁ బ్రసిద్ధుఁ జేనిఁ
దెనుఁగు నుడికారమున మించుఁ గనియె నేనిఁ
గందనము కమ్మవలచినచంద మగును. జై. భా. ౧౮

క. ఆచంద్రతారకంబుగ
భూచక్రమునందుఁ గీర్తిఁ బోషింపఁగఁ దా
రోచిష్ణువగుప్రబంధము
వైచితిఁ యొనర్చు సుకవివరుఁడు గలిగినన్... శ. .పగా

సీ. అమృతాంశుమండలం బాలవాలము గాఁగ
మొలిచె నొక్కటి జగన్మోహనముగఁ
జగిరించె విజయసింధుగతకైతవడింభ
శయసీయవరపలాశములతోడఁ
బితృదేవతలకు నంచితసత్క్రియాల యై
చెట్టు గట్టెను గయాక్షేత్రసీమ
నిలున నీడయ్యె నిందీవరప్రియకళా
కోటీరునకు భోగికుండలునకు

తే. మఱ్ఱిమాత్రంబె పిల్లలమఱ్ఱి పేరు
పేరువలె గాదు శారదాపీఠకంబు
వారిలోపలఁ బినవీరువాక్యసరణి
సరసులకు నెల్ల గర్ణరసాయనంబు జై. భా. ౨౨

సీ. నన్నపార్యుఁడు పరిబంధప్రౌఢవాసనా
సంపత్తి సొంపు పుట్టింపనేర్చు
తిక్కనయజ్వ వాక్ఫుల్ల-కామోదంబు
చెలువు కర్ణముల వాసింపనేర్చు
నాచిరాజునిసోము వాచామహత్త్వంబు
సారభంబుల వెదచల్లనేర్చు
శ్రీనాథభట్టు భాషానిగుంభంబుల
పరిమళంబులగూడఁ బఱుపనేర్చు

తే. మహితగుణశాలి పిల్లలమఱ్ఱివీర
నార్యుఁ డాయింటఁ బైతామహం బగుచును
వెలయుచున్నది నేఁడు కవిత్వలక్ష్మి
యఖిలసత్క-వినికరంబు నాదరింప శ.ప. ౧౯

క అని విన్నపంబు చేసిన
ననుఁ గనుఁగొని యలరి నాధనఁబు ఋణముగాఁ
దినక యుపార్జించెయశో
ధన మిటుగావలదె యాశ్రితత్వం బనుచున్ జై.భా. ౨౩

మ. అని సాధ్వీమణి నాగమాంబకును విద్యాభారతీజాని గా
దనకుం బుత్త్రుని వీరభద్రపదపద్మధ్యానశుద్ధాంతరం
గుని నన్నుం బిలిపించి లోనఁ దనకోర్కు-ల్నండడింపంగ మ
న్నన దైవాఱఁగ గారవించి పలికెన్ గంభీరవాక్ప్రౌఢిమన్.
శ.ప. ౨౧

పైపద్యములలో సంశయాత్మక మైనకందపద్యము నీయలేదు. ఆపద్యము శకుంతలాపరిణయములో 20వసంఖ్య కలది. ఆపద్యమును విడిచి వేసినను కథపట్టునకు లోపమురాలేదు. ఆపద్యము కేవలము గోత్రమును జెప్పుటకే వచ్చినట్లు కనుపట్టుచున్నది. కవినామమును, అతనితలిదండ్రుల నామములను, అతనియిష్టదైవనామమునుగూడ ౧౯, ౨౧వ పద్యములలోఁ జెప్పియున్నాఁడు. గోత్రమును జెప్పఁదలఁచినచోఁ గవి యాపద్యములోనే చెప్పియుండును. కాని యందుకొఱకుఁ బ్రత్యేకముగ నొక పద్యమును వ్రాయ నగత్యము లేదు.

పరీక్షిత్తమని యనుకొనుచున్నపద్యములోని "శివభజనాసక్తుని చేత" ననువాక్యముకూడ నీ పద్యము పరీక్షిత్తమనునూహకు బల మొసంగుచున్నది. పినవీరభద్రుడు శివభజనాసక్తుడైన క్షేచ్చటను జెప్పియుండలేదు. గద్యలో "ఆరాధితామరవీరభద్ర" అనివాసికొని యున్నాడు. పైకందపద్యమునకుఁ దరువాతిపద్యములోనే "వీరభద్రపద పద్మధ్యానశుద్ధాంతరంగుని" అని చెప్పుకొనియుండుటచే నాపద్యము నకు ముందుపద్యములో "శివభజనాసక్తునిచే"నని పునరుక్తిగఁగవిచెప్పి యుండఁడు.

పైనివాసిన యంశములనన్నిటిని నిష్పాక్షికముగ విమర్శించి నచో నీకందపద్యము పరీక్షిత్తమనియుఁ బినవీరన నియోగిబ్రాహ్మణుఁ డనియు, దోషకమానదు. ఇతఁడు నియోగిశాఖకుఁ జెందినవాఁడని యీ తనిగద్యయందలి "గాదెయామాత్య"శబ్దమే స్పష్టముగాఁ జెప్పుచున్నది.

పినవీరనమహాకవి యనర్గళ మైనకవితాధారగలవాఁడు. ఈతని శైలి తెలియుటకై కొన్నిపద్యములఁ ను వ్రాసియీతనిచారిత్రమును ముగించెదను.

ఇతఁడు ఎఱ్ఱాప్రెగ్గడను నుతింపలేదా?

ఈతఁడు శకుంతలాపరిణయమున నెఱ్ఱాప్రెగ్గడను నుతింపలేదు. జైమినీభారతమున నుతించియున్నాఁడు. దీనికిఁ గారణము శకుంతలాపరి ణయకృతిపతియైన చిల్లరవెన్నయమంత్రి కుటుంబమునకును నెఱ్ఱా ప్రెగ్గడ కుటుంబమునకును వివాదముండి యుండుననియు నందుచే నాకృతిపతి యెఱ్ఱాప్రెగ్గడనుగూర్చి యొక్కమాటనైనను దనగ్రంథ మున వ్రాయనీయలేదనియు శ్రీ వేకుమళ్ళ అచ్యుతరావుపంతులు గా రాంధ్రసాహిత్య పరిషత్పత్రికలో (సంపు ౧౬ సంచిక 3-3) వ్రాసియున్నారు. ఆహేతు వాధారరహితమును నసమంజసమునని నాయభిప్రాయము. శ్రీనాథ మహాకవి యెఱ్ఱాప్రెగ్గడను గాశీఖండ మున స్మరించి భీమఖండమున నుతింపలేదు. దీనికిఁ గారణమేమందుము ?

ము చ్చ ప ద్య ము లు

జైమినిభారతము:—

ఉ. అంగవిహీను నిల్లటపుటల్లుఁ బ్రిల్లదు నీచభామినీ
సంగతు వామనున్ బధిరు సాధ్వసమానసు మూమ: గాముకున్
వెంగలి నంగనాజితుని నిర్దయుఁ గోధిఁ బ్రిమత్తు మంత్రిఁజే
యంగొఱగామి కెల్లఁ గుదురంచు గణింతురు నీతికోవిదుల్. ౧ ఆ.

మ. జననీ! భూపతి ధర్మనందనునియజ్ఞం బర్మిలిం జూడఁ గో
రి ననుం గట్టడ చేసెఁ బట్టణము వారిం గొంచుఁ బొమ్మంచు నీ
వును వేగం బయనంబు గమ్మన సుదేవుం జూచి కోపించి యీ
ధనధాన్యాదులు వీటఁబుచ్చి ననుఁ బుత్తా! వెళ్ళిరమ్మందురే.
౨ ఆ.

ఉ. జూదరి దుష్టు దుర్వ్యసనుఁ జోరుని సజ్జనదూషకున్ మృషా
వాదిఁ గృపావిహీను గృహవప్రివిధూతకు లోభి సంతత
స్వోదరపూరకున్ బిశును నుద్ధతునిం బెడబాయు లక్ష్మివే
దాదిసమస్తవిద్యలు పరాన్నపరాయణుఁ బాయుకెవడిన్. ౩ ఆ.

ఉ. దుర్జయరాజమండలవిభుంతుడమూ ర్తి యుధిష్ఠిరక్రితూ
త్తర్జిత మైనయీహయవతంసము దిగ్మురఁ నంగరఁ తీఁగా
నర్జునుఁ డేగుదెంచు నిటలాటనిగెల్చినజోరు వికర్తనో
పార్జితలీలఁ బట్టుఁడు రయంబున శూరులు ధాత్రిఁ గల్గినన్. ౪ ఆ.

చ. కనుఁగొని నన్ను నాహవముఖంబున మూర్ఖుని నిల్వ నీక కా
దనిమిషసిద్ధసాధ్యులకు నైన నసాధ్యము కార్యకాంక్ష నె
మ్మనమునఁ గల్గనే దురభిమానము మూని ప్రియం బెలర్ప న
న్నెనసినవేడ్క-తోడ వరియింపు హయంబుఁ బరిత్యజించెదన్. ౫ ఆ.

మ. సరవిం జేకొని బాతకర్మముఖసంస్కారంబులున్ వేదశా
స్త్రరహస్యంబులుఁ గార్మ్మకాదివివిధాస్త్రప్రౌఢియుం బాపని
ర్హరణంబై నుతి కెక్కు-రామకథయున్ రాజేంద్ర! వాల్మీకి స
త్కరుణన్ మా కెఱిగించెఁ గాంచె మము సీతాదేవి యిక్కాన
లోన్. ౬ ఆ.

శా. మాతల్లిన్ వనితామతల్లిని సభామధ్యంబునం దొల్లి య
ప్రీతుల్ పల్కిన పాతకంబునకుఁ జేరెం గాల మివ్వేళ ని
న్నాతంకంబునఁ బెట్టుచున్నపితృపుత్త్రాశల్ విసర్జించి నీ
సూతుం గృష్ణుఁ దలంచుకో మ్మనఁగ నచ్చోఁ బుట్టె నుత్పాతముల్
౭ ఆ.

చ. అతులితభక్తిఁ గృష్ణుఁ గనకాసనసంగతుఁ జేసి రత్నసం
తతుల నలంకరించి యమనందనుఁ డర్మిలి ధారవోసెఁ ద
త్కృతుఫల మమ్మహాత్మునికరంబున నప్పు డనల్పకల్పక
ప్రీతిరుహపుష్పవృష్టి గురిసెన్ మెరసెన్ దగ దివ్యదుందుభుల్ ౮ ఆ

శకుంతలాపరిణయమునందలి శ్లేలి తెలియుటకై మహాకవి కా
దాసురచించిన అభిజ్ఞాన శాకుంతలనాటకములోని కొన్ని శ్లోకములను
వానికిఁ బినవీరన రచించిన పద్యములను వాసిన బాగుగనుండునని
యెంచియట్లు చేయుచున్నాఁడను.

అసంశయం క్షత్రపరిగ్రహక్షమా
యదార్య మస్యా మభిలాషి మే మనః
సతాంహి సందేహపదేషువస్తుషు
ప్రమాణమంతఃకరణప్రవృత్తయః

ఉ. సందియమేల యీవికససారసలోచన రాజపుత్రి నా
డెందము మానికన్యలబడిం జనునేరదు నిక్కువంబ యే
చందమునందు సంశయవిచారపదం బగునట్టివస్తుసీ
మం చమచిత్తవృత్తులు ప్రమాణము లుత్తములైనవారికిన్.

అనాఘ్రాతం పుష్పం కిసలయ మలూనం కరరుహై
రనావిద్ధం రత్నం మధునవమనాస్వాదితరసమ్
అఖండం పుణ్యానాం ఫల మివ చ తద్రూప మనఘం
నజానే భోక్తారాం కమిహసముపస్థాస్యతివిధిః

చ. కొనకొని తావి మూర్కొనినకొవ్వివి యెయ్యెడ వజ్రిసూచి డా
యనిరతనంబు జిహ్వాచవి యానని తేనియ గోరుమోపి గి
ల్లని చిగురాకు లాలితవిలాసనికేతన మాలతాంగి దా
ననుభవకర్త యేఘనుఁడో యీవిధి యత్న మెఱుంగనయ్యెఁగా.

యాస్య త్యద్య శకుంత లేతిహృదయం సంస్పృష్ట ముత్కణ్ఠయా
కణ్ఠస్తమ్భితబాష్పవృత్తికలుష శ్చిన్తాజడం దర్శనమ్
వైక్లబ్యం మమతావతీదృశ మహో స్నేహాదరణ్యౌకసః
పీడ్యన్తే గృహిణాః కథం సుతనయావిశ్లేషదుఃఖై ర్నరైః

ఉ. పొమ్మనఁ జూచుఁ జూచి మదిఁ బుట్టినపేర్మిమఁ బేర్మి బాష్పముల్
గ్రిమ్మినఁ గ్రిమ్మఱుం బెడమొగం బయి కన్నుల నీరుమ్రింగుచుం
గ్రిమ్మఱుఁ దా శకుంతలమొగం బగు నక్కులు నించుఁ గొంతసే
పమ్మునిజాలిఁ బొంది ధృతి యంతయు నిల్వక విచ్చిపాఱఁగన్.

ఉ. ఎంచ మునీంద్రులందు విజితేంద్రియుఁ డైనతపస్వి కూర్మిగా
వించి శకుంతలం బెనిచి విస్మృతి నొందినమోహపాశముల్
త్రెంచుకొనంగ లేక తియతీపులఁ జిత్తముఁ గాసివెట్టె శో
లించిన నెవ్వఁ డింక వదలింపఁగ నోపెడు పాశబంధముల్.

పాతుః నపథమం వ్యనస్యతి జలం యుష్మాస్వపీతేషు యా
నాదత్తేప్రియ మణ్ణనాపి భవతాం స్నేహేనయాపల్లవమ్
అద్యేవః కుసుమప్రసూతిసమయే యస్యా భవత్యుత్సవః
సేయం యాతి శకున్తలా పతిగృహం సర్వై రనుజ్ఞాయతామ్.

సీ. అలపెఱుంగక తావకాలవాలములకు
నెమ్మితో నెరవొంద నీరువోసి
కృమనృద్ధిఁ బొందుమార్గంబు లారసి వచ్చి
పూటపూటకుఁ జాలఁ బోర్చి చేసి
పేర్మితిరేకత ప్రియమండనమునకుఁ
జిగురాకుఁ గొనగోరఁ జిదుమ వెఱచి
పరిపాటి పల్లన ప్రసవోద్గమం బైన
సఖులు దానును మహోత్సవ మొనర్చి

తే. తల్లియై పెంచె మిమ్ము నీతలిరుఁబోఁడి
యత్తవారింటి కరిగెడు నాలతాంగి
శీతిరుహమాలార ! పుష్పితలతికలార !
యనుమతింతురుగాక కళ్యాణయాత్ర.

అస్మాన్ సాధువిచిన్త్య సంయమధనా నుచ్చైఃకులంచాత్మన
స్వయ్యస్యాఃకథ మప్యబాంధవకృతాంస్నేహాపవృత్తించతాం
సామాన్యప్రతిపత్తిపూర్వక మియం దారేషు దృశ్యా త్వయా
భాగ్యాయత్తమతఃపరం నఖలు తద్వాచ్యం వధూబన్ధుభిఃꣳ

సీ. మహనీయసంయమంబ మహాధనంబుగా
మతియించి వర్ధించు మమ్మఁ దలఁచి
యెసఁగ శాపానుగ్రహసమర్థుఁడైన
బ్రహ్మయతతేజుఁగాధేయుఁ దలఁచి
గణన కెక్కినదేవగణికాతతికి రత్న
ముకుర మై వెలుఁగు మేనకఁ దలంచి
యాఖేటరతి వచ్చి యాశ్రమస్థలిఁ
దడఁబాటు చేసినచెల్లుఁబడి దలంచి

తే. మిక్కిలిగ మన్ననయుఁ జేసి మెలఁపవలదు
తక్కువయుఁ జేయ వలవ దంతఃపురంబు
సతులలోపల సరియకా సరవితోడ
నీశకుంతల భూకాంత యేలు మనియె.

ఈశాకుంతలమును, పెద్దాడనామగరాజును గృష్ణకవియుఁ బద్య కావ్యములుగా రచించియున్నారు. శాకుంతలనాటకము నాంధ్రీకరించినవారు వెక్కురున్నారు.

పినవీరనకవికి శ్రీనాథునియం దపారగౌరవము. ఈతనిగ్రంథములయం దాతనిపోకడలను విశేషముగాఁ గైకొనియున్నాఁడు.

ఈకవి పురుషార్థసుధానిధిని రచించెనా ?

ఆంధ్రసాహిత్యపరిషత్తునం దున్నయుదాహరణగ్రంథసంధాత పిల్లలమఱ్ఱివీరయ్య పురుషార్థసుధానిధిలోనివని యీకిందిరెండుపద్యముల నుదాహరించియున్నాడు. ఈవీరయ్య జైమినిభారతకృతికర్తయే నాయని సంశయము కలుగుచున్నది. పినవీరన్న రచించినశాకుంతలము

లోని కొన్నిపద్యముల నుదాహరించి యాకృతికర్త ను పిల్లలమఱ్ఱివీరయ్య యనియే యతఁడు చెప్పియున్నాఁడు. కావున నీపురుషార్థసుధానిధి కూడఁ బినవీరన్నరచితమే యని యూహింపఁదగియున్నది. కాని యిది యూహామాత్రమే.

సీ. కాశకర్పూరనీకాశఁగా భావింపఁ
గవితానిరూఢిఁ బ్రఖ్యాతి నెసఁగు
యావకారుణదేహయష్టిఁగాఁ జింతింప
మదకుంభియానల మరులు గొలుపు
నీలజీమూతసన్నిభఁగా విలోకింప
సకలమాయాపరిపంచంబు నడచుఁ
గనకచంపకధామ గౌరిగా శీలింప
నంహస్సమూహంబు సంహరించు

గీ. శంభుదేవి విశాలాక్షి సదనుకంప
యోగిజనసేవ్య యోగపయోదశంప
శ్రీకరకటాక్షలేశరక్షితనిలింప
ముజగంబుల మొలపించు మూలదుంప.

సీ. భర్గభట్టారకు పర్యాయమూర్తికి
పాణ్మాతురుని కూర్మిజనకునకును
మేషరాజమునెక్కు మేటికౌతున కము
రాధీశుపొరుగుదిశాధిపతికి
హరిణవాహనునినెయ్యపుసంగడీనికి
సామిధేనీప్రియస్వాంతునకును
యాయజూకులయిండ్ల యనుఁగుఁ జుట్టమునకు
స్వాహాస్వధాపాణివల్లభునకు

గీ. దండములువెట్టెదము మోడ్చెదము కరములు
సేవయొనరించెదము మమ్ముఁ గావు పోవు
యాగవేదికి విచ్చేయు మారగింపఁ
బ్రథమజన్ములయిఁటికల్పు మనుంబ.

పినవీరన "తండ్రియుఁ దాతయు నగ్నిభ్రాతయుఁ దాను భువన భాసురకృతినిర్మాతలు" అని చెప్పియుండుటచే నీవీరయ పిల్లలమఱ్ఱి పెద వీరయ్య యైనఁగావచ్చును. ఈపురుషార్థసుధానిధి విద్వాంసులు సం స్కృతమునరచించినపురుషార్థనిధి యనుగ్రంథమునకుఁ దెలుఁగేమో యని యును, మైత్రీయభాష్యసారమునకు మానసోల్లాసమను పేరుగలదనియు నదియే యితఁడు రచించినమానసోల్లాస మై యుండుననియు శ్రీ కే. అమృతరావుపంతులుగా రూహించియున్నారు.

పినవీరన తనగురువు భారతీతీర్థు లనివ్రాసియుండెను. ఈతఁ డెవ్వరో తెలియదు. శంకరాచార్యపీఠము నలంకరించినభారతీతీర్థస్వామి యేమో !

పిల్లలమఱ్ఱి, పెద్దన్న పినవీరనలు సోదరులా ?

శ్రీనాథమహాకవిరచించినహర విలాసమును గృతినందిన అవచి తిప్పయశెట్టికిఁ బిల్లలమఱ్ఱిపెద్దన్నగురుమై యుండెనని శ్రీనాథుఁడు హర విలాసమున నీకిందిపద్యములోఁ జెప్పియున్నాఁడు.

ఉ. పిన్నటనాఁకు సత్కరుణఁ బిల్లలమఱ్ఱిమహాప్రధాని పె
ద్దన్న గురూత్తముండు తగ నఱ్ఱరశిక్షయు దైవమార్గసం
పన్నతయున్ వివేకపరిపాటియునుం గృపసేసె నర్థి నే
యన్నకు నట్టిసెట్టి త్రిపురాంతకునిం దగుఁ బ్రస్తుతింపఁగన్.

ఈపద్యమందలిపెద్దన్నయే పినవీరన కగ్రజుఁడైన పెదపీరనయని తలంచి యతఁడు తిప్పయసెట్టికిఁ గురువుకావునను దిప్పయసెట్టినివాసము సెల్లూరు కావునను, చినవీరన్ననివాసముకూడ సెల్లూరని కొందఱను చున్నారు కాని యది యంగీకరింపఁదగినదికాదు. శ్రీనాథునిజననము క్రీ.శ. ౧౩౮౦ ప్రాంతము. కొందఱు ౧౩౬౦ ప్రాంత మనుచున్నారు. శ్రీనాథునికంటెఁ దిప్పయసెట్టి చాలపెద్దవాఁడనియు నాతనికంటె ముప్పదినలువదేండ్లు చిన్నవాఁడైనశ్రీనాథునకును నాతనికిని సఖ్యము కుదిరెననియు నందుచేతనే శ్రీనాథుఁడు బాలసఖుఁడయ్యెననియుఁ గొం దఱనియున్నారు. ఇదియే సత్యమైనచో దిప్పయసెట్టిజననము క్రీ. శ. ౧౩౫౦ ప్రాంతమగును. ఇతనికి గురువైన పెద్దన్నజననము ౧౩౩౦

పర్యంతమగును. ఆపత్తుములో నితనిసోదరుఁ డైనపినవీరన్నకు జైమిని భారతరచనమునాఁటికి ౧౫౦ సంవత్సరముల పర్యయమగును. తిప్పయ సెట్టి శ్రీనాథునితో సమకాలికుఁడనియు, నాతనిజననము క్రీ.శ. ౧౩౮౦ పర్యంతమనియు నంగీకరించినను చినవీరన్నకు జైమినిభారత రచనము నాటికి ౧౦౦ సంవత్సరములవయసుండునని తేలినది కావున నాపెద్దన్న యీపినవీరన్న కగ్రసోదరుఁడు కాఁడు. వీరిబాంధవ్యమును దెలుపుట కాధారములు లభింపలేదు.

సాళువనరసింహరాజు కవి పండితపోషకుఁడగుటయేగాక స్వయముగఁ గవియుఁ బండితుఁడునై యుండెను. సాళ్వాభ్యుదయమును పదుమూఁడుసర్గలమహాకావ్యము నీతనివిజయములను వర్ణించుచు డిండిమభట్టు బిరుదాంచితుఁడగురాజనాథకవి రచియించియుండెను. నరసింహరాయలు క్రీ.శ. ౧౩౯౦ పర్యంతమున స్వర్గము నలంకరించెను

ఈనరసింహరాయనిపేర నవరత్నములు, రాజ్యాంగపద్ధతులపద్యములును రచియింపఁబడినవనియు వీనికిఁ గర్త పిల్లలమఱ్ఱి పినవీరనయే కాఁదగుననియు వాసి వానిని శ్రీ పరిభాకరశాస్త్రులుగారు చాటుపద్యమణిమంజరిలోఁ బ్రకటించియున్నారు. వాని నీక్రింద నిచ్చెదము.

నవరత్నములు :

సీ. దినదినంబును నెల్లదివిజులఁ బోషించుఁ
గైరవబాంధుఁ డేకార్యకాంక్ష ?
అప్పటప్పటికి లోకాంధకారము మాన్చు
నిందుఁ డేమిలాభంబు నిచ్చగించి ?
సచరాచరం బైన జగతియెల్ల భరించు
ఫణిపతి యేఫలపాప్తిఁ జూచి ?
అదనున వర్షించి యఖిలజీవులఁ బోషించు
జలధరం బే ప్రయోజనముఁ గోరి ?

గీ. పరహితం బాత్మహిత మని పరమపుణ్యు
లన్య లూహింపుమేలు తా రాసపడరు
సకలభాగ్యోదయ ! కవిసార్వభౌమ ;
గుండభూపాల నరసింహమండలేంద్ర !

సీ. ఆకారసంభవ మనుకరించినవిద్య
విద్యకుఁ దోడైన వినయగుణము
వినయగర్భిత మైన విక్రమారంభంబు
విక్రమార్జిత మైన విభవగుణము
విభవానుగుణ మైన వితరణోత్సేమంబు
వితరణోపేతమై వెలయు ప్రియము
ప్రియవచోనిరతమై పెంపొందు పత్కృతి
పత్కృతిఁ జేకొన్న చారుకీర్తి

గీ చారుకీర్తికి నెల వైన పౌరుషంబు
పౌరుషంబున వచ్చుఁ భాగ్యభూమి
భూమి పాలించు నృపతికి భూషణములు
గుండభూపాలు నరసింహమండలేంద్ర !

సీ. పర్వజ్ఞుఁడగు మంత్రి సవదరించినరాజు
కార్యశుద్ధమ్ములకర్మ మెఱుంగు
కార్యశుద్ధమ్ములకర్మ మెఱిఁగినరాజు
బహువిధంబుల మూలబలముఁ గూర్చు
బహువిధంబుల మూలబలముఁ గూర్చినరాజు
శత్రుల నవలీల సంహరించు
శత్రుల నవలీల సంహరించినరాజు
ధరణి యేకాతపత్రిమగ నేలు

గీ. కావున మహోపధానాగ్రగణ్యబుద్ధి
యధిపు సామ్రాజ్యమునకు పరాంగరక్ష
రాయమలవరగండ ! వీరపచండ
గుండభూపాలు నరసింహ మండలేంద్ర!

సీ. సంగీతధర్మంబు సాహిత్యధర్మంబు
తెలియు నేర్చుట పర్జ్ఞగలఫలంబు
వితరణప్రౌఢియు వినయసంరూఢియు
గైకొంట సంపదగలఫలంబు
కృజనశిక్షణమును సుజనరక్షణమును
గల్గుట నిజశక్తిగల ఫలంబు
బాహుదండశక్తియుఁ బరహితశక్తియుఁ
గావింపు విభవంబు గలఫలంబు

గీ. బట్టు విపుల్రిండు విద్యార్థి పుణ్యదాత
కీడియ లక్షణ మెన్నంగ నెలమి నెపుడు
సాధుస్తోణీపతివంశజలధి చంద్ర!
గుండభూపాలు నరసింహ మండలేంద్ర !

సీ. బంగారునకు సౌరభము జనించినయట్లు
కులజుఁ డుత్తమగుణకలితుఁడైనె
కస్తూరి నికరంపుఁ గాంతి జెందినయట్లు
లుత్తమోత్తముఁడు శ్రీ నొందెనేని
భావింపఁ జెఱకునఁ బండుపండినయట్లు
నాచార్య ప్రియవచోనిరతుఁడైనె
అలరు గందపుమ్రాని నలరు పూచినయట్లు
శ్రీమంతునకుఁ గీర్తి చెందెనేని

గీ. భవ్యగుణసాంద్రి ! సకలవైభవసుఖేంద్రి !
సత్కాజ దాన శిబీంద్రి ! భూపాషణీంద్రి !
సాధువ క్షోణిపతివంశజలధిచంద్రి !
గుండభూపాలు నరసింహ మండలేంద్ర !

సీ వాహ్యాళిచో మత్తవారణ మూకరా
శ్వములఁ గన్గొనుచోట సామచోట
అరగించెడిచోట నౌషధంబుఁచోట
నిద్రిపోయెడిచోట నేఁతచోట
వేట వెళ్లెడిచోట విందుచెప్పినచోట
నాటపాటల వేడ్క నలరుచోట
వైద్యుఁడే..... నిఱకటంబైనట్టి
తెరువున నని మొనల్ దీర్చుచోట

గీ. ప్రభతప్తానవైభవ తతులచోటఁ
గ్రొత్తవారలఁ గాన్పించుకొనెడుచోట
నాత్మరక్ష యేమఱకుండునతఁడె రాజు
గుండభూపాలు నరసింహ మండలేంద్ర !

సీ. ప్రియముతో నిజమాతృపితృభక్తి యొనరించు
ధర్మాత్ములకు వేఱె దైవమేల ?
మమతమై సర్వభూతము లందు దయగల్గు
ధన్యులకును వేఱె తపములేల ?
సరససత్కవికావ్యసరణి వినోదించు
నతిపుణ్యులకు వేఱె యమృతమేల ?
సతతంబు సత్యభాషానిష్ఠ వడలని
కృతికృతులకు వేఱె కీర్తులేల ?

గీ. పాణిపద మైన లలితాంగిఁ బాయకుండు
పురుషులకు వేఱె దేవేంద్రిపురమదేల ?
రాయచోత్తమల్లధరావరాహ !
గుండభూపాలు నరసింహ మండలేంద్ర !

సీ. ధనికులఁ గావింపఁదగదు సోదర్యుల
బడవాఁఁ జేయఁ జొప్పడదు కటిఁ
తగదు దుర్గాధిపత్యము జ్ఞాతి కొసగంగ
ధనము కావలిఁ బెట్టఁదగదు ఖలుని
దేశాధికారిగాఁ దిష్టనొప్పదు కూర్మిరు
జనవు పరిమాదంబు సామానునకు
కాదు భీరుఁ దలారికము పరితిష్ఠింపఁగఁ
గీడు వంచకుని వాకిటను నిల్ప

గీ. నమ్మ ననుమాన మగువాని నమ్మఁదగదు
నమ్మియుండినచోట వర్ణంబు గనిన
వర్ణమునకుఁ దగఁ జేయంగవలెఁ జికిత్స
గుండభూపాలు నరసింహావండలేంద్ర !

సీ. మంత్రాధిపునితోడ మర్మజ్ఞుతో రాజ
హితునితోడను నిగ్రహింపఁజనదు
అతిమదాంధునితోడ సంగనాసక్తతోఁ
జెడుగుతోఁ దనయాత్మ చెప్పఁదగదు
నిందితుతోఁ బరనిందాభిలాషితోఁ
గూరకర్మునితోడఁ గూడఁ జనదు
రాజవిద్వేషితో భూజనద్రోహితో
వంచకుతోఁ గొత్తు వీడు సేయఁ

గీ. బరఁగ నీకీర్తిఁ జరియించు నరవరునకు
నూర కెవ్వాఁ మూఁగులై వైరులగుచు
నడచిరేని యవశ్యంబు చెడకపోరు
గుండభూపాలు నరసింహా మండలేంద్ర!

రాజపద్ధతి—

సీ. ఉత్తమకులజుఁడై యుద్యోగశీలుఁడై
భాషలలిపు లెల్లఁ బరికలించి
వాక్పటుత్వముగల్గి వ్యవసనము మాని య
ర్థము గూర్చ దక్షుఁడై శ్రమము దలిసి
పరిజలకుఁ జల్లనై ఖలములఁ బోషించి
సుకృతియై శూరుఁడై బుద్ధి మెఱసి
రాజదోషములు భూరమణుఁ బొందకనీక
పరమర్మభేదియై పెర చేతింగి

గీ. గుప్తమంత్రిఁడై కుశలుఁడై లోలు వెతింగి
చారచక్షుఁడై దేశవిచార మరయు

నట్టి పన్మంత్రి గలిగినయతఁడు రాజు
గుండభూపాలు నరసింహ మండలేంద్ర!

కాష్ఠపద్ధతి—

సీ. వర్ణాశ్రమంబుల వరుస దప్పఁగనీక
జారచోరాదులఁ జేరఁదీసి
దేవభూదేవశాస్త్రితులు పాలించుచు
పఱ్ఱవిన్నప మైన నాదరించి
అబలుని బలవంతు లడరి లోఁగవఁగనీక
వ్యవహారధర్మముల్ వివరినడపి
కొలువుమన్నీలలోపలిపోరు లడఁగించు
గళ్లకూళ్లకు నంజుళ్లు మాన్పి

గీ. నిఖిలదేశంబులను జక్ర నిజగృహంబు
లరయువిధమున దివ్యజ్ఞ లనువుపఱిచి
యపరిమిత్తుఁడై ధరయేలునతఁడు రాజు
గుండభూపాలు నరసింహ మండలేంద్ర!

దుర్గపద్ధతి—

సీ. తృణకాష్ఠజలసమృద్ధిని బ్రధానంబుగా,
గలకాలమాను సమగ్రంబు నేసి
కోట యార్వారి కొమ్మ కొత్తళంబు లడ్డ
లట్టళ్లు యంత్రంబు లనువుపఱిచి
ధాన్యంబులాదిగాఁ దగుసపరణ లెల్ల
నొకటియుఁ గొదవ లేకుండ నునిచి
నీతిమార్గంబున నైనరైన దొరలను
బలసి పాశెములందుఁ గొలువు నింపి

గీ. నగరిశావలి సావధానముగ నునిచి
చోద్య మిది యెట్టివారి కభేద్యమనెడు
నట్టి దుర్గంబు లందుండు నతఁడు రాజు
గుండభూపాలు నరసింహ మండలేంద్ర!

బలపద్ధతి—

సీ. చేడు పైతరువులు పెట్టక చేబేత
రవణ దప్పకయ జీతంబు లిచ్చి
చేరువ దొర లిచ్చుజీతంబు నచ్చట
రాకపోకుండుట విచారంబు చేసి

యగువలెతల.....గగ్గినచైనను
గట్టకుండిన వారికమాగ నిచ్చి
రణరంగమునఁ గానరా మొలంగిచోట
నుచితంబు లొసఁగుచు నుపచరించి

గీ పాఁతవారిని గొల్వనపడనివారి
మూలబలమూల మన్నల మొలలకంటె
నంగళంబుగ నేలినయతఁడు రాజు
గుండభూపాలు నరసింహ మండలేంద్రి !

కోశపద్ధతి —

గీ. తనభుజార్జిత మైనయర్థంబుఁ దెచ్చి
యాయ మెఱిఁగి వర్తించుచు ననుదినంబు
నరసి భండార మొనఁగూర్చునతఁడు రాజు
గుండభూపాలు నరసింహ మండలేంద్రి !

---

76 పోలుగంటిచెన్నశౌరి

ఈతఁ డాశ్వలాయనిమోగిబ్రాహ్మణుఁడు; ఆశ్వలాయనసూత్రుఁడు. వసిష్ఠగోత్రుఁడు; పోలుగంటిపురవాస్తవ్యుఁడు. నాగశౌరిదేవమాంబలకుఁ బుత్రుఁడు; తిప్పనకుఁ బ్రపౌత్రుఁడు; ఈతిప్పన పోలిశరాయలయొద్ద దండాధీశుఁడు.

ఈకవిరచించి గ్రంథము లేమియు, నిప్పుడు కనఁబడుటలేదు. హరిభట్టు రచించిననృసింహపురాణము నాతఁడు చనిపోయినపిదప నాతని కుమారుఁడైనరాఘవపండితుఁడు పోలుగంటిరంగనాయకీకిఁ గృతిఁ జెప్పెను. ఈచెన్నశౌరి కారంగనమంత్రిపెదతండ్రి మనమఁడు నరసింహపురాణకృత్యాదియందు రంగనమంత్రివంశవర్ణనముఁ జేయుచు నీచెన్నశౌరిని నుతిచేసిన యీకింపిపద్యములలో నీతఁడురచించిన గ్రంథములనుబేర్కొనియున్నాఁడు.

క. ఆనాగమంత్రివరునకుఁ
బ్రాణపదం బైనదేవమాంబకు నానే
దానీంతనకానీనుం
డో నాఁ దగి చెన్నశౌరి యుదయము నొందెన్.

సీ. ఆమంత్రిపుంగవుం డష్టభాషాకవి
వర్యుఁడై పొగడొందె వసుధయందు
ద్విపదగా నారసింహపురాణ మొనరించి
భక్తి నహోబలభర్త కిచ్చె
బాలభారత మంధ్రభాషను వచనకా
వ్యంబు చేసెను గవీశ్వరులు మెచ్చ
సౌభరిచరితంబు జక్కు-లకథ చెప్పె
లాలిత నవరసాలంకృతముగ

మఱియుఁ బెక్కు-కృతు ల్పటుమతి రచించె
ఖ్యాతి నరసింగరాయలచేతఁ గొనియె
నగ్రహారంబులును వివిధార్థములును
వెలసెఁ గొండమ బెండ్లియై విభవమెసఁగ.

నరసింహపురాణమును ద్విపదకావ్యముగను, బాలభారతమును వచనకావ్యముగను, సౌభరిచరితమును యక్షగానముగను నీకవి రచించిన ట్లీపద్యములోఁ జెప్ప బడియున్నది. ఇందొక్క-గ్రంథ మైనను లభించినచోఁ గవిచారిత్ర మింక నధికముగఁ దెలిసియుండును. ఈకవికిఁదాతయైన తిప్పన కర్ణాటాధీశ్వరుఁ డైనపోతదేవరాయలకడ దండాధీశుఁడుగ నున్నాఁడు. కావున, నీచెన్నశౌరికూడఁ గర్ణాటప్రభువుయొక్క యమున నున్నాఁడని చెప్పుట సమంజసము. చెన్నశౌరి కగ్రహారములు సంగినది సాళువగుండనరసింహరాయలై యుండును. కావునఁ బిల్లల మఱ్ఱిపినవీరన్నయు నీతఁడును సమకాలికు లనియెంచఁదగియున్నది. కావున నీకవి పదునైదవశతాబ్దియం దుత్తరార్ధమున నున్నవాఁడనుట నిశ్చయము. ఈతనివంశమును గూర్చి తక్కి-నవిషయములు హరిభట్టుచారిత్రమునఁ జూడనగును. ఈకవి రచించిన గ్రంథములు లభింపకపోవుటచే వానినిగూర్చి యేమియు వ్రాయఁజాలకపోయితిని.

77 పిడుపర్తి సోమనాథకవి

ఈకవివీరశైవుడు; పాలకురికిసోమనాథుని శిష్యప్రశిష్యశిష్యుడు బసవశేఖరపుత్రుడు; దేవనార్యునకును, మల్లమదేవికిని నాతృడు వీరశైవులు తమకులగోత్రసూత్రాచారములను జెప్పరు. కావున వానినిగూర్చి యేమియు దెలియదు. ఇతడు వీరశైవమతావలంబి యగునియోగిబ్రాహ్మణుడు.

ఇతడు పాలకురికిసోమనారాధ్యుడు రచించినద్విపదబసవపురాణమును, నేడాశ్వాసములపద్యకావ్యమునుగా రచించి, సోమనారాధ్యునికే యంకితముచేసెను. ఈవిషయమును గ్రంథాంతమున నీక్రింపపద్యములలోఁ గవి చెప్పియున్నాఁడు

చ వసుమతిలోన భక్తి యభివర్ధన మొందఁగఁ జేయుచుండ శ్రీ
బసవపురాణమున్ ద్విపదపద్ధతిఁ జెప్పెను బాలకుర్కి సో
మసుకవి యూమహామహుఁడు మత్కులదేశికుఁ డైట దానిఁ బెం
పెసఁగఁగఁ బద్యభారతి రచించితి నేను దదంకితంబుగన్.

ఉ ఏ రచియించినాఁడ నన నెంతటివాఁడ శ్రుతాగమత్రయీ
పారగుఁ డైనమద్గురుఁడ పాలకురీపురిసోమనాథుఁ డే
దారి రచించె నాక్రమము దప్పక యుండఁగ దత్కృపావస
ప్రేరణఁ దత్పదాబ్జములు ప్రీతి భజించుట గాక యీక్రియన్.

కవికిఁ దండ్రి యైనబసవశౌరి, "యీగ్రంథమును రచించి పాలకురికిసోమనాథుని కంకితము సేయు"మని కవితో ననినట్లు చెప్పినయీక్రిందిపద్యములవలన గ్రంథప్రాశస్త్యమును గవిసమర్థతయుఁ గృతిపతి శక్తియుఁ దెలియనుకావున గ్రంథవిస్తరభీతియున్నను నాపద్యముల ననన్నిటి నీక్రిందఁ బొందుపఱుచుచున్నాఁడను.

సీ తనకల్మి బుధదీసతాద్రికి దంభోళి
తనబల్మి షడ్రిపుధ్వాంతహేళి
తనమూర్తి శిష్యహృద్వనవసంతస్ఫూర్తి
తనకీర్తి దశదిశాంతఃపరివూర్తి

తనదాఁతి సఁతతధ్వస్తాఘవిభ్రాంతి
తనకాంతి రోమపద్మము ఖిదంతి
తనచిత్త మీశ్వరార్చనవిధాయత్తంబు
తనవిత్త మార్యలోకనుతవిత్త

తే. మనుచుఁ గొనియాడ వహి కెక్కినట్టిఘనుఁడు
దేవనార్యుని నెయ్యంపుదేవియైన
మల్లమాదేవి పుత్త్రుఁ డామ్నాయవేది
భవ్యగుణహారి పిసుపర్తి బసవశౌరి.

క. నను నొకనాఁ డాత్మాంక
స్థునిఁ గనుఁగొని పాలకురికిసోమేశుని పే
రను బసవపురాణము ప
ద్యసిబద్ధత వెలయఁ జేయ cదఁ cచితిని సుతా !

మ. అది వేదాగమసారసంగ్రహము సత్యజ్ఞానసంపాదకం
బది రుద్రాదిమహాపురాతనకథావ్యాప్తంబు పాపాపహం
బది సద్భక్తివివృద్ధికారణము ముక్త్యావాస మల్లాను నీ
వది చెప్పందగుఁ బద్యకావ్యముగఁ గావ్యప్రజ్ఞ సేవ్యంబుగన్.

క. ఆకృతి సోమేశుఁడు దా
నై కావింపఁడు హృదీశుఁ డామ్నాయవచో
నీకోక్తభక్తి సుగతిం
జేకొని పోషింప నిట్లుచేసెన్ ద్విపదల్.

క. ఆవేదార్థము ద్విపదలు
నీ విప్పుడు పద్యములుగ నిర్మించిన భ
క్తావలి మెచ్చున్ శివకవు
లీ విధ మంగీకరింతు రిష్టము మాకున్.

ఆ. సోముఁ డేమి చెప్పె సోమేశుద్విపదలే
పెట్టి పద్యములుగఁ బెనఁచె నంచు
నన్యు లనఁగవఁ దు నాయయ్య శిష్యుల
మగుట మనకుఁ జెల్లు నవియు నిలుప.

సీ విరచించె జైమిని వేదపాదస్తవం
బొకపాదమున వేదయుక్తి నిలిపి
హరిభక్తి వైదికం బని శ్రుతులిడి చెప్పెఁ
బ్రతిభ సోమేశుఁ డారాధ్యచరిత
సరవి శ్రీనాథుఁ డాచరిత పద్యప్రబం
ధము సేసెద్విపదలు తఱుచు నిలిపి
యాతండు పద్యకావ్యను సేసె నైషధ
మంచితహర్షవాక్యములఁ బెట్టి

తే. సోమగురువాక్యములఁ బెట్టి భీమసుకవి
గరిమ బసవపురాణంబుఁ గన్నడించెఁ
గానఁ బూర్వకావ్యము వేఱుగతి రచించు
వారి కాదికావ్యోక్తులు వచ్చి నెగడు

క. నీవును సోమేశునిద్విప
దావళి యర్థములు చేయు మందులయర్థం
బావంతయు దిగవీడక
యేవియు మున్నందు లేని విడక కుమారా!

సీ. చదివించినారము శబ్దార్థసారముల్
కావ్యనిర్మితశక్తి గలదు నీకు
మనకులాచార్యుఁడై మహి వీర్ణశైవైక
మార్గంబు చూపినమహితయశుని
సోమేశ్వరునిఁ గృతిస్వామిఁగా నియమించి
బసవపురాణంబు పద్యకావ్య
మర్థిఁ గావింపుమీ యని యానతీయఁగఁ
గరములు శిరమునం దిరవు కొలిపి

ఆ మీకు నంకితముగ నాకాఁతి నొకకృతి
సేయువేడ్క- నాకుఁ బాయ దెపుడు
నేర మీయనుజ్ఞమీఱినడవ నెట్లు
సేయు మన్న నట్లచేయువాఁడ.

క. అని యేను విన్నవించిన
విని ననుఁ గారుణ్యదృష్టి వీక్షించి మహా
త్ముఁనిఁ బాలకురికి సోమే
శునిఁ గృతిపతిసేయు సకలశుభదము మనకున్.

క. నాకొకకృతి నీఁదలఁచుట
చేకొని సంతసము నాకుఁ జేయుట్కైన
న్నాకృతి గురువుల కిచ్చిన
నాకును సంతసము శతగుణం బగుఁబుత్రా!

ఈకవి పరిభులింగలీల లనుద్విపదకావ్యమునుగూడ రచించెను. దానియముదితపతి మదరాసునం దున్నది. అల్లమప్రభు వనుశివభక్తు నిలీలలను, చామరుసయ్య యనునాతఁడు ౨౫౫ గతులలో ౧౧౧౧ పద ములుగా రచియించినట్లును, వాని నీసోమనాథకవి ద్విపదలుగాఁ జేసి నట్లును, ఆద్విపదలను దాను పద్యములుగారచించితినని పిడుపర్తి పాల నార్యపుత్రుఁడగుబసవనకవి తనపరిభులింగలీలలలో నీక్రిందిపద్యము లలోఁ జెప్పియున్నాఁడు.

ఉ చామరుసయ్య మున్ను పదసంఖ్యకు వేయునునూటపద్దకొం
డై మఱి యిర్వదేనుగతులందును నీపరిభులింగలీల యెం
తేమహిమన్ రచించె నది తెల్లముగాఁ బిడుపర్తినాసుఁడా
సోమగురుండు దా ద్విపదఁ జొప్పడఁ జెప్పె విచిత్రనైఖరిన్.

క. ఆసోమగురుఁడు ద్విపదగఁ
జేసినపరిభులింగలీల ఙీతి వెలయంగా
నాస్థ పద్యకావ్యము
భాసురగతి పాలనార్యబసవన చేసెన్.

ఈకవి తండ్రియైనబసవన్న "గురుదీక్షాబోధ" అనుద్విపదకావ్య మును మఱికొన్నిగ్రంథములనురచించెను. అతనిచరిత్ర మిందు వేఱొక తావున వ్రాసితిని.

పాలకురికిసోమనారాధ్యుఁడు తనశిష్యుఁడును బ్రతాపరుద్రునిమం త్రియు నైనయింమలూరిఅన్నామాత్యునితోఁ జెప్పి యఱువదిముగ్గురు

శివభక్తులకొఱకు రెండవపరితాపరుద్రమహారాజునొద్దనుండి వ్రాకొనిన డోకిపల్లు అగ్రహారము కొంతకాలమునకు మరల పరిభవులవశమై పోగా నీకవికి ముత్తాతయైన పెదసోమగురుడు పొఫ్ఫ దేవరాయలవలన తిరిగి సంపాదించినట్లు కవి బసవపురాణమందలి యీక్రిందిపద్యములలోఁ జెప్పియున్నాఁడు.

సీ. సకలరాజన్యమస్తన్యస్తమణికాంతి
పుంజరంజితపదాంభోజయుగళుఁ
డకుటిలాగమపురాణామ్నాయసమ్మత
వీరశైవపరితవిఖ్యాతుండు
పరపాకపరసతీపరధనపరమర్మ
వచనాదిదూరితవివర్జితుండు
పంచాక్షరీమంత్రజపనపరిభావదూ
రీకృతాంతర్గతరిపునికాయుఁ
డసమశివలింగసంతతధ్యానజనిత
పరమసమ్మోదసంపూర్ణభావకలిత
మానసేంద్రియవర్గుండు మహితయశుఁడు
కులపవిత్రుండు పెదసోమగురువరుండు.

క. ఆది వ్రాతాప్తుఁడిచ్చిన
యాదోఁకిపురంబు నడుమ నంకిలి వడినన్
మోదమునఁ బొఫ్ఫరాయను
హీదయితునిచేతఁ దెచ్చె నిందఱు నెఱుఁగఁగ.

పొఫ్ఫదేవరాయలు కర్ణాటరాజ్యమును క్రీ.శ. ౧౪౨౨ మొదలు ౧౪౪౨ సంవత్సరము వఱకును బరిపాలించినవాఁడు కావున నీపెదసోమగురుఁడాకాలమున నున్నవాఁడనుట నిశ్చయము. ఆతనిజననము క్రీ.శ. ౧౩౬౦ ప్రాంతమని పాలకురికి సోమనారాధ్యునిచరిత్రమున వ్రాసియున్నాఁడను. ఆతని మున్మిమనుమఁడయిన యీ సోమనాథకవి జననము క్రీ.శ. ౧౪౩౦ ప్రాంతమనియు గ్రంథరచనాకాలము ౧౪౪౦ ప్రాంతమని నిశ్చయింపవచ్చును.

బసవనిఁగూర్చియు, బసవపురాణమునుగూర్చియు, పాలకురికి సోమనారాధ్యచరిత్రమున వ్రాసియున్నాఁడను. అందలికథలే యీ పద్యబసవపురాణమున వ్రాసియున్నవి.

ఈకవికవిత్వము సంస్కృతాంధ్రపదసమమై యనర్గళధారకలిగి భక్తిరసపూరితమై మనోహరముగా నున్నది. శైలిచూపుపద్యముల నీకిందనిచ్చుచున్నాఁడను.

చ. వినుబసవన్న! విప్రులకు వేదములం బదియాఱుకర్మముల్
వినఁబడు గాన నందొకటి లెక్కకు తక్కున గాకయుండఁ జే
సిన నతఁడగ్రజోత్తముఁడు చేయమి నీచుఁడు గాన వానిఁ జే
సినను విరోధమే శివవశీకృతికిం దలపోసిచూడుమా. ౧౫.

ఉ. కుంచముఁ గొంచురం డతనిఁ గొల్చి భజించెను గింజగిట్రిలున్
మంచిగఁ గొల్చుకుంచ మది మల్లనయాకవి యక్కఱల్ వెసన్
దుంచఁగఁ జాలుఁడైవ మని తోడివణిక్కులు లింగమూర్తి మూ
షించి నగంగ,వీరులను జేకులఁ జేర్చి సభర్జనోక్తులన్. ౨౪

మ. కరి యచ్చోటికి వచ్చి తంకురచనాకౌశల్యమున్ గాంచి కో
పరసావేశముతోడ నీశ్వరునిపైఁ బాముట్రి సంధించె నే
పురువో యంచు నిడశ్రీవశ్చలనసంభూతోరువాతంబుచే
హరునైఁ బాదురువోవఁ దట్టి ఘనతుండానీపనీయమున్. ౩౪

శా. చక్షుశ్శ్రోత్రవిభూషణుండు గనియెన్ సంపుల్లసన్మల్లికా
దాక్షాముఖ్యలతాపరీతానకపరీతస్ఫీతశాఖాశిఖా
దక్షోణీచరదధ్వనీనవితతాధ్వశ్రాంత్యపాయక్రియా
ధ్యక్షుంబై కనుపట్టినట్టియొకి సంతానాఖ్యధాత్రీజమున్ ౮౪

క. అమ్మమ్మ! రమ్ము నూలిం
గమ్మాకొనియున్నవాఁడు గ్రక్కున లెమ్మా
లెమ్మా వడ్డించి పదా
ర్థమ్మని శివపూజ వేగిరమె దీర్పంగన్. ౫౪

మ. ఘటగర్భస్థితకాలజిహ్మగ ముదగ్రక్రోధమై పొంగుచుం
బటుధూమంబున మ్రొగ్గుచుం బడగఁ దద్బ్రాండంబులోఁ గొట్టుచుం

జటులాకారత రోఁజుచున్ మెఱయువంట్లిల్ నూఱుచున్నాల్కలు
త్కటవేగంబునఁ గోయుచుం బ్రికటతాతిథ్యంబుతో నుండఁగన్
౬౮

చ. చదువులు శాస్త్రములు కథలు చర్చలు నేటికి నన్యమార్గులం
జిదిమిన నెత్తురున్ ఘనవిశిష్టభవచ్ఛివభక్తదేహముల్
చిదిమినఁ బాలుఁగాఁతెడినె? చెప్పిడి దేమన మానవేందుతో
వదలని నిష్ఠఁ బల్కె బసవత్వప్రభుఁ డాద్విజులందఱున్ వినన్. ౭౮

ఈకవి రచించినపల్నాటివీరచరిత్రమునకు ప్రాచీనాధారములలో నొకటి యగు పల్నాటివీరుల చరిత్రమును ద్విపదకావ్యముగా రచించినవాఁడు. ఇతఁడు నెల్లూరిరామలింగయ్యపోషకత్వమున నీగ్రంథమును రచించినట్లు తెలియుచున్నది. ఈరామలింగయ్యనివాసము కాంచీపురము.

మహిమీఁద నెల్ల ధర్మ్మదాయిశిఖ్య
వహి కెక్కఁగా ధర్మ్మవాణిజ్యసరణి

* * *

కఱుకంపుభక్తుల కరుణఁగన్నట్టి
చిఱుతొండనంబి విశిష్టవంశజుఁడు
అసదృశజ్ఞానక్రియాశక్తి భక్తి
రసికుండు నెల్లూరిరామలింగయ్య
ననుఁ బ్రేరిపించి మన్ననఁ గారవించి
యున్నతాసనమున నుఁచి పిఱ్ఱపర్తి
సోమయదేవ! విశుద్ధస్వభావ!
శ్రీమన్మహాదేవ! సేవానుభావ!
కులగురుం డగుపాలకురికిసోమేశుఁ
డెఱిమి చెప్పినకృతుల్ వెలయించి
భవదీయజనకుండు బసవనార్యుండు
సవిశేషభాష దీక్షాబోధఁ జెప్పె
బసవపురాణంబు పద్యకావ్యముగ
రసికులాననఁగ మీరలుచేసినారు

ప్రభులింగలీలకుఁ బ్రతిచెప్ప నరిది
యభవుభక్తులస్థితి కది యాలవాలము

* * *

కలితకర్ణాటకావ్యంబు గానఁ
దెలియ దెవ్వరికిని దెనుఁగున మీరు
శుద్ధసంవిదూర్ధ్వప్రశోభితుం డైన
సిద్ధవీరేశదేశికచక్రవర్తి

* * *

మద్గురుస్వామికి మహితధీసిద్ధికి
సద్గతిప్రదునకు సహజకీర్తనున
కంకితంబుగ ద్విపదాభిరామముగ
శంకరుభక్తులు సంతోషమంద.

అల్లమప్రభుఁ డను వీరశైవగురునిలీల లిందువర్ణింప బడినవి

ఇది పాలకురికిసోమేశప్రసాద
విదితాష్టభాషాకవిత్వప్రవీణ
భామినీప్రియపుత్రిబసవేశపుత్ర
సోమయదేవాఖ్య సుకవీంద్రముఖ్య
ప్రణీతమై విలసిల్లు ప్రభులింగలీల

ప్రభులింగలీలయందలిమఱికొన్నిపదములను మచ్చున కిట నుదాహరించెదను.

కోటకు వెలుపలఁ గోశీమాత్రమున
వాటంబులై పుష్పవాటికలమర
మరకతమణికుట్టిమస్థలంబులను
నిరతంబు ముత్యాలు నెరపుచు రనఁగ
నందుఁ జుట్టును పుష్పితాశోకతరులు
కందర్పనవనిమఁగంబులో యనఁగ
మాకందమంచారమాలూరతతులు.
మానివాఁనిగాని మలయమారుతము

పూని పువ్వులతావి పొందింపలేదు
తానేమి గొర యని తత్పురారామ
మానితపవమానమానవకములు
బహుపథికశ్రీమ పశ్యతోహారతి
విహరించుఁ బురిలోన వెలిచల్లగాలి. 3 ఆ.
పొగడు వేదములను బొగడు శాస్త్రములు
కగపడువాఁడు గాఁ డజహరీంద్రాది
సురల కసాధ్యుండు సులవక తపము
నిరతంబు చేయుమునివాత్మమునకుఁ
దగిలినయట్లుండుఁ దగులకయుండు
సగుణనిర్గుణరూపసంగతుం డిట్టి
సుతు లెవ్వరికిలేరు సుమతిరో మనలఁ
గృతకృత్యులనుజేయ నేతెంచినట్టి
గురుమహేశ్వరుఁ డనికొనియాడి పాడి
చిరతరసుఖవార్ధిచేఁ జిక్కి సొక్కి
మగువయు మగఁడు కుమారవర్యునకుఁ
దగుపేరు పెట్టంగఁ దలపోసి మనము
నామరూపక్రియానటనవిదూరు
నేమని పేరిడి యిలఁ బిల్వవచ్చు
సంసారియును గాఁడు చర్చించిచూడ
సంసర్గియును గాఁడు శరణవత్సలుఁడు
మర్త్యుండు దాఁ గాఁడు మహిఁ జూడఁగా న
మర్త్యుండు దాఁ గాఁడు మహితవర్తనుఁడు
గాఁడు వర్ణాశ్రమకలితవర్తనుఁడు
కాఁడు కాఁ డనుటకుఁ గన్నడభాష
నల్లమ యనుటకు నర్థంబు గాన
నల్లమప్రభురాయఁ డనిపేరుపెట్టి

* * * *

పాలకురికిసోమనాథుఁడు మొదటిప్రతాపరుద్రునికాలమువాఁ డనితఁ

చినకొండఱు పండితు లీపిడప ర్తికవులకాలమును దదనుగుణముగ నిర్ణ యించిరి. కాని యది **యు**క్తంగీకార్యము. ఈతనిప్రభులింగలీలలను బద్య కావ్యముగా జేసినపిడుప ర్తిబసవకవి యీసోమనాథునిపిడుప ర్తి వాసుఁ డని చెప్పియుండుటచే నీతఁడునునీతనితండ్రియు నిజామురాష్ట్రమం దలిపిడుపట్లు నివాసులనుట నిశ్చయము.

---

†78 దూబగుంట నారాయణకవి

ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు; మైతావరుణగోత్రుఁడు; బ్రహ్మ నామాత్యునకును నాగమాంబకును బుత్త్రుఁడు.

ఈకవి పంచతంత్రము నాంధ్రమునఁ బద్యకావ్యముగ రచియించి తమ్మభూపాలునికితనయుఁ డగుబసవనృపతి కంకితమొనర్చెను. కృతిపతిని వర్ణించినపద్యమును, కృతిపతి కవితో ననినట్లు చెప్పినపద్యములను నీ క్రిందఁ బొందుపఱుచుచున్నాఁడను.

సీ. మండలాధిపమూర్ధమకుటమాణిక్యసం
భావితాంచితపాదపంకజుండు
కల్పిత హేమాద్రికల్పమహాదాన
ధారుణీదేవసంతర్పకుండు
పరిచరసహవాసభామామనఃప్రియ
భాసురకుసుమశరాసనుండు
మనితాంగకసర్వమంగళాలంకృత
శేఖరీకృతరాజశేఖరుండు

గీ వల్లభూపాలతమ్మభూవల్లభేంద్ర
భక్తిముక్తాఫలం బన జూడ నమరి
మాన్యసామంతవిద్వదమాత్యనృపతు
లోలిఁ గొలువంగ బసవేంద్రుఁ డొక్కనాఁడు.

వ. విద్వత్సంభాషణసమయంబున,

చ. హరిహరభక్త నార్యనుత నాంధ్రకవిత్వవిశారదు న్మహీ
శ్వరవరమాననీయుఁ గులవర్ధనుఁ శాంతుఁ బ్రసిద్ధుఁ బ్రబంధవాచకా

భరణము నాగమాంబకును బ్రియాయమంత్రికి నాత్మసంభవున్
సరసుని దూబగుంటపుర శాసను నారయ నామధేయునిన్.

క. తలపించి హితులు చెప్పఁగఁ
బిలిపించి కవిత్వగోష్ఠిఁ బ్రియమెసఁగంగాఁ
బలుకుచు నితాంతభక్తిం
దలుకొత్తఁగ నంకురింపు దరహాసముతోన్.

క. తనముఖచంద్రమరీచులు
జననయనచకోరములకు సాందానందం
బొనరింప వేడ్క నన్నుం
గనుఁగొని యిట్లనియె వినయగౌరవ మెసఁగన్.

చ సురుచిర మైననీకవిత సూనసభాంతరయోగ్యతామనో
హారసరస్వార్థగుంభనల నందము గావున నారనార్య సు
స్థిరగతిఁ గీర్తి నన్నొనరఁ జేసి సమస్తజగత్ప్రసిద్ధమై
పరఁగుచునుండ మా కొకప్రబంధ మొనర్పు ప్రియంబెలర్పఁ
గన్.

వ. తత్ప్రబంధం బెయ్యది యంటేని

ఆ పంచతంత్రి మనఁగ నంచితగీర్వాణ
భాష మున్ను చెప్పఁబడినయట్టి
కావ్య మంధ్రభాష కర్ణామృతంబుగాఁ
గూర్పవలయు నీదునేర్పు మెఱయ,

వ. అ వినయంబునం దాంబూలనవాంబరాభరణంబు లొసంగి
వీడుకొల్పినం బ్రియం బంది మదాత్మగతంబున.

చ పసగలనీతిశాస్త్ర మని పాఠ్యులు మెచ్చిన నంచతంత్రికిన్
వసుమతిఁ దమ్మరాజుబసవక్షితినాథుఁడు నాథుఁ డౌటకుం
బాసగి యశోవిలాసినికిఁ బుట్టినయిల్లని సన్నుతింపఁ బెం
పెసఁగె సముద్రముద్రితమహీస్థలిరాజసభాంతరములన్.

కవి మైత్రావరుణగోత్రుఁడైన ట్లీకృతిగద్యవలనఁ దెలియ
నగును.

"ఇది శ్రీమైత్రావరుణగోత్రపవిత్ర బ్రహ్మనామాత్యపుత్ర సుకవిజన విధేయ నారాయణ నామధేయ ప్రణీత మైన పంచతంత్రియను మహా బ్రబంధంబు" ఇతనికి నారయ, నారాయణ అను రెండు నామములు గలవు

ఈగద్యయంముఁగాని కవి తననుగూర్చి చెప్పినపైపద్యములయం దుఁగాని, తనగృహనామమును చెప్పియుండలేదు. మూబగుంటపురశాస నుఁడ ననిమాత్రమే చెప్పియున్నాఁడు. మూబగుంటకుఁ గరణ మగు టచే మూబగుంట నారాయణకవియ ని ప్రజ లనుచువచ్చిరి కాని కవి యింటిపేరు ప్రబంధవాచకాభరణమువా ల్మెట్లుపైనివ్రాసినచంపకమా లావృత్తమువలనఁ దెలియవచ్చుచున్నది ప్రబంధశబ్దమునకు వ్యుత్ప త్తిలో నున్నట్లు 'ప్రసిద్ధు' ఆనుశబ్దమును పాఠాంతరముగా నంగీకరిం చితిమేని, కవియిఁటిపేరు "వాచకాభరణము" అయియుండును. వాచ కాభరణశబ్దము కవికివిశేషణ మైనఁగావచ్చును. అది యింటిపేరయినచో నీకవిని "వాచకాభరణము నారాయణకవి" యని బిలువవలసియుం డును. "భారతము" "వైయాకరణము" అనునింటిపేర్లు గలవారుకలరు. అట్లే వాచకాభరణమువారును నుండియుందురు

మూబగుంటగ్రామములు నెల్లూరుమండలమున మూఁడుగలవు. నెల్లూరునకు సమీపమునం దొకటి, ఆత్మకూరుపార్శ్వమునం దొకటి, ఉదయగిరి కనతిదూరమున నొకటి యున్నవి. ఉదయగిరిసమీపమున నున్నమూబగుంటయందుఁ గవు లుండెడివారని ప్రతీతి కలదనియు, నది యే యీకవినివాసమై యుండుననియు జనమంచిశేషాద్రిశర్మగారు పం చతంత్రిపీఠికలో వ్రాసియున్నారు.

దగ్గుబల్లిదుగయ్యకవికృత మైననాసికేతూపాఖ్యానమును, నంది మల్లయభుంటసింగయకవికృత మైనప్రబోధచంద్రోదయమును గృతి నందినయనంతామాత్యుఁడు తమ్మభూపతితనయుఁ డగుబసవనృపాలుని మంత్రి యైన ట్లుగ్రంథములలోఁ జెప్పఁబడియున్నది. ఆబసవనృపా లుఁడే పంచతంత్రిమును గృతి నందినబసవభూపతి ఇరువురును తమ్మ భూపతితనయులే. ఇరువురును మాధవవర్మసంతతివారే. ఈ కారణ

మునుబట్టి నారాయణకవి శ్రీనాథకవికంటె వయసున నించుక పిన్న వాఁడై దుగ్గయ, సింగయ, మల్లయకవులతో సమకాలికుఁడై హూణ శకము పదునైదవశతాబ్దియం దుత్తరార్ధమున నున్నవాఁడని నిశ్చయింప వచ్చును. కృతిపతి యైనబసవభూపాలుఁ డేపాంతమునకు రాజుగా నున్నదియు గ్రంథమునుబట్టి నిర్ణయింప సాధ్యపడలేదు. కృతిపతికిఁ బితామహుఁ డైనపెదవల్లభునిభార్య "అన్నలదేవమ్మ"యనియు, నీపెద వల్లభునిపితామహుఁడు "అన్నలదేవుఁ" డనియుఁ గవి పేర్కొనియున్నాఁడు. అన్నలదేవుఁ డనుపేరుగల దైవమెచ్చటనో యుండియుండు ననియు, నాదేవునిపేరులే పైనిచెప్పినవారికిఁ బెట్టియుండు ననియుఁ దఁ చుచున్నాఁడను ఆదేవునినివాసము దెలిసినచో నాపాంతముననే గవి నివాస ముండును. కావున గవినివాసమును దెలిసికొన నవకాశముగలు గును. తమ్మనృపాలునిశాసనములు ఉదయగిరిపైని గన్పడుచుండుటచే నాతనినివాసము ఉదయగిరియనినిశ్చయింపవచ్చును. ఆపరిసరముననున్న దూబగుంటయే కవినివాసము. ఒకశాసనములో బసవనృపాలుఁడు ఉద యగిరి నేలినట్లుండుటచే కృతిపతినివాసము ఉదయగిరి యనుట నిశ్చ యము

కృతిపతినివర్ణించినపద్యములలో నొకచోట

గీ. రామరఘుశంతిసగరధర్మజదిలీప
భోజసర్వజ్ఞసోమేశరాజసరణి
ధాత్రిఁ బాలించెఁ దమ్మభూధవసుతుండు
శాశ్వతంబుగ బసవభూమీశ్వరుండు.

అనివ్రాసియున్నాఁడు. ఇందలిసర్వజ్ఞసోమేశుఁడు పశ్చిమచాళుక్యచక్ర వర్తియై పండ్రెండవశతాబ్దియందున్నవాఁడు.

ఈతనికవిత్వమున నపప్రయోగములు స్వల్పముగాఁ గలవు. కాని యవి గణింపఁదగినవి కావు. "ప్రబంధము నా జలరాళి దానిలోపల నెరసు ల్గణింతురె యపారములౌ మణు లెల్ల నుండగన్" అనుసూక్తి యిట ననువర్తనీయము.

ఈతఁడు హరిహరభక్తుఁడు. ఈపంచతంత్రమును బ్రెచరాజువేం కటనాథకవికూడ నాధ్రీకరించి హరిహరనాథున కంకిత మిచ్చియుం

డెను. ఈయిరువురికవిత్వమునం దెవరికవిత్వము మనోహరముగా నుండు ననువిషయమునఁ బండితులు భిన్నాభిప్రాయులై యున్నారు. ఇందును గూర్చి వేంకటనాథకవిచారితత్రిమునఁ గొంత వ్రాసియున్నాఁడను.

ఈపంచతంత్రిమున మిత్రిలాభము మిత్రిభేదము, సంధివిగ్రిహము, లబ్ధనాశము, అసంపేక్ష్యకారిత్వము ననునైదుతంత్రిములను గూర్చి చెప్పఁబడినది. కావున దీనికిఁ బంచతంత్రిమనిపేరు. ఇంతవఱకు వ్రాసినపిదపఁ గృతిపతితండ్రి యైనతమ్మభూపాలుఁడు వ్రాయించినశిలా శాసనములు రెండులభించినవి. ఒకటి యుదయగిరిపైని కాశీవిశ్వేశ్వరునకు గుడికట్టించి ప్రతిష్టచేయించినట్లును, ఇంకొకటి గోపాలకృష్ణున కొకయా లయమును నిర్మించినట్లును దెలుపుచున్నవి ఆశాసనముల నీక్రిందఁ బొందుపఱుచుచున్నాఁడను. (నె శా. సం. పుటలు ౧౩౭౩-౧౩౭౬)

"శుభమస్తు॥ స్వస్తి శ్రీజయాభ్యుదయశాలివాహనశకవరుషం బులు ౧౩౮౨ అగు నేటివికృతిసంవత్సర శ్రావణ శు ౧౧ ఆ కంటమ రాజు వలభలకుమారుఁడు తమ (తమ్మ) రాయనింగారు పుదయగిరి మీఁదిమన్యానం కాని విశ్వేస్వర దేవరకు నగరుకట్టించి ప్రతిష్టచేయించి యా దేవునికి నైవేద్యంనకును దీపారాధ్నకు మదినానకుబియ్యంచో దెన౧। పెసలున=నెఇని-। యీమరియాదను నేను నర్పించిరి. యీదేవునికి అంగరంగవయిభవాలకును నడిమితూముంకిందను వరిచేను ౧౦౦౦ యీ వరిమడి నిరోహారి లేక చెల్లిఅట్లుగాను పెటితిమి యీధర్మశాసనానకు తప్పక యీదుర్గం యేలినవారు పాలించిబ్రితుకువారు మంగళమహా శ్రీశ్రీశ్రీంజేయుదు"

"శుభమస్తు॥ స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవరుషంబులు ౧౩౮౨ అగునేంటి వికృతిసంవత్సర శ్రావణశు౧౧ ఆ. రఘువంశంరాజు బెజవాడ పాడిగడించిన మాధవవర్మమనుమండు రణరంగభైరవమల్లికా వల్లభ సమాకారబాంధవ వాసబిరుథరగండం డనఁబరగిన కంటమరాజు వలభయ్యకుమారుండు తమ్మరాయనింగారు పుదయగిరిమీందిమన్యా నను గోపాలకిష్ణునికి నగరుకట్టించి ప్రతిష్టసేయించిరి. యీదేవునికి నై వేద్యానకున్ను దీపారాదనకున్ను దినానకుబియ్యం చోదెన౧। పెసలు=

నెయ్యిన-॥ యీమరియాదను సమర్పించిరి. యీదేవునికి అంగరంగవైభవాలకున్ అమళుచెరువువెనకను నడిమితూముకిందను కుంఠం యీపట్టి వరిమడ్డి నిరొహారిలేక చెల్లిఅట్టుగాను దారవోసి సమర్పించిరి యీమరియాదను దుర్గం యెవ్వరు పాలించినాను యీశాసనమును సమర్పించి బ్రితుకవారు. స్వదత్తాద్విగుణంపుణ్యంపరదత్తానుపాలన. పరదత్తాపహారేణస్వదత్తంనిష్ఫలంభవేత్. మంగళంమహా. శ్రీశ్రీశ్రీ జేయును." పంచతంత్రికృతిపతి యగుబసవభూపాలునకు సవతిసోదరుడైనబసవరాజు కుమారుం డగుసింగయయొక్కశాసన మొకటికలదు. అది యీకవికాల నిర్ణయమున కుపయోగించునని తలంచి యీకింద నిచ్చుచున్నాడను. శుభమస్తు॥ స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశక వర్షంబులుగరర్రం అను నేటి బహుధాన్య సంవత్సర వైశాఖ శు ౧౫ ఆ. శ్రీమన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీకృష్ణదేవరాయ మహారాయలుంగారు పృథివీరాజ్యముసేయుచుండంగాను సాళువ తిమ్మరుసయ్యంగారు మహాప్రధానై నడపంగాను వసిష్ఠగోత్రం సూర్యవంశోద్భవులైన హోసబిరుదరగండ సహకారబాంధవ మల్లికావల్లభ రణరంగభైరవ గండభనంజయ బిరుదాంకులైన బెజవాడ దుర్గావరప్రసాదులైన మాధవవర్మ వంశోద్భవులైన కంఠమరాజు (కొమ్మరాజు)గారి కొమారుండు అన్నలదేవరాజు. ఆయనకొమారుండు సింగరాజు ఆయనకొమారుండు పెదవల్లభరాజు.—ఆ పెదవల్లభరాజుంగారి పెద్దదేవులైన అన్నలదేవి కొమాళ్లు సింగరాజున్ను తమ్మరాయండున్ను – పిన్నదేవు లైన రాయకమ్మ కొమాళ్లు ప్రిభాకరపట్టణం గట్టించిన ప్రిభాకరరాజున్ను పాపరాజున్ను యీనలుగురిలోను తమ్మరానింగారి కుమాళ్లు వుదయగిరియేలిన బసవరాజున్ను తిరుమలరాజున్ను వల్లభరాజున్ను పాపరాజుంగారికిన్ని ధనంజయగోత్రు లైన కీర్తిపాటి సిరిగిరిరాజుంగారి కొమారిత వల్లమదేవులుంగారికిన్ని కొమారుం డైన శ్రీ మన్మహామండలేశ్వర సింగయ్యదేవ మహారాజులు తమతల్లి దండ్రింగారికిన్ని తమఅన్న బసవరాజుంగారికిన్ని పుణ్యముగానున్ను తనకీర్తి సుకృతాలు ఆచందార్కులై వుండేటట్టుగానున్నూ శేయించిన ధర్మాలు ....పూర్వనాయంకర మైన చాంగల..... కేశవదేవరకు గోపురమున్ను...

.....కు గోపురప్రాకారాలున్ను గుడిన్ని చాంగలమ్మ గుడిన్ని తమతల్లి వల్లమదేవులుంగారి పేరను తిరుమలదేవర గుడిమండపమున్ను వీధిన్ని కట్టించి తమ అన్న తిరుమలరాజు బెట్టి నగుండ్ల మడుగు తిమ్మసముద్రి మని అగ్రహారానను వినాయక శివ విష్ణుదేవాలయాలున్నూ తటాకారామాదులున్ను బ్రహ్మప్రతిష్ఠలున్ను ప్రతిష్ఠించి బెజవాడవద్దను తమతాత మాధవవర్మకుం బ్రత్యక్షమైన దుర్గాదేవికి తొలినిర్మితమైవుండిన గర్భగృహముముందరి అంతరాళికమున్ను పదిలం శేయించి ఆ ముందరను నల్లశీనపురాళ్లున్ను అంతరాళికమును ఆముందరను తొమ్మిది అంకణాలరంగ మంటపమున్ను ఆ ముందరను భోగమంటప మైన మూడు అంకణాలభద్రిమున్ను కటించి రాతిగోడానుపెట్టించి పీఠముకట్టించి యప్పుడు భూమిలోనినుండి వెళ్లనెత్తిన కేశన నాధుకిన్ని మీదం బ్రతిష్టిసేయించి దుర్గిదేవమ్మ వుద్భవమై వుండిన కొండ వుత్తరపుదిక్కు-చట్ను తూర్పుపడమట్లు నిడుపు తొమ్మిదిచేతులున్ను.....వాయించి నిలిసిన ధర్మశాసనము. శ్రీశ్రీశ్రీశ్రీశ్రీశ్రీదుర్గాదేవమ్మ తన వరప్రసాదులైన యీగుడిగటించ్చిన సింగరాజుంగారికిన్ని ఆయన కుమారుళ్లు పాపరాజు కొండరాజు బసవరాజు వల్లభరాజు నాగరాజుచేత రాజుంగారికిన్ని ఆయుష్యాభివృద్ధిచేసి వంశాభివృద్ధిచేసి రాజాభివృద్ధిచేసి రక్షిం.....(ద. హిం శా. సం. ర. సంఖ్య ౭౮౯.) పైని నుదాహరించిన బసవభూపాలుని తండ్రి శాసనములు క్రీ. శ. ౧౪౬౦ సంవత్సరమునాటివి. ఈ సింగరాజు శాసనము క్రీ శ. ౧౫౧౮ నాటిది. ఈసింగరాజుతండ్రి ౧౪౮౦-౧౪౯౦ ప్రాంతమునందుండును. ఈరెండు కాలములనడుమనున్న బసవభూపాలుడు ౧౪౭౦ ప్రాంతమున దూబగుంట నారాయణకవిచే నీ పంచతంత్రమును గృతి నందియుండు నని నిశ్చయముగా జెప్పవచ్చును.

ఈ బసవభూపాలుని గృహనామము "పూసపాటి" వారని శ్రీశేకుమళ్ల అచ్యుతరావుగారికిందివాక్యములలో ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికయందు వ్రాసియున్నారు. "ఈ పూసపాటి మాధవవర్మ వంశములో నాఱవపురుషుఁడుగా బసవభూపతీంద్రుఁడు జనించెను" మాధవవర్మ గృహనామము "పూసపాటి" వారని తలంచుట కాధారములు

లేవు. పూసపాటివారు తమ వంశమునకు మూలపురుషుఁడు మాధవ వర్మ యని చెప్పుకొనినమాట నిజమే. మాధవవర్మ వంశములోని యొకానొకపురుషుఁడు పూసపాడు నివాసముగాఁ జేసికొనుటచే నప్పటి నుండియు నావంశీయులు పూసపాటివా రైరి. అంతమాత్రముచే మా ధవవర్మ యింటిపేరు పూసపాటియనిగాని, బసవభూపాలుని యింటిపేరు పూసపాటి యనిగాని తలంపవీలు లేదు. మాధవవర్మ వంశములో జనిం చిన మఱియొకపురుషుని నివాసమునుబట్టియో, అట్టిమహాపురుషుని పేరు నుబట్టియో, గృహనామము లేర్పడుచుండుట కవకాశము కలదు. ఈ బసవరాజు గృహనామము కంఠమరాజువా రైనట్లు పైనివ్రాసిన శాసనములలో కంఠమరాజుపే రుదాహరించుటనుబట్టి యూహింపఁదగి యున్నది. "మాధవవర్మ వంశములో నాఱవపురుషుఁడయిన"యని శ్రీ యచ్యుతరావుగారు వ్రాసినవాక్యములు సంశయకారణములుగనున్నవి. మాధవవర్మ వంశములోఁ గొన్నివందలసంవత్సరములు గడచినపిదప జన్మించిన కొమ్మరాజనునతని కీ బసవరా జాఱవపురుషుఁడు. గాని మాధవవర్మ కాఱవపురుషుఁడు కాఁడు. మాధవవర్మ శా. శ. ఎనిమి నాఁటివాఁడని అచ్యుతరావుగా రుదాహరించినసీసమాలికయం దున్నది. మాధవవర్మగృహనామము పూసపాటివారని వాదముకొఱకంగీకరించి నను, అతనిసంతతివారందఱును పూసపాటివారుగా నుండురని యెంచ రాదు. గృహనామము లనేకకారణములచే మార్పుఁ జెందుచుండును. పిఠాపురము బొబ్బిలిసంస్థానాధిపతు లగురావువారును, వెంకటగిరిసం స్థానాధిపతు లగుపెలుగోటివారును జటపోలుసంస్థానాధిపతు లగు సురభివారును బేతాళ రెడ్డివంశీయుల మని చెప్పుకొనుచున్నారు. కావున సాధనాంతరములు లభించువఱకును బసవనృపాలునిగృహనామము కం ఠమరాజువా రనియే యంగీకరింపవలసియున్నది ఈబసవనృపాలుఁడు గజపతులకు సామంతుఁడై యుదయగిరిప్రాంతమున నున్నవాఁడనియు, నారాయణకవి యుదయగిరిసమీపమునం దున్నదూబగుంటనివాసియ నియు నిశ్చయముగాఁ జెప్పవచ్చును.

సంస్కృతమున విష్ణుశర్మయనుపండితుఁడు పంచతంత్రమును రచియించియుండెను. దాని నాధారముగాఁ దీసికొని యితఁడును, పైచ

రాజు వేంకటనాథకవియు శిష్టుకృష్ణమూర్తిపండితుఁడును బద్యకావ్యము లను రచియించియుండి, నెల్లూరువాస్తవ్యులగు "ఉల్లంగిరామచంద్ర రావుగారు" కూడ నీపంచతంత్రమును బద్యకావ్యముగా రచియించి నట్లును సంస్కృతమున జేమేందుఁడు కూడఁ బంచతంత్రిని వ్రాసియు న్నట్లును శ్రీశేకుమళ్ళఅచ్యుతరావుగారు వ్రాసినదానినిబట్టి తెలిసికొం టిని. నా కాగ్రంథములు లభ్యములు కాలేదు. భానుకవి యనునతఁడు కూడనాంధ్రమున బంచతంత్రమును వ్రాసియుండెను. కవిపేరు తెలి యని పంచతంత్రమొకటి కలదు.

ఇతనికవిత్వము మృదుమధురపదభూయిష్టమై చక్కనిధారఁ గలిగి మనోహరముగా నుండును. సౌమ్యసౌరభమిళితమై చూచుటకింపుగా నుండు పుష్పము హస్తమం దున్నప్పు డెట్టియానందము వొడముచుం డునో, అట్టియానంద మీతనిపద్యములను జదువునప్పుడు పాఠకుహృద యమునకుఁ గలుగుచుండును. కవితాశైలి తెలియుటకై యీతనిపద్య ములను గొన్నిటినిం దుదాహరించుచున్నాఁడను.

చ. నడవడి మంచి దైనను జనంబులు పెద్దఁగఁ జూతు రాతనిన్
నడవడి చక్కఁగాని నరు నచ్చినచుట్టము నైనఁ జేరనీ
కెడ గలుగంగఁ దోలుదు రహీనతయున్ లఘువృత్తియు న్మహిన్
నడవడిచేత వచ్చు టది నైజము దీని నెఱుంగ వింతయున్. ౧౦౮మి

శా. ఆలస్యంబును గామినీజనరతిభ్రాన్తియున్ జన్మభూ
లోలత్వంబును రోగమున్ ఘనభయోల్లోభంబు సంతోషమున్
బోలంగా నివి యాఱు నెప్పుడు జగత్ప్రాజ్ఞప్రతాపోనయ
శ్రీలం జెందఁగ విఘ్నకారణములై చెల్లున్ ధరామండలిన్. ౧౭౬ను

ఉ చచ్చినవారికిన్ వగవఁ జయ్యన వారలు లేచి కొమ్మఱున్
వచ్చుట లేమి డెల్ల మిఁక వారణముల్ మగుడంగ నింతగా
వచ్చిన నున్నవారము నవశ్యముఁ జత్తుము గాన దీనికిన్
జెచ్చెరఁ జింత సేయుము విశేషమతిం బ్రితుకం దలంచినన్. ౧౧౬సం

ఉ. ఎక్కువ చెప్పఁ జూపఁ గలయింట జనించుకులాంగనాళిలోఁ
జక్కఁదనంబు గల్గి గుణసంపద మించి యలౌకికస్థితిన్

నిక్క-క యేమృగాక్షి పతి నిర్మలచిత్తము పట్టు భక్తిమై
నక్క-మలాక్షి యెవ్వనికి నా లగు వాఁడు కృతార్థుఁ డిమ్మహిన్.
33 ల.

చ. కఱు వరుఁదెంచినన్ ఘటముగర్భమునం గలసక్తు వంతయుఁ
దఱుఁగక యమ్మి మేఁకఁ గొన దానికిఁ బిల్లలు రెండు గల్గు న
మ్మఱుఁకలు రెంటికిం గలుగు మూనుగ మూఁడలు నాల్గు వాని కి
ట్లతిముఁతి నెన్న నెన్నిదిఁ బదాఱును ముప్పదిరెండుఁ బుట్టఁగన్.
౧౧ అసం.

ఎఱ్ఱాప్రెగ్గడకవికిఁ బోషకుఁ డైనపోలయవేమారెడ్డికిఁ గనిష్ఠ సోదరుఁ డగుమల్లారెడ్డికి మునిమనుమఁ డైనకోమటిరెడ్డియొద్ద దూబ గుంటకొమ్మనసోమయాజి మంత్రిగా నుండి యనేకధర్మశాసనములు వ్రాయించెను. ఈకోమటిరెడ్డి నెల్లూరుమండలమందలి కందుకూరు తాలూకాలోని చుండిపాంతమున రాజ్యముచేసినట్లు కన్పట్టుచున్నది. కొమ్మనసోమయాజికి హరిహరనాథుఁడు, రామచంద్రుఁడు, నారపరాజు అనిమువ్వురుకుమాళ్ళు. కొమ్మనసోమయాజి మైత్రావరుణగోత్రుఁడే. ఇతనిశాసనములు శా. శ. ౧౩౩౨ లో నున్నవి (నె.శా. సం. భుట ౪౯-౫౦) మననారాయణకవియు సోమయాజి కుమారుఁడైననారప రాజును ఒకస్త్రీకాఁజాలఁడు నారాయణకవితండ్రిపేరు బ్రహ్మయా మాత్యుఁడు. నారపరాజుతండ్రిపేరు కొమ్మన సోమయాజి. ఈ నారప రాజునకు మననారాయణకవిమనుమఁడేమో ! లేక దాయాదియో! ఈ విషయమున నింకను బరిశోధనము కావలసియున్నది. దూబగుంట యనునింటిపేరు శా. శ. ౧౩౫౦ నాటినుండి యున్నట్లు పైశాసనముల వలనఁ గన్పట్టుచున్నది.

79 దగ్గుబల్లి దుగ్గన కవి

ఈతఁడు నియోగిబ్రాహ్మణుఁడు; శాండిల్యగోత్రుఁడు; తిప్ప నార్యనామాత్యుఁడు; ఇతనితల్లి యెల్లమ్మ; పోతనయెల్లన లీతని కగ్రజులు; కవిసార్వభౌమబిరుదాంచితుఁ డైనశ్రీనాథమహాకవి కీర్తఁడు మఱఁది.

ఈకవి కాంచీపురమాహాత్మ్యము, నాసికేతోపాఖ్యానము అను రెండుపద్యకావ్యములను రచియించెను. ఇందు మొదటిగ్రంథమును చెందలూరిగంగయమంత్రికుమారుఁ డగుదేవయామాత్యునకును, రెండవకావ్యమును చెందలూరి అనంతామాత్యునితనయుఁ డగుగంగయామాత్యునకు నంకితము చేసెను. కృతిపతు లిరువురు నన్నవమ్మలబిడ్డలు. కాంచీపురమాహాత్మ్య మిప్పు డెచ్చటను గనపడుట లేదు నాసికేతోపాఖ్యానము మూఁడవ యాశ్వాసములోఁ గొంతవఱకు ముద్రితమైన ప్రతిని నేను జూఁడఁగల్గితిని. కృతిపతి యైనగంగయమంత్రి తనను గూర్చి పలికినట్లు కవి యీక్రిందిపద్యములలోఁ జెప్పుకొనియున్నాఁడు.

చ. శ్రుతులవిహారదేశములు సుస్థిరవాక్యపదప్రమాణశా
స్త్రతతులయిక్క లాగమపురాణచయమ్ముల కేలసద్మముల్
స్మృతులనివాసముల్ కవిసమూహితసత్కవితాగుణప్రసా
దితములు దగ్గుబల్లి కవితిప్పయదుగ్గనిగద్యపద్యముల్.

క. హితమతివి సకలవిద్యా
చతురుండవు చాటుపద్యజాలంబుల నా
కతులితకీర్తులఁ గలిగిం
చితి దుగ్గనకవివర్ణ్య శివకారుణ్యా.

సీ. శ్రీనాథసుకవి కూరిమిసేయుమఱఁదివి
దుగ్గయకవిరాజ దగ్గుబల్లి
తిప్పనార్యునకు సతీమణి యెల్లమ
కును దనూజుఁడవు పోతనకు నెల్ల

నామాత్యవర్యునకు ననుఁగుఁదమ్ముండవు
శాండిల్యగోత్రుఁడౌ సరసమతివి
చెప్పనేర్తువు కృతులు సుస్థిరముగాఁగఁ
గాన నీవు రచింపఁగఁ గడగియున్న
నాసికేతచరిత్రంబు నాదుపేర
నంకితము సేయు కవిరాజు లాదరింప

ఉ. మాపినతండ్రి గంగయ యమాత్యశిఖామణి తత్తనూభవుం
డై పెనుపొందు దేవసచివాగ్రణి కిచ్చితి వంధ్రిభాషఁ గాం
చీపురనాథుదివ్యకథఁ జిత్రతరంబుగ విస్తరించి నీ
మోపుదువార్యహృద్యమధుమోక్షుల సత్కృతులొప్పఁజెప్పఁగన్

కృతిపతు లాపస్తంబసూత్రులును కశ్యపగోత్రులు నగునిద్దరు బ్రాహ్మణులు. వీరివంశమును గవి యఱువదిపద్యములలో వర్ణించియున్నాఁడు. కాని యందుఁ జరిత్రాంశములులేవు. కృతిపతియైన గంగయామాత్యుఁడు మాధవవర్మవంశములోనివాఁ డైనతమ్మభూపతితనయుఁ డగుబసవనృపాలుని మంత్రియైన శ్లోకత్రయాదిపద్యములలో వర్ణించియున్నాఁడు.

సీ. చతురంగబలముల జయవాడదుర్గాంబ
వరమునఁ బడసి దుర్వారలీల
జగతీస్థలం బెల్ల సాధించి జయశాస
నములు దిగ్దంతిదంతముల సలిపి
పేదబాలునకుఁగాఁ బ్రియసుతమోహంబు
పట్టక బెజవాడ పాడి నిలిపి
కలయంగఁ బురమునఁ గాంచనవర్షంబు
గురియించి దేవతాకోటి పొగడ

గీ. వసుధ నెగడిన మాధవవర్మ వంశ
వర్ధనుం డగుతమ్మభూవరునిబసవ
పార్థివున కార్యుఁడై కృపాపాత్రుఁ డగుచు
ఘనత మెఱసె ననంతయగంగవిభుఁడు

సీ. రమణ దుర్గాభైరరాజు పెద్దనమంత్రి
వర్ధసుతు రాజశేఖరుసుపుత్రిఁ
భావనచారిత్రి బతిహితారుంధతిఁ
దాలిమి భూదేవతాసమాన
సజ్జనాశ్రితబంధుజనదీనపోషణ
సన్మానమానస శాంతమూర్తి
పరమదయాపాంగ భాగ్యసంపన్నిధి
లాలితాకార సలక్షణాంగి

గీ. నారమాంబిక భార్యగా భూరిమహిమ
నఖిలదిక్కుఁ ఁ దనకీర్తి యతిశయిల్ల
వెలసె నెల్లజనంబులు వినుతి సేయ,
గాంతిచందుఁడనంతయ గంగవిభుఁడు

నండిమల్లయ ఘంటసింగయకవులచేఁ బ్రిబోధచంద్రోదయ మనుబద్యకావ్యమును గృతినందిన దీగంగయామాత్యుఁడే. దుగ్గయకవి శ్రీనాథునకు బావమఱదియైనను మిగుల చిన్నవాఁడై శ్రీనాథుఁడు పండితుఁడైనపిమ్మట నీతఁడు శిష్యుఁడైనందున శ్రీనాథునకు నీతనికి వయసునఁ జాలయంతరముండునని తలంపవలసియున్నది. ఇతఁడు ౧౪౧౦ సంవత్సర ప్రాంతమున జన్మించి ౧౪౬౦ ప్రాంతమున నీకావ్యమును రచియించి యుండును. నండిమల్లయఘంటసింగయలకంటె నితఁడు కొంచెము పెద్దవాఁడై యుండును. ప్రబోధచంద్రోదయమును రచించునాఁటికి బూర్వమే గంగయామాత్యుఁడు నాసికేతోపాఖ్యానమును గృతినందియుండెను. దుగ్గనకవి. కాంచీపురనాథమహోత్సవమును ౧౪౩౦ ప్రాంతమున రచియించియుండును. నాసికేతోపాఖ్యానకథ ఉపనిషత్తులయందున్నది. బ్రహ్మమానసపుత్రుఁడగునుద్దాలకుఁడనుముని బ్రహ్మచర్యమునందుండి ఘోరతపస్సు చేయుచుండెను. మహర్షులతనిని గృహస్థుఁగమ్మని బోధించిరి. ఆతఁడీయకొనలేదు. బ్రహ్మ యాతనికడకరుదెంచి వివాహమాడుమని చెప్పెను. కాని యాతఁడు వినలేదు. నీకుద్భవించినకుమారుఁడు నీకు వివాహమునేయునని బ్రహ్మ యానతిచ్చి తిరోహితుఁడయ్యెను. ఈయద్భుతసంఘటన మెట్లు జరుగునో చూడ

వలయునని యుద్దాలకుఁడు తపోనిరతుఁడయియే యుండెను. ఒకనాఁ డాతనిస్వప్నమున నొకస్త్రీని గలిసికొనినట్లు వీర్యపతన మయ్యెను. ఆతఁ డావీర్యమును పద్మపత్త్రీము నందుంచి, దానిపై నొకయాకు వైచి గట్టిగా కట్టివైచి నదీగర్భమునఁ బడవైచెను. సూర్యవంశపువాఁడయిన రఘువనెడురాజు తనయ చంద్రవతి, నిండుజవ్వని, చెలులతోఁగూడి స్నానార్థము నది కేఁగి స్నానము చేయుచున్నంత నాకుతోఁజుట్టఁబడిన యాకందుకము సమీపమునకు రాఁగా దానిం దీసి విప్పి లోపలనున్న పద్మపత్రంబు నాఘ్రాణించెను. అం దున్నయుద్దాలకునివీర్య మామె నాసాపుటంబునందబడి యుచ్ఛ్వాసఁబుతో గర్భంబునఁ బ్రవేశించెను. చంద్రవతి గర్భముం దాల్చెను. కుమార్తె గర్భవతియయ్యె ననువార్త క్రిమక్రమమున రా జెఱింగి దుఃఖించి, కులము కళంకితంబయ్యె నని తలంచి కోపించి యామె నొకఘోరారణ్యంబున నొంటిగ విడిచి రండని భటుల కాజ్ఞాపింప వా రట్లేచేసిరి. దిక్కుఁగానక యామె యేడ్చుచుండ నొకఋషి యటకువచ్చి యామెవలన సకలవృత్తాంతంబు నెఱింగి దివ్య జ్ఞానంబుచేఁ జూచి యొకమహర్షివీర్యంబు గర్భంబున నుండుటనుగాంచి యామె నోదార్చి తనయాశ్రమంబునకుఁ దీసికొనిపోయి యుంచెను. ఆమె యొకమగశిశువుం గనెను. అతఁడే నాసికేతుఁడు. నాసికమూల మున నాఘ్రాణింపఁబడిన వీర్యమువలనఁ గలిగినవాఁడని యీతనినామ ముచే స్ఫురింపఁబడుచున్నది. చంద్రవతి యాయర్భకు నొకపెట్టెయం దుంచి, యీతనిజననమునకుఁ గారకుఁ డైనమహానుభావు నీమందసము చేరుఁగాక యని యాశీర్వదించి యాపెట్టెను నదీజలములఁ దోయించెను. స్నానార్థ మరుదెంచినయుద్దాలకునికడ కామందసము రాఁగా దానిం దీయించి బ్రహ్మవర్చస్సుతో నున్నయాబాలకుని తనయాశ్రమమునకుఁ గొంపోయి యతిప్రేమమునఁ బెంచుచుండెను చంద్రవతి కొంతకాల మున కరణ్యములవెంట హానాసికేతా! ఎందున్నవాఁడ వని యాకోర శించుచుఁ దిరిగి తిరిగి యీబాలుఁ డున్నయాశ్రమమునకు వచ్చి ఓనా సికేతా! యని యాక్రోశింప నాబాలుఁడు 'ఓ'యని మాఱుపలికెను. చంద్రవతి యాతనికడకు వచ్చునంత కుద్దాలకుఁడు సమిధలకై యరణ్య మున కేఁగెను. చంద్రవతి యాబాలకునివలన యావదుదంతమును

విని, యామునియే తనభర్తయని నిశ్చయించుకొని యాతఁడు వచ్చున
ప్పటి కాయాశ్రమమునంతయుఁ బరిశుభ్రముచేసి యలికి ముగ్గులువెట్టి
తాను సమీపమందలిపొదలో నుండెను. ఉద్దాలకుఁడు వచ్చి యాశ్ర
మము నలంకరించినవా రెవ్వరని బాలు నడిగెను. మాయమ్మ వచ్చి
యిది యన్నియుఁ జేసెనని చెప్పి యాబాలుఁ డామెనుజూప నామె
యామునికి నమస్కరించి బాష్పోదకంబులచే నాతనిపాదంబులం గడి
గెను. ఉద్దాలకుఁడు దివ్యదృష్టిచే నంతయు నెఱింగి, బ్రహ్మవాక్యము
దప్పదని తెలిసికొని యామెచెప్పినరీతిగ నామెతల్లిదండ్రులయొద్ద కా
మెను దీసికొని చని, యచ్చట సకలబంధుమిత్రపురోహితమంత్రిజనం
బులయెదుట నామె నిర్దోషియని స్థిరపరచి యందఱిసమక్షమున నామెం
బరిణయమాడి సతీసుతసమేతుఁడై యాశ్రమంబునకువచ్చి, కాలముం
గడపుచు, నొక్కింతకాలంబునకు, యోగనిష్ఠలోనుండి యగ్నిహోత్రం
బునకు సమిధలం దేకుండ నున్నపుత్రునిఁగాంచి నగ్నికార్యంబునకంటె
యోగానుష్ఠాన మెక్కువయని వాదించు నతనిపైఁ గోపించి, నాకిదు
రాడితివి గాన యమునింజూడఁ బొమ్మని శపించెను. నాసికేతుఁడు
విలవిలఁ దన్నుకొనుచుఁ ప్రాణంబులవిడచి యమనగరంబునకుఁ బోవ
నాతఁ డెదురువచ్చి పూజించి యాతనికిఁ బుణ్యాపవిచక్షణధర్మంబులం
జెప్పుచు నాతనికి స్వర్గనరకంబులఁ జూపించుచుండెను ఇంతవఱకుఁ గల
గ్రంథము మాత్రమే ముద్రిత మైనది. తక్కినది యిప్పు డెచ్చటను
లభించుటలేదు.

గోదావరిమండల మందలి రామచంద్రపురము తాలూకా
పెద్దాడ నివాసి యగు మిక్కిలి మల్లికార్జునకవి కూడ నీకథనే పద్య
కావ్యముగా రచించెను. అందు నాచికేతుఁడని చెప్పఁబడినది. కఠోప
నిషత్తునందును, భారతాను శాసనికపర్వమునందును గూడ నీకథ
యున్నది. ఆరెండిటియందునుగూడ నీతనిపేరు నాచికేతుఁడనియున్నదని
యుఁ బునహోయందున్న భండార్కరు లిఖితగ్రంథములు రెండిటిలోను
నాసికేతఃఅనియేయున్నదనియు, నాసంస్కృతగ్రంథమే దుగ్గకవికిని మల్లి
కార్జునకవికిని గూడ మూలాధారమనియు, నాలిఖితగ్రంథ మే పురాణ
మునుండి యెత్తివ్రాయఁబడినదో తెలియలేదనియు నీకథకును కఠోప

నిషత్తునందలి కథకును భారతమునందలికథకును నొకదానికొకటి సంబంధము లేదనియు శ్రీ వేంకుమళ్ల అచ్యుతరావు గారాకథలను వేఱువేఱు గావ్రాసియుండిరి (భారతి-అక్షయ సంవత్సర పుష్య, మాఘమాసములు) తండ్రి తన కుమారుఁడైన నాచికేతునకు యమునిఁ జూడబొమ్మని క్రోధముతో ననుటయు, నాతఁడు యమునిం జూచి స్వర్గనరకముల దర్శించి యమునివలన ధర్మజ్ఞానముల నెఱింగివచ్చుటయు నన్నిగ్రంథములయందును సమానమే. ఉపనిషత్తునందును భారతమునందును నాచికేతుని జననగాథ చెప్పఁబడలేదు. ఉద్దాలకుని కోపకారణము మాత్రము మూఁడుగ్రంథములయందును మూఁడు విధములుగాఁ జెప్పఁబడినది.

౧. కఠోపనిషత్తునందలి ఋషి యుద్దాలకుఁడు గాఁడు. వాజశ్రవసుఁడు అతఁడు 'నిర్వజితు' అనుయజ్ఞముచేసి బ్రాహ్మణులకు దక్షిణలకిందఁ దనసర్వస్వమును ధారవోయుచుండఁగా నాచికేతుఁడుబాల్యచాపలమున నడుమ నడుమ "నన్నెవరికిచ్చెదవు" అని పలుమాఱడిగెను. అందులకు విసువుఁ జెంది "నిన్ను యమున కిచ్చెద" ననెను. నాచికేతుఁడు ప్రాణములఁ గోల్పోయి యమలోకమునకుఁ బోవునప్పటికి యముఁ డెచ్చటికోపోయి మూఁడు దినములవఱకు రాలేదు. ఆమూఁడు దినములును నాచికేతుఁడు ఘట్టోప-వాసములతో నుండెను. యముఁడందులకుఁ జింతనొంది మూఁడువరములఁ గోరుమనియెను. నాచికేతుఁడు (౧) తండ్రి యెన్నఁడును దనపైఁ గోపింపకుండునట్లును (౨) తన కొక యనూనమైన యజ్ఞవిధానమును యముఁడు నేర్పునట్లును (3) మనుష్యుఁడు మరణించినపిమ్మట జీవుఁ డుండునని కొందఱును, ఉండఁడని కొందఱును దలంచుచున్నారు కావున నీసంశయ నివారణము చేయునట్లును గోరెను. యముఁ డావరముల నొసఁగి జ్ఞానోపదేశము చేసి తండ్రికడకు మఱలఁ బంపెను.

భారతమునందలి కథ యిట్లున్నది. ఉద్దాలకుఁడు సమిధలు పుష్పములు మొదలగునవి దెచ్చి నదియొడ్డునఁ బెట్టి మరచిపోయి యింటికి వచ్చి వానిని దెమ్మని కుమారుని నియమించెను. నాచికేతుఁడు నదికిఁ బోయి వచ్చి ప్రవాహవేగమున నవి కొట్టుకొనిపోయెనని చెప్పెను. ఆకలిబాధచే నీరసముగా నున్న యాముని కందుపైఁ బట్టరాని

కోపము వచ్చి యమలోకమునకుఁ బొమ్మని తిట్టెను. నాసికేతుఁడు విలవిలఁ దన్నుకొనుచుఁ బ్రాణములను విడచెను. ముని పశ్చాత్తప్తుఁడై బాలకుని శవము నొడిలోఁ బెట్టుకొని యేడ్చుచుండ నింతలో మరల బాలకుఁడు లేచి తండ్రికి యమలోకమునందలి విషయములను జెప్పెను.

భండారు-రుగారి వ్రాఁతప్రతియందలి కథయే దుగ్గనకవి నాసికేతోపాఖ్యానమునకు మూలాధారము. ఉద్దాలకుని కోపకారణము అందెట్లున్నదియుఁ బైనివ్రాసియే యుంటిని.

పవిత్రమైన యీకథను గ్రహించి దుగ్గనకవి తన కవితాశక్తిని వినియోగించి యొకగ్రంథమునుగా రచించెను. ఇతని కవిత్వము మృదువై మనోహారముగానున్నది. ఈగ్రంథమును జదువువారలకు ప్రతిపద్యమునందును బవిత్రత గోచరించుచుండును, దుగ్గకవి శ్రీనాథునకుఁ బ్రియశిష్యుఁడైనను శ్రీనాథునకువలెశృంగారవర్ణనాభిలాషయితనికిలేదు. నాసికేతోపాఖ్యానమున నుద్దాలకునియొక్కయు, చంద్రవతియొక్కయుఁ బాత్రములను జక్కఁగా పోషించినాఁడు. మిక్కిలి నుల్లిఖారునుని కవిత్వముకంటె నీతని కవిత మనోహారముగా నున్నది. ఇతఁడు శివకేశవులయందు సమానభక్తి కలవాఁడని నాసికేతోపాఖ్యానమందలి ప్రథమ ద్వితీయపద్యములు చెప్పుచున్నవి. ఈక్రిందిపద్యములోఁ గవి తాను వ్రాయఁదలఁచినకథను గొని యూడియున్నాఁడు.

క ఏకథ పురాణసమ్మత
మేకథ వేదప్రసిద్ధ మేకథపుణ్య
శ్లోకస్తుత్యగుణాన్విత
మేకథ చదువంగ వినఁగ నింపైయుండున్.

శ్రీనాథున కీతఁడు బావమఱఁదియేగాక శిష్యుఁడు నాతనియెడల విశేషగౌరవముగలవాఁడునున్న ట్లీక్రిందిగద్యవలనఁ దెలియుచున్నది.

"ఇది శ్రీమత్కమలనాభపౌత్త్రి మారయామాత్యపుత్త్రి కవిసార్వభౌమ సకలవిద్యాసనాథ శ్రీనాథ మహాకవీంద్రప్రసాదలబ్ధకవితావిశేషదగ్గుబల్లితిప్పనార్యప్రియతనూజ దుగ్గననామధేయప్రణీతం బైన నాసికేతోపాఖ్యానం బనుమహాప్రబంధంబు"

దీనినిబట్టి శ్రీనాథునకుఁ గవిసార్వభౌమబిరుదము లభించినపిమ్మట యీగ్రంథము రచింప బడినట్లు కన్పట్టుచున్నది. శ్రీనాథునకుఁ గవిసార్వభౌమబిరుదము క్రీ శ ౧౪౧౦ సంవత్సరాంతమున లభించిన దని యాతనిచరిత్రమున వ్రాసియుంటిని. నాసికేతోపాఖ్యానమును గృతినందినగంగయామాత్యుఁడు బసవభూపాలునియొద్దమంత్రియైనట్లు పైనివ్రాసినపద్యములలోఁ జెప్పఁబడినది. బసవభూపాలుఁడు క్రీ. శ. ౧౪౬౦-౧౫౧౦ సంవత్సరములనడుమనున్నవాఁ డనిఁ బఁగుంటనారాయణకవిచారిత్రమున వ్రాసియున్నాఁడను. నాసికేతోపాఖ్యాన మీకాలములో ననఁగా ౧౪౬౦ ప్రాంతమున రచియింపఁబడియుండునని నిశ్చయింపవచ్చును. ఇందువలన నీకావ్యము శ్రీనాథుఁడు చనిపోయిన పిమ్మట రచియింపఁబడినట్లు స్పష్టమగుచున్నది.

కృష్ణామండలమునందలిబందరుతాలూకాలో దగ్గుమల్లి యను గ్రామమున్నది. గుంటూరుమండలమున తెనాలితాలూకాలో గోవాడగ్రామమునకు సివారు గానున్నదగ్గుమల్లియున్నది. ఆమండలములోనే బాపట్లతాలూకాలో దగ్గుబాడు అనుగ్రామము కలదు. ఇందేదియో యొకగ్రామము కవినివాసమైయుండుననియు, నీగ్రామమునుబట్టియే కవియింటిపే రేర్పడినదనియుఁ దలంపవలయున్నది.

కృతిపతి యైనచెందలూరి గంగనామాత్యునివంశమునకు మూల పురుషుఁ డగుచెందలూరి యయితనామాత్యునిఁ గవి యీకిందిపద్యములో వర్ణించియున్నాఁడు.

సీ తనమంత్రిశక్తి యుద్ధతవైరిమంత్రీంద్ర
కుంజరంబులకు నఁకుశము గాఁగఁ
దనమోహనాకృతి తరుణీజనారామ
లతలకు నవవసంతంబు గాఁగఁ
దనదానమహిమ విద్వచ్ఛోరములకుఁ
బిత్యగ్నిచంద్రాతపంబు గాఁగఁ
దనసత్యలక్ష్మీ బాంధవహితశీలచాత
కములకుఁ గాలమేఘంబు గాఁగఁ

గీ. దనచరిత్రంబు బహుళపాతకమహాంధ
తమసరాశికి దినకరోదయము గాఁగ
శ్రీలు నిండార విలసిల్లెఁ జెందలూరి
యయితనామాత్యవరుఁడు విఖ్యాతయశుఁడు.

ఈపద్యమునుబట్టి కృతిపతియింటిపేరు చెందలూరి వారైనట్లు తెలియుచున్నది. చెందలూరు గుంటూరుమండలములోని బంగోలు తాలూకాలో నున్నది. ఈచెందలూరునుబట్టి కృతిపతియింటిపేరు శేర్పడి యుండును. వీరివంశవృక్షమునీక్రింద నిచ్చెదను.



ఇట్లుండఁగాఁ బ్రబోధచంద్రోదయకర్త లైనమల్లయసింగయ కవులు వీరియింటిపేరు పెసరవాయవారని తమప్రబోధచంద్రోదయమున నీక్రిందిపద్యములో నుడివియున్నారు.

ఉత్సాహ ! రసికశేఖరాగ్రగణ్య ! రసవదుక్తినైపుణా !
పరిసరవాసనావిశేషపరిమళీకృతపర్వధీ
విసరహృత్క–రండమండవినుతభోగిమండలా !
పెసరువాయవంశవార్ధిబిసరుహారిమండలా !

"పెసరువాయ" అనుగ్రామముఁన్న దేమో! మొట్టమొదట వీరు చెందలూరువారై కొంతకాలమునకుఁ దరువాతఁ బెసరువాయ నివాస ముగాఁ జేసికొనుటచేఁ బెసరువాయ వారైరేమో! ఎఱుంగవలసి యున్నది. ప్రబోధచంద్రోదయములో వర్ణితమైనవంశమునకును బైనిఁ జూపిన వంశవృక్షమునకును భేదము లేదు ఈకవి కవితాశైలి తెలి యుటకై కొన్నిపద్యముల నిట నుదాహరించెదను.

నాసికేతోపాఖ్యానము:—

ఉ. ఏమనిచెప్పుదాన నిది యెవ్వరికైన వినంగఁ బోలునే
నేమిగనానిఁ బొందఁ గలనేనియు నెన్నఁడు నిట్టినాకు న
క్షేమద మయిన గర్భ మనుకీ డిటు చేకుఱె నింక మాకు నో
కోమలులార! చెప్పఁటకుఁ గొంకిన గర్భము దాఁగనేర్చునే ౧ఆ

సీ. తలిదండ్రులకుఁ గాని దానిన్నె పోయితిఁ
దోడఁబుట్టువులకు దూరమైతి
సరివారిలోపల సడి కొడి గట్టితిఁ
జుట్టలలోపల రట్టువడితిఁ
బురపురంధ్రీజనంబుల కెల్ల నెరవైతి
సకలదేశముల నాడికలఁ బడితి
నిడుమలు గుడువఁ గాఱడవులపాలైతిఁ
గడపట నొకముద్దుకొడుకుఁ గనియు

గీ. సుతునిఁ గన్నులనైనను జూచుచుండ
కతనిఁ బే రేటివఱుతఁ బోనాడికొంటి
నిన్ని వెంటల ననుఁ దైవ మిట్లు సేసె
నేమిసేయంగఁ గలదాన నింక నేను. ౨ఆ

ఉ. నావుఱుఁ గాలుఁ డిట్లను మనంబలరారఁగ నాదుసీమలో
నేవివరంబు నీవడిగి తేనియుఁ దెల్లమిగాఁగఁ జెప్ప సం
భావనఁ జిత్రగుప్తు లగుపాపులఁ బంచెద జూచిరమ్ము మా
నీవరయంచుఁ బంపె నొకనిం గరణంబులఁ బిల్వఁ గింకరున్

ఈదుగ్గనకవి రచించిన శివకాంచీపుర మాహాత్మ్యములోనివని, పెదపాటిబయ్యన సేకరించినప్రబంధరత్నాకరమందలి యీక్రిందిపద్యములు ప్రబంధరత్నావళినుండి గైకొని యీక్రింద నుదాహరించుచున్నాఁడను.

సీ. క్ష్మోణినభంబులు సూతింఛిన ట్లిందఱి
చాపంబు చాపమై సంఘటింప,
బ్రహ్మాండభాండంబు ఘగిలించు గర్జలు
సింహనాదస్ఫూర్తిఁ జేయుచుండ
సౌదామనీదామజాలము ల్దిక్కుల
స్వప్రతాపానలజ్వాలలుగను
నాహార్యహరిణోద్యదశనిసంఘంబులు
దివ్యాస్త్రవితతులు తేజరిల్ల

గీ. నాకు శరవృష్టి శరవృష్టి నఖిలలోక
బాధకోద్దీప్తిష్మభీష్మశుంభత్ప్రతాప
మూర్చ నర్జునయుతశిఖండ్యభివర్ధ (?)
నాఖ్యవర్షర్తు నారాయణాఖ్యమూర్తి.

సీ. బంధూక మడరించెఁ బరపయ్యె గేదంగి
కడిమి పుష్పిత మయ్యె గ్రొంథి పూచె
నర్జునం బలరారె నరవిందములు కేరె
భూస్థలి నెఱులు పుక్కిలించె
గండూపదము లుబ్బెఁ గలఁగె హంసచయంబు
నటియించెఁ గప్పలు నమిలి చెలఁగె
జాతకంబులు మించె సాగరం బెడయించె
హరిగోపములతోడ నాడె లేళ్లు

గీ. మత్తభృంగంబులకుఁ దేనె రిత్త యయ్యె
గండుఁగోయిలకూఁతలు గట్టుకొనియె
చూలుకొన స్వాతిచూటిఁ బొదువ (?)
విష్ణునకు నిదరిపోయెడు వేళ యయ్యె.

కృతిపతికిఁ బ్రభువైన బసవనృపాలుఁడు నెల్లూరుమండలములోని యుద యగిరి దుర్గ పరిపాలకుఁడైనట్లు శాసనములు చెప్పుచున్నందున నాతని మంత్రియైన గంగయామాత్యుఁడుకూడ ఉదయగిరి నివాసుఁడని చెప్ప నొప్పును. దుగ్గయకవి నివాసము గుఁటూరుమండలమైనను ఉదయగిరి యందుఁ గృతిపతితోఁబాటుగఁ గొన్ననాళ్లచ్చట నివాస మేర్పరచు కొనియుండును.

—o—

80 మనుమంచిభట్టు.

ఇతఁడు బ్రాహ్మణుఁడు భైరవాచార్యపుత్త్రుఁడు.

ఇతఁడు హాయలక్షణవిలాసమను నొక పద్యకావ్యమును రచించి కంపభూపతి కంకితముచేసెను. ఈగ్రంథకృత్యాది లభింపకపోవుటచే నీకవినిగూర్చి యిఁక నేమియుఁ దెలియలేదు. (ఆశ్వాసాంతగద్యలో "ఇది సకలసుకవి జనసంస్తూయమాన కవితాచాతురీధురీణ నిఖిలభాషా ప్రవీణ భైరవాచార్యపుత్త్ర పరమపవిత్ర మనుమంచిభట్ట ప్రణీతం బైన హాయలక్షణవిలాసంబునందు" అని యుండుటచే నీకవి భైరవాచార్య పుత్త్రుఁడనియుఁ గవితాచాతురీధురీణుఁడనియు మాత్రము తెలియ వచ్చినది.)

హాయలక్షణ విలాసమునుగూర్చి ఆంధ్ర కవితరంగిణి ౨౮౧–౨౮౪ పుటలలో కొలనిగణపతిదేవకవి చారిత్రమునఁ గొన్నిపంక్తులను వ్రాసియుంటిని. వాని నీకవిచారిత్రమున కనుబంధముగాఁ జదువఁ గోరెదను.

ఈకవి యేకాలమువాఁ డు? కృతిపతియైనకంపభూపతియెవ్వరు? అనుప్రశ్నలకు సమాధానము కావలసియున్నది.

(ఈ కంపభూపతి యెవ్వరో తెలియలేదు. "బ్రౌబళ కంపధరాత లేశ్వరా" "బ్రౌబళాధిపకంపా" "యూభళరాజకంప" "బ్రౌభళపృథుని తనయకంపరాజ" యని సంబోధించుటచే నీతని తండ్రిపేరు "బ్రౌబళ రాయుఁడని" తెలియుచున్నది.)

ఈ కంపరాయలు సాళువవంశములోనివాఁడని నూచించుచు నీక్రిందిపద్యములలోఁ గొన్ని వాక్యముల నుదాహరించియున్నాఁడు.

క. మేలుదెస గీడు సుళ్లను
మేలుధృవుల్ గీడుచోట మేల్కొనియున్నన్
మేలుం గీడును జేయును
సాళువబిరుదాంక కంపజగతీనాథా.

ఉ. తిన్ననికుఱ్ఱిమూలమున తేజులరంధ్రియుగంబు క్రిందటన్
బన్ననిరీతి నుండు నుపరంధ్రిములందుఁ దురంగజాతికిన్
బన్నగిఁ గంఠపార్శ్వములఁ బైకొని వన్నెలు నిల్పుచుండఁగా
సన్నుతి జాళుకీతిలక సాళువకంప నృపాలమన్మథా.....

"మసలుగతారి సాళువసమంచిత కంపనృపాలధీమణీ!"

"చాయగప్పన్ననిరి సాళువాంక"

వీనినిబట్టి యీకంపరాయఁడు సాళువవంశీయుఁడని నిశ్చయింప వచ్చును.

ఈసాళువవారికి "మీసరగండ, కటారిసాళ్వ, ధరణీవరాహ: బర్బరబాహ, బాహత్తిమల్ల" ఇత్యాదిబిరుదములున్నట్లు పిల్లలమఱ్ఱిపిన వీరన్న సాళువగుండనరసింహరాజునకుఁ గృతియిచ్చిన జైమినిభారతము నందలి యీక్రిందిపద్యభాగములవలనఁ దెలియుచున్నది

"గీ. ఔర! మీసరగండకటారిసాళ్వ
పంచషుంబానినాదాదిభయదబిరుద
కాహళారావసంపాతకంపితారి
దీప్తజలసీరిసాళువతిప్పధౌరి.

అనిసాళువతిప్పరాజును,

క. ధరణీవరాహునకుఁ బ ర్బరబాహునకు.....
క...భీకరచౌహత్తిమల్లబిరుదాంకునకున్.
క. మీసరగండనికిఁగటా రీసాళువమునకు..."

అని సాళువగుండనరసింహరాజును వర్ణింపఁబడియున్నారు.

ఈబిరుదములే మనుమంచిభట్టుకంపభూపతికిని వాడియున్నాఁడు. ఈక్రిందిపద్యములనుజూడుఁడు.

గీ ఇట్లుచెప్పినపాటినెల్లసుళ్ళు
నిలిచెనేనియుఁ దమతమఫలమునిచ్చు
నట్లుగాకుండు నందల్పమధికమైనఁ
జండభుజబల! మీసరగండ! కంప! ఆ 2.

క. ఘోటంబులసుళ్ళుండిన
ఘోటంబులుపతులమీఁటికులమునడంచున్
పాటించుచుండిన నడచును
పాటించిరిశాస్త్రవిదులు బర్బరభాహా! ఆ 3.

గీ. అశ్వరత్నంబుమును పళ్ళుహాయిమునడిమి
పళ్ళుతురగముకడపట్టికడను
గ్రిమముతోనవమాదివర్ణములమూఁట
హారిణివిలసిల్లు రాయచోహా త్తమల్ల! ఆ 3.

క. నిరుపమతేజోవిభవా
కరమునఁగడునొప్పు మీఱుగంధర్వముదాఁ
బరికింప నింద్రిసత్వము
ధరణీరమణీయ బాహా ధరణివరాహా!

క. లుఠితమదలోభిసారక
పఠితగుణాంకితమహాత్మ! పృథుబాధాసన
కఠినంపుహృదయభూరుహ
కుఠార! కఠారిరాయ గుణరత్ననిధీ. ఆ.

ఈకంపభూపాలుని నితినితండ్రి యైనయాబళరాయుని బ్ర. శీ. వీరేశలింగము పంతులుగారు రిట్లుగుర్తించియున్నారు. "ఈకంపభూపాలుఁడు దక్షిణమధురాపురవిజయయాత్రికయి ౧౩౬౯ వ సంవత్సరప్రాంతమునఁబంపఁబడి నట్లుమధురావిజయములోఁ జెప్పఁబడిన కంపభూపాలుఁడుకాఁడు. ఆకంపభూపాలునితండ్రియే బుక్కరాయఁడు. ఈకంపభూపాలునితండ్రి యాబళరాయుఁడ. ఆకాలమునందు సాళువవంశమున

నొబళభూపాలుఁడొకఁడుండెను. సాళ్వమంగనృపాలున కగ్రిభాగితయు గుండభూపాలునకు ద్వితీయపుత్రుఁడును వీరయూబళుఁడయినట్లు జైమినిభారతములోని యీక్రిందిపద్యము తెలుపుచున్నది

మ. జననంబందిరిగుండభూవిభునకున్ సందాకబంధారిగా
తనయున్ శ్రీనిధివీరయూబళుఁడు నుద్యత్కీర్తిమాదయ్యయున్
ఘనతేజోనిధిగుండబమ్మఁడును సంగ్రామస్థలీపార్థ స
జ్జనమందారులు సాళ్వమంగనృపుఁడున్ సావిత్రిమంగాంకుఁడున్.

కృతిపతియైనకంపపృథ్వీపతి యీయూబళునికొడుకైనను కావచ్చును. లేదా మనుమని కొడుకైనను కావచ్చును. కొడుకేయైనపక్షమునఁ గృతిపతియుఁ గవియు పదునాల్గవ శతాబ్దాంతమున నుందురు; కాకున్న యెడల పదునైదవశతాబ్దాంతముననుందురు. ఇది యూహయే కాని నిశ్చయమనిచెప్పవలనుపడదు. మనుమంచి భట్టారకు నందఱును, పూర్వకవులలోనివాఁడనుచున్నారు."

పంతులుగారింతమాత్రమువ్రాసి యూరకున్నారు.

ఈకంపరాయలకొఱకు నేనువెదకుచుండఁగా కర్నూలుజిల్లా పెద్దచింతకుంటగ్రామములో బొబళార్యఓబళమ్మలతనయుఁ డైనకంపభూపతి శాసనమొకటియున్నట్లు దొరతనమువారిశాసనసంగ్రహపుస్తకములనఁ దెలియవచ్చినది (A, R. 264 of 1936). ఇతఁడే హంపయలక్ష్మణవిలాసకృతిపతియై యుండునని నిశ్చయించుకొంటిని. కాని యీశాసనకాలమునకు, శాలివాహన, క్రీస్తుశకములకుండెడియంతరమును బొరపాటున రెండుమాఱులుకలిపి, మనుమంచిభట్టు క్రీ శ ౧౫౩౦ ప్రాంతమువాఁడని కొలనిగణపతిదేవకవిచారిత్రమునఁ దప్పుగావ్రాసితిని.

సుప్రసిద్ధపండితులగు శ్రీనిడదవోలువేంకటరావుపంతులు M.A. గారు, భారతిపత్రికలో, (విరోధిసంవత్సర–ఆషాఢము) ఆశాసనమును బ్రకటించుటయేగాక, తిరుపతియందున్న కంపభూపతిశాసనమును మఱియొకదానినికూడ నుదాహరించిరి. శ్రీ పంతులుగారిపరిశోధనమువలనఁ జరిత్రకారులకగపడకుండ దాగియున్నకంపభూపతిబయలుపడుటయు మనుమంచిభట్టు కాలము సరిగానిర్ణయమగుటయుఁ దటస్థించినది. అం

దులకు వారికిఁ గృతజ్ఞుఁడన్నై వారిచ్చినశాసములోనియవసరభాగమును వారువ్రాసినవాక్యములను నీకిందఁ బొందుపఱుచుచున్నాఁడను

"ఓనమఃస్వస్తి జయాభ్యుదయశకవరుషంబులు ౧౩౬౮అగు నేదురుక్తిసంవత్సరపుష్య శు౧౫గు. స్వస్తి చతుర్దశభువనాధీశ్వరు లైన శ్రీచింతకుంటశ్రీరామేశ్వర దేవర శ్రీగోపినాథదేవరలయొక్క దివ్యశ్రీ పాదపద్మంబులకుంన్ను గ్రామద్వైవాలకుంన్ను నిజసేవకుఁడైన శ్రీమన్మ హామండలేశ్వర మీసరగండ కఠారి సాళువానం గంపయ్యదేవమహా రాజులకుంన్ను కందాయమ్మకుంన్ను గర్భరక్షాకరుఁడైన శ్రీమన్మహా మండలేశ్వర అవుబళయదేవమహారాజులకు వోబాయమ్మకుంన్ను సుపుత్రుఁడైన శ్రీమన్మహామండలేశ్వర మీసరగండ కఠారిసాళువకంప య్యదేవమహారాజులు సాష్టాంగదండముబెట్టి సమర్పించిన ధర్మశాస నం. * * *

అవుబళయ్యకుంన్ను వోబాయమ్మంగారికిన్ని సుకృతంగాను సోమగ్రహణపుణ్యకాలమందు సర్వమాన్యంగాను ధారవోసి యిస్తిమి గాన ఆచందార్కస్థాయిగాను సర్వమాన్యంగాను చలం గలందులకు... శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ (Pages 231, 232 Mac. L. R. 259 (15-3-6) B. L R. Vol 15–386).

"ఫ్రైశాసనమువల్ల సాళువకంపరాజు ఔబళరాజునకు, ఓబాయ మ్మకు పుత్రుడనియు, కంపరాజునకు, కందాయమ్మకు పౌత్రుఁడనియు మీసరగండ కఠారిసాళువబిరుదాంకితుడనియు తెలియుచున్నది. హొయ సలరాణవిలాసమున "ఔబళార్యునికంపాఅనియు, "మీసరగండ కఠారి సాళువాంకఅనియుసంబోధనలుండుటచేత, నీశాసనమునప్రస్తుతుఁడైనకం పరాజునకే హొయసలరాణవిలాసము కృతి యీయఁబడెనని స్పష్ట మగుచు న్నది మఱియు నీఔబళార్యునికంపరాజశాసనము క్రీ. శ. ౧౪౫౯ నా టిది తిరుపతిదేవస్థానమున గలదు. చూడుము తిరుపతిదేవస్థానశాసన సంపుటము ౩.పుట ౧౩. సాళువనరసింహరాయనిశాసనములు నెం ౮ బరు) ఇందు ఔబళకంపరాజు ప్రతిదినమును నిత్యమాడలు దేవునికి సమ ర్పించుటకు వేయిపణముల నొసగెనని చెప్పబడినది ఇది తమిళశాస నము.

ఈశాసనకాలము శా.శ. ౧౩౮౦ బహుధాన్యమార్గశీర్షశుద్ధ ౧౦ ఆదివారము. ఇది క్రీ. శ. ౧౧-౨౧రశ్రీతో సరియగును. పైరెం డుశాసనములవలన మనుమంచిభట్టుకాలము క్రీ. శ. ౧౪౪౨-౧౪౫౯ ప్రాంతమని నిశ్చిత మగుచున్నది.''[1]

హాయలక్షణవిలాసములోఁ గృతిపతిని ''ఘనతరాధిప చాళుక్య కంపభూప'' ''చరణపతితభూపా చాళుక్యకీరంశదీపా'' ''సరసోదారకుమా రకంపనృపతీ చాళుక్యచూడామణీ''యని సంబోధించియుండుటచే నీతఁ డు చాళుక్యవంశీయుఁడని సూచన లగుపడుచున్నవి సాళ్వభూపతులు చాళుక్యవంశీయులనుట కాధారములు నాకులభింపలేదు. కాని, యీసా ళువశబ్దము బిరుదనామమై, వీరుకూడ చాళుక్యవంశీయులయియుందు రేమో యని సంశయము కలుగుచున్నది పిల్లలమఱ్ఱిపినవీరన జైమినిభా రతమునం దిచ్చటను సాళువవారిని చాళుక్యవంశీయులని చెప్పినట్లు కన్పట్టదు. వరాహపురాణములోఁ దుళువనరసరాజును జాళుక్యనా రా యణుఁడని వర్ణించియున్నాఁడు. దీనియర్థమేమో విచారణ సేయవలసి యున్నది. ఎట్లయిననుఁ, ఈసాళువచాళుక్యసంబంధమునుగూర్చి యింకను బరిశోధింపవలసియున్నది. బ్రశ్రీ వీరేశలింగముపంతులుగారు రీసందర్భ మున ''ఇతఁడు చళుక్యరాజుకడ దండనాథుఁడయిసంమన ప్రభువంశ ముతో సంబోధింపఁబడెను. ఈకంపమహీపాలునకు సాళువవంశమువా రికిఁ గలబిరుదములన్నియు నున్నందుననును, చళుక్యవంశజులబిరుదము లంతగా లేనందుననును కంపనృపాలుఁడు సాళువవంశజుఁడే యని నిశ్చ యింపవలసియున్నది'' అనిప్రకాశియున్నారు. సాళువవంశజుఁ డనుమాట నిశ్చయమేకాని చాళుక్యవంశముతోటి సంబంధమునుగూర్చిన పంతులు గారివాక్యములు నాకు సంతృప్తిని కల్గింపలేదు. ''చాళుక్యవంశదీపా'' చాళుక్యచూడామణీ''యను సంబోధనలు చాళుక్యప్రభువులయొద్దదండ నాథుఁడగుటచే వచ్చినవని యంగీకరింపఁజాలను. కంపభూపతి చాళు క్యులదండనాథుఁ డనిచెప్పుటకుఁ దగిన యాధారములను, పంతులుగా రీయలేదు. సాళువవంశీయులు మన మెఱిఁగియున్నంతవఱకు విజయనగర ప్రభువు లగుసంగమవంశీయులయొద్ద దండనాయకు లయియున్నారు. కంపభూపతికాలమునాఁటికి చాళుక్యపరిపాలన మంతరించినది. చాళుక్య

వంశములోనివారు కొందఱు, తళ్ళికోటపరాభవులకడ దండాధిపతులయి, సాళువబిరుదమును బొంది, కర్ణాటకర్ణాటముగా సాళువవారైరేమోయని తోఁచుచున్నది. భావి పరిశోధనకై ఈ విషయమును సూచించితిని. ఇది యూహాయే ఇందెంతవరకు సత్యమున్నదియు నిర్ణయింపవలసిన భారము భావిపరిశోధకులపై నున్నది.

ముద్రితపద్యములలో తృతీయాంకురపద్యము

క. శ్రీకరకటాక్షవిజయ
శ్రీకాంతాకృష్ణరాయసిద్ధకృపాణా
స్వీకృతసత్వరపర
భీకరభటయూథకంపపృథ్వీనాథా!

అనియున్నది. ఈపద్యమునుబట్టి యీకంపభూపతి శ్రీకృష్ణదేవరాయల కాలమునం దున్నవాఁడనియు, సతనికడదండనాయకుఁడనియుఁ గొంద అభిప్రాయపడియున్నారు.

పైశాసనమునుబట్టి కృష్ణరాయలకుఁ బూర్వమే గర్ణాటము రచియింపఁబడెనని స్పష్టమగుచున్నది. ఈపద్యము లోనికృష్ణరాయలెవ్వరో పరిశోధింపవలసియున్నది.

మనుమంచిభట్టుకవిత్వము, మృదుపదసంయుతమై మనోహరముగా నున్నది. ఇందు వ్యాకరణదోషములు తఱచుగాఁ గన్పట్టుచున్నవి. లేఖకముద్రాపకదోషములను సంస్కరించినఁగాని యవి యెంతవఱకు కవికృతములో నిర్ణయింపలేము. కవితాశైలి తెలియుటకై నాల్గుపద్యములు నుదాహరించుచున్నాఁడను.

చ. పూరము బోవునప్పుడును దుర్దమశత్రునృపాలసైన్యముల్
బోరున గెల్చుచున్నపుడు బొంకముతో మృగయావినోద వి
ద్యారతి దేలునప్పుడు నరాధిపకోటికి వాజులట్లు పెం
పార జయాదికారణము లారసి చూడఁగఁ గల్గనేర్చునే.

మ. పదిలం బారగ సుళ్ళు నాలుగు నురోభాగంబునం దిక్కలం
గదియంగాఁదగు రోచమానము సుముఖ్యస్థానమండైనే

నది శ్రీవత్సకి నామధేయ మగు నాయశ్వంబు చేకూర్చు స
మ్మదలత్కీర్తిశయభోగభాగ్యవిలసన్మాన్యప్రతాపోన్నతుల్.

శా. పుష్టంబై మహి సత్వసంపద గడున్ బొల్పారి తేజోగుణో
త్కృష్టంబై కడుదూరభారవహమై దీపించు కృష్ణచ్ఛటా
దష్టాభంబుల రూపసంపద కడున్ బొల్పారుచుండు న్మహా
స్పష్టం బైనతురంగమంబు హరిణాసారంబు కంపాధిపా !

గీ. పెక్కు-వన్నెలఁబులిభంగిఁ బేర్చియున్న
సశ్వనామంబు పరికింప నవఘటంబు
కడఁగి యీవాజి నేలక పుడమి నెల్ల
వెడల నడిపింపవలయు భూవిభుని కధిప !

పైశాసనమునుబట్టి కవియుఁ గృతిపతియుఁ గర్నూలుమండలవా సులని నిర్ణయింపవచ్చును. పైనిఁజెప్పినశాసనకాలమునాఁడు కర్నూలు మండలము సంగమవంశజులకిందను సాళువవంశజుల కిందనునున్నట్లు గన్పట్టుచున్నది. వారలలోఁ గృష్ణరాయనామధారులు లేరు. యాదవులలోను, రాష్ట్రికూటులలోను కృష్ణరాయనామధారులుండిరి. కాని వారు శాసనకాలమునాఁటికిఁ జాలపూర్వులు. ఆరవీటివారిలోఁ కృష్ణ రాయలుండిరి. వారుకర్నూలుమండలమువారే. కాని వా రాశాసన కాలమునాఁటికిఁ దరువాతివారు. తుళువకృష్ణరాయలే పైపద్యములోని కృష్ణరాయ లనునెడఁ బైశాసనమును విడిచి కంపరాయలకొఱకు మఱల వెదకవలసివచ్చును. ఈపద్యము తప్పులతడకగా నున్నమ ద్గ్రిత ప్రతిలోనిది. తాళిపత్రప్రతులను బరిశోధించినపిమ్మటఁగాని యీపద్య ముపై నాధారపడి చరిత్రశోధనకుఁ గడంగుట వృథాయాసమని యీ చర్చ నింతటితో విరమించుచున్నాఁడను.

81 నంది మల్లయ్య, ఘంట సింగయ్య

వీరిరువురు నాఱువేల నియోగిబ్రాహ్మణులు; ఆపస్తంబసూత్రులు; మల్లయకవి కౌశికగోత్రజుఁడు. సింగనామాత్యునితనయుఁడు; దక్షిణామూర్తిశిష్యుఁడు; సింగయకవి భారద్వాజగోత్రుఁడు; నాగయామాత్యునికుమారుఁడు; అఘోరశివశిష్యుఁడు; ఈసింగయకవికి మల్లయ మారుతకవియని నామాంతరము కలదు. ఇందులో మల్లయకవికి, సింగయకవి మేనల్లుఁడు. ఈసింగయకవికి, శ్రీకృష్ణదేవరాయలయాస్థానకవియై పారిజాతాపహరణమును రచించినముక్కుతిమ్మన యని పిలువఁబడియెడినందితిమ్మన మేనల్లుఁడు.

ప్రబోధ చంద్రోదయము

ఈమల్లయసింగయకవులిరువురును గలిసి, వరాహపురాణమును బ్రిబోధచంద్రోదయనాటకము నాంధ్రీకరించియున్నారు. ఈకవులు తమవృత్తాంతముల నీక్రిందిసీసపద్యములలోఁ దెలిపికొనియుండిరి.

సీ. అపుడు సభావేది కాగ్రస్థితుల మైన
మమ్ము వాగీశ్వరీమంత్రిరాజ
సిద్ధిపారగులఁ గౌశికభరద్వాజగో
త్రుల మహాదేవాంఘ్రిజలజభక్తి
పరతంత్రిమతుల నాపస్తంబసూత్రుల
గురుదక్షిణామూర్త్యఘోరశివుల
శిష్యుల సతిశాంతచిత్తులఁ దనకు నా
శ్రితుల భాషాద్వయకృతినిరూఢ
శేముషీభూషణుల నందిసింగనార్య
తనయు మల్లయకవి కులోత్తముని ఘంట
నాగధీమణికూర్మినందనుని మలయ
మారుతాంకితు సింగయమంత్రిఁ జూచి.

వరాహపురాణము.

సీ. కలరు కౌశికగోత్రకలశాంబురాశి
మందారంబు సంగీతనంది నంది
సింగమంత్రికిఁ బుణ్యశీల పోచమ్మకు
నాత్మసంభవుఁడు మల్లయమనీషి
యతనిమేనల్లుఁ డంచితభరద్వాజగో
త్రారామచైతోదయంబు ఘంట
నాగధీమణికిఁ బుణ్యచరిత్ర యెల్లమాం
బకుఁ గూర్మితనయుఁడు మలయమారు
తాహ్వయుఁడు సింగనార్యుండు నమృతవాక్కు-
లీశ్వరారాధకులు శాంతు లిల. బ్రసిద్ధు
లుభయభాషల నేర్పరులుపమరులు స
మర్థు లీకృతిరాజనిర్మాణమునకు.

వరాహపురాణము

పండ్రెండాశ్వాసములు గలవరాహపురాణము నీకవులు తుళువ నరసింహరాజున కంకితము చేసిరి. కృతిపతి యీగ్రంథమును దనకుఁ గృతి యిమ్మని కవులనుగోరిన ట్లీక్రిందిరెండుపద్యములలోఁ జెప్పియున్నారు.

క. మీరిరువురు నెప్పుడును శ
రీరపాణములకియఁ జరింతురు మిగులం
గూరిమిఁ గృతిఁ బ్రతిపద్యముఁ
జారుఘణితిఁ జెప్పఁగలరు చాటువు గాఁగన్.

క. తావున మీరు దలంచిన
శ్రీవారాహంబు మంచికృతి మాపేరం
గావింపుఁ డనుచు సుముఖుం
డ్డావీడ్యముఁ గప్పురంబు నర్పించుటయున్.

ఆంధ్రభాషాపంచమున జంటకవులలో వీరే ప్రథములు. వీరి గ్రంథములలో నెవ్వ రేభాగమును జేసిరో నెవ్వ రేపద్యములను రచించిరో చెప్పఁజాలము. ఒక్కకవిరచించినట్లే శైలి సమానముగా నున్నది

కాని ఎగుడుదిగుడుగా లేదు. మల్లయకవికంటె సింగయకవి పండితుఁడును సమర్థుఁడు నని పరంపరగాఁ జెప్పుకొను జనశ్రుతికలదు "ఈ యిరువురు కవులును గ్రంథరచన చేసినట్లు చెప్ప బడియున్నను, వీరిలో మలయమారుతకవి యనఁబడెడు ఘంటసింగన్నయే పరిస్ఫుఁ డైన మంచికవి యైనట్లు గ్రంథాంతరములవలనఁ దెలియవచ్చుచున్నది" అని కవిచరిత్రికారులు వ్రాసి యున్నారు. కాని యాగ్రంథములేవియో వారు చెప్పలేదు నాకు లభింపలేదు. కృతిపతి పైపద్యములలోఁ గోరిన కోర్కెకుఁ బ్రత్యుత్తరముగాఁ గవులు చెప్పినపద్యములను రెండిటి నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

ఉ. దేవరవంటిపుణ్యునిఁ గృతిప్రభుఁగా నిలుపంగఁ గల్గుటం
బావనమై ప్రసిద్ధి గను మాకవితావిభవంబు దిక్కులన్
శ్రీవరుపాదపంకజముఁ జెందినజాహ్నవి ముజ్జగంబులం
బావనతం బ్రసిద్ధి గను బాగున శ్రీనరసింహభూవరా!

ఉ తప్పును నొప్పు లేనికృతి దారకులంబుగవింటిఁ గొంత త
ప్పొప్పులు రెండు గల్గుకృతి యొప్పునిజాతిలతాంగి తప్పు లే
కొప్పులెగల్గు సత్కృతి గుణోన్నతి వంశవిలాసరేఖలం
జెప్పఁగ సాటిలేనిసరసీరుహలోచనఁ గాదె చూడఁగన్.

తుళువవంశము సాళువవంశాంతర్భాగమా?

నరాహాపురాణకృతిపతి యైనసరసింహరాజును సరసరాజని సరస నాయకుఁడనికూడ బిలుచుచుందురు. ఈనరసరాజు తుళువవంశములోని వాఁడును జైమినిభారతకృతిపతి యైనసాళువనరసింహరాజుకడ దండనాయకుఁడు నై యున్నాఁడు. ఈతుళువవంశము సాళువవంశాంతర్భాగమనియు, సాళువనరసింహరాజున కీతుళువనరసరాజు, అన్నమనుమఁ డనియు సుప్రసిద్ధచరిత్రికారు లగుకొమర్రాజులక్ష్మణరావుపంతులుగారు తమమహామ్మదీయ మహోయుగములో (341-348పుటలు) నిట్లు వ్రాసి యున్నారు. "నరసరాజు సాళువనరసరాజునకు అన్నమనుమఁడు; ఈశ్వరరాజుపుత్త్రుడు. సేనాధిపతి" "ఈతుళువవంశము సాళువవంశాంతర్గతము. సాళువనరసింగరాజు తండ్రిగుండరాజు. అతని కిద్దరుకుమారులు.

మొదటివాఁడు తిమ్మరాజు. రెండవవాఁడు సాళువనరసరాజు. తిమ్మరాజునకు నీశ్వరరాజును నాయీశ్వరరాజున కీతుళువనరసరాజును బుట్టిరి. కావున తుళువనరసరాజు సాళువనరసరాజునకు అన్నమనుమఁడు".

ఇట్లు వ్రాయుటకు శ్రీలక్ష్మణరావుపంతులుగారి కెట్టి యాధారములు లభించెనో నాకుఁ దెలియలేదు. బ్రహ్మశ్రీ. వీరేశలింగముపంతులుగారు నందిమల్లయఘంటసింగయకవులచారిత్రములో సాళువగుండనరసరాజునకు తుళువనరసరాజు అన్నమనుమఁడని బాంధవ్యమును జెప్పలేదు. కాని పైనిఁజెప్పఁబడినతిమ్మయ్యయీశ్వరరాజు సాళ్వగుండనరసింహరాజునకు సేనానాయకుఁడగుటయేకాక దాయాదుఁడుకూడ నయి యుండుటచేత నుభయులయనంతరమునను నీశ్వరరాజు పుత్త్రుఁడును సాళ్వగుండ నరసింహరాయని యప్పటిసేనాధిపతియు నైనబలవంతుఁడగు తుళువ నరసింహరాయఁడు సంతానహీనుఁడయి కాలధర్మమునొందినతన ప్రభువుయొక్క రాజ్యభారమును వహించినట్లు తోఁచుచున్నది" అని వ్రాసియున్నారు.

సాళువనరసింహరాజునకును తుళువనరసరాజునకును గలసంబంధమును గూర్చియీచరిత్రకారు లిరువురునుగూడ ప్రమాదమునకు లోసయినట్లు కన్పించుచున్నది. వరాహపురాణములో నందిమల్లయ ఘంటసింగయకవులు సాళువవంశమును దుళువవంశమునుగూడ వర్ణించియున్నారు. అందు సాళువనరసింహరాజునొద్ద తుళువనరసరాజును, అతనితండ్రి యైనయీశ్వరరాజునుగూడ దండనాయకులనియే చెప్పఁబడినదికాని, ఒకరికొకరు బంధువులయిన ట్లెచ్చటను జెప్పియుండలేదు. ఆభాగముల నిట వ్రాయుచున్నాఁడను.

"వ. తదనంతరంబ కృతిపతికిం బతి యైనసాళువనరసింహరాజరాజమౌళి పావనాన్వయంబు మొదలవర్ణింతుము. చింతారత్నకామగవి కల్పవృక్షలక్ష్మీపక్ష్మలాక్షులతోడం బుట్టి మిన్నుముట్టిన పాలమున్నీటి పట్టి సాయంతనసమయసంఫుల్లమల్లీమతల్లికాగుళుచ్ఛస్వచ్ఛకాంతి నిస్తంద్రుండు చంద్రుండు వంశకర్తగా సకలకలికలుషాపహర్త వంకి దేవమహీభర్త కీర్తికాంతికచంద్రికాప్రభావంబులు వినిర్మించి దశ

దిశాంచలంబులు ముంచెఁ దత్తనూజుండు చతుష్షష్టివిద్యావినూతన భోజుండు గుండాజు దుండగపురాచతండంబుఁ జెండాడి మండల గ్రావంబు కెలంకుల గెలుపుఁగఁ బంబులునిలిపెఁ – దత్సూనుండు గాండివధన్విసమానుండు సాళువరాజు ఘోరాహవహట్టంబునం బారసికతురగధట్టంబులం గనుపుగొట్టి ధరావరాగ్రోహబాహుపీఠం బునం గుదురుపఱచెఁ దత్పుత్రుండు నిరాతంకపరితాపకమలమిత్రుండు గౌతరాజు రాజసంబునగుణలతావితానంబులు సేతుసీతాచల మధ్యపృథ్వీమండలంబున మెండుగొలిపెఁ దత్సుతుండు వీరలక్ష్మీ సమన్వితుండు గుండరాజు విరోధిరథినీవిఖండనపరిచండదోర్దండ మండలాగ్రుండును సముద్దండసాహసక్రియాసమగ్రుండును నై నిర వధికపరిభావదుందుమారులం దిమ్మనాథనరసింగపార్థివులం గాంచె వారిలోన.

సీ. తుహినాంశువంశపాథోరాశి మాణిక్య
మట్ట దిగ్రాజ భయంకరుండు
కర్ణాటరాజ్యరక్షణదక్షబాహోసి
వరవసంతత్యాగవైభవుండు
శివరాతి సమయ సంశీలతా గుణ
శాలి ధరణీసు పర్వనిస్తారకుండు
విరచితాతుఁ తులావురుమదానవిభూతి
సమదరాయకటారి సాళువంబు

గుండవిభునాంసింహ భూమండలేశ్వ
రుండు గణుతింప రాజమాత్రుండు గాఁడు
కిన్నర స్త్రీసమూహ జేగీయమాన
వర్తనంబులుగల చక్రివర్తిగాని."

ఇది సాళువవంశవర్ణనము. పిల్లలమఱ్ఱి పినవీరనకవి చారిత్రమునం దిచ్చిన వంశవృక్షముతో నిది సరిపోవుచున్నది. ఈనరసింహరాజే సాళువగుండ నరసింగరాజు, ఇతఁడే జైమినిభారత కృతిపతి. ఇతనియొద్దనే వరాహపురాణ కృతిపతియైన తుళువ నరసరాజు దండనాయకుఁడుగా

నుండెను. ఈతుళువవంశవర్ణన మిూకింది గద్య పద్యము లలో వరాహ పురాణమునందున్నది.

"అట్టి నరసింగరాజరత్నంబుచేత మన్నన వడసి సైన్యనాయక పట్ట భద్రత్వంబున నిశ్చిద్రవిజయలక్ష్మీమహత్త్వంబున మనవదభీతి భయతసత్వంబున దీర్ఘాయు శ్వైశ్వర్యధుర్యుండైన యీశ్వరనాయకునకుం బ్రియతనూభవుండు నరసవసుధాధ్యక్షుండు నిర్వంచితానుగ్రహంబునం బరిగ్రహించి యిమ్మహాప్రబంధంబునకు శృంగార విభూషణంబుగాఁ దదీయ వంశావతారంబు రచియింతు మది యెట్టిదనిన

ఉ. మిన్నుల మోచి భాగ్యము ల మిూటినకోటల రమ్యహర్మ్యసం
పన్నత సస్యవాటగరిమంబులఁ దోఁటల వాహవారణా
భ్యున్నతిఁ గేలిదీర్ఘికల నుగ్రభటావలి వన్నెకెక్కి వా
రాన్నిధి కాంచిపైఁ దుళువరాజ్యము సంతతపీరభోజ్యమై.

క. ఆతుళువరాజ్యమున వి
ఖ్యాతివహించిరి దిగంతకరికటతటసం
భూత మదశోభన వి
ద్యాతత్పరకీర్తిఁ బెండ్లియాడినరాజుల్.

ఉ. వారల కగ్రగణ్యుఁడు నివారితనైరివరూధినీధవ
శ్రీరమణీవిలాసుఁడు విచిత్రకళాకుశలుండు తిమ్మధా
త్రీరమణుండు సంపద వరించె మరాటవరాటలాట గాం
ధారయుగంధరాధిపసదఃప్రకటీకృత బాహుపీర్యుఁడై.

చ. అతనికులాంగనాతిలక మైనపవిత్రచరిత్ర దేవకీ
సతి కృతపుణ్యులం గనియె శాంతివతంసుల సజ్జనావన
వ్రత పరిపాలనాగుణ పరాయణచిత్తుల దుర్మదోద్ధతా
హిత వనదావపావకుల నీశ్వరతిమ్మధరాతలేందులన్.

క. అం దగ్రజుండు కవిజన
మందారము పతిహితైకమతి మానవతీ
కందర్పుఁడు తేజోమ
ధ్యందినమార్తాండుఁ డీశ్వరాధిపుఁ డుర్విన్.

వరాహపురాణకృతికర్తలీవిధముగా సాళువవంశమును వేఱుగను, తుళువవంశమును వేఱుగను వర్ణించియున్నారు. తుళువవంశమును సాళువవంశాంతర్భాగమని యెచ్చటనుజెప్పియుండలేదు. సాళువనరసింగరాజున కన్నయైన తిమ్మరాజే తుళువ తిమ్మరాజై యున్నయెడల సాళువ నరసింగరాజు వర్ణనమైన పిమ్మట, "నాతనియన్నయైన తిమ్మరాజు వంశంబు నభినర్ణించెద" మని ప్రారంభించి ఆతిమ్మరాజే తుళువరాజ్యాధిపతి యయ్యెనని చెప్పియుండురు. అట్లుచెప్పకపోవుటను బట్టియు, సాళువవంశమును వేఱుగాను, తుళువవంశమును వేఱుగాను బ్రారంభించి వర్ణించుటను బట్టియు నీరెండువంశములకుఁ బ్రభుదండనాయక సంబంధముదక్క వేఱుసంబంధములేదని యూహింపవలసియున్నది. ఈతిమ్మరాజు కుమారుఁడైన యీశ్వరరాజును వర్ణించిన యీక్రిందిపద్యములలో నాతఁడు సాళువ నరసింహరాజుయొక్క దండనాయకుఁడైనట్లుమాత్రమే చెప్పఁబడినది. చూడుఁడు.

సీ. ఉదయాద్రి భేదించె హుత్తరి నిర్జించె
గండికోట పురంబుఁ గడలఁదర్చివ్వె
నెనుగొండ సాధించె బెంగుళూరు హరించెఁ
గోవెల నెల్లూరు గుంటుపఱిచె
కుందాణి విదళించె గొడుగుచింత జయించె
బొగూరు పంచము పాడుచేసె
నరుగొండ వెకలించె నామూరు మర్దించె
సీరంగపట్నంబు బారిసమరె

రాయచౌహత్తమల్ల ధరావరాహ
మోహనమురారి బర్బరబాహు సాళ్వ
నారసింహప్రతాప సన్నహనుఁడగుచు
విశ్వహితకారి తిమ్మయ యీశ్వరుండు.

మ. నరసింగక్షితిపాలుపంపు నుడుగొనాఁ జేసిదండెత్తి యీ
శ్వరభూభర్త బెడంబకోట యవనాశ్వవ్రాతముఁ భీమసం
గరరంగంబునఁ గొల్ల వట్టుకొని వీఁకం గందుకూరీపురాం
తరసీమంబునఁ జక్కఁగా నఱకె దుర్దాంతారిసంతానమున్,

నిజముగా సాళువ తుళువవంశములకు సన్నిహితసంబంధ మున్నయెడల సాళువ నరసింహుని కీయీశ్వరరాజు సోదరతనయుఁ డనిచెప్పక సమకాలికులైన యీజంటకవులు దండనాయకుఁ డనిచెప్పియూరకుండరు.

ఈశ్వరరాజుకుమారుఁడైన నరసరాజునుగూడ సేనానాయకుని గానే యీకింది పద్యములలోఁ గవులు చెప్పియున్నారు.

క. బుక్కాంబకు జన్మించిరి
చక్కనిరూపములఁ బంచసాయకు లనఁ బెం
పెక్కిన భుజాబలంబున
దిక్కరులన నారసింహ తిమ్మకుమారుల్.

గీ. ఇట్లు తుళువాన్వయాగ్రణి యీశ్వరుండు
పూర్వజన్మతపః ఫలంబునఁ గులంబు
ధన్యత నహింపఁ గన్నపుత్రికులలోనఁ
బ్రభుత నైకొని నరసింహ పార్థివుండు.

సీ. చర్చించిచూచిన సర్వజ్ఞతా పటు
ప్రౌఢిమ మరుదంబు పరిమళంబు
పరికించిచూచిన నిరుపమత్యాగల
క్ష్మీవిలాసము దేవతావరంబు
భావించిచూచిన బహుమానసమ్యగ్
యావిశేషోక్తి శిలాక్షరంబు
తర్కించిచూచిన ధర్మసంపాదన
క్రీడావివేకంబు తోడునీడ

దుర్మదారాతిహరణ చాతుర్యధైర్య
వీర్యగాంభీర్యగుణములు వెన్నతోడఁ
బెట్టినవి సాటిచెప్పుట యెట్టి నృపుల
నీశ్వరప్రభు నరస పృథ్వీశ్వరునకు.

క. పరిచిత బోధునకు నిరం
తరకాంత ఘృణాసనాథునకు సాళ్వశ్రీ

నరసింగ విభుచమూపే
శ్వరనృపతికుమార నరసజననాథునకున్.

మనుచరిత్ర పారిజాతాపహరణ ప్రబంధములలోని కృతిపతుల వర్ణనములనుబట్టి చూచినను తుళువవంశము సాళువవంశాంత ర్భాగ మని యెంచుటకుఁ దగినయాధారములు కనుపట్టలేదు. కావున సాళువ తుళువవంశములు వేఱువేఱువంశములనియే నిశ్చయింపవలసియున్నది. జాగ్రతగఁ బరిశీలించిచూచినచో సాళువవంశీయులు చంద్రవంశక్షత్రి యులనియు తుళువవంశీయులు శూద్రులనియుఁ గన్పట్టును.

వరాహపురాణ కృతిపతియైన తుళువ నరసింహరాజునకు వీర నరసింహరాయలు శ్రీకృష్ణదేవరాయలు అనియిరువురు కుమారులు. ఈశ్రీకృష్ణరాయలే కవిపండితపోషకుఁడై కృతికర్తయై కృతిభర్తయై కర్ణాటరాజ్యమును బరిపాలించిన శూరాగ్రేసరుఁడు. ఇతఁడు క్రీ. శ. ౧౫౦౯ మొదలు ౧౫౩౦ వఱకును రాజ్యముచేసినవాఁడు కావుననితని తండ్రియైన నరసింహరాజు పన్నెండవశతాబ్దియం దుత్తరార్ధమునన్న వాఁడనుట నిశ్చయము. పిల్లలమఱ్ఱి పినవీరన్న యు, నీమల్లయసింగయ కవులును సమకాలికులు. పినవీరన్న సాళువనరసింహరాజునకు జైమిని భారతమును గృతియిచ్చియుండఁగా, నాతనిదండనాయకుఁడైన తుళువ నరసింహరాజున కీదంటకవులు వరాహపురాణమును గృతియిచ్చియుం డిరి. ఈనరసనాయకుఁడు "నరసింహవిజయపురాణము," "వరలక్ష్మీకల్యా ణము" అనురెండుగ్రంథములను కృతినందెనని తెలియుచున్నది. ఈగ్ర ంథములనుగూర్చిన విశేషములేమియుఁ దెలియరాలేదు. ఆకవులెవ్వరో యెఱుంగరాదు. నరసింహవిజయపురాణమున నీనరసనాయకుని విజయ గాథలే వర్ణింపఁబడియుండునని తోఁచుచున్నది.

తుళువదేశము

ఈ నరసనాయకుని పూర్వులు పరిపాలించిన తుళువరాజ్యమె చ్చట నుండెడిదో నిశ్చయముగాఁ జెప్పఁజాలము. కాని యిది కర్ణాట దేశములోనిదయి యుండ ననుమాట నిశ్చయము. ప్రస్తుతపు దక్షిణా

ర్కాడుజిల్లాలోని కొంతభాగమును ఉత్తరార్కాడుజిల్లాలోని కొంతభాగమునుగలిసి తుళువరాజ్యముగాఁ బిలువబడుచుండెడిదని చెప్పవచ్చును.

వరాహపురాణమున నేకాదశాస్వాంతపద్యములలో నరసనాయకుని సంబోధించుచుఁజెప్పిన

"ధరణిసుత దేవకీపుర
వరనిలయ! శ్రీగిరీశ్వరసంపన్నే
శ్వరివిభుతనయా! సాళువ.
నరసింహనృపాల దండనాయకతిలకా!

అనుపద్యములో దేవకీపురము నరసనాయకుని నివాసమని తెలిపియున్నారు. ఉత్తరార్కాటుమండలములోని వెల్లూరు తాలూకాయందలి దేవికాపురమే యిదియని నిశ్చయింపఁదగియున్నది. ఈగ్రామమునను బృహచ్చాంబ దేవాలయములో సాళువ వంశీయులయొక్కయు, తుళువవంశీయులయొక్కయు శాసనములనేకములు గాన్పించుచున్నవి. తుళువనరసనాయకునియొక్కయు నాతనిపూర్వులయొక్కయు నివాసమిదియట్టణమే యని నిశ్చయింపవచ్చును. ఈతుళువ నరసనాయకుని పితామహుఁడైన తిమ్మరాజుభార్యపేరు దేవకీదేవి. ఈమెపేరుననే దేవకీపురము నిర్మింపఁబడియె నని తలంపవచ్చును. ఈతుళువరాజులు కృతిభర్తలు గారనియు శూద్రులనియు నొకవాదమున్నది. ఈవిషయమునుగూర్చి శ్రీకృష్ణరాయలచారిత్రమున వ్రాసెదను.

వరాహపురాణరచనాకాలము

వరాహపురాణాంతశ్వాసాంతపద్యములలో "సాళ్వనరసింగ క్షమాధ్యక్ష దక్షిణదోర్దండ" "నరసింగనృప సామ్రాజ్యరమాభరణ" "సాళ్వ శ్రీనారసింహ జనపాలస్వర్ధాళ్విభకంఠీరవ" "సాళ్వనరసింగేందాగ్ని కంపానరిద్వేణీవర్ధితకీర్తికల్పక" "సాళ్వనరసింగధరాధవ దండనాథ" "నరసింగస్వామి నిర్ణీతసంకల్పాభిజ్ఞ" సాళువ నరసింహనృపాలదండనాయకతిలకా" యని కృతిపతిని సంబోధించియుండుటచే సాళువనరసింహరాజు జీవితకాలములోనే యీవరాహపురాణము రచింపఁబడినదనుట నిశ్చయము. ఈసాళువనరసింగరాజు క్రీ. శ. 1485 మొదలు 1503

వఱకు రాజ్యముచేసెనని కొందఱందురు. కాని యీవిషయమున నభిప్రాయభేదమున్నది. ఈతనిశాసనములు క్రీ శ ౧౪౫౬ మొదలు ౧౪౯౦-౯౧ వఱకు మాత్రమే కనుపడుచున్నవి. కావున నంతవఱకే యాతఁడు జీవించియున్నాఁడని చెప్పవచ్చును. వరాహపురాణము క్రీ.శ. ౧౪౯౦ వ సంవత్సరమునకుఁ బూర్వమునను, ౧౪౫౫ వ సంవత్సరమునకు బిమ్మటను రచియింపఁబడియె ననుట నిశ్చయము.

సాళువనరసింగరాయని కుమారులు

కర్ణాటరాజ్యము సాళువనరసింగరాయలకుఁ బిమ్మట నాతని కుమారులకు రావలసియుండెను. అతనికుమారులు ముగ్గురనికొందఱును నిరువురని కొందఱును చరిత్రకారులు చెప్పుచున్నారు. తిరుపతిదేవస్థానము లోని యొకశిలాశాసనములో (సం ౩ పుట ౯౯ సంఖ్య ౩౧) సాళువ నరసింగరాయలపేరును, కుమార నరసయ్య, చిక్క-తంగమ, పెరియతఁగమ, అను మఱిమూఁడుపేరులు నుదాహరింపఁబడియున్నవి. ఈశాసనము అరవభాషలోనున్నది శాసనకాలము లేదు. నరసింగరాయలకును, తక్కి-నముగ్గురకును గలసంబంధము చెప్పఁబడలేదు కాని నరసింగరాయల కీముగ్గురును కుమారులని కొందఱు చరిత్రకారులయభిప్రాయము కొంత తోయభిప్రాయముతో నేకీభవింపలేము. వరాహపురాణకృతిపతి యైన తుళువ నరసనాయకునకు కుమారనరసయ్య యను కుమారుఁడుండెననియు, నాతఁడే యందుదాహరింపఁబడిన కుమారవరసయ్యయనియుఁ గొందఱభిప్రాయపడిరి కాని యందు స్వారస్యము లేదు, సాళువనరసింహరాయలయొద్ద దండాధిపతిగానున్న నరసనాయకుని కుమారుఁడైన కుమారనరసయ్యపే రిందుదాహరింపవలసిన యవసరము లేదు. కావున వారుమువ్వురును సాళువ నరసింహరాయలకుమారులనియే నిశ్చయింపఁదగియున్నది. ఈసాళువనరసింగరాయల కిరువురు కుమారు లనియు, వారిరువురు యుక్తవయసురానివారగుటచే నరసింహరాయలు తనయవసానకాలమున వారిని, తనదండాధిపతియు సమర్థుఁడు నగు తుళువనరసనాయకున కప్పగించి వీరినిజాగ్రత్తగ కాపాడి వాఁడికి యుక్తవయసు వచ్చినపిమ్మట రాజ్యమును ధనమును వారిస్వాధీనము చేయుమని వేఁడుకొనెననియు నందుఁ బెద్దవానిని తిమ్మరసు

అనునాతఁడు చంపెనని యు, నందుచే రెండవవానిని సింహాసనమెక్కించి నరసనాయకుఁడు రాజ్యభారమును దానువహించి, నడపెనని యు, న్యూనిజు అనుపాశ్చాత్యచరిత్రకారుఁడు వ్రాసియుండెనని యుఁ జెప్పుచున్నారు. ఈతిమ్మరసు, నాదెండ్లతిమ్మరసు, అని కొందఱును సాళువతిమ్మరసు (కృష్ణరాయలమంత్రి) అని కొందఱును, మఱియొక తిమ్మరసు అనుమంత్రియని కొందఱును సభిప్రాయపడిరి. వీరు సాళువనరసింగరాయలపెద్దకుమారుని ఏల చంపిరో చరిత్రకారు లెవ్వరును స్పష్టపఱుపలేదు. ఇటీవలచరిత్రకారులుగొందఱు అతనిని జంపినవారు పైనిఁ జెప్పినమువ్వురును గూడ కారనియు, తిమ్మరాజు అనుపేరుగలశత్రురాజు చంపియుండెనని యు సభిప్రాయపడిరి. ఇదియే సత్యమై యుండును. తుళువనరసనాయకుఁడే యతనిని జంపించెనని యొకయపవాదముకూడ కలదు. ఈయపవాదమునకు భయపడి నరసనాయకుఁడు విశేషసమర్థుఁడయ్యును, నిజముగాఁ గర్ణాటరాజ్యసింహాసనమునధిష్ఠింపఁ గోరికయు శక్తియుఁ గలవాఁడయ్యును, నరసింగరాయలకుమారుని సింహాసనమెక్కించి నామమాత్రమున కాతనిని రాజుగానుంచి తానే సర్వాధికారియై రాజ్యము చేయుచుండెను. కొన్నిశాసనములలో సాళువవంశవిరుదములు తానుధరించుటయుఁ దానే రాజునని ప్రకటింపయత్నించుటయుఁజూడ నరసనాయకునిరాజ్యకాంక్షయు, స్వాతంత్ర్యాభిలాషయు స్పష్టమగును. కాని లోకాపవాదమునకుభయపడియో, తనప్రభువున కవసానకాలమునఁ జేసినవగ్గైనము నిలుపుకొనవలయు ననియో, నరసింగరాయలకుమారునిఁ దాను జీవించియున్నంతకాలము కర్ణాటరాజ్యాధిపతిగా నంగీకరించెననుమాట మాత్రము యథార్థము. ఈకుమారుని బెనుగొండదుర్గమున నిర్బంధమున నుంచి తుదకాతనిని సంహరించెననిఁ నరసనాయకునిపై నొకయపకీర్తిని కొందఱు చరిత్రకారులు మోపియున్నారు కాని యది వాస్తవముకాదు శాసనము లందులకు వ్యతిరేకముగ సాక్ష్యమిచ్చుచున్నవి. కావున నాయపకీర్తినుండి నరసనాయకుఁడు విడివడుఁగాక!

సాళువనరసింగరాయల పెద్దకుమారుఁ డైనకుమారనరసరాయలెప్పుడు హతుఁడయ్యెనో తెలియదు. క్రీ. శ. ౧౫౯౦ వఱకు సాళువ

నరసింగరాయలశాసనములు గన్పట్టుచున్నవి. ౧౪౯౨మొదలు నరసింగరాయలకుమారుని శాసనములు ప్రారంభమైనవి. ఈ మధ్యకాలములోఁ పెద్దకుమారుఁడు చంపఁబడియుండవలయును. నరసింగరాయలకుమారునిశాసనములలో నాతనిపేరు తమ్మరాయఁడని కొన్నిటిలోను నిమ్మడినరసింహరాయలని కొన్నిటిలోను కలదు. వీరిరువురు భిన్నులనుటకు నవియొకేకాలమున వ్రాయించినవి, తిమ్మరాయఁడని వ్రాసినవి స్వల్పముగను ఇమ్మడినరసింహరాయ లని వ్రాసినవి యధికముగను ఉన్నవి. పెద్దకుమారునిపేరు నరసింహరాయ లని తిరుపతిదేవస్థానమందలిశాసనము చెప్పుచున్నది. నిజముగా నితనికే ఇమ్మడినరసింహరాయలనుపేరు సార్థక మగును. ఇమ్మడినరసింగరాయలశాసనము (A. R. 516 of 1906 శా. శ. ౧౪౧౫ (క్రీ శ. ౧౪౯3) ప్రమాది సంవత్సరమునఁ గన్పట్టుచున్నది ఇమ్మడినరసింగరాయలపేరుగల శాసనములు శా.శ. ౧౪౨౮ వఱకు నున్నవి. వీరియన్నిటిలోను జెప్పఁబడిన యిమ్మడినరసింగరాయలు, ఒకేవ్యక్తియని చరిత్రకారులందఱు నూహించుచున్నారు. పైని వ్రాసినట్లు, ఇమ్మడినరసింగరాయనామముగల కర్ణాటకుడైనవాఁడు నరసింగరాయల పెద్దకుమారుఁడే (ఇతనిపేరు కుమార నరసయ్య యని తిరుపతిశాసనములో నున్నదిగనుక) యని తలంచితిమేని, ఆతఁడే పైశాసనములలోని యిమ్మడినరసింహరాయలని నిశ్చయింపవచ్చును. ఇందుల కాటంకము గల్పించునవి న్యూనిజు మొదలయినవారి వ్రాఁతలు. న్యూనిజువ్రాఁతలను గొందఱు చరిత్రకారు లంగీకరించుట లేదు. సాళువనరసింగరాయలకుమారుల నిరువురిని దిమ్మరసు (తిమ్మరాజు) చంపెనని న్యూనిజు వ్రాసియుండెనని న్యూయల్ పండితుఁడు (Forgotten Empire) అను గ్రంథములోఁ జెప్పియుండెను అదియే సత్యమైనచో నరసింగరాయల రెండవ, మూఁడవకుమారుల నెవరో చంపిరనియు, పెద్దకుమారుఁడైన నరసరాయలు జీవించియుండెననియు, నితఁడే పైశాసనములలోని, యిమ్మడినరసింగరాయలనియు, మనము నిశ్చయింపవచ్చును.

ఈసందర్భమున నిక నొకవిషయమునుగూర్చి యాలోచింపఁదలసియున్నది. సాళువనరసింహరాయలకుఁ దిమ్మభూపాలుఁ డనునొకఁడు డుండెఁడివాఁ డనియు, నాతఁడు గంగేశపండితునితత్త్వచింతామణి

యను తార్కిక గ్రంథమునకు, తత్త్వవార్తిక మను పేర నొక వ్యాఖ్యాన గ్రంథమునురచియించెనని యు, నందు, సాళువగుండన్నపాలునితనముఁ డగునరసింహరాయలకును దివ్వాంబికకును దనయుఁడును, యువరాజును నగుతిమ్మభూపాలరచిత మని యుదాహరింపఁబడెనని యు శ్రీ ఆచార్యులే. వెంకటరమణయ్యగారు వ్రాసియున్నారు (Further sources of Vizianagara hislory) తిరుపతిశాసనములో నీతిమ్మభూపాలుని పేరు లేదు. ఈతిమ్మభూపాలుఁడు, మహన్మధీయులతో నైనయుద్ధములో జని పోయెనని కొంద అందురు. తిరుపతిశాసనమునాఁటి కీతఁడు చనిపోయి యుండుననియు నందుచేతనే యీతనిపే రాశాసనములోని కెక్కలేద నియుఁ దలంపవచ్చును. అయిన నంతకుఁబూర్వము శాస్త్రగ్రంథ మునకు వ్యాఖ్యానము వ్రాయఁగలిగినఁతవయసు గలకుమారుఁడు నర సింగరాయనికుండెనా? యనిసంశయము కలుగవచ్చును. నరసింగరా యలు తనకుఁ జంద్రగిరిరాజధానిగా నున్నప్పుడు వ్రాయించినశాసన ములు క్రీ శ. ౧౪౫౬ మొదలు కన్పడుచున్నవి అంతకుఁబూర్వమే డెని మిదిసంవత్సరములు కటకమురాజధానిగా రాజ్యముచేసెనని చరిత్రకా రులు చెప్పుచున్నారు. అప్పటికాతనికి ముప్పదిసంవత్సరములు వయ సుండెనని నచో నాతనిజననము క్రీ శ. ౧౪౧౬ పర్యంతమగును. అతని ఆశ్వ సంవత్సరమున దిమ్మభూపాలుఁడు జన్మించెనని యుఁ బైనిఁజెప్పిన తిరుపతిశాసనము ౧౪౫౦ పర్యంతమనియుఁ దలంచితిమేని తిమ్మభూపా లుని కప్పటికి ౪౦ సంవత్సరముల వయసుండి గ్రంథరచనాసామర్థ్యము కలిగియుండునని తలంచుటలో విరుద్ధ మేమియు నుండదు. ఇతఁడు తం డ్రిజీవితకాలములోనే చనిపోయియుండును తిరుపతిశిలాశాసన మసత్య మనుటకు: గారణమగుపడదు. అందుఁ గాల ముదాహరింపఁబడకపోవు టచే నది యెప్పుడు వ్రాయఁబడినచో చెప్పఁజాలము.

సాళువనరసింగరాయల రెండవకుమారుఁడవ కుమారులు శత్రువు లచే నిహతులైరనుటకు వారివృత్తాంతము లేమియుఁ దెలియరాకపోవు టయే కారణము. కుమారనరసరాయలే ఇమ్మడినరసింహరాయలనుట కిఁకనొక యూహాపోషము గన్పడుచున్నది. సాళువ నరసింగరాయలకుఁ దరువాతను, తుళువనరసనాయకునికుమారుఁ డైనవీరనరసింహరాయ

లకుఁ బూర్వమునను గల శాసనములలో, తమ్మరాయలు (ధర్మారాయలు అనికూడకలదు) ఇమ్మడినరసింహరాయలు, భుజబలరాయలు అనిమూఁడుపేర్లు గనవచ్చుచున్నవి. ఈమూఁడును ఒకేవ్యక్తికిఁ జెందిన పేరులని చరిత్రకారు లూహించుచున్నారు. అది సత్యమే యైనచో, పైనిఁజెప్పిన సిద్ధాంతమునకు బాధకలుగనేరదు. కాకతమ్మరాయలు వేఱుండుమేని యాతఁ డెవ్వరు? అనుప్రశ్నరాకమానదు. ఇమ్మడినరసింహరాయులకు 'భుజబల' శబ్దమును విశేషణముగాఁ జేర్చినఁ జేర్పవచ్చును కాని, కుమారనరసరాయలను దమ్మరాయంని పిలుచుటకుఁ గారణ మగపడదు. తమ్మరాయలను ఇమ్మడినరసింగయని పిలుచుటయు 'సబబు'కాదు. నరసింగ" అనుది నిజమైనపేరయినప్పుడే తండ్రికిఁ దరువాత నితఁడిమ్మడి యగునుగాని మొదటిపేరు తమ్మరాయ లైనప్పుడు అతనిని "ఇమ్మడినరసింగ"యనుట తటస్థింపదు. 'ఇమ్మడినరసింగ' యనుది బిరుదము కాదు. బిరుదము గా నాశబ్దమును వాడవలసివచ్చినచో 'అపర నరసింగ' యనిగాని యట్టియర్థమునిచ్చు మరియొకపదమునుగాని చేర్చవలసియుండును. కావున తమ్మరాయ లిమ్మడినరసింగరాయలు కాఁడు. తిరుపలిశాసనములో 'తంగమ' నామధేయుఁ డొనకుమారుఁ డున్నాఁడు. అతఁడే "తమ్మరాయఁడా?" యనుసంశయము కలుగుచున్నది. అయిన నొకేకాలములోఁ దమ్మరాయ, ఇమ్మడినరసింగరాయలశాసనము లెట్లు వచ్చు ననుప్రశ్నవచ్చును? వేఱువేఱుప్రదేశములలో నొకేకాలమున ప్రభువులుగనొ రాజ, యువరాజులుగనో యుండ అట్టిశాసనములు బయలువెడలెనేమో పరీక్షింపవలసియున్నది. ఈవిషయముల నింకను బరిశోధించి "నరసింహపంచక" మనుపేరనొకగ్రంథమును వ్రాయుట యవసరమని తోఁచుచున్నది.

ఇమ్మడి నరసింగరాయలకాలములో నాతనికిని తుళువనరసనాయకునకును సరిపడక కొంతకాలము శత్రువులుగానుండినట్లును నొకప్పుడు తుళువనరసనాయకుఁడు ససైన్యముగా రాజధానీనగర మైనవిజయనగరముపై దండెత్తినట్లును చారిత్రికాధారములు కలవు. దీనికిఁ గారణము తనసోదరుని జంపినతిమ్మరాజుతో నిమ్మడి నరసింగరాయలు స్నేహమును గలిగియుండుటయే యని కొందఱు తలఁచుచున్నారు.

తుళువ నరసనాయకుఁడు, శా.శ. ౧౪౨౫ వ సంవత్సరములోఁ గాఁధర్మము నొందినట్లు ఉత్తరార్కాడుజిల్లా దేవికాపురమున నాతని భృత్యులు వేయించినశాసనముల (A.R. ౯౯౧౨ సంఖ్య 3౫౨-3౫౬) వలనఁ దెలియుచున్నది. సాళువనరసింగరాయనికుమారుఁ డైనయిమ్మడి నరసింగరాయనిపే రుదాహరింపఁబడినశాసనములు శా. శ. ౧౪౨౬ (౨౫ సెప్టెంబరు ౧౫౦౪ సం.) లోఁగూడ దేవికాపురమునసే కన్పడు చున్నవి (A.R. 3౯౫-3౯౬ of ౯౯౧౨) పైనిఁ జెప్పఁబడిన 3౫౨-3౫౬ సంఖ్యలుగలశాసనములను, 3౯౫-3౯౬ సంఖ్యలుగలశాసనము లను వేయించినవా రొక్కరే. ఈయిమ్మడి నరసింగరాయలశాసనము లింకను బెక్కులు కలవు. గ్రంథవిస్తరభీతిచే నిందావివరములనీయ లేదు.

ఈశాసనములనుబట్టి తుళువనరసనాయకుఁడు చనిపోయినపిమ్మట నాతనికుమారుఁ డైనవీరసింహరాయలకాలములోఁగూడ సాళువయిమ్మడి నరసింగరాయశాసనములు గన్పట్టుచుండుటచే నరసనాయకుఁడు సాళువనరసింగరాయలకుమారులను జంపి రాజ్యము నపహరించె ననుప్రవాదమునందు సత్యములే దని ధ్రువపడుచున్నది. కాని, యిమ్మడి నరసింగరాయలు నామమాత్రప్రభువనియుఁ దుళువనరసనాయకుఁడే వాస్తవికప్రభువనియు, విజయనగరసింహాసనాధినేతకావలయు ననుసంకల్పము నరసనాయకునకు లేకపోలేదనియు నాతనిశాసనాదులవలన స్పష్టపడుచున్నది. అప్పటిప్రజలట్లుగానేభావించిరి.

దాదాపు ౧౫౦ సంవత్సరములు సంగమవంశజుల నాశ్రయించి చినకర్ణాటరాజ్యలక్ష్మిని, సాళువనరసింహరాయలఁ జేపట్టనుద్యుక్తులుగాఁ, యిమ్మడినరసింగరాయలపై దయాదృష్టిసారించి తుళువనరసనాయకు ననుగ్రహింప సమకట్టి, యతనికిఁ బిమ్మట నయిదుసంవత్సరములు తుళువవంశజులయింటను నటుపిమ్మటనార్వీటివారియింటను నెలకొనినది.

తుళువ వీరనరసింహరాయలు

తుళువనరసనాయకునియనంతరమున నాతనిపెద్దకుమారుఁ డైన వీరసింహరాయలు తండ్రిస్థానము నాక్రమించుకొని, సాళువయిమ్మడి

నరసింగరాయలయనంతరమునఁ గర్ణాటరాజ్యసింహాసనము నధిష్ఠించెను. తండ్రిజీవించియున్నప్పుడే తండ్రితోఁగూడ నీతఁడు రాజకార్యములను నిర్వహించుచుండెను. ఇననితండ్రి మైనతుళువనరసనాయకుఁడు మిక్కిలి తేజశ్శాలియై పరాక్రమవంతుఁడై దేశమున రాజుతో సమాన మగుపతిపత్తిని సంపాదించియుండెను. ఆగౌరవము సాళువ నరసింగరాయనియనంతరమున మిగుల నభివృద్ధిచెంది ఇమ్మడినరసింగరాయలు పేరునకు రాజుగా నున్నను తుళువ నరసనాయకుఁడే ప్రభువని ప్రజలనుకొనుచుండిరి. వీరనరసింహరాయలుకూడ తండ్రివలెనే గౌరవింపఁబడుచు నధికారమును చలాయించుచుండెను. తండ్రిజీవితకాలమునందే యీతనిశాసనము లొకటి రెండు గన్పట్టుచున్నవి. ఇంతటిప్రతిభాశాలియగుటచేతనే యెట్టియభ్యంతరములులేకుండ నీతఁడు కర్ణాటసింహాసనము నధిష్ఠింపఁగలిగెను. ఈతనిశాసనములు క్రీ. శ. ౧౫౦౫ మొదలు ౧౫౧౯ వరకును గనుపట్టుచున్నవి. సాళువయిమ్మడి నరసింగరాయలను జంపి యీవీరనరసింహరాయలు కర్ణాటసింహాసనము నధిష్ఠించెనని కొందఱు చరిత్రకారులు వ్రాసియున్నారు. ఇదిసత్యమో నరసనాయకునిమీఁద నారోపింపఁబడినట్లే యితనిమీఁదను నింద యారోపింపఁబడినదో చెప్పఁజాలము. క్రీ. శ. ౧౫౦౬ వఱకును, ఇమ్మడి నరసింగరాయలను పెనుగొండయందుఁ గారాగారమున నిర్బంధములోనుంచి వీరనరసింహరాయ లాసంవత్సరముననే యీతనిని జంపించెనని చెప్పుదురు. క్రీ. శ. ౧౫౧౯ వఱకునుగూడ నిమ్మడినరసింగరాయలపేరుదాహరింపఁబడినశాసనములు కొన్నికన్పట్టుచున్నవి. వీనినిగూర్చి యింకను బరిశోధనము కావలసియున్నది.

ఈతనితరువాతఁ గర్ణాటసింహాసనము నధిష్ఠించినవాఁ డీతని సవతిసోదరుఁ డైనశ్రీకృష్ణదేవరాయలు. ఈతఁడు కవియగుటచే నీతని చారిత్రిమును వేఱొకచో వ్రాయుచున్నాఁడను.

పెసరవాయి గంగయామాత్యుఁడు

ఈకవులు రచించిన రెండవగ్రంథము ప్రబోధచంద్రోదయమనునైదాశ్వాసములపద్యకావ్యము. అద్వైతమతనిషయములు సులభముగా బోధపడుటకై గౌతమగోత్రజుఁడును బ్రహ్మజ్ఞానియు నగు కృష్ణ

మిశ్రపండితుఁడు గోపాలమంత్రి యనునాతనికోర్కెపై నీదృశ్యప్రబంధమును సంస్కృతమున రచియించె నఁట! చంద్రవంశపురా జగుకీర్తివర్మపట్టాభిషేకమహోత్సవసమయమున నీనాటకము ప్రదర్శింపఁబడెనఁట! ఈకృష్ణమిశ్రుఁడు క్రీ. శ. ౧౧౦౦ సంవత్సరప్రాంతమువాఁడు. ప్రబోధచంద్రోదయమనఁగా బ్రహ్మసత్యమ్" జగన్మిథ్యయుజ్ఞానముదయించుటయే. ప్రబోధచంద్రోదయమును రెండవగ్రంథమనినను గాలమును బట్టి యది ప్రథమగ్రంథమే. ప్రబోధచంద్రోదయము మొదటను దరువాత వరాహపురాణమును రచించియుండిరి.

ఈనాటకము నీకవులు ప్రబంధముగా రచియించి పెసరవాయ గంగయామాత్యునకుఁ గృతి యొసంగిరి. ఇతఁడు కాశ్యపగోత్రుఁడైన నియోగిబ్రాహ్మణుఁడు. తమ్మరాజు కుమారుఁడైన బసవనృపాలుని యొద్ద మంత్రిగానుండి పేరు గాంచినవాఁడు. కృతిపతివంశవర్ణనము పెక్కుపద్యములలో నిందుఁ గలదు. అందు రెండుపద్యముల నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

సీ. మాధవవర్మభూమండలేశ్వరవంశ
జలధికి నేరాజు చంద్రమాము
యేరాజుదయశైల మెలమి విభేదించెఁ
గపటాహితమదాంధకార మడఁగ
గజపతిసురధాని గడిదుర్గముల కెల్ల
నేరాజు వజ్రంపుబోరుతల్పు
మహిమచే నేరాజు మఱపించె నలభగీ
రథపృథురామరఘురమణుల

నట్టిగుణశాలి తమ్మరాయనికుమార
వీరబసవక్షమాచక్రవిభునిచేత
మన్ననలు గాంచినమహితుఁ డితఁడు
మనుజమాత్రుండె గంగయామాత్యవరుఁడు.

సీ. సరిలేని నీతిచాతురిచేత రాద్ధ్యతం
త్రంబును నడపిన నడవుఁ గాని

యనిశంబు పుష్పచందనవనితాది సౌ
ఖ్యంబుల నందిన నందుఁ గాని
సంగీతసాహిత్యసరసవిద్యావినో
దంబులఁ దగిలినఁ దగులుఁ గాని
స్వామిహితాస్తి సదవనాసదను
శాసనలీలఁ జరపినఁ జరపుఁ గాని
నీళ్ళలోపలి సరసజనీదళంబు
సరవి నిర్లేపుఁడైన సంసారయోగి
సందియము లేదు పరిత్యక్తశంభుమూర్తి.
యీయనంతయగంగమంత్రీశ్వరుండు.

శ్రీనాథమహాకవిభావమఱఁది యైనదగ్గుబల్లిముగ్గయకవి రచించిన నాసికేతోపాఖ్యాన మీగంగయామాత్యునకే కృతి యీఁబడినది. ఆ విషయమీకింది పద్యములో ప్రబోధచంద్రోదయమున నీకవు లుగ్గడించి యున్నారు.

క. పరిఖ్యాతనాసికేతూ
పాఖ్యాన మహాప్రబంధపరిమళితసుధీ
వ్యాఖ్యానశ్రవణోదిత
సౌఖ్యా సంఘటితచింతశంకరసఖ్యా!

ప్రబోధచంద్రోదయరచనాకాలము

కృతిపతియైన గంగనామాత్యుని పరిభవగు బసవనృపాలుఁడు మూఁబగుంట నారాయణకవిచేతఁ బంచత్రమును గృతి నందియుండెఁ. బసవనృపాలనికాలమును శాసనసహాయమునఁజెలిసికొని నారాయణకని చారిత్రమున నిర్ణయించియున్నారము. దానినిబట్టి నాసికేతూపాఖ్యాన రచనాకాలము క్రీ. శ ౧౪౬౦ ప్రాంతమని దుగ్గయకవి చారిత్రీయునఁ జెప్పియుంటిని. ఈ ప్రబోధచంద్రోదయము కూడ నించుమించుగ ౧౪౮౦ ప్రాంతమున రచింపఁబడియుండును.

ఈగ్రంథముయొక్క-పాశ్చాత్య మీక్రిందిసీసపద్యమునఁ జెలుపఁబడినది.

సీ. వివరింప నిది సర్వవేదాంతసారంబు
తలఁపఁగా నిది గట్టితెలివి తోవ
యి ది భోగమోక్షసంపదలకు మూలంబు
మోసలే దిది ఘనంబులకు ఘనము
జ్ఞానకర్మరహస్యసాధనంబును నిది
యిది నవరసముల నీనుసురభి
షడ్దర్శనంబులు సరవి నిందున్నవి
సందేహాములు దీఱ విందుఁగాని

యి మ్మహారసపాఠము నెఱిఁగినట్టి
జనుఁ డెఱుఁగు డు మఱి తల్లిచన్నుపాలు
దీనిసరి చెప్ప మది లేదు త్రిభువనముల
దొరక దీకృతి నీవంటి దొరకుఁగాని.

రాజున కద్వైతమతము నెన్నివిధముల బోధించినను మనసున కెక్కకపోఁగా, కామకోపాదుఁ లను పాత్రలనుగా బెట్టిరాజులకు సర్వదా హృదయానందకర మగుయుద్ధమునుజ్ఞానాజ్ఞానములకుఁ గల్పించి తన్మూలమున రాజునకు జ్ఞానబోధ గావించుటకై కృష్ణమిశ్రుఁ డీనాటకమును గల్పించె నని పండితులు చెప్పుచుందురు. సంస్కృతనాటకమును బ్రబంధమునుగా రచించుటకు దారిచూపినవారు వీరే. ఈనాటకము దృశ్యకావ్యమగుటచేఁ బ్రబంధమున కనుకూలమగురీతిని వీరచ్చటచ్చటఁ గొన్ని మార్పులను గావించియున్నారు.

ప్రబోధచంద్రోదయ ద్వితీయాశ్వాసాదిని గృతిపతిని సంబోధించుచు.

క. "శ్రీకరవీక్షణ దాన
శ్రీకర నరసింహనృపవశీకర నయవి
ద్యాకరణచతుర్దశవి
ద్యాకర ధీరంగమతియనంతయగంగా!

అనివ్రాసినపద్యమునుబట్టి "పెనుగువాయాన్వయవంశాబ్ధిచంద్రుఁ డైన మునగంగయామాత్యుఁడు ముందు జైమినిభారతకృతిపతి యైనసాళువ

నృపాలునిసచివుఁడై యుండినట్లు లెఱుఁగవచ్చును" అని శ్రీపీఠికేశలింగ ముపంతులుగారు కవులచరిత్రమున వ్రాసియున్నారు. శ్రీకాకుళపు అచ్యుతరావుపంతులుగారియూహ నంగీకరింపక "నరసింహ నృపవశీకరణ యవిద్యాకరణ" యను వాక్యమునకు వేఱొకరీతిగా నర్థమును జెప్పియున్నారు.

సాళువనరసింహరాయలను, బురుషోత్తమగజపతి జీవగ్రాహముగాఁ బట్టుకొనెనని యుఁ బ్రితాపరుదగ్రజపతి రచించిన "సరస్వతీవిలాస" మనుధర్మశాస్త్రగ్రంథమునందును, నగనియనంతవరశాసనమునందును.

"మిత్రం శేషధరస్య దాతృపరిష ద్వ్యస్యైవ సూనో స్సమం
సౌందర్యాదిశయాళుకీర్తిసమతౌన్నత్యేతు నైవాపరః
జీవగ్రాహమరిం పరిగృహ్య సమరే కర్ణాటభూమీశ్వరం
దీనోక్తిప్రవణం నృసింహమనుజాధీశం పున స్త్యక్తవాన్."
"యస్మై నిత్యతరప్రితాపదహనజ్వాలాయమానధ్వజ
స్తంభాబ్ధికుసుంభరక్తవసనప్రేక్షోవిభగ్నద్విషే;
సంధా యాభయ యాచనాఁజలి మహోగ్రతోద్వమాద్రింభయా
దాత్మానం ముముచే నృసింహనృపతిః కర్ణాటదేశాధిపః॥

అనుశ్లోకములవలన, ఉదయగిరిరాజ్యమును బురుషోత్తమగజపతి కర్పించి సాళువనృసింహరాయలు విముక్తుండైనని యు, "గజపతులయొద్దమంత్రిగానున్నకాలములోఁ గృతినందినగ్రంథములో శత్రురాజునొద్దఁ దాను మంత్రిగానుండినట్లు వ్రాయించుకొను నని యూహించుట యసంగతమని తోఁచుచున్నది. కనుక నృసింహరాయలను జీవగ్రాహముగాఁబట్టించుటయె గంగమంత్రియొక్క నయవిద్యాకరణమహత్వమని నిర్ణయింపవచ్చును" అని శ్రీఅచ్యుతరావుగారభిప్రాయపడియున్నారు. వీరియభిప్రాయమే సమంజసమైనది. గంగయమంత్రి పురుషోత్తమగజపతియొక్క మంత్రియుఁగాఁడు. సాళువ నృసింహరాయల మంత్రియునుగాఁడు. ఇతఁడు బసవనృపాలునిమంత్రి. ఈబసవనృపాలుఁడు గజపతికి సామంతుఁడైనట్లును, ఉదయగిరినిజయించినట్లును వ్రాసినసీసపద్యములోని "ఏరా జుదయశైల మెలమిని భేదించెఁ గపటాహితమదాంధ

కార మడఁగ; గజపతిసురథాణి గడిదుర్గముల కెల్ల నేరాజు వజ్రింపు బోరుతల్పు" అనువాక్యములవలనఁ దెలియుచున్నది. సాళువనరసింహరాయని జీవగ్రహముగాఁబట్టుకొనుటలోఁ బురుషోత్తమగజపతికి బసవనృపాలుఁడు విశేషసాహాయ్యము చేసియుండును. ఆఘనకార్యమునుసాధించుటకు గంగయమంత్రి బుద్ధిచాతుర్యము ప్రధానకారణమై యుండును. ఈభావమే 'నరసింహనృప వశీకరనయవిద్యాకరణ' అను వాక్యములోసూచింపఁబడినది. పురుషోత్తమ గజపతి క్రీ.శ. ౧౩౬౬ మొదలు ౧౩౯౬ వఱకు రాజ్యమున చేసినవాఁడు సాళువ నరసింహరాయలను ౧౩౬౭ ప్రాంతమున గజపతి పట్టుకొనియుండును. క్రీ. శ. ౧౩౭౦ ప్రాంతమున ప్రబోధచంద్రోదయము నీకవులు రచించియుండురు. సాళువ నరసింహరాయలు గజపతితోసంధిచేసికొని విడిపడియుండును. గంగయామాత్యునకుఁ బిమ్మట వీరు తుళువనరసనాయకునాశ్రయించి సాళువ నరసింహనాయకుని జీవితకాలములో శ్రీ వరాహపురాణమునురచియించియుండవచ్చును.

గంగయామాత్యుఁడు గజపతులయొద్దఁగాని సాళువనరసింహరాయలయొద్దఁగాని మంత్రిగా నుండియుండెనేని, ప్రబోధచంద్రోదయములోఁగాని నాసికేతోపాఖ్యానములోఁగాని యీవిషయము చెప్పఁబడకుండ నుండదు.

శైలిని చూపుటకై మచ్చుపద్యములు

వరాహపురాణము;—

ఉ. ఓపరమాత్ములార ! కరుణోదధులార ! నితాంతయోగవి
ద్యాపరతంత్రులార ! తెలియన్వశమే ! భవదీయమైన యీ
నైపుణి చాలుఁ జాలు ననినన్ నిజమూర్తులు దాల్చి తాపసుల్
జా పరమేశ్వరా యనిన జంతువు లన్నియుఁ బోమె మాయమై.

౧ ఆ.

మ. కకుబంధాంతరథాత్రిపై నిది మొదల్గా సార్వకాలంబు న
త్తకుఁ గోడండ్రికు నొంటకుండెడును ముగ్ధ న్నాతనూజాత నూ

రక భర్జింపక యేలుకొండు మునివర్యా ! నేడు మాయింటఁ బై
తృక మంచు నిర్మధిలాపురంబునకుఁ బోయె న్వర్ణితశ్రీధుఁడై. 2ఆ.

చ. అలఘు బలాఢ్యుఁ డమ్యునను దనూళువు గావున శాంతచిత్తుఁడై
నిలిచినతండ్రికాలమున నెమ్మది గాదములోనిదోసకా
యలువలె నున్నరాజులు బలారిభయంకర ! నిన్ను నట్లకాఁ
దలఁచిరి దాడి వెట్టి భుజదర్పము చూపుము వేమునేటికిన్. 3ఆ.

ఉ. యామవతీవిలాసినికి నైదువతాఁడు సమస్తనిర్జర
స్తోమముకూడు లక్ష్మిసయిదోడు నభోమణిజోడు పాంథకా
తామృగహింసకు న్వాడలుదర్పకలుబ్ధకు దివ్వెగూడు నె [ర ఆ.
త్తామరనగాడు బాగుసధాముఁడు సోముఁడు దోఁచె మూర్ఖునన్.

శా. ఆసీలుండు వరూధినీపరివృతుండై పోయి తేజోనిధిన్
మానిం గానికినైనఁ గైకొనక భీమభ్రూకుటీనాట్యరే
ఖానైపుణ్యము ఫాలభూమి మెఱయంగా యజ్ఞశాలాంతర
స్థానస్థాపితరత్నరాజము హరించం దేరు డిగ్గె న్వడిన్. 4 ఆ.

సీ. స్వస్తి సమస్తభవ్యగుణసంపన్నుఁడై
నతుషారపర్వతనాయకుండు
స్వస్తి సమస్తదివ్యగుణసంపన్నులై
న నిషధవింధ్యమందర సుమేరు
దర్దరగంధమాదన మాల్యవత్ప్రారి
యాత్రి లోకాలోక చిత్రికూట
మలయపర్శుఖబాంధవులకు సంప్రీతి బు
త్తించిన శుభలేఖ దేవదేవుఁ

డైన శివునకు మనగౌరి నాదిశక్తి
నిచ్చుచున్నాఁడ మీరలు వచ్చునది వి
వాహమున కంచు లేఖలు వ్రాసి పంప
వారు నాకారములుదాల్చి వచ్చి రవ్వడు 5 ఆ.

క. మల్లోకంబుల జనములు
రొళ్ళన్ రోకండ్లఁ బాడ రోయక ఘటియిన్

వెల్లవిరిగాఁగఁ దిరిగిన
గళ్ళకు నయగారిమెలఁతుకం గొనిపోయెన్. ౭ ఆ.

మ. అరరే శౌరి బలీ ధ్వరివుం డహహా భద్రాశ్వండు వహ్వా తలో
దరి ప్రహ్లాదుఁడు మేలు బాపు మహిభర్తల్ విపుల్ రారా వణి
గ్వరు లాహా కసుగాపు సాధు మదవద్వాతాపిజైత్రేయసం
హరణప్రాఢిఁ బ్రసిద్ధుఁ డైనమునిమర్ష్యూ యందునుద్యాహుఁడై ౮ ఆ

మ. ప్రసవాద్యంబులచే నమోస్తృమృతరూపాయంచుఁ బూజించి వే
దనమస్థుం డగువిప్రపుంగవునకుం దానంబుగా నిచ్చి గం
ధసమేతంబుగ నర్ఘ్యమిచ్చి యవభక్తఁబున్ ఘృతవ్యక్తమున్
వసుధానిర్జరు లారగింప వితిమై నక్తంబు చేయందగున్. ౯ ఆ

గీ. శాంతులై నిన్నె నమ్మి నిశ్చలసమాధి
గలుగువారికిఁ దనుఁ దాన కానవచ్చు
నాత్మ నీమూర్తి ఘర్మస్వయంప్రకాశ
తత్వ మగు నీకు లేదు పృథగ్వ్యవస్థ. ౧౦ ఆ

మ. సమయజ్యోతిషికుండు వీరదనుజస్వోష్మిదుద్వాహసం
భ్రమలగ్నంబు ఘటింపఁ బెట్టు గడియారం బిట్లనన్ రక్తపూ
రమునం దేలె గుమారికాకరధనుర్జ్యావల్లినిగ్మక్తశా
తముఖార్ధేందుశరఘ్రతంబు లగు తద్రక్షఃకపాలావళుల్ ౧౧ ఆ

మ అవనీకామిని ఫాలభాగమున హస్తాంభోజముల్ చేర్చి ది
వ్యవరాహాధిపుఁ జూచి దేవ !మును దుర్వాసో మునిస్వామిచే
వివిధశ్రీశమహత్త్వముల్ విని హిమోర్వీభృద్వరాభ్యర్థపు
ణ్యవని న్నిల్చిన నాఁటి సత్యతపుఁ డేమయ్యెంగృషం జెప్పవే ౧౨ ఆ

ప్రబోధచంద్రోదయము:—

చ. జనకుని పక్షపాతమున సంతతమున్ బలవంతుఁ డైనమో
హుని భుజనిక్రమంబునకు నోర్వఁగ లేక వివేకుఁ డాజిలోఁ
దనబలగంబు దానును యదాయత్తలై చని వృత్తి కోడిపో
యినసురరాజు ఛందమున నెక్కడనో యణ గుండె నంతట్టన్ ౧ ఆ

మ. నియతాత్ముండు విరించి భారతికి నెంతే చిక్కె దత్ప్రార్థ
ర్థియకారీషు డు గారి కొంగిటను జొక్కెన్ వార్ధిలోఁ గ్రేటభా
రియుఁ లక్ష్మీయువతీకపోలమకరీరేఖాంకితోరస్థలుం
డయి తక్కెన్ మఱియున్నజంతువుల కాహా! శాంతి సిద్ధించు నేరఆ

చ. ఉపనిషదబ్జనేత్రి వినయోక్తుల యర్థమెఱుంగ లేక జీ
వపురుషుఁ డవ్వివేకుఁగని వత్స! జరామరణాదిసంగతుం
జపలుని భేదయుక్తు ననుసత్యచిదాత్మునిగాఁగ బల్కె నీ
విపులవిలోచనామణి సవిస్తరభంగుల నన్నుఁ దెల్పుమా! ౫ఆ

మ ద న సే న ము

ఈకవులలో మల్లయకవి మదనసేన మనుపరిబంధమును రచియించినట్లు పెదపాటిజగ్గన కృతమైనప్రబంధరత్నాకరములో నుదాహృతములయినపద్యములనుబట్టి తెలియుచున్నది. ఆగ్రంథము నీకవులిరువురును గలిసి రచించినను జగ్గన తనగ్రంథములో మల్లయకవి నొక్కనినుదాహరించియుండిన నుండవచ్చును. మదనసేన మిప్పు డెచ్చటను గన్పించుటలేదు.

గీ. అపుడు తానావసానంబునందు మధ్య
కీలితంబయి యొప్పెఁ గెంగేలు వలికి
నలియవు గదా యటంచు నానడిమితీఁగ
నుపచరింపఁగ వచ్చినదో యనంగ.

సీ. తళతళమను పతాకలతోడ రవికాంతిఁ
దలతల మనెడి రత్నములతోడఁ
గనఁగన సొబగధికం బైనపొడవుతోఁ
గనకన మను హేమకాంతితోడఁ
గలకలఁ బల్కు చిఱ్ఱులతోడ గృహదీర్ఘి
కలఁ గలహంససంఘములతోడఁ
బరిపరిగతి నాడు బర్హులతో నిజో
పరిపరిగతి మేఘపంక్తితోడఁ

దమున విహరించు పారావతములతోడ
భ్రమదళివ్రాత సుమవితానములతోడఁ
బ్రియదవనవాసనలచేతఁ బ్రియద మొసఁగి
యెనయు నీమేడతోఁ బ్రితి యెనయఁ గలదె.

సీ. పాఁపుల్లహల్లకప్రభలు నిండినచోట
సాంధ్యరాగద్యుతి చొకళింప
వికలనీలోత్పల ప్రకరస్థలంబుల
గిఱిగొన్నచీకట్లు గ్రేళ్లుదాఁట
నిర్ణిద్రకుముదవనీప్రదేశంబులఁ
దేటవెన్నెలపిల్ల తీపులాడ
వికసిత కనకారవిందబృందంబులు
బెరయు నీరెండఁ బింపిళ్లు గూయఁ

గీ. బగలు రేయును దమలోనఁ బగలు మాని
కలసి మెలసినభాగునఁ గడలు కొల్పి
వివిధమహిమలఁ దనరు నావిమలసరసిఁ
జూచి నివ్వెఱపడి రాజసూనుఁ డపుడు.

సీ. మెఱుఁగుశృంగములందు మెదలక యున్నవి
నీలమేఘంబులు నీరజాస్య !
వెన్నెలపులుఁగులు వేకువచందుర్నిపైఁ
దేలుచున్నవి చూడు తియ్యఁబోఁడి !
మింట నాగడపలు మెల్లమెల్లన విచ్చి
కానరా వయ్యెనో కలువకంటి !
పారిజాతపుఁదీఁగ బహువర్ణపుష్పభా
రంబు మోవఁగ లేదు కంబుకంటి !

గీ. యనుచుఁ దమలోన గరోభక్తులాడుకొనుచుఁ
దనకు నుపచారములు సేయు ననుఁగుజెలులఁ
జూచి నవ్వుచు సహజన్య చూడ నొప్పెఁ
జారుదోహదలక్షణసహిత యగుచు.

వామనపురాణము.

కస్తూరిరంగకవి తనరంగరాట్చందమున నందిసింగన వామన పురాణములోనివని యీక్రిందిపద్యములను నిత్యసమాసయతికి లక్ష్యములుగా నిచ్చియున్నాడు. నందిమల్లయ్య, ఘంటసింగయకవులుగాని నందిసింగయ కాడు. వీరు వామనపురాణమును రచియించినట్లు గన్పట్టదు.

క. కాంతాలలామ నీకే
కాంతం బున బల్కరింతు గల్గినకార్యం
బంతయు ముదమలరగ వినుమంతట నీమదికి దెలివిడి యుండు సుమీ.

గీ. సరసచితాన్నములును రసాయనములు
భక్ష్యములు నూరుబిండ్లును బాలుజున్ను.

వామనపురాణమును రచియించినవారు, ఎలకూచిబాలసరస్వతియు, లింగమకుంట రామకవియు బొన్నతోట యోబళకవియునైయున్నారు. నైపద్యములం దేవామనపురాణమునకో యుండియుండును. నందిసింగయ యను వేఱొకకవి యున్నాడో, లేక రంగకవి మల్లయ యింటిపేరును బూరపాటున సింగయ్యకుం దగిల్చెనో చెప్పఁజాలము.

---

82 కొఱవి గోపరాజు

ఇతఁడు సింహాసనద్వాత్రింశిక యనుపండ్రెండాశ్వాసములసద్య కావ్యమును రచియించి, హరిహరుల కంకితము కావించెను. ఈని గృహనామము కోవెయని యాంధ్రకవుల చరిత్రకారులు వ్రాసియున్నారు. నేను పదునాలేండ్లవయసులో నున్నప్పుడు, మాబంధువులలో కరు కొత్తగా గ్రియమునకుఁ గొనినయొకతాటాకుయింటిగోడపై నీ గ్రింథము పెట్టియుండఁగాఁ జూచి నేను దానిని గ్రహించి, యాఱుమాసములు శ్రమపడి కాగితములపైఁబ్రతి వ్రాసితిని. అప్పుడు గోదావరి మండలములోనికాకినాడలో, పోలవరపుసంస్థానాధిపతు లగుశ్రీకొచ్చర్ల

కోట రామచంద్రవేంకటకృష్ణారావుబహద్దరుగారు సరస్వతీతీర్థికను నడపుచుండిరి. నే నీగ్రంథములోనికొన్నిపద్యములను వ్రాసి పంపుచు, దీనిని సరస్వతిలోఁ బ్రకటింపుఁడని యుత్తరము వ్రాసితిని. ఇంతకంటె మంచిప్రబంధములు కొన్ని ముద్రింప వలసినవిగల వనియు నవి పూర్తియైనఁబిమ్మట దీనిని బ్రకటింతు మనియు నాయన ప్రత్యుత్తర మొసంగెను. ఇంతలో నేను మాయూరువిడిచి గ్రామాంతరమునకుఁ బోవలసివచ్చి యీగ్రంథము నొకపెట్టెలో భద్రపఱచియుంచితిని. నేనాయూరునుండి మూఁడుసంవత్సరములవఱకు మరల మాయూరు రాలేదు. ఈలోపునఁ దస్కరు లీపెట్టెను బట్టుకొనిపోయిరి. మరల దొరకలేదు. ఆతాళపత్రప్రతిలో "కొవలె" అని యీకవిగృహనామము వ్రాయఁబడియున్నది. ఇప్పు డీగ్రంథము నాంధ్రసాహిత్యపరిషత్తు వారు ప్రకటించియున్నారు. అం దీతని యింటిపేరు 'కొఱవి' వారని యున్నది. కావున నీకవిని కొఱవిగోపరాజనియే యిం దుదాహరించితిని. నిజామురాష్ట్రములోని "కొఱవి" యనుగ్రామమునుబట్టి యీపేరు వచ్చియుండును.

ఈతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రుఁడు; హారితసగోత్రుఁడు. ఈతనినివాసము వేములగల్లనుగ్రామమయిన ట్లీక్రిందిపద్యములోఁ గవిచెప్పియున్నాఁడు.

శా. రాణా మల్లనకీర్తిచంద్రికలు పర్వం బొంగి మధ్యాశ్రిత
క్ష్మాణీభృద్వ్యవదూర్ణమై గుణమణిస్తోమంబుల న్నిండి య
క్షీణశ్రీపురుషోత్తమాశ్రయము నై చెల్వారి దానామృత
శ్రేణిం ద్యాగసముద్రనామము వహించె స్వేమునగల్లీమహిన్.

ఈవేమునగల్లెచ్చటిదో తెలియదు. మైసూరురాష్ట్రములో కోలారుజిల్లాలో నొకవేమునగల్లున్నది. నైజాము రాష్ట్రములోఁగూడ నొకవేమునగల్లున్నదని వినుచున్నాఁడను. కాని యది యేజిల్లాలోనున్నదో తెలియలేదు. ఈకవిరచించిన గ్రంథమునందష్టమాశ్వాసములో శ్రీశైలపర్వతమును వర్ణించియాపిమ్మట భువనగిరి, ధర్మపురి, ఏకశిలానగర మనఁబడి యొడియోరుగల్లు నిజామురాష్ట్రమునఁ బ్రవహించుచున్న గౌతమీనది

మొదలగు వానిని జక్కగావర్ణించియున్నవాఁడగుటచేత, వేముగల్లెచ్చటనున్నను, నిజామురాష్ట్రమునందలి పరిచయమితని కెక్కువగానున్నట్లు గన్పట్టును. ఇతనివెదతండ్రి కుమారుఁడైన బాచనసింగనలు రాచకొండపభువైన రెండవసర్వజ్ఞసింగయపభువునొద్దమంత్రిత్వమొనర్చియుండుట కారణముగానోపును.

ఏదియెట్లున్నను, గవినివాసము వేముగల్లనుట నిశ్చయము. కవియే పైపద్యమునకుఁదరువాత "అట్టిపురంబునందు" అనివాసి

క. పూజితు లగుకవులకృపన్
భాజిష్ణుఁడఁ గొంతయాంధ్రభాషావిదుఁడన్
రాజనుతుఁ డైనకసవయ
రాజతనూభవుఁడ గోపరాజను వాఁడన్.

కవికాలమును నిర్ణయించుట కవసరమగుటచే నీకవివంశవృక్షము నీక్రింద నిచ్చుచున్నాఁడను.



కసవరాజు —కామాంబిక

|

గోపరాజు (కృతికర్త.)

ఈవంశమునకు మూలపురుషుఁ డైన వెన్నయామాత్యుఁడు (ఇతనిని కవి చరిత్రకారులు పెన్నయామాత్యుఁడని వ్రాసిరి. కానియదిప్రతివిలేఖకుని పొరబాటువలనగలిగిన ప్రమాదము) వెలనాటి పృథ్వీశ్వరునియొద్ద మంత్రిగానున్నట్లు కవి యీక్రిందిపద్యములలో వర్ణించియున్నాఁడు.

సీ. కలుషమండలిక భీకఫణీంద్రుఁ డనరాము
గజగంధవారణఖ్యాతి మెఱసి
వీరఘోట్టవిభాళుఁ డారూఢబిరుదవి
రోధికళింగనిరోధి యనఁగ
వెలసి నానాఁటికి వెలనాఁటి పృథివీశ్వ
రునిరాజ్యభారధుర్యుండనంగ
నారెలు గన్నడీలఱవలుఁ దెలుఁగులుఁ
దనబిరుదందియఁ దగిలికొలువ

నెగడి సనదవోలు నెలవుగాభూసుర
వంశసాగరామృతాంశుమూర్తి
చక్రివర్తి మాన్యసౌజన్యధన్యుండు
విక్రమార్కనిభుఁడు వెన్నవిభుఁడు.

ఉ. సాంద్రజవంబున స్మృతి నిజస్థితి నేర్పునఁ బేర్మి సత్యవృ
త్తిం దుతబాణపాతనిరతిం గళల న్సరివత్తు రెట్లు ప
ట్టీందుధ్రుఁడుబన్న గేంద్రుఁడున గేందుధ్రుఁడు వేఁడ్రుడునింద్రుడున్ హరి
శ్చందుధ్రుఁడు రామచందుధ్రుఁడును జందుధ్రుఁడు వెన్నయమంత్రి
చందుధ్రతోన్.

పైపద్యములోఁజెప్పబడిన పృథ్వీశ్వరుఁడు వెలనాటిచోడుని వంశములో నివాఁడు. ఇతనినిగూర్చి మంచనకవి చరిత్రమున విపులముగావ్రాసి యున్నాఁడను. ఇతఁడు చందవోలు (పైపద్యములోనిసనదవోలే) రాజధానిగా వెలనాఁడు వేఁగిదేశముల నేలినపభువు. ఇతనిశాసనములు

క్రీ. శ. ౧౨౨౧ సంవత్సరము వఱకునున్నవి. కావున సీవెన్నయామాత్యుఁడా కాలమువాఁడు. ఈవెన్నయామాత్యునిపేరు. వెలనాఁటి గొంకరాజు (పృథ్వీశ్వరుని తాత) శాసనములలో (ద హిం. శా. సం ర సంఖ్య ౧౨౦౪-౦౫) గూడ నుదాహరింపఁబడి యుండుటచే గొంకరాజునొద్ద కూడ నీతఁడు మంత్రిగానుండి పిమ్మట పృథ్వీశ్వరునొద్ద మంత్రిగానుండి యుండును. ఈపృథ్వీశ్వరుఁడే నిర్వచనోత్తర రామాయణ కృతిభర్తయైన మనుమసిద్ధితండ్రి తిక్కరాజుచేఁ జంపఁబడినవాఁడు.

ఈవెన్నయామాత్యుని కుమారునిపేరును గనిచెప్పలేదు. కొలఁదికాలముమాత్రమే జీవించియుండుటచేతనో, సుపుత్రసిద్ధుఁడు కాకపోవుటవలననో పేరుతెలియకపోవుట మూలముననో, యాతనిని బేరొక్కన లేదు. లేదా, "పుత్రుండైన" యనుటకు బదులుగా బ్రతివిలేఖకుఁడు "పౌత్రుండైన" అని వ్రాసియుండెనో, తెలియదు. పౌత్రుఁడనిన వంశములోనివాఁడనికూడఁ జెప్పవచ్చును.

ఈవెన్నయామాత్యుని పుత్రపౌత్రుఁడైన యన్నయనుగూర్చి కవియేమియు నిందుఁజెప్పలేదు. కానిముప్పదియిద్దరుమంత్రులను వర్ణించిన సీసమాలికలో

"సీ. ఘనదానకర్ణుఁడై గండపెండెము దాల్చెఁ
గొఱవి యన్నామాత్యకుంజరుండు"

అని యుండుటచేతను,

క. హరి సిరినివలచు సిరియును,
నరుదుగ హరిఁగోరుఁ గొఱవియన్నయ యెపుడున్
వరకీర్తి సతినివలచును
వరుసన్ వరకీర్తి యతనివలచు సతతమున్.

అని కీర్తింపఁబడియుండుటమూలముననును, నీతఁడుమహాదాతయైయున్నట్లు గనుపట్టుచున్నది. కాని గోపరాజకవి యితనినిగూర్చి యొక్కమాట యైనఁ జెప్పకపోవుటచే నాతఁడీ యన్నయకాఁడేమో యని సంశయము కలుగుచున్నది. ఈయన్నయకుమారుఁడైన పెద్దిరాజు పల్లికొండరాజయిన మల్లనదేవరాజుచే బహుమానములంది నట్లీకిందిపద్యములో వర్ణించియున్నాఁడు.

ఉ. అన్నయనామధేయ సచివాగ్రణి పుత్రుఁడు పెద్దిరాజు సం
పన్నిధి పల్లికొండ జనపాలుఁడు మల్లన దేవరాజుచే
నెన్నఁగ గుంచె లందలము నెల్లి యుఁగైకొని మంత్రియై ప్రతా
పోన్నతి కెక్కి ధర్మములనొప్పెడు బ్రహ్మవనప్రతిష్ఠలన్.

ఈమల్లన దేవరాజెవ్వఁడో తెలియలేదు తెలుగుచోడులలో మల్లి దేవనామధారు లనేకులున్నారు. వారివంశీయులలోని యేమల్లి దేవుఁడో యైయుండును. పల్లికొండయనుగ్రామము పూర్వము చిత్తూరుమండల మునను నిప్పుడు త్తరార్కాడు మండలమందలి గుడియాతము సమీప మున నొకటియున్నది. అదియే యిదియేమో! కవినివాసమైన వేముగల్లి ప్రాంతమున నున్నదేమో! తెలిసికొనవలసియున్నది.

ఈగోపరాజకవి తనపినతాతయైన సత్యనారననుగూర్చియీ క్రింది పద్యమును వ్రాసియున్నాఁడు. సత్యనారన, సత్యనారాయణయొక్క రూపాంతరము.

క. రామాయణ కృతికృతియై
తామెఱయుచు నంధ్రకవిపితామహుఁ డనఁగా
భూమిని మించినభీమన
నామంబునఁ బరఁగె సత్యనారన ఘనుఁడై.

ఇందలి మొదటిపాదములోని "కృతికృతియై" అనుటకు "కృతిపతియై" అనియును, బద్యాంతమందలి "ఘనుఁడై"యనుమాటకు "కవియై" అనియుఁ బాఠాంతరము లున్నవి. సత్యనారనకు 'భీమన' యని నామాంతరమున్నది. ఇతఁడాంధ్రకవితాపితామహబిరుదాంచితుఁడైనట్లు చెప్పఁబడుటచే నితఁడు రామాయణకృతికర్తయే గాని కృతిపతికాఁడని నిర్ణయింపవలయును.

కవి తనతల్లిదండ్రుల నీక్రిందిపద్యగద్యములలో వర్ణించియున్నాఁడు.

ఉ. నారన కగ్రజుండు సుగుణజ్ఞుఁడు గంగమసింగమంత్రికిం
గూరిమిపట్టి నాఁబరఁగు గోపయమంత్రి నిజానువృత్తిఁ బెం
పారెడు నెల్లమాంబిక కులాంగనగా నుతికెక్కి దారతా
ధారుచికీర్తి యాకసవరాజతనూజుఁడు దాఁబ్రసిద్ధుఁడై.

వ. ఇట్లు గోపరాజతనూజుండైన కసవరాజు దానగుణరాధేయుం డగు రాణామల్లనరేంద్రునకుఁ బరమగురుండై శైవాచార పరిథమసింహా సనాధీశ్వరుఁడైన బ్రహ్మదేవయొడయలకూఁతు. గామాంబిక యను కామినీరత్నంబుఁ బరిగ్రహించి సుగుణగణగణ్యుండై నెగడె.

ఉ. శ్రేయుఁడు మంత్రిలక్షణవిధేయుఁడు లాలితదానకేళిరా
ధేయుఁడు సర్వసజ్జనవిధేయుఁడు సంతతసత్యవాక్య కౌం
తేయుఁడు నిత్యకీర్తి సుదతీపరిణేయుఁడు భావశుద్ధిగాం
గేయుఁడు గాయకప్రకరగేయుఁ డమేయుఁ డజేయుఁ డున్నతిన్.

సీ. ప్రకటిత సరసవాక్పతి యనఁగా జెల్లి
చతురాస్యుఁడై పద్మజన్ముఁ డనఁగ
నార్యానుకూలమా కార్యంబు దీర్చుచు
సర్వజ్ఞుఁడై మహేశ్వరుఁ డనంగఁ
గామాంబఁ దనపత్నిగా గారవించుచుఁ
బురుషోత్తముండయి హరి యనంగ
గోపకుమారుఁడు కొడుకుగా నకూర
దృఢమిత్రుఁడై వాసుదేవుఁ డనగఁ
వేమగల్లు జన్మభూమిగాఁ బెరిగియు
దీవులెల్లమాటఁ జేటపటిచి
హరిపదైకబుద్ధి హరితగోత్రాంబుధి
రాజనంగ గసవరాజు మించె.

క. తంత్రిముచేఁ గార్యము పర
తంత్రిము గాకుండఁ బతిహితము చేయుమహా
మంత్రులలోపలఁ గసవయ
మంత్రి విచారమున దివిజమంత్రియుఁ బోలెన్.

కసవరాజు మంత్రిగానున్న రాణామల్లనరేంద్రుఁ
నదికాదు. ఈతఁడొక చిన్నసామంతరాజైయుండును. అన్నయకుమారుఁ డైన పెద్దిరాజు మంత్రిగానున్న మల్లదేవుఁడును. ఈమల్లనరేంద్రుఁడును ఒక్కఁడేయయియుండిన నుండవచ్చును. లేదా ఆమల్లన కీమల్లనపుత్రుఁ

డో, మనుమఁడోయయి యుండవచ్చును. ఈమల్లనరేంద్రుఁ డెవ్వఁడో తెలిసినచో కవికాలము తెలియుటకవకాశముకలుగును. కాని యింతవఱకునట్టియవకాశమునాకులభింపలేదు. అందుచేనీతనికాలమునుమఱియొక మార్గమునఁ దెలిసికొనుటకై ప్రయత్నింపవలసియున్నది. ఇందులకు రెండాధారములున్నవి. మొఁటిది పిల్లలమఱ్ఱి పినవీరన్న నీక్రిందిపద్యములో నుతించియుండుట

చ. అనఘు హుళక్కి-భాస్కరు మహామతిఁ బిల్లలమఱ్ఱిపీరరా
జును ఘను నాగరాజుఁ గవిసోమునిఁ దిక్కనసోమయాజిఁగే
తనకవి రంగినాథు నుచితజ్ఞుని నెఱ్ఱన నాచిరాజు సో
మన నమరేశ్వరుం దలఁతు మత్కులచందుల సత్కవీందులన్.

రెండవది. ఈకవికి బెదతాతకుమారులైన బాచిరాజు సింగనలు అనపోతానాయని కుమారుఁడైన కుమారసింగమనాయనియొద్ద మంత్రులుగా నున్నారని యీక్రిందిపద్యములోఁ జెప్పియుండుట.

క. ఘను లగ్రజులకు నీడై
వనములుఁ గ్రితువ్రజును గృతులు వడినిల్పిరి బా
చనయును సింగనయును దగి
రనపోతకుమారసింగయకు మంత్రి లనన్.

పినవీరనకవి కాలము క్రీ.శ.౧౫౩౦-౧౫౯౦ అని పినవీరనచారిత్రమున వ్రాసియుంటిని. దీనినిబట్టి యీగోపరాజకవి కాలము దీనికి దరువాతగాని లేదా అధమ మా కాలము గాని యైయుండవలయును. కాని యంతకుఁబూర్వము మాత్రము కాఁదు. ఇఁక బాచనసింగన లనుబట్టి కాల నిర్ణయమును జేసి చూతము. వీరు గోపరాజకవికిఁ బెదతాతకుమారులు. కావున నలువది సంవత్సరములు గోపరాజుకంటెఁ బెద్దవారుగ నుందురు. వీరుమంత్రులుగనున్న అనపోతకుమార సింగయ ప్రభులెవ్వరో కనుగొందము. శ్రీనాథకవిచరిత్రమున (౨ వ సంపుటము) వీరి వంశవృత్తమునిచ్చి వారికాలమును శాసనసాహాయ్యమున నిర్ణయించి యుంటిని. సింగయప్రభు నామధారు లిరువురున్నారు. వారిరువురకును గుమార శబ్దముకలదు. ఇరువురును అనపోతానాయని కుమారులే. అంకు మొదటిసింగమప్రభువు రసార్ణవసుధాకరాదిగ్రంథకర్తయై మహా

పండితుఁడని ప్రఖ్యాతిగాంచియుండెను. ఇతనికాలము క్రీ.శ. ౧౩౪౫-౧౪౧౫. ఇతనికడ మంత్రులుగా బాచనసింగనలుండిరేని గోపరాజకవి పినవీరనను నుతించుట పొసఁగదు. రెండవసింగయప్రభువుకాలము క్రీ.శ. ౧౪౦౦-౧౪౬౦ బాచనసింగన లీశనిమంత్రులందుమేని, వారును౧౪౦౦ ప్రాంతమునజన్మించి యీతనికడ నుండిరనియు, గోపరాజకవి క్రీ. శ. ౧౪౩౦ ప్రాంతమునజన్మించి పినవీరనతో సమకాలికుఁడై యీతనిని నుతించియుండెననియు, నిశ్చయముగాఁ జెప్పవచ్చును. కావున నితని కాలము క్రీ. శ. ౧౪౩౦-౧౪౯౦ అగుచున్నది. అనగాఁబమ్మెరపోత నామాత్యునికంటె నించుకపూర్వుఁడగుచున్నాఁడు. అయిన నిందుల కొకప్రతిబంధకముగన్పించుచున్నది. దానినిగూర్చి యాలోచింతము.

వెలనాఁటి పృథ్వీశ్వరునివద్ద మంత్రిగనున్న వెన్నయామాత్యుఁడు క్రీ.శ. ౧౧౪౦-౧౨౩౦ నడుమనున్నవాఁడు. వెన్నయామాత్యునకును గోపరాజకవికిని నడుమ నంతరములు, అయిదును, సంవత్సరములు ౨౦౦ ను నగుచున్నవి. అయినచో నంతరమునకు వ్యవధి ౪౦ సంవత్సరములని తేలినది. సామాన్యనియమము ననుసరించి 30-33 కానలసియుండఁగా ౪౦ వత్సరములనుట విరుద్ధముకాదు గాని సామాన్యధర్మమును మించినదని యొప్పుకొనక తప్పదు. కాని వెన్నయామాత్యునకు అమరేశ్వరమంత్రి పౌత్రుఁడని కవిచెప్పియున్నాఁడు. అతఁడు కేవలపౌత్రుఁడుగాక ప్రపౌత్రుఁడో ప్రప్రపౌత్రుఁడో యై యుండవచ్చును. గోపరాజకవి వెన్నయకుకొన్నితరములు గడచినవాఁడైనను గద్యలోఁ దాను వెన్నయామాత్యునకుఁ బౌత్రుఁడఁని చెప్పుకొని యుండుటచేతను అమరేశ్వర మంత్రికిని వెన్నయామాత్యునకును ౧-౨ తరములు గడచినను బౌత్రుఁడనియే వాసినాఁడని మనము తలంచుటలోఁ దప్పులేదను కొనినచోఁ బైనిజెప్పినవ్యత్యాసమునకుఁ దావులేక యీకాలము సరియైనదే యగును.

భోజమహారాజు కాలమున నొకబ్రాహ్మణుఁడు తనపొలమున జొన్నసస్యమునువేసికొని యీ వెన్నులను బక్షులు దినిపోకుండుటకై యీ చేనినడుమ నొకమంచెవేసికొని దానిపైకెక్కి-యున్నపుడో వారినిబోవు వారిని "వలసినచో నీవెన్నులను గోసికొనిపొండు" యని చెప్పుచుండెడి

వాఁడు. కిందికి దిగినప్పుడెవ్వరైన వెన్నులను గోసికొనిపోవుచున్న చో "నిదియేమి యన్యాయము! వెన్నులఁట్లుగోసికొనిపోవచ్చునా?" యని మొత్తివెట్టుచుండువాఁడు. అదిచూచిన వారాబ్రాహ్మణుఁడు వెఱ్ఱివాఁడని దలచుచుండిరి. ఒకనాఁడు భోజమహారాజామార్గమునఁ బల్లకిపై నేఁగుచు నాబ్రాహ్మణుని విచిత్రచర్యలను గాంచి, పల్లకీనిదిగి యూమం చెపై కేక్కను. అప్పడాతనిహృదయమున నీశరీర మశాశ్వతమనియుఁ బరోపకారమే పరమధర్మమనియుఁ దనధనమును సర్వస్వమును బరులకు దానమీయవలయుననియుఁ దోచెను. కిందకు దిగునప్పటికా యూహా లన్నియుఁ బోయి పూర్వపురీతిగనే యుండెను. అప్పుడా మహారాజా మార్పునకుఁ గారణ మాస్థలమాహాత్మ్యమనియెంచి, యాబ్రాహ్మణుని యభీష్టానుసారముగా నాపంటకుఁ దగినదవ్యమిచ్చి, యాభూమిని దవ్వింపఁగా నడుగున రత్నపాంచాలికా సహితమైన స్వర్ణసింహాసనము గాన్పించెను. దానినిదనయాస్థానమునకుఁ దెప్పించిపూజించి సుముహూ ర్తమున దానినధిరోహింప యత్నింపఁగాఁ బ్రభమసోపానమునందున్న బొమ్మ "మహారాజా! ఈసింహాసనము విక్రమార్కునకు దేవేందు నిచే నీయఁబడినది విక్రమార్కునకుఁగల సాహసౌదార్య విక్రమాది గుణంబులు నీకుండినఁగాని నీకీసింహాసన మధిరోహింపఁదగదు. అతని సద్గుణములను వినుమని విక్రమార్కుఁడొనర్చిన సాహసాదిగుణములను దెలుపుకథయొకటి చెప్పుచుండఁగాఁ ముహూర్తము దాఁటిపోయెను. ఆ సింహాసనమునకు ముప్పదిరెండు సోపానములున్నవి. ప్రతిసోపానమున నొక్కొక్కబొమ్మయుండి యొక్కొక్కకథఁ జెప్పుచు రాజు నాసింహాసన మెక్కకుండఁ జేయుచుండెను. భోజరాజు సింహాసన మెక్కలేదు. శివు నందుపైఁ బ్రతిష్ఠించి పూజించుచుండెను.

తొల్లి పార్వతికిఁ జెలికత్తెలుగానుండి యుద్యానవిహారము సేయుచు శివునింగలయ వాంఛించుటచేఁ బార్వతిచే బంగారపుబొమ్మ లుగానుండునట్లు శపింపఁబడి యాసింహాసనమున నారీతిగాఁ బాంచాలికా రూపముననున్న యాస్త్రీలు శాపాంతమునొంది దివ్యస్త్రీరూపధారిణులై యెప్పటియట్ల పార్వతిసఁ గొలువ నేఁగిరి.

ఆవిక్రిమార్కునికథలనే యిందుఁజెప్పితినని కవి యీక్రిందిపద్యములలోఁ జెప్పియున్నాఁడు.

క. అప్పరమేశ్వరు కరుణం
గుప్పలుగొను విక్రిమార్కుగుణములకొఱకై
చెప్పెద రసభావంబులు
ముప్పిరి గొనునట్లు కథలు ముప్పది రెండున్.

శా. చిత్రిఖ్యాతివితీర్ణవిక్రిమనిధి శ్రీవిక్రిమాదిత్యచా
రిత్రిఖ్యాపన శాసనంబులకు భూరిస్తంభసంభారమై
ధాత్రీపాలురుఁ గావ్యవేమలును మోదం బంద సింహాసన
ద్వాత్రింశత్కథల నుణంబులుగఁగావ్యం బొప్పగాఁ జెప్పెదన్.

ఇతఁడాశ్వాపాంతగద్యలలో, వెన్నయామాత్యపౌత్రుఁడనని యీక్రిందివిధముగా వ్రాసికొనియున్నాఁడు. కాని పౌత్రశబ్దమున కావంశము వాఁడను నర్థమును గ్రహింపవలసియున్నది.

"ఇది రాయగజగంధవారణ వైరిమండలికశేఖరఘణీంద్ర వీరఘోట్టవిభాళాది బిరుదపరికటచారిత్ర కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్ర మహారాష్ట్రభూపాలరూపనూపుర సుందరచరణారవింద సనదపోలిపురవరాధీశ్వర వెలనాఁటి పృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొఱవివెన్నయామాత్యపౌత్ర హరితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోపరాజవిరచితంబైన సింహాసనద్వాత్రింశికయనుకావ్యంబు".

ఇతఁడు సంస్కృతాంధ్రికవిత్వమున కుండుభేదమును దెల్పుచు నాంధ్రికవిత్వ మెట్లుండనలయునో చెప్పి తదనుగుణముగా నీగ్రంథమును రచించియున్నాఁడు.

చ. తెనుఁగునఁ దేటగాఁ గథలు దెల్పినఁ గావ్యముపొందులేదు మె
త్తన పస చాలదండు విశదంబుగ సంస్కృతశబ్దమూఁదఁ జె
ప్పిన నవి దర్భముండ్లనుచుఁ బెట్టరువీనులఁ గావునన్ రుచుల్
దనరఁదెనుంగు దేశియును దద్భవముం గలయంగఁజెప్పెదన్.

ఉ. ఈసరసోక్తికావ్య మొకఁడిమ్ముల సంస్కృతభాషనచ్చుగాఁ
జేసిన నట్లపీఁడు మరిచేయుట యేటిదియంచుఁ జెప్పగాఁ
జేసి యనాదరం బురకచేయకుఁడీ విలుకాఁడు తూఁటగా
నేసిన నందెపాఱ మఱి యేసినవానిద సూటిగావునన్

చ. తెలుఁగున కెల్లఁ దల్లియగుఁ దెల్లము సంస్కృతభాషయందులోఁ
బలుకు లెఱుంగుచోఁ బదవిభాగము నన్వయమర్థమంచు నీ
మలకలకంఠు నందులసమర్మము దేట తెనుంగ యొప్పు నా
కొలఁదిపియంబుగాఁ దె చెఱుకుల్దినుకంఠు రసంబు గోరినన్.

వేములవాడ భీమకవి కవిత్వమునం దీకవి కెక్కువ యభిమానమున్నట్లు గన్పట్టుచున్నది, అతనిని బ్రత్యేక మొకపద్యమున నుతించుటయే గాక కవిత్వమునఁ దప్పులువట్టునట్టి కుబుద్ధుల స్వభావమును దెల్పుసందర్భమునఁగూడ భీమకవినే స్మరించి యున్నాఁడు.

క. వేములవాడక శుచియై
వేములవాడం జరించు వేములవాడం
దా మెఱసినభీమని నుత
భీమని బలభీమువిమతభీమని దలఁతున్.

ఉ. భీమనపద్య మన్నఁ గడుఁబ్రీతివహించుచు మేలుమేలు నా
నే మిది చెప్పినార మన నిక్కమె పాపిసముఁగూర్చినాఁడ వౌ
నేమిది కాదు దీనివడికిక్కడి కర్థమిదెట్టి వీగణం
బేమని పెట్టినాఁ డనవియెగ్గుల వట్టుగ బుద్ధి పెద్దలన్.

ఈగ్రంథమున రెండువిశేషము లున్నవి, కథాసందర్భమునఁ జెప్పఁబడిన నీతినిబోధించు పద్యముల నేర్చి కూర్చినచో నదియొక నీతిబోధక గ్రంథమగును. ఆపద్యములలోఁ గథతోసంబంధించిన వాక్యము లుండవు. చక్కనియుపమానములతో నాపద్యములు హృదయానందకరములై యలరారుచుండును. రెండవది, జ్యోతిషము, సాముద్రికము, ఛందస్సు, అలంకారము మొదలగు శాస్త్రవిషయములను సందర్భానుసారముగా నాయాకథపట్టుల నవకాశము గల్పించుకొని తెలిపియున్నాఁడు. ఇతని కవిత్వము రసవంతమై మృదువధురపదములతో హృద

యంగమముగా నున్నది ఈగ్రంథము. హరిహరులకుఁ గృతి యీఁబడినది. ఆరూపమును గవి యీక్రింది పద్యములో వర్ణించియున్నాఁడు.

నీ పాపపెండెముగాక పసిడియందియయును
నడుగుదామరలపై నమరువాఁడు
పెద్దమెకముతోలు నిద్దంపుఁబట్టును
మొలదిండుగాఁ గట్టి మురియువాఁడు
ఎముకపూసలును ముత్యములు జేరులు గాఁగ
నక్కు-నఁదాల్చి పెంపెక్కు-వాఁడు
పునుకయుఁ బెనుగుల్లయును గేలుదమ్ముల
నంచలమాడిక్-ఁ బాటించువాఁడు

సగముపొడవునఁ దెల్పు నా సగము నల్పు
నయ్యు మెడ నొక్క-వన్నియ యగుచు మేను
లెనయ ముక్క-ంటియును వెన్నుఁడును ననంగ
బొల్చు నావేల్పు కబ్బంబుఁ బోల్చుఁగాత.

ఈకవి షష్ఠ్యంతములను వాయలేదు. వెదకిచూచినఁగాని దొరకని వ్యాకరణదోషంబు లతిస్వల్పముగా నిందున్నను నవి లెక్క-సేయఁదగినవికావు. ఈవిషయమునఁ గవియిట్లుచెప్పియున్నాఁడు.

ఉ. ఆదరణంబులేక చెడనాడిన బొణమయూరకాళిదా
సాదులకైనఁ దప్పుగల దన్యుల కేమనిచెప్ప వీనితో
నేడియుఁ గాదు పొమ్మనక యిందులచంద మెఱింగి తప్పినం
గా దని తీర్చి యొప్పుగని కైకొని మెత్తురుగాక సత్క-వుల్.

ఇతని కవిత్వశైలి తెలియుటకై పండ్రెండాశ్వాసములనుండియుఁ బండ్రెండుపద్యముల నీక్రిందఁ బొందుపఱుచుచున్నాఁడను.

ఉ. మంత్రిములేని సంధ్యయును మౌనము లేని తపంబు వేదవి
త్తంత్రిములేని యాగమును బదజ్ఞత లేనికవిత్వము న్నదా
తంత్రిలులేని వీణయును దానకరాగము లేనిగీతమున్
మంత్రులులేనిరాద్యము సమానము లిన్నియు వ్యర్థకార్యముల్

ఉ. ఉల్లసితత్రిమూ ర్తిభరణుఁ డుజ్జయినీపతిఁబోలవచ్చునే
యెల్లముఖంబుల న్విమ మనేకవిధంబుల నొల్కఁ-చుండఁగా
నుల్లమువియ్య బుస్సనుచు నూరకమోగిడి పాముతోడి పో
ల్లోలక తద్భుజాగ్రమున నుర్వి సుఖస్థితినుండు నెప్పుడున్.

ఉ. కాంతుఁడుపోలె సోలి యలకంబులుఁ బయ్యెద లొత్తుచున్నన
శ్రాంతులు దీర్చుచున్నిగులఁ జల్లనివాసన నావనస్థలో
పాంతనిదాఘవారి కణహారి విహారి యనంగ నింతుల
న్సంతస మందఁజేయుచు వసంతసమీరుఁడు వీచె నయ్యెడన్, 3ఆ

శా. సత్యాలంకృతభాషణాభరణుఁ డుత్సాహప్రశస్తోదయుం
డత్యాసన్నహితోపభోగ్యవిభవాయత్తాధికప్రాభవ
ప్రత్యాదిష్టసురేశ్వరుండు నయసంపన్నిత్యుఁ డావికర్తమా
దిత్యుం డుజ్జయినీపురిం బరఁగె నాదిత్యప్రభావుం డనన్. 8ఆ.

ఉ. మీరువు సంచలించిన సమీరుఁడు నిల్చిన భూమి గ్రుంగినం
దారక లెల్ల డుల్లిన సుధాకరుఁ డగ్నికణంబు లొల్కిన
న్వారిధు లింకిన న్నభము వ్రాలిన భానుఁడు చల్లనైన నం
భోరుహసూతిదప్పినను బొంకుదునే మును పాడికిమ్మఱిన్. 9ఆ.

ఉ. కామునిఁ గాల్చి బూడిదను గంధముగాఁ గొని యెద్దు నెక్కుఁ-చుం
బామలు దోలు నెమ్మిలు గపాలములుం చనమేనిసొమ్ముగాఁ
గాములఁగూడి యాడుచును గాడు గృహంబుగనున్నవాఁడు గం
గామృతమా దలం జిలికినంత సదాశివుఁ డయ్యె నెల్లెడన్. 10ఆ.

ఉ. ఇంతులమానభంగము మహీరుహపఙ్క్తుల దర్పమూల మ
త్యంతమహోత్సవంబుల విహారము జాణలభోగభాగ్యమా
కంతునిప్రాపు కోకిలశుకంబులవాచవిపటనాఁ బ్రజల్
సంతస మంద నంతట వసంతము వచ్చె వనాంతభూమికిన్. 11ఆ.

శా. ధర్మం బెల్లెడఁ జెల్లునా ? ద్విజులవిద్యాగోష్ఠి రాజిల్లునా ?
దుర్మార్గంబులడంగునా ? ప్రజలు సంతోషింతురా ? సత్క్రియా
మర్మంబేర్పడ జన్నముల్ జరుగునా ? మర్యాదవర్తిల్లునా
నిర్మూలంబుగ శత్రులం గెడపుదా ? నీలక్ష్మి సాంపెక్కఁగాన్.

9ఆ.

మ. అలసత్వంబునఁ బొద్దు పుచ్చక నిరాహారుండనై కంచిలో
పలఁ గామాక్షి గుఱించి యుగ్రతపమేఁ బండ్రెండుసంవత్సరం
బులు సేయుంగఁ బ్రసన్నగాదు పిదపన్ భూపాల నాయాత్మలోఁ
గలగంబాఱుము దేవి దూఱుదును భిక్షోపవృత్తిమై వచ్చితిన్.ఆ

మ. అకటా! పేరును బెంపు సొంపు నతిరమ్యాకారముం గల్గు వా
నికి నే నిచ్చెద నంచు గారవముతో నిన్నుంప నీవిట్లు వం
శకళంకం బొనరించి తీవు మొద లెంచం గోర వీమొండివా
నికి మోహించితి మాకుఁ జిచ్చిడితివో నీవేల మేమేటికిన్. ౧౦ ఆ.

చ. పనిచినఁ బోయి రాఁ డొకఁడు పంచిన దానొరుఁబంచు నొక్కరుం
డను విది గాదటంచు నెదురాడు నొకం డొకఁ డొంటిఁ బోవ రా
దను నొకఁ డప్డు లోగినను నాపనిగా దనునొక్కరుండు పొ
మ్మనఁగ జలించునొక్కఁడు జనాధిప యేమ్మ్రొరుఁ గష్టసేవకుల్ ౧౧ఆ

శా. ఆసౌధాంతరసీమ రత్నమయపర్యంకంబుపై నుండి త
ద్దాసీలోకకృతోపచారుఁ డగుచుం దాంబూలపుష్పాదు లు
ల్లాసం బంది చెలంగి క్రైకొనుచు చాల న్నిగ్గు దేఱం బరీ
హాసోక్తిం బరికించి రాఁ గొమరుఁ డేకాంతంబునం బ్రోడయై ౧౨ఆ

కవిత్వవిషయమునఁ బమ్మెరపోతనామాత్యునకును నీగోపరాజ కవికిని బోలికలున్నవి, అయిన నంతమాత్రమున వీరిలో నెవరును ఒకరినొకరు ననుకరించిరని చెప్పలేము. వీరిరువురును దాదాపుసమకాలికులు. పోతనకంటె గోపరాజకవియే యించుక పూర్వుఁడనొప్పును.

పద్యారంభమునసే క్రియాపదమునుజెప్పి పిమ్మట యుంత్యనియమములలో వస్తువర్ణనమునుగావించి పద్యాంతమున వస్తునిర్దేశమును జేయుట పోతనకవిత్వలక్షణములలోనొకటి. ఇట్టిపద్యములు భాగవతములోఁ దఱుచుగాఁ గాన్పించుచుండును. అట్టి విందును జూపట్టుచున్నవి. ఉదాహరణమునకై రెండుపద్యముల నిచ్చెదను.

మహాసిద్ధర. కనియె న్భూపుత్రిజిష్ణుస్ ఘనదురితమహాఖండనా
నిర్భవిష్ణుస్.
వనమూలాలంకరిష్ణు వ్రజవనవిహరద్వల్లవీకేళితృష్ణున్

దనుజేంద్రైకా సహిష్ణుం దరిళమణిమ యద్వారకాబద్ధదృష్ణుఁ
దినకృత్కన్యావరిష్ణున్ ద్విజపతిగతివర్ధిష్ణు గోపాలకృష్ణున్.
ర ఆ ౨౦

ఉ. పణ్యపథంబు భంగి భయభంగము నొందక చొచ్చె దండకా
రణ్యము శైలగర్భిత హిరణ్యము తాపసచిత్తనిత్య కా
రుణ్యము గంధబంధురసరోజ రజోవనరాజలక్ష్మణా
గణ్యము పత్రిపుష్పఫలగణ్యము బుణ్యజనానుగుణ్యమున్

ఇట్టి వనేకములిందున్నవి. ౫ ఆ ౫3.

అంత్యనియమములను బాటించుచు బద్యములను రచించుట పోతనకవిత్వ లక్షణములలో రెండవది. అట్టిపద్యములను రెండింటిని మచ్చునకీగ్రంథమునుండి యిందు దాహరించెదను.

క. ఆతఁడు త్ర్యంబకశిఖరో
ద్భూతను విఖ్యాతఁ బరమపూతఁ ద్రిలోకీ
మాత మహాపాతకసం
ఘాతవిఘాతాను యాతఁగనియెన్ గంగన్. ౪ఆ౧౬౦

ఉ. వాహము దోలిరాజకులవర్యుఁడు చేరెఁ గృతోల్లసన్మృగ
ద్రోహము నిత్యవీరరసదోహము సంజనితాంజనాద్రి సం
దేహము సత్యుదగ్రఘనదేహము నుద్ధతకాన నాంబుధి
గ్రాహము సర్వభీతికర గర్వనిరాహము నవ్వరాహమున్.
౪ఆ3౫

యతిస్థానమును బాదాంతమును బదమధ్యమందుండకుండపదాంతముననుండునట్లు పద్యము లనురచించుచుండుట పోతనకవితలో మూఁడవ లక్షణము. అట్టివి గోపరాజుకవితయందునున్నవి.

పోతనకవిత్వపుఁబోలికగల పద్యము లీగ్రంథమునఁ గొన్నికలవు. ఒక్కయుదాహరణ మిచ్చెదను.

మ. నిరయంబైన నిబంధమైన ధరణీనిర్మూలనంబైన దు
ష్కరణంబైనఁ గులాంతమైన నిజమున్ రానిమ్ము కానిమ్ము పో

హారియైనన్ హరుఁడైన నీరజభవుం డభ్యాగతుం డైన నా
దిరుగన్ నేరదు నాదుజిహ్వ వినుమా శీవర్య వేయేటికిన్.

భాగవతము ౮-౫౯౭.

ఉ. మేరువు సంచలించిన సమీరుఁడు నిల్చిన భూమి గుంగినన్
చారకలెల్లడుల్లిన సుధాకరుఁ డగ్నికణంబు లొల్కినన్
న్వారిధులింకిన న్నభమునాల్గిన భానుఁడుచల్లనైన నం
భోరుహసూతి దప్పినను బొంకుదునే మునుపాడి కృష్ణుఁగన్.

సిం.౫౮౮.౧౯౯

---

83 బమ్మెర పోతనామాత్యుఁడు

పరమభక్తాగ్రేసరుఁడైన యిమ్మహాకవి భాగవత పురాణము నాంధ్రీకరించి శ్రీరామచందుని కంకితముచేసెను. ఇతఁడు నియోగి బ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. కౌండిన్యగోత్రుఁడు కేసయ లక్క-మాంబలకుఁ బుత్రుఁడు. ఎల్లనకును మాచమకును బౌత్రుఁడు. ఈకవి తనవంశము నీక్రిందిపద్యములో భాగవతమున వర్ణించియున్నాఁడు.

ఇతనివంశ వర్ణనము

సీ. కౌండిన్యగోత్రి సంకలితుఁడాపస్తంబ
సూత్రుఁడు పుణ్యుండు సుభగుఁడైన
భీమనమంత్రికిఁ బ్రియపుత్రుఁడు డన్నయ
కలకంఠి తద్భార్య గౌరమాంబ
కమలాప్తువరమునఁ గనియె సోమనమంత్రి
వల్లభ మల్లమ నారితనయుఁ
డెల్లన యతనికి నిల్లాలు మాచమ
వారిపుత్రుఁడు వంశవర్ధనుండు

ఆ. లతితమూర్తి బహుకళానిధి కేసన
దానమాన నీతిధనుఁడు ఘనుఁడు
దనకు లక్కమాంబ ధర్మగేహిని గాఁగ
మనియె శైవశాస్త్రమతము గనియె

క. నడవదు నిలయము వెలువడి
తడవదు పరపురుషగుణము దనపతినుడువుం
గడవదు నితరణకరుణల
విడువదు లక్కాంబ విబుధవిసరము లొగడన్.

ఉ. మానినిలీలుగారు బహుమాననివారిత దీనమానస
గ్లానికి దానధర్మమతి గౌరవమంజులతాగభీరదా
స్థానికి ముద్దుసానికి సదాశివపాద యుగార్చనానుకం
పానయ వాగ్భవానికిని బమ్మెర కేసయ లక్కసానికిన్.

క. ఆమానినికిం బుట్టితి
మేమిరువుర మగ్రజాతుఁ డీశ్వరసేవా
కాముఁడు తిప్పన పోతన
నామవ్యక్తుండ సాధునయ యుక్తుండన్.

ఈపద్యములనుబట్టి పోతనామాత్యుని వంశవృక్షము నీక్రింద నిచ్చుచున్నాడఁను.

బమ్మెర భీమన
|
అన్నయ = గౌరమాంబ
|
సోమనమంత్రి = మల్లమ
|
ఎల్లన = మాచమ
|
కేసన = లక్కమ



ఇతఁడే ఆంధ్రభాగవతకర్త.

పైపద్యములోఁ దనతండ్రిని "శైవశాస్త్రమతముఁ గనియె" అనిచెప్పి యుండుటచేఁ బోతనామాత్యుని పితామహాపప్రపితామహాదులు శైవులు గారనియుఁ దండ్రియే శైవమతమును గ్రొత్తగా నెననియు, నాతనిననుసరించి యాతనిసతీమణియు" సదాశివపాదయుగార్చనానుకంపానయయయ్యె ననియు నాదంపతులకుఁ బెద్దకుమారుఁడైన తిప్పనకూడ "నీశ్వరసేవా కాముఁడయ్యె ననియు స్పష్టముగుచున్నది. తల్లిదండ్రుల ననుసరించి, చిన్నతనమునఁ బోతనామాత్యుఁడు శైవారాధనతత్పరుఁడైనట్లు భాగవతకృత్యాదియందలి యీకిందఁ గనుపరచిన వచనములో "మహేశ్వరధ్యానంబుచేసి" యనుమాటలనుబట్టి కన్పట్టుచున్నను, బిమ్మటఁ గేవల శైవుఁడుగా నుండక శివకేశవులయందు సమానబుద్ధికలవాఁడైనట్లు, పోతన శ్రీరామ మంత్రోపాసకుఁడగుటంబట్టియు, భాగవతమును శ్రీరామచంద్రుని కంకితమొసంగుటనుబట్టియు విస్పష్టముగుచున్నది.

—♦ భాగవతకృత్యాది ♦—

భాగవతాంధ్రీకరణ మొనర్పుమని శ్రీరామచంద్రమూర్తి దనకాజ్ఞయొసంగె ననియు, నట్టియుత్తమగ్రంథరచనావకాశమదృష్టవశమువలనఁ దనకులభించెననియు నాయుత్తమకావ్యమును బూర్తిచేసి ముక్తినందెదననియు సీకిందిగద్యపద్యములలోఁ గవి చెప్పుకొని యున్నాఁడుఁ ఈకవిచారిత్రమున వివాదగ్రస్తము లగువిషయములు గొన్నియుండుట చేతను, వానిని విమర్శించుటకుఁ గృత్యాదిని కవిచెప్పిన యంశము లవసరమగునను తలంపునను, గ్రంథవిస్తరభీతియున్నను నాగద్యపద్యముల నన్నింటి సీకిందఁ నుదాహరించుచున్నాఁడను.

వ. అని యిష్టదేవతలం జింతించి దినకరకుమారపర్యంతులందలంచి. పృథమకవితావిరచన విద్యావిలాసాతిరేకి వాల్మీకినుతియించి హాయ గీర్వ దనుజకరపరిమిత నిగమనివహ విభాగనిర్ణయ నిపుణతాసల్లా

సునకు వ్యాసునకు మొక్కి శ్రీ మహాభాగవత కథాసుధారసపరి
యోగికి శుకయోగికి నమస్కరించి మృదుమధురకవన వర్ణప్రల్లవిత
స్థాణునకుఁ బాణునకుం బ్రణమిల్లి కతిపయశ్లోక సమ్మోదిత సూను
మయూరు నభినందించి మహాకావ్యకరణ కళావిలాసుం గాళిదాసు
గొనియాడి కవికమలరవి భారవింబొగడి విదళితాఘుఘూషు విను
తించియాంధ్రకవితాగౌరవజన మనోహారి నన్నయసూరిం గైవారం
బుసేసి హరిహరచరణారవిందవందనాభిలాషిం దిక్కనసిషి
భూషించి మరియు నితరపూర్వ కవి జనసంభావనంబు గావించి
వర్తమానకవులకుంబ్రియంబు వలికి భావికవుల బహూకరించియు
భయకావ్యకరణదక్షుండనై.

ఉ. ఇమ్మనుజేశ్వరాధములకిచ్చి పురంబులు వాహనంబులుఁ
సొమ్ములుఁ గొన్నిపుచ్చుకొని సొక్కి శరీరమువాసి కాలుచే
సమ్మెట వ్రేటులం బడక సమ్మతితోహరికిచ్చి చెప్పి నీ
బమ్మెర పోతరాజొకఁడు భాగవతంబు జగద్ధితంబుగన్

తే. చేతులారంగ శివునిఁబూజింప డేని
నోరునొవ్వంగ హరికీర్తి నుడువనఁడేని
దయయు సత్యంబు లోనుగాఁ దలఁపఁడేనిఁ
గలుగ నేటికిఁ దల్లులకడుపుఁ జేటు

వ. అని మతియు మదీయపూర్వజన్మ సహస్రసంచితతపఃఫలంబున
శ్రీనున్నారాయణ కథాప్రపంచవిరచనాకుతూహలుండనై యొక్క
రాకానిశాకాలంబున సోమోపరాగంబురాకం గని సజ్జనానుమతం
బున నభ్రంకషశుభ్రసముత్తుంగభంగ యగుగంగకుం జనిక్రుంకు
లిడి వెడలిమహనీయ మంజులపులినతలమంటపమధ్యంబున మహే
శ్వరధ్యానంబుసేసి కించిదున్మీలిత లోచనుండనైయున్నయెడ.

సీ. మెఱుఁగు చెంగటనున్న మేఘంబు క్రేవడి
నువిద చెంగటనుండ నొప్పువాఁడుఁ
చంద్రమండల సుధాసారంబు పోలిక
ముఖమునఁ జిరునవ్వు మొలచువాఁడు

వల్లీయుతతమాల వసుమతీజముభంగి
బలువిల్లు మూ పునఁ బరగువాఁడు
నీలనగాగ్ర సన్నిహితభానునిభంగి
ఘనకిరీటము దలఁ గలుగువాఁడు

ఆ పుండరీకయుగముఁ బోలు కన్నులవాఁడు
వెడఁదయురమువాఁడు విపులభద్ర
మూర్తివాఁడు రాజముఖ్యుఁ డొక్కఁడు నా
కన్నుఁగవకు నెదురఁ గానఁబడియె.

వ. ఏను నారాజశేఖరుం దేటఁచూచి భాషింపయత్నంబుసేయునెడ నతండు దాశరామభద్రుండ మన్నామాంకితంబుగా శ్రీమహాభాగవతంబుఁ దెనుంగుసేయుము. నీకుభవబంధంబులు దెగునని యానతిచ్చి తిరోహితుండయిన సమున్మీలితనయనుండనై వెఱఁగుపడిచిత్తంబున.

క. పలికెడిది భాగవతమఁట
పలికించు విభుండు రామభద్రుం డట నేఁ
బలికిన భవహర మగునఁట
పలికెద వేరొండుగాథ పలుకఁగనేలా.

ఆ. భాగవతము దెలిసి పలుకుట చిత్రంబు
శూలికైనఁ దమ్మిచూలికైన
విబుధజనులవలన వినుంత గన్నంత
దెలియవచ్చినంత తేటపఱతు.

క. కొందఱకుఁ దెనుఁగు గుణమగుఁ
గొందఱకును సంస్కృతంబు గుణ మగు రెండుం
గొందఱకు గుణములగునే
నందఱ మెప్పింతుఁ గృతుల నయ్యెయెడఁగన్.

మ. ఒనరన్ ననయతిక్ర-నాదికవు లీయుర్వీం బురాణావళుల్
తెనుఁగుం జేయుచు మత్పురాకృత శుభాధిక్యంబు దానెట్టిదో
తెనుఁగుం జేయరు మున్ను భాగవతముఁ దీనిం దెనింగించి నా
జ్ఞనంబున్ సఫలంబుఁ జేసెదఁ బునరన్యంబు లేకుండగన్.

మ॥ లలితస్కంధము కృష్ణమూలము శుకాలాపాభిరామంబు మం
జులతాశోభితము సువర్ణసుమనస్సుజ్ఞేయము సుందరో
జ్జ్వలవృత్తంబు మహాఫలంబు విమలవ్యాసాలవాలంబు నై
వెలయున్ భాగవతాఖ్యకల్పతరు వుర్విన్ సద్ద్విజశ్రేయమై.

వ. ఇట్లు భాసిల్లెడు శ్రీమహాభాగవతపురాణ పారిజాతపాదపసమాశ్రయం
బునను హరికరుణా విశేషంబునను కృతార్థత్వంబు సిద్ధించెనని
బుద్ధినెఱింగి లేచిమరలి కొన్నిదినంబులకు నేకశిలానగరంబునకుం
జనియించు గురువృద్ధబంధుజనానుజ్ఞాతుండనై ... ...

భాగవత కృత్యాదియందలి ప్రక్షిప్తభాగములు

ఈగద్యపద్యములో [ ] గుర్తులమధ్యభాగముప్రక్షిప్తము మని నాయభిప్రాయము. ఈపద్యములు రెండునచ్చట నుండవలసినవి కావు. ఉత్పలమాలలోని "హరికిచ్చిచెప్పె" అనుభూతక్రియతోఁ గూడిన వాక్యముతెవ్వరోవాసి యీనడుమనిమిడ్చిరని చెప్పుటకుఁదగియున్నవి. ఈపద్యమునకుఁ బూర్వమునగ్రన్న వచనములో భాగవతరచనమునకుఁ బోతనవూనుకొనియున్నట్లు చెప్పియుండలేదు. ఆపద్యమునకుఁ గ్రిందనున్నవచనములో శ్రీరామచంద్రుఁడు స్వప్నమునఁగన్నవిధి భాగవతమునాంధ్రీకరించి తనకంకితముచేయుమని యాజ్ఞాపించినట్లు చెప్పియున్నాఁడు. అందుచేఁ బైనిజెప్పినరెండుపద్యముల కీతావునఁబ్రస్తక్తిలేదు. కావున వీనిని బ్రక్షిప్తములుగా నెంచఁదగియున్నది. ఇవితీసివేసి చదివినను కథాసూత్రము తెగిపోలేదు. ఇంతేకాదు, ఆభాగము నచ్చటనుంచి తిమేని స్వచ్ఛమైయున్నసూత్రమును దెంపి నడుమవేరొక రంగుగల సూత్రమును దెచ్చి ముడివెట్టినట్లు గన్పట్టుచున్నది. "దక్షుండన్నై" "కుతూహలుండన్నై" "లోచనుండన్నై" అనుపదములనుంచివ్రాయుచున్నయీ తనికవితాప్రవాహమున కీపద్యమడ్డుగానిలిచి యీప్రవాహమును సవ్యముగాఁ బ్రవహింపకుండఁ జేయుచున్నది కావున నివిప్రక్షిప్తములనకతీరదు. పరమభక్తాగ్రగణ్యుఁడగు పోతనామాత్యుఁడు తనగ్రంథమునుబరమేశ్వరార్పితము చేయుటయందుక్కువపీతి కలవాఁడై నరాంకితము చేయుటకిష్టపడకపోయినఁ బోవచ్చునుగాని నరాంకితముచేసిన వారందఱుఁ బాపాత్ములనియు వారు నరకబాధలందుదురనియుఁ జెప్పుచునాతఁ

డొకపద్యమునురచించి భాగవతమునఁ జేర్చినాఁడనిచెప్పుట సమంజస ముగాఁదోఁపదు. ఎందరుసంస్కృతకవులు, ఎందరాంధ్రకవులు దమకావ్య ములను బ్రభువులకీయలేదు? వారందరు బాపాత్ములనియు· గాలునిచే సమ్మెటపోటులం బడసిరనియు, బోతనామాత్యుఁడు తలంచెననుటసరి కాదు. ఆతఁడెన్నఁడు నట్టియూహను కలిగియుండఁ డనియు నాపద్య మాతనిరచనము కాదనియు నాయభిప్రాయము. కవులను బండితులను బురములిచ్చి మాన్యములిచ్చి సొమ్మలిచ్చి పోషించుట యొకవిధ్యుక్త మైనరాజధర్మము వారిచేఁబోషింపఁబడుచు, విద్యాభివృద్ధిని భాషాభి వృద్ధినిజేయుచుఁ దమకావ్యములయందు వారినుగ్గడించి వారికీర్తిని దమ కీర్తినిశాశ్వతముగా నుండునట్లు చేయుటకవిధర్మము. వారివారిధర్మ ములనాచరించునప్పుడు వారుపాపులుకారు. కృతినినరాంకితముచేయుట కన్యనమ్మకొనుటవంటిది కాదాయని కొందఱనవచ్చును. ఇటియట్టిది కాదు. ఇదిభాషాపోషణ మొనర్చినందులకై తనకృశజ్ఞతను సూచించు టయగునుగాని విక్రయముకాఁజాలదు. పరాపేక్ష లేకుండ స్వతంత్రము గాజీవించుమఁ దనకావ్యములను బరమేశ్వరార్పణము సేయుట సరోత్త మమనుమాట నిశ్చయము. పోతనామాత్యుఁడట్లే యొనర్చెను. అట్లని నరాంకితమొనర్చిన కావ్యకర్తలందఱును గాలునిచేసమ్మెట పోటులను దినెదరనుటధర్మముకాదు. పోతనామాత్యుఁ డట్లనువాఁడుకాఁడనియు నాపద్యద్వయ మాతఁడు రచించినది కాదనియు నేనూహించుచు న్నాఁడను.

పోతనామాత్యుఁడు భాగవతము నెవరికిఁ గృతియిచ్చెను ?

పోతనామాత్యుఁడు భాగవతమును (శ్రీరామచంద్రునకుఁ గృ తియిచ్చినట్లు కృత్యాదియందలి" మన్నామాంకితంబుగా (శ్రీమహా భా గవతంబుఁ దెనుంగుసేయము" అనిపల్కినశ్రీరామచంద్రునివాక్యంబు వలనను ౧.౨.౩.౪.౭ ఆ.౯.౧౦ స్కంధముల యాద్యంతపద్యములవల ననుస్పష్టముగాఁ దెలియుచున్నది.

ఇప్పటిముద్రితప్రతిలో "శ్రీకైవల్యపదంబు ... నందాంగనాడింభకున్" అనుపద్యము మొట్టమొదటఁ గనుపట్టుచుండుటంబట్టియు, షష్ఠ్యంతము లనుఫేరనాలుగుపద్యములు (శీకృష్ణ పరముగానుండుటంబట్టియు .కృత్యా

ద్యంతమున నుండివానికిఁ బిమ్మట "సమర్పితంబుగా... శ్రీమహాభాగవత పురాణంబునకు" అనివ్రాసియుండుటంబట్టియు నీగ్రంథమును బోతనామాత్యుఁడు శ్రీకృష్ణునకు గృతియిచ్చెనని కొందఱనుచున్నారు. కాని యందు సత్యములేదు. పోతన తానురచించినప్రతిస్వంధాదినిశ్రీరామచంద్రునిస బోధించుచు నొకకందపద్యమును వ్రాసియున్నాఁడు. గ్రంథాదిని గూడ "శ్రీకంఠచాపఖండన... రామన్నృపాలా" అనుపద్యమునో (ఇది దశమస్కంధాదినున్నది) ఇట్టిదే మఱియొకపద్యమునో వ్రాసియుండును. ముదాహరణపద్యమును ప్రార్థనాపద్యములలోఁ జేర్చివైచి శ్రీకృష్ణప్రార్థనమునందుండవలసిన సంబోధనములేనిపద్యమును గ్రంథాదియందుఁ జేర్చినారు. ఇట్లు యేసందర్భముననో పోతన శ్రీకృష్ణపరముగా షష్ఠీవిభక్త్యంతములుగాఁ జేర్చి శ్రీరామచంద్రునిపర మైనషష్ఠ్యంతములను దొలఁగించిరి. కావున పోతన భాగవతమును శ్రీరామచంద్రునకే యంకితమిచ్చెనని నిశ్చయింపవలయును.

పోతనామాత్యుని నివాసము

పోతనామాత్యుని జన్మస్థానము నిజామురాష్ట్రి మందలివరంగల్లునకు సమీపముననున్న బమ్మెర యని కొందఱును గడపమండల మందిలి యొంటిమిట్ట యనికొందఱును వాదించుచున్నారు. ఈవిషయమై పండితులలో వాదములు చెలరేగి కొంతకాలము పత్రికలలో వ్యాసరూపమునను గ్రంథరూపమునను జర్చలుజరిగినవి. సమయము వచ్చినప్పుడెల్లఁ గడపమండలపండితులిప్పుడును నచ్చటచ్చటసమవాదమును వెలిబుచ్చుచునే యున్నారు. ఆవివరముల నిచ్చట్రాయవలయు ననినచో నీసంపుట మంతయు నిప్రయోజకమైన యూచర్చతో నిండిపోవును. ఆవాదములన్నిటిని జదివిచూచినపిమ్మట పోతనజన్మస్థానము. నిజామురాష్ట్రిమందలిబమ్మెరయే యనియు, పోతనామాత్యుఁడు భాగవతకృత్యాదియందుఁ జెప్పిన "ఏకశిలా"నగరము వరంగల్లు (ఓరుగల్లు) గాని,"ఒంటిమిట్ట" కాదనియు నాహృదయమునకుఁ దోచినది. వెలిగందలనారయశిష్యత్వము, రాచకొండప్రభు సంబంధకథనము, మొదలగు ననేకవిషయములీతఁడు నిజామురాష్ట్రివాసి యని సాక్ష్యమిచ్చుచున్నవి.

కావునఁ బోతన నివాసము "వరంగల్లు" అనియేనిశ్చయించుచున్నాఁడను.

పోతనామాత్యుఁడును శ్రీనాథుఁడును బావమఱదులా?

పోతనామాత్యునికాలమును నిర్ణయించుట కాధారములు భాగవతమున లేవు. శ్రీనాథుఁ డీతనిబావమఱఁదియనియు నందుచే నీతఁడా కాలమువాఁ డనినిర్ణయింపవచ్చుననియుఁ గొంద ఱనుచున్నారు. పోతన శ్రీనాథునికాలము వాఁడైనచో నది క్రీ.శ. ౧౩౮౦–౧౪౨౦ అగును. పోతన శ్రీనాథునికాలమువాఁడగునో కాదో నిర్ణయించుటకు వానినిగురించిచెప్పుకథలే యాధారములు. వాని నిట వ్రాసియందలి యథార్థమును దెలిసికొనవలసియున్నది

పోతనామాత్యుఁడు పరమభక్తాగ్రేసరుఁడై వ్యవసాయముచేసి జీవితము గడపుకొనుచు, భగవత్పాదపద్మధ్యానమునకై కాలమును వినియోగించుచుండెడివాఁడట. రాజాశ్రయము నపేక్షింపనివాఁడగుటచే దరిద్రుఁడు గాక, దారిద్ర్యముచేఁ బీడింపఁబడుచున్నయీతని గూర్చి యనేకకథలు చెప్పుకొనుచుందురు. భాగవతమును గర్ణాట రాజులకుఁ గృతి యిప్పింపవలయునని శ్రీనాథుఁడు పోతనామాత్యుని యొద్ద కొకప్పు డరుదెంచుచు, రాజాశ్రయమువలనఁ దాను పొందుచున్న మహైశ్వర్యమును జూపించి, పోతనను, దనవంకకుఁ దిప్పుకొనుటకై తానెక్కివచ్చుచున్న పల్లకిని పోతన వ్యవసాయముసేయుచున్న పరిదేశము నంటిపోవునట్లుచేసెనఁట. పోతన శ్రీనాథులు బావమఱదులనిచిరకాలానుగత మైనజనశ్రుతి యొకటి కలదు. పోతన తనభూమిపరిక్కనున్న చెఱువుగట్టుపైఁ గూర్చుండి గ్రంథరచనము చేసికొనుచుండ నాతనితనయుఁ డైనమల్లన యజ్ఞకర్మునుచుండెనఁట. శ్రీనాథుఁడు తన పల్లకి మోయుబోయీలలో నొకపరిక్క-బోయీలను బల్లకిని వదలుడనియెననియు, నాపరిక్క-బోయీలు లేకుండగనే పల్లకినడచుచుండుటను జూచి మల్లన తండ్రితో "నాయనా!. మామయ్యపల్లకియొక పరిక్క-మోయువారు లేకుండగనే నడచుచున్నది. చూడు"మనిచెప్పఁగా నీవు కూడ నొకయెద్దును వదలుమని పోతన చెప్పెననియు, నాపరిక్క-యెద్దు

లేకుండగనే నాగలి నడచుచుండెనని యు, నదిచూచి, శ్రీనాథుడు రెండవపక్క-బోయీలను తగ్గడని యూహించి వారల్ను చేసిరని యు బోయీలులేకుండగనే నడచుచున్నపల్లకినిజూచిమల్లన రెండవయెద్దును గూడ విప్పివేయ, యెడ్లులేకుండగనే నాగలి నడచుచుండె ననియుఁ జెప్పదురు. ఇట్లు భావమందు లిరువురు నొకరితపశ్శక్తి నొకరికి జూపు కొనినపిమ్మట శ్రీనాథుఁడు పల్లకి దిగి పోతనామాత్యునికడకు వచ్చిహాలికులకుఁ గుశలమా! యని పరిహాసపూర్వకముగఁ గుశలపశ్నచేయ, నాతనియుద్దేశమును గ్రహించి,

ఉ. బాలరసాలసాలనవపల్లవకోమలకావ్య కన్యకా
గూళలకిచ్చి యప్పుడుపుకూడు భుజించుటకంటె సత్కవుల్
హాళికులైననేమి గహనాంతరసీమల కందమూలగా
ద్దాళికులైననేమి నిజదారసుతోదర పోషణార్థమై.

అని ప్రత్యుత్తరమిచ్చెనఁట

పోతనామాత్యునకుఁ గోపమువచ్చెనని తెలిసికొని శ్రీనాథుఁడా తనికిఁ దగినసమాధానమొసంగి యుపశమింపఁజేసెనఁట.

పరివారముతోనున్న శ్రీనాథునిగౌరవించుటకు నింటనేమియు లేదని పోతనామాత్యునిభార్య కళవళపడుచుండ భయములేదని చెప్పి, పాత్రలను వంటగదియందుంచి, స్నానముచేసి దేవతార్చనగదియందు గూర్చుండి యిష్టదైవమును ప్రార్థించుచుండుమని భార్యకనుజ్ఞయిచ్చి తానుసరస్వతీదేవిని మనసారఁ బ్రార్థించి పిమ్మట పోతనామాత్యుఁడు శ్రీనాథునితోఁగలిసి స్నానముచేయఁ బోయెనఁట. తిరిగివచ్చి పాత్రలనిండ వంటకములుండుటంగాంచి, జీవికటాక్షమున కపరిమితానందమునొంది భార్యంబిలిచి వడ్డింపుమనియెనఁట! లోపలనుండి సరస్వతియే యందించుచుండ పోతనామాత్యునిభార్య పదార్థములను వడ్డించుచుండ షడ్రసోపేతముగ భుజించిశ్రీనాథుఁడు భోజనానంతరమునఁ దాంబూలమును సేవించుచు, పోతనతో భాగవతమును గ్రంథాటపభువుల కంకితముసేయు విషయమును బ్రస్తావనలోనికిఁ దెచ్చెనఁట అప్పుడు సరస్వతి బాష్పోదకనయనములతోఁ బోతనామాత్యున కెట్టయెదుటఁ గన్పట్ట నాతనిహృదయము నీరైపోయి

ఉ. కాటుకకంటినీరు చనుకట్టుపయింబడ నేలయేడ్చెనో
కైటభదైత్యమర్దనుని గాదిలికోడల! యోమదంబ! యో
హాటకగర్భరాణి! నినునాకట్కికై గొనిపోయి యల్లక
ర్ణాటకిరాటకీచకులకమ్మఁ బ్రతిష్ఠగ నమ్ముభారతీ!

యనిమామ నాశ్వాసించెనఁట! అందుపై శ్రీనాథుడీక లాభము లేదనితలఁచి తనప్రయత్నమును విరమించుకొనియెనఁట! శ్రీనాథుఁడు పోతనామాత్యుని భాగవతములోని యొకకథపట్టను జదివి వినిపింపు మనికోరెననియు, నందుపైతన కెక్కువయభిమానముగల గజేంద్రమోక్షమును జదివి వినిపింపనందలి:—

మ. సిరికింజెప్పఁడు శంఖచక్రయుగముం జేదోయిసంధింపఁడే
పరివారంబును జీరఁడభ్రగపతిం బన్నింపఁడా కర్ణికా
తరధమ్మిల్లముఁ జక్కనొత్తఁడు వివాదప్రోత్థితశ్రీకుచో
పరిచేలాంచలమైన వీడఁడుగజప్రాణావనోత్సాహియై.

అనుపద్యమును విని బావగారూ! భగవంతుని మకరమును వధించుట కాయుధములను వెంటఁగొనిపోకుండఁ బరువెత్తునంతటి వెట్టివానినిగఁ జేసితిరేమి? యని హాస్యముచేసెనఁట! దానికేమియుఁ బ్రత్యుత్తరమీయక పోతన తరువాతనున్న,

మ. తనవెంటఁ సిరిలచ్చివెంట నవరోధవ్రాతమున్ దాని వె
నకఁను బఱిందుఁగాఁగ వానిపొంతను ధనుఃకౌమోదకీశంఖ చ
క్రనికాయంబును నారదుండు ధ్వజినీకాంతుండు దావచ్చి ర
య్యన వైకుంఠపురంబునం గలుగువారాబాలగోపాలమున్.

అనుపద్యమును జదివి యొక్కసారి శ్రీనాథునివంకదృష్టి సారించిపిమ్మట నాకథాభాగమును బూర్తిగఁజదివెనఁట.

మరియొకప్పుడు శ్రీనాథుడు దేవతార్చనగృహమున ధ్యానమగ్నుఁడైయున్నతఱి నాతనికొమరు నొకచోఁదాచి యొకబండరాయినెత్తి సమీపమునసున్న నూతిలో ధ్వనియగునట్లు పడవైచి యొక్కపరుగున లోనికివచ్చి "బావా! పిల్లవాఁడు నూతిలోఁబడిపోయె"నని యొక్కవెట్టికేకవైచెనఁట! ధ్యానముచేయుచున్న శ్రీనాథుఁడాత్రముతోలేచి, నూయి

యొద్దకుఁ బరువెత్తినాయిచ్చుట్టుఁ దిరుగుచునూతిలోనికిఁ జూచుచుండుట గాంచి "బావా! అట్లుతిరుగుచుండిన నేమిలాభము! నిచ్చెనయెది? తాళ్ళేవి? నూతిలోదిగువారెరి?" యనిపృశ్నించి నీకుఁబుత్తినిపైఁ గలపేమకంటె భగవంతునకు గజేంద్రునిపైఁ బ్రేమ వేయిరెట్లధికము సుమీ! యని యీనాఁటికథను జ్ఞాపకముగఁజేసి పిల్లవానిని దెచ్చి చూపెనఁట.

ఈ వినువారికికథలు వినోదకరములే కాని చారిత్రకదృష్టిఁ బరికించువారికిందు సత్యములేదని తోఁచును. శ్రీనాథపోతన లిరువురును బావమఱఁదులనుటకు గ్రంథస్థనిదర్శనములు కానరావు. శ్రీనాథకవివిరచితములు గ్రంథములలో నెచ్చటను బోతననుబేర్కొని యుండలేదు. అట్లే పోతనయు శ్రీనాథునినామమును దలపెట్టియుండలేదు. వారుసమకాలికులుకాకపోయినను సమకాలికులను వాదమునుబట్టిసమకాలికులని యెంచియందుచే నొకరినిగూర్చియొకరు తమతమగ్రంథములలోఁ జెప్పుకొనియుండలేదనుకొందము. తరువాతివారెవరును నాబాంధవ్యమునుగ్రంథస్థముచేసినట్లెక్కడను గనపడదు. పోతనవంశములోని వారైనకేసనకవి మల్లకవులుకూడ శ్రీనాథుని "వరకవిసార్వభౌముని"యని చెప్పిరేకాని తమబాంధవ్యమును దమగ్రంథములలోఁజెప్పలేదు. శ్రీనాథునకొకకుమార్తెయేగాని కుమారులున్నట్లాధారములులేవు.

శ్రీనాథునకు దగ్గుబల్లిదుగ్గనకవి బావమఱఁదియైనట్లునాచికేతోపాఖ్యానమువలనఁ దెలియుచున్నది. దుగ్గనకవిసోదరి శ్రీనాథునిభార్య. ఇకపోతనశ్రీనాథులు బావమఱఁదులైనచో శ్రీనాథునిసోదరిని పోతనామాత్యుఁడు పరిణయమాడి యుండవలయును. లోకమ్మే వాకొనుచున్నది. శ్రీనాథుఁడు పాకనాటివాఁడు. అనగాపస్తుతపు నెల్లూరు గుంటూరుమండల భాగమువాఁడు ఇతనినివాసము కొండపీడు. ఇతనిపూర్వులుకూడ నాప్రాంతమువారే. పోతనామాత్యుని నివాసము నిజాంరాష్ట్రమండలి వరంగల్లునకుఁ గొన్నిమైళ్ళకూరమున నున్నబమ్మెర. ఈభయుల నివాసములకును నడుమ వందలకొలఁదిమైళ్ళకూరమున్నది. అయోమార్గాది సౌకర్యములున్న యీకాలమున మనమాదూరమొకదూరముగాఁ బరిగణింపకపోయినను నాకాలమువారు సామాన్యముగా

నంతమూరమునకుఁదమకన్యలనిచ్చి పరిణయమొనర్చుటకు సమ్మతించెడు వారుకారు. పోతన్రశీనాథులకు బాంధవ్యములేదని చెప్పుట కీకారణ మొక్కటియే చాలును.

పోతనామాత్యుఁడు నిజామురాష్ట్రిమలోని రాచకొండసంస్థానాధిపతియైన సర్వజ్ఞసింగమనరపాలుని యాస్థానకవి కాకపోయినను, నాతనితో సమానయస్కుఁడై యాతనికొలువు భోగినీదండకమును రచియించెననియు, నాతఁడు పోతనకృత మైనభాగవతమును నశింపఁజేసెననియు, నొకకథను జెప్పుచున్నారు. ఆకథ యొక్కసత్యాసత్యములను గూర్చి తరువాత వ్రాసెదను. అది సత్యమైనచో నాసర్వజ్ఞసింగభూపాలుని కాలమును శాసనవాఙ్మయసాహాయమున క్రీ.శ. ౧౩౪౨-౧౪౧౭ అని శ్రీనాథునిచారిత్రిమున నిర్ణయించియుంటిని. దీనినిబట్టి పోతన శ్రీనాథునికంటె నలువదేండ్లు పెద్దవాఁడైనందునఁ బైకథలన్నియు నసత్యములగును. శ్రీనాథుఁడు ప్రథమమున సర్వజ్ఞసింగమభూపాలుని యాస్థానమునకు క్రీ.శ. ౧౪౧౦ ప్రాంతమున వెళ్ళియుండెనని శ్రీనాథచారిత్రిమున వ్రాసియున్నాఁడను. అంతకుఁ బూర్వమాతఁ డాయాస్థానమునకుఁ బోలేదని "దీనారటంకాల" యనుశ్రీనాథునిపద్యమే సాక్ష్యమిచ్చుచున్నది.

పోతనామాత్యునిభార్య శ్రీనాథునిసోదరియే యైనచో, సోదరిని జూచుట కొక్కమా ర్రైనాతఁ డడవులకు పోకయుండఁడు. పోయియుండినచో సర్వదా రాజాశ్రయము నపేక్షించు శ్రీనాథుఁడు సింగమనాయనివంటి ప్రతిభాశాలిని, బండితుని, గవిపండితపోషకుని జూడకయుండఁడు. దీనినిబట్టికూడ శ్రీనాథుఁడును బోతనామాత్యుఁడును బావమఱదులు కారని యెఱచవలసియున్నది. పోతనామాత్యుని శ్రీనాథుఁడు "హాలికులా"యని ప్రశ్నించినపుడు చదివిన "బాలరసాల"అనుపద్యము పోతనామాత్యుఁడు రచించినది కాదు. కేయూరబాహుచరిత్రిములోనిపద్యమున్నది. ఆపుస్తకమును రచించినమంచనకవి పోతనామాత్యునకుఁ జాలపూర్వుఁడు. ప్రసంగవశమున నాపద్యమును పోతన చదివియుండునని యొప్పుకొన్నను, పోతనశ్రీనాథులకు బాంధవ్యము కలదనుట కీపద్యము సాక్ష్యము కాఁజాలదు పోతనామాత్యునకుఁ దనయొన్నత్య

మును జూపి తనవంశకుఁ దిప్పుకొనవలెనని శ్రీనాథుఁడు యత్నించెనని చెప్పెడు కథయు విశ్వాసార్హమైనదికాదు. అందౌచిత్యమును లేదు. పోతనామాత్యుఁడు దారిద్ర్యబాధ నెఱుఁగనివాఁడును కాఁడు. తనయొ న్నత్యము నపుడు కొత్తగా జూపినంతమాత్రమున పోతనహృదయము మాఱిపోవు ని తలఁచునంతటివెఱ్ఱివాఁడు శ్రీనాథుఁడును గాఁడు. ఆకస్మి కముగఁ దనపరివారముతో నేఁగి తనసోదరి నవమానించుటకు శ్రీనాథు డు తలపెట్టియు నుండడు. ఇవన్నియుఁగల్పితకథలు. ఈపుక్కిటిపురాణ ములు తప్ప శ్రీనాథపోతనలబాంధవ్యమును సత్యమనిఁ ముక్కటకుఁ దగిన సాక్ష్యమిసువంటితయు లేదు.

దగ్గుబల్లిదుగ్గనకుఁ బోతరాజును నగ్నిజుఁడుకలడు [దుగ్గనకవి చరి త్రమును జూడుము] ఆస్థోతరాజును బమ్మెరపోతనగా భ్రమించి బుద్ధి మంతులీకథలను గల్పించియుఁదురు. ఇట్టిపుక్కిటి పురాణములనుబట్టి పోతనకాలమును నిర్ణయించుట పరిహాసము. శ్రీనాథునకును బోత న కును నెట్టిసంబంధమును లేదు. శ్రీనాథుని జీవితమంతయు రెడ్డిప్రభువుల తో సంబంధించియున్నది. కర్ణాటనృపతియగు దేవరాయలచేఁ గన కాభిషేకమొందుటయుఁ గొన్నిచాటుపద్యములఁ జెప్పుటయుఁదక్క– శ్రీనాథునకుఁ గర్ణాటప్రభువులతో సంబంధములేదు. పోతనామాత్యున కున్నచో వెలమభూపతులతోనేగాని రెడ్డిరాజులతో సంబంధములేదు. అట్టిచోఁ గర్ణాట భూపతులకుఁ గృతియిమ్మని శ్రీనాథుఁ డడిగెననుటలో స్వారస్యములేదు. శ్రీనాథ పోతనల సమకాలికత్వముగాని బాంధవ్యము కాని సత్యముకాదు. పోతనామాత్యుని కాలనిర్ణయము నితరాధారము లచేఁజేసి శ్రీనాథునకును బోతనకును సంబంధములేదని యామూలము నఁగూడ నిర్ణయింపఁ బ్రయత్నించెదను. పోతనామాత్యుని కాల నిర్ణయముచేయఁగడంగిన చరిత్రకారులలోఁ బెక్కురు పైనిజెప్పిన పుక్కి– టిపురాణముల నాధారముగాఁగొని యుండిరి. ఒక్కింతసేపా కథలను మరచిపోయి పోతనకాలమును స్వతంత్రముగా నిర్ణయించుటకుఁ బ్రయ త్నింపవలసి యున్నది.

పోతనకాలము

పోతనామాత్యునికాలము పండ్రెండవశతాబ్దియని కొందఱును పదుమూడవశతాబ్ది యనికొందఱును బదునాల్గవశతాబ్దియని కొందఱును దలంచి పత్రికలలోను గ్రంథములలోను వ్రాసియుండిరి. ఈమూడుశతాబ్దులయందునుగూడ బోతనలేడు. ఆచర్చలనిటఁ బోకునుట కాని, వానికి బ్రత్యుత్తరములనీయఁబ్రయత్నించుటగాని యనవసరము. నేను చేయఁబోవుచర్చవలన నాతనికాలము నిశ్చయింపఁబడినప్పు డాచర్చయే పైవాదములకు సమాధానమగును. పోతనకాలము నించుమించుగా నిర్ణయింపఁ బ్రయత్నించినవారిలో శ్రీవంగూరి సుబ్బారావుగారును శ్రీవీరేశలింగముపంతులుగారును ముఖ్యులు వీరిరువురును నిర్ణయించిన కాలములోఁ బొరపాటుగలదని నాయభిప్రాయము. నానిర్ణయమును సహేతుకముగ నీక్రిందనిర్ణయించెదను. శ్రీసుబ్బారావుగారు పోతనకాలము 1387-1437 అని యొకచోటను, 1387-1463 నడుమ యని యొకచోటను శ్రీకృష్ణదేవరాయలకుఁ గొంచెమువలావల నుండునని యొకతావునను వ్రాసియుండిరి. పోతన 1387 ప్రాంతమునఁజన్మించి 1410 సంవత్సరమున కొకటిరెండేండ్లలోపునఁ గాలధర్మము నొందెనని నాయభిప్రాయము.

బమ్మెర వీరేశలింగముపంతులుగారు తమయాంధ్రకవుల చారిత్ర ద్వితీయముద్రిత ప్రతియందీ పోతనామాత్యుని కాలమునుగూర్చి యనేకవిధములుగా వ్రాసి యున్నారు.

1. "పోతన 1387 వ సంవత్సరప్రాంతమున జనన మొంది 1387-1420 సంవత్సరములవఱకును జీవించియుండును"

పుట 112

2. "పోతనజన్మదినము 1400 సంవత్సరప్రాంతమునందు యుండవలయును. పోతన 1387 వ సంవత్సరమువఱకైనను జీవించి యుండును..... పోతన శ్రీనాథునికంటె నిరువదిముప్పదియేండ్లు చిన్నవాఁడు—పుట 160 పుట.

3. "శ్రీనాథుఁడు 1365 వ సంవత్సరప్రాంతమున జనన మొందియుండును." 1387 వ పుట.

౪. "కాఁబట్టి పోతరాజు హూణశకము ౧౪౭౫వ సంవత్సర పర్యంతమువఱకును జీవించి యుండును. అంతకాలము జీవించి యున్న పక్షమున మరణకాలమునం దతనికి డెబ్బదియైదుసంవత్సరములపర్యంత మయియుండును." ౫౬౧వ పుట.

౫. "పదునాఱవ శతాబ్దాంతమునందు బమ్మెరపోతన సరస్వతిపుత్రుఁడు కేసన్న పోతనకు నాల్గవత్తరమువాఁడు. ఆకేసకవియొక్క కూఁతురైనయెల్లమను అజ్జరపు పేరయలింగము వివాహమాడెను." ౫౮౬ పుట.

పోత్తనామాత్యుని కాలనిర్ణయమునకు శ్రీపంతులుగారు పర్యాలోచనాధారముగాఁ గైకొనినది కేసకవిమల్లకవులు రచియించి గురజాలచిన మల్లనసోమయాజి కంకిత్తముచేసిన దాక్షాయణీ పరిణయమును దానికి బోడూరి పెదరామామాత్యుఁడు కృతిపతివంశీయుఁడగు పేరమంత్రికిఁ బ్రతివ్రాసియిచ్చుచు నందుదాహరించిన కాలమునైయున్నది. పెదరామామాత్యుఁడు దాక్షాయణీపరిణయ పీఠికయందువ్రాసిన పద్యమిది.

సీ. ధాతాశ్వయుజ కృష్ణదశమీసోమ వారంబు
వఱకు దాక్షాయణీపరిణయంబు
తత్కృతినాథుఁడై కృతనరిన గురుజాల
చినమల్లసోమయాజికిఁ దనుజుఁ
డగులింగఘనసుతుఁడైనట్టి యజ్ఞప
త్ప్రభునకుఁ దనయుఁడౌ పార్వతీశ్వ
రునకుఁ దిమ్మమకుఁ బుత్రుఁడయి పోడశమహా
దానము ల్సప్తసంతానములును
జేసివంశవర్ధనుఁడయి సిరులవెలయు
పేరమంత్రీశ్వరునకుఁ బోడూరి పెద్ద
రాముఁడెనుబది సంవత్సరములనాటి
పీఠికవిమర్శించి వ్రాసిచ్చెపట్టుమనకు.

ఈధాతసంవత్సరము క్రీ.శ. ౧౪౭౬వ సంవత్సరమైనదని శ్రీవీరేశలింగ ముపంతులుగారు వ్రాసియున్నారు. అదిసత్యమేయని విమర్శనాపూర్వ

కముగఁ బోడూరి పెదరామామాత్యుని చరిత్రమున నిర్ధారణముచేసి యున్నాఁడను. దీనినిబట్టి పోతనామాత్యుని కాలమును నిర్ణయింపవలసి యున్నది.

ఈవిషయమును బాఠకులు సులభముగా నర్థముచేసికొనుట్కై అజ్జరపు పేరయలింగముయొక్కయు, బమ్మెరవారియొక్కయు, వాఁకో యణీసరిణయకృతిపతియైన గురిజాలవారి యొక్కయు వీరిగురువుల్గైన ఇవటూరివారి యొక్కయు వంశవృక్షము లిట నవసరమగుచున్నవి. వాని నీకిందఁ నిచ్చుచున్నాఁడను.

అజ్జరపువారి వంశవృక్షము	బమ్మెరవారి వంశవృక్షము	ఇవటూరివారి వంశవృక్షము	గురిజాలవారి వంశవృక్షము
కొండుభట్టు	ఎల్లన	విశ్వేశపండితుఁడు	
మల్లమంత్రి	కేసన	వీరభద్రుఁడు	
హరిమంత్రి	పోతనామాత్యుఁడు	సోమనాథుఁడు	
పేరన	మల్లయ	వీరభద్రుఁడు	
కొండయ	పోతిధసరస్వతి	పెదరామనాథుఁడు	
పేరయలింగము	కేసకవిమల్లకవి	పర్వతాలు	చినమల్లనసోమయాజి
			లింగరాజు
			యజ్ఞన్న
			పార్వతీశ్వరుఁడు
			పేరమంత్రి

ఈవంశవృక్షములకాధారములివి--

అజ్జరపువారి వంశవృక్షము
ఇవటూరివారి వంశవృక్షము } ఒడయనంబి విలాసము.

బమ్మెరవారి వంశవృక్షము—భాగవతము; దాక్షాయణీ పరిణయము.

గురజాలవారి వంశవృక్షము—పైసనిచ్చిన పోడూరిపెదరామామాత్యుని సీసపద్యము—

పేరయలింగము—ఒడయనంబివిలాస కృతికర్త; బమ్మెర ప్రౌఢసరస్వతికి అల్లుడు; కేసకవి మల్లకవులకు బావమఱఁది ఇవటూరి పెదరామనాథునకుశిష్యుడు

అజ్జరపు కొండుభట్టు—గజపతిచే అజ్జరమను నగ్రహారమును గ్రహించినవాఁడు.

ఇవటూరి పర్వతాలు—కేసకవి మల్లకవులకు గురువు. దాక్షాయణీ పరిణయమును జూడుఁడు.

గురిజాల చినమల్లన సోమయాజి—కేసనకవి మల్లకవులచే దాక్షాయణీపరిణయమును గృతినందినవాఁడు.

పేరమంత్రి—పోడూరి పెదరామామాత్యునిచే దాక్షాయణీపరిణయమునకుఁ బ్రతివ్రాయించినవాఁడు.

సోమనాథుఁడు—బమ్మెర పోతనామాత్యునకు గురువు.

పోతనామాత్యుఁడు—భాగవత కృతికర్త

ఈసందర్భమున వీరేశలింగము పంతులుగారు వ్రాసిన వాక్యములివి. "ఈపేరమంత్రి ౧౭౫౬ వ సంవత్సరమునందుండును. పోతన మునిమనుమని కాలములోనుండిన మల్లనసోమయాజికిని పేరమంత్రికిని నడుమ నాలుగుపురుషాంతరములును మల్లనసోమయాజికిని పోతనకును నడుమ మూఁడుపురుషాంతరములును మొత్తము ౧౭౫౬ వసంవత్సరమునందుండిన గురిజాలపేర మంత్రికిని బమ్మెరపోతనామాత్యునికిని నడుమ నేడు పురుషాంతరములు గడచినందున నొక్కొక్కతరమునకు నలుబదేసి సంవత్సరములచొప్పునఁ జూచినచో నేడు నలుబదు లిన్నూటయెనుబది సం

వత్సరములు ౧౭౫౬ నుండి తీసివేయఁగా ౧౪౭౬ వ సంవత్సర ప్రాంతము వఱుకును బమ్మెరపోతనార్యుఁడు జీవించియుండవలెను. ఇందులో నుండి పదిపదునేను సంవత్సరములు తోసివేసినను పోతన ౧౪౬౦ వ సంవత్సరమువఱకైనను జీవించియుండవలెను. అతఁడరువది సంవత్సరములుజీవించెననుకొన్నచో బోతనజన్మదినము ౧౪౦౦ సంవత్సరప్రాంత మునందయి యుండును"

శ్రీపంతులుగారి యీగణనమునందు రెండు పొరపాటులున్నవి. మొదటిది పోతనకును బేరమంత్రికినడుమ నాఱుతరములై యుండఁగా నేడుతరములనుట. రెండవదితరమునకు 30 లేక 33 లెక్కింపవలసియుండఁగా నలువదియని లెక్కించుట పోఁగారి పెదరామామాత్యుఁడు దాక్షాయణీపరిణయప్రతిని వ్రాసియిచ్చిననాఁటికి వేరమంత్రి పోడశమహా దానములును సప్తసంతానములుఁ జేసినవాఁడై యున్నవాఁడుగావున ౧౭౫౬ నుండి అతనివయసు ౫౬గాభావించి దానిని దీసివేసినచో నా వేరమంత్రి జననము ౧౭౦౦ అగును. శ్రీపంతులుగారనినట్లు తరమునకు నలువదిచొప్పునఁ దీసివేసినచోఁ బోతనామాత్యుని జననము క్రీ.శ. ౧౪౭౦వ సంవత్సరమగును. శతాబ్దికిమూఁడుతరములవంతున లెక్కించినచోఁ బోతనజననము ౧౪౫౦ ప్రాంతమగును. శ్రీపంతులుగారు శ్రీనాథునితోసంబంధించిన కథలను మనసునందుంచుకొని వానితోసరిపుచ్చుటకై పురుషాంతరవ్యవధిని నలుబదిసంవత్సరములనిరి. కాని యదిసర్వసాధారణమైన లెక్కకాదు. కావున నావిధానమునువిడిచి శతాబ్దికిమూఁడుతరములవంతున లెక్కించినలెక్కయే న్యాయమనితలంచి పోతనామాత్యుని జననము ౧౪౬౦ ప్రాంతమనియే నిర్ణయింపవలసియున్నది. ఇందుండి పంతులు గారనినట్లు పదిసంవత్సరములు తీసివేసినను బోతనామాత్యునిజననము క్రీ.శ. ౧౪౫౦కి మించి వెనుకకుఁబోవదు. ఇదిసరియైనదనుట కింకొకయాధారమున్నది.

అజ్జరపు పేరయలింగకవి భార్యకేసకవిమల్లకవులకు సోదరియగుటచే వారిరువురును సమకాలికులని నిశ్చయింపవచ్చునుకదా! పేరయలింగకవికిఁ బూర్వుఁడైన కొండుభట్టుగజపతిచేత నజ్జరమనుగ్రామమున

నగ్నిహోత్రముగాఁబడసెనని పేరయలింగ మీక్రిందిపద్యములోఁ జెప్పి యున్నాఁడు.

శా. శ్రీరంజిల్లఁ జెలంగుచున్న గజరాట్సింహాసనాధ్యక్షుఁడై
ధారాళంబుగ వేదశాస్త్రబహువిద్యారూఢి మెప్పించి యా
వీరాగ్నిసరుఁ డియ్యకొండనమహావిఖ్యాతిగా గౌతమీ
తీరక్షోణిని నజ్జరంబనఁగఁ దాఁదెచ్చెఁ మహాగ్రామమున్.

అజ్జరము గోదావరిమండలములోని తణుకుతాలూకాలో, తణుకునకు సమీపముగానున్నది. గజపతులలో నాప్రాంతమును మొట్టమొదటజయించినవాఁడు కపిలేంద్రగజపతి. ఇతఁడు క్రీ.శ. ౧౪౩౩ మొదలు ౧౪౬౬ వరకు కళింగదేశమున రాజ్యముచేసినవాఁడు. ఇతఁడాంధ్రదేశమును జయించినది ౧౪౪౮ సంవత్సరము. క్రీ.శ. ౧౪౩౮ ప్రాంతమున నొకసారి యీతఁడు రాజమహేంద్రవరముపై దాడివెడలఁబ్రయత్నించెను. కానియది కొనసాగలేదు. ౧౪౪౦వ సంవత్సరమువఱకును గోదావరిమండలమంతయును రాజమహేంద్రవరపు రెడ్లపరిపాలనములోనుండెను. ౧౩౪౦ మొదలు ౧౪౪౦ వఱకు రెడ్లపరిపాలనమే; అత్తిలి, కాకరపఱ్ఱుగ్రామములు తణుకుతాలూకాలోనివి. అజ్జరమిరెండుగ్రామములమధ్యప్రదేశములోనున్నది. అత్తిలికాకరపఱ్ఱుగ్రామములయొద్ద జరిగినయుద్ధములలో అన్నచోడదేవుఁడు రెడ్డిరాజులను వారికిసాహాయ్యముగావచ్చిన కర్ణాటకరాజులను జయించి యీప్రాంతమునాతఁడుస్వల్పకాలముపరిపాలించెను.౧౩౪౦వ సంవత్సరమునకుఁబూర్వము కొండవీటి రెడ్డిపరిపాలనములోను నంతకుపూర్వముకాపయనాయకుఁడుపోలయనాయకుఁడు మొదలగువారిపరిపాలనములోనునిడదవోలురాజులపాలనలోను నీప్రాంతముండెడిది. అంతకుపూర్వమీప్రాంతమును గాకతీయులు పాలించిరి.కావునక్రీ.శ ౧౨౫౦వసంవత్సరమునకుఁ బూర్వము౧౦౦-౧౫౦సంవత్సరములకాలములో నీప్రాంతమున గజపతులప్రభుత్వమెప్పుడునుసాగలేదనుట నిశ్చయము. సుప్రసిద్ధ శాసనపరిశోధకులగు ఆచార్యనేలటూరి వెంకటరమణయ్యగారు కపిలేశ్వరగజపతిని కుమారుని చిరువోలితామ్ర శాసనమును విమర్శించుచునేక శాసనములనుదాహరించి"క్రీ.శ.౧౨౫౦ సంవత్సరమునకు పూర్వము గజపతికపిలేశ్వరుని యధికారము ఆంధ్ర

దేశమునఁజెల్లదు" అనిఖండితముగాఁ జెప్పియున్నారు. కపిలేశ్వరగజపతియే మొట్టమొదట నీప్రాంతమును జయించినవాఁడు. కొండుభట్టున కజ్జరమ్మగ్రహారముగా నిచ్చినగజపతియెవ్వరో తెలియదు. కపిలేశ్వరగజపతియనుకొనినను నతఁడాంధ్రదేశమును బరిపాలింపనారంభించిన యెంతకాలమున కీదానమిచ్చెనో యెఱుఁగరాదు దానమిచ్చినవాఁడు కపిలేంద్రగజపతియేయనియు,నాతఁడాంధ్రదేశమును జయించినకొలఁదికాలములోనే యజ్జరమును గొండుభట్టునకిచ్చెననియుఁ దలంచినచో దానకాలముఁగరశిం వసంవత్సరమగును. అంతకుఁబూర్వమీదానగ్రహణము లుఁదరిగెనని చెప్పుటకేమాత్రము నవకాశములేదు. అకాలమునకుఁగొండుభట్టు శిం సంవత్సరములవయసువాఁడనియనుకొనవచ్చును. అప్పటికాత్ని మనుమఁడు హరిమంత్రిపుట్టెనో లేదో చెప్పఁజాలము. పుట్టినను ౧-౫ సంవత్సరములకంటె నెక్కువవయసుకలవాఁడుగానుండఁడు. వైఁదశేవృత్తుల్మును బరికించినచో నాహరిమంత్రియుఁ బోతనామాత్యుడును సమానతరములలో నుండిరనియు సమకాలికులనియుఁగన్పట్టును. ఈగణనమునుబట్టి చూచినను బోతనామాత్యుని జననము క్రీ. శ. ౧౮శిం సంవత్సరప్రాంతమైనది ఎంతవెనుకకునెట్టవలెనని చూచినను నాతనిజననకాలము ౧౮శిం సంవత్సరమ్మునకు వెనుకకుఁబోవదు. భాగవతరచనాకాలమునాఁటి కాతనివయసు ౪౦ సంవత్సరములుండునని యనుకొనినచో క్రీ.శ ౧౮౯౦-ప్రాంతమున భాగవతము పుట్టియుండునని నిశ్చయింపవచ్చును. ఎవరెంత ప్రయత్నించినను బోతనజననము ౧౮శింకి వెనుకకు గెంటలేరనిఘంటాపథముగాఁజెప్పవచ్చును. బమ్మెర పోతనామాత్యుని బూర్వకవినిగాఁ నుతించినవారిలో, మొట్టమొదటి వాఁడు నేనెఱిఁగియున్నంతవఱకు అయ్యలరాజు రామభద్రుఁడు. మల్లాణచరిత్రమును రచించిన యెఱ్ఱనామాత్యుఁడుకూడఁ బోతనను నుతించియుండెను. వీరిరువురు సించుమించుగ సమకాలికులు. పదునాఱవశతాబ్దియందుఁ బ్రసిద్ధమార్థమున నున్నవారు. ఇంతకుఁ బూర్వపుఁగవులెవ్వరు నీతనిని స్మరింపకపోవుటచేఁ గూడఁ బైకాలము సరియైనదని తలంచుట కవకాశము కల్గుచున్నది.

దీనినిబట్టి పోతనామాత్యుఁడు శ్రీనాథుని కాలములో లేఁడనియు నాతఁడు చనిపోయినపిమ్మటనే పోతన జన్మించెననియు స్పష్టపఁచుచున్నది. ఇందువలన శ్రీనాథునితో సంబంధించిన కథలన్నియు నభూతకల్పనలనియు నం డణుమాత్రమును సత్యము లేదనియు నిస్సంశయముగాఁ జెప్పవచ్చును. పోతనామాత్యుని జననము నేనునిన చానికంటె నిరువదిసంవత్సరములు వెనుకకు నెట్టినను (వాదముకొఱకుమాత్రమే) నసంభవమైనను సంభవముగానే యెంచి వీరేశలింగముపంతులుగారి లెక్క- ననుసరించి తుదకాతని జననము 1878 వ సంవత్సరమని యంగీకరించినను నాతనికిఁ బరిణయవయసు వచ్చునప్పటికిని భాగవత రచనము నాఁటికిని శ్రీనాథుఁ డవసానదశలోనో బొడ్డుపల్లివ్యవసాయముఁ జేయుచునో యుండియుండును. లేదా చనిపోయియుండును. దీనినిబట్టి చూచినను నాకథలన్నియుఁ బుక్కటిపురాణము లని స్పష్టమగుచున్నది. వీరభద్రవిజయమునఁ బోతనామాత్యుఁడు తన గురువు ఇవటూరి సోమనారాధ్యుఁడని చెప్పియున్నాఁడు. అజ్జరపుపేరయలింగకవి ఒడయనంబివిలాసమునఁ దన గురువు ఇవటూరి పెదరామనాథుఁ డని చెప్పుచు నాతని వంశము నిచ్చియున్నాఁడు. దానినిబట్టి వారి వంశమును బైనిఁ గనుపర్చితిని. అందుఁ జూపిన "పర్వతాలు" తమగురువైనట్లు దాక్షాయణీ పరిణయగద్యమునఁ గేసకవి మల్లకవులు వాగ్విసికొనియున్నారు. అజ్జరపువారిది భారద్వాజగోత్రము. బమ్మెరవారిది కౌండిన్యగోత్రము. ఇవటూరివారిది కాశ్యపగోత్రము.

—:సర్వజ్ఞసింగమభూపాలుఁడు భాగవతమును బాతివెట్టించెనా?:—

పోతనామాత్యుఁడు భాగవతము పండ్రెండు స్కంధములును బూర్తిగ రచియించెననియు, నందుఁ గొంతభాగము శిథిలమై పోఁగా నీతని శిష్యుఁడైన వెలిగంటల నారయాదులు పూరించిరనియుఁ జెప్పుచున్నారు. ప్రస్తుతము మనకు లభించుచున్న ముద్రితపత్రులలోఁ బంచమస్కంధము బొప్పనామాత్య పుత్త్రుఁడైన గంగనార్యునివలనను షష్ఠస్కంధము కసువయామాత్యపుత్త్రుఁడగు సింగయామాత్యుని వలనను నేకాదశద్వాదశస్కంధములును దశమస్కంధోత్తరభాగము లోఁ

గొంతయు వెలిగందల నారయచేతను మిగిలినదంతయు బోతనామాత్యునిచేతను రచియింపఁబడినట్లు గద్యలవలనఁ గన్పట్టుచున్నది. పోతనామాత్యునిరచన మనియున్న భాగములోఁగూడ నచ్చటచ్చటఁగొన్ని పద్యములు పోతనామాత్యకృతములుగాక యితరులు రచించినవనియుఁ జెప్పుచున్నారు.

పోతనామాత్యుని భాగవతము శిథిలమైపోవుటకుఁ గారణమిదియని లెలుపుకథయొకటి చిరకాలానుగత్తముగ వచ్చుచున్నది. నిజాము రాష్ట్రమందలి రాచకొండ సంస్థానాధిపతి యగు రావుసర్వజ్ఞసింగమభూపాలుఁడు భాగవతమును దనకుఁగృతియిమ్మని పోతనామాత్యుని వేఁడగా నరకృతివిముఖుఁడైన యాతఁడందుల కీయకొనలేదనియు నందుపై గినుకవహించి సింగమనృపతి భాగవతమును గవియొద్దనుండి బలవంతముగాఁ గైకొని భూమిలోఁ బాతిపెట్టించెననియు, శ్రీరామచంద్రమూర్తి సర్వజ్ఞనరపాలుని భార్యస్వప్నముఁగనుపడి, తనకుఁగృతినిచ్చిన భాగవతము నిట్లుభూమిపాలు సేయుటుచితముకాదు కావున భర్తతోఁ జెప్పి యాగ్రంథమును బయటకుఁ దీయింపుమనిచెప్పె నవియుభార్య వలన నాసంగతిని విని యాభూపతి యాపుస్తకమును బైకిఁదీయించెనని యు, నంతచేనప్పటి కందలికొన్ని భాగములుత్సన్నములయ్యెనని యుఁ జెప్పుచున్నారు. నిజముగా సర్వజ్ఞసింగమభూపతి యట్లుచేసియేమి యుండెనేని, నంతకంటె ఘోరుణమైన పాపకార్యమింకొకటి యుండదు. కాని విమర్శించి చూచినప్పుడాకథయందు లేశమును సత్యములేదని స్పష్టమగుచున్నది.

సింగనరపతి సర్వజ్ఞబిరుదాంకితుఁడై సంస్కృతమున నలంకారశాస్త్రమును రచించిన మహాపండితుఁడు. శ్రీనాథాదిమహాకవులను సత్కరించి వేరొందినవాఁడు. ఇట్టిమహీపాలుఁడొక కవిరచించిన మహాకావ్యమును, దన కంకితమియ్యలేదను కారణమునభూమిపాలొనర్చునంతటి నీచకృత్యమున కొడిగట్టుకొనెనని తలంచుటకేవల మన్యాయము. నిజముగా నాగ్రంథము నడఁచివేయుటయే యాతని యుద్దేశమైనచో దానిని భూమియందుఁ బాతిపెట్టించు కెందులకు? అగ్నిహోత్రము

పలుచేయలేడా? ముక్కలుముక్కలుగాఁ జించిపారవేయింపలేడా? గ్రంథము నశించిపోవుచున్నదని పశ్చాత్తాపముం జెంది పోతన తనకంకిత మిచ్చునని యెంచి భయము కల్గించుటకై యీపని నొనర్చె నందురేమో! అట్లయినచో దానిని తనయొద్దనే భద్రపఱచి ప్రచారము లోనికిరాకుండఁ జేయును గాని నాశనముఁ జేయయత్నింపఁడుకదా?

సర్వజ్ఞుఁ డిట్టియకృత్యమును, పోతనామాత్యుడు జీవించియుండగనే చేసె నని తలంచుటకు వీలులేదు. అతఁడుండగనే యీగ్రంథమున కిట్టిగతి పట్టినయెడలఁ దననిస్సహాయతను, దనయాగ్రహమును, దనదుఃఖమును దెలుపుపద్య మొక్కటియైనఁబోతన రచింపకుండ నుండునా? తనగ్రంథము నొరులకుఁ గృతియిమ్మని యెవ్వరో వచ్చి చెప్పినంతమాత్రమునకే, "కాటుకకంటినీరు" అనుపద్యమును జెప్పినమహానుభావుఁడు. తనజీవితమును ధారవోసి రచించినయంతటిమహాకావ్యపుత్రిక తనకండ్ల యెదుట నొరులచే బలవన్మరణము నొందుచున్నప్పు డాతఁడనుభవించుచున్నదురవస్థఁ దెలుపుపద్య మొక్కటియైన నపరియత్నముగనైన నాతని నోటనుండి వెలువడకుండ నుండునా? వెలువడినచో బ్రచారములోనుండక మానునా? అట్టివేవియు మనకు వినఁబడకుండుటయే యీకథయందు సత్యము లేదని చెప్పుటకుఁ జాలియున్నది. ఆకథయే నిజమైకొలఁదికాలములోనే శ్రీరామచంద్రునియాజ్ఞానుసారముగ బయటకుఁ దీయుట తటస్థించినయెడల, శిథిలభాగములను బోతనామాత్యుఁడే పూరించునుగాని, నారయాదుల కేల విడిచిపెట్టును? భూమిలోఁ బోతనామాత్యునియనంతరమువఱకు చాలకాలముండె నన్నచో, గ్రంథమంతయు నశించును. గానిస్వల్పభాగము నశించి, తక్కినది నిలిచియుండుట తటస్థింపదు. అందుచేఁ బోతనామాత్యునిజీవితకాలములో నిట్టిపని జరిగియుండదు. ఇఁక నాతనియనంతర మిట్టికార్యము నారాజు చేసెనా? ఎట్టిమాట? తనకుఁ గృతియిచ్చుటకు నిరాకరించిన పోతనామాత్య నేమియుఁ జేయఁజాలక నాతనియనంతరమునఁ దలుపుఁ దెఱచినయింటఁగుక్క జొచ్చిన ట్లిట్టిపనికిమాలినపని నాపండితప్రభువు చేసెనని యనుట మహాసాహసము. గ్రంథమును భూమిలోఁ బాతిపెట్టి నప్పుడది యెట్లుంచఁబడినను, అన్నిస్కంధములయందును గొంతకొంతభాగము శిథిలమ

గును. గాని కొన్నిసంధములు పూర్తిగా నశించుటయు, కొన్నిసంధములలో నేమియు నశింపకుండుటయు సంభవింపదు. ఎట్లుచూచినను నీఖననగాథ యసత్యమనియే నిశ్చయింపవలసియున్నది. ఈగాథను ప్రక్షిప్తముచేసి సర్వజ్ఞసింగమభూపాలునిపై నేరారోపణమొనర్చినవాఁడు కూచిమంచితిమ్మకవి. పూర్వపులక్షణవేత్తలు భాగవతమునుండి లక్ష్యములను గ్రహింపకుండుటకుఁ గారణము పోతనామాత్యుఁడు రేఫశకట రేఫలకు యతిప్రాసమైత్రికల్పించుటయే యని

ఉ. బమ్మెరపోతరాజకృతభాగవతంబు సలక్షణంబు గా
కిమ్మహి నేమిటం గొదవ యెంతయు నారసిచూడఁగాను రే
ఫమ్ములు టూలునుం గలిసి ప్రాసము లైనకతంబునం గదా
యిమ్ముల నాదిలాక్షణికు లెల్లరు మాని రుదాహరింపఁగన్."

అనుపద్యములో నప్పకవి వ్రాసినదానియందు సత్యము లేదనియు: బోతనరచించిన భాగవతమునఁ గొన్ని భాగములు శిథిలములగుటచే నాభాగములను బూరించినవా రట్టిమైత్రి కల్పించిరేగాని పోతనామాత్యరచిత భాగములలో నట్టిలక్షణవిరుద్ధప్రయోగములు లే వనియుఁ బోతనను సమర్థించుటకై వ్రాయుసందర్భమునఁ దిమ్మకవి యీగాథ నీక్రిందిపద్యములలో గ్రంథస్థ మొనర్చియున్నాఁడు.

ఆ. వె. కాకుసూరి యప్పకవి యహోబలపతి
ముద్దరాజు రామముఖ్యు లెల్లఁ
బోతరాజుకబ్బమున టూలు రేఫలు
గదిసె నంచుఁ జెప్పి రది వలికిక్కి.

సీ. ఘనుఁడు పోతనమంత్రి మునుభాగవతము
రచించి చక్రికి సమర్పించునెడల
సర్వజ్ఞసింగమక్ష్మావరుం డది తన
కిమ్మని వేఁడఁగా నీయకున్న
నలిగి యాపుస్తకం బవనిఁ బాతించిన
జివికి యందొకకొంత శిథిలమయ్యె
గ్రిమ్మఱి నది వెలిగందలనారప్ప
రాజును మఱి బొప్పరాజుగంగ

రాజు మొదలగుకవివరుల్ తేజ మెసఁగఁ
జెప్పి రాగ్రంథములయందె తప్ప లొదవెఁ
గాని పోతకవీంద్రునికవితయందు
లక్షణం బెందుఁ దప్పునా దక్షహారణ !

పరంపరగా వచ్చుచున్నగాథను బోతనమ్మాదియపవాదను దొలఁగించుటకై యత్నించుసందర్భమునఁ దిమ్మకవి వ్రాసియుండును. తిమ్మకవివ్రాత నాథారముగాఁ గొని సర్వజ్ఞసింగమనాయనిపై నిట్టి మహాపరాధము నారోపించుటకు వలను గాదు. తిమ్మకవికిఁ బూర్వులెవరు నీకథను వ్రాయలేదు. భాగవతమును బూరించిననారయాదులెవరు నీకథను సూచింపలేదు. కావున నిస్సంశయమైన, నిర్బాధకమైన సాక్ష్యము లభించువఱకు సర్వజ్ఞసింగమనృపాలునిపై నేరస్థాపనమొసర్చుట కూడదు. అయినచో, పంచమస్కంధములను ఏకాదశద్వాదశస్కంధములను, నారయాదు లేల పూరింపవలసినదనుప్రశ్న కాయూకవులచరిత్రములలో సమాధానము వ్రాయుచున్నాఁడను.

పోతన భాగవతమును రచించి దేవతార్చనపెట్టెలోఁ బెట్టి పూజించుచుండె ననియు నవసానకాలమునఁ గుమారునిం బిలిచి పెట్టెను జూపి యందున్నయమూల్యధనమును గాపాడు మనిచెప్పి చనిపోయెనని యుఁబిమ్మట నాతఁ డాపెట్టెను తెఱచి చూచి గ్రంథమును బైకిదీయు నప్పటి కందుఁ గొన్నిభాగములు కృమిదష్టములై యుండుటం జూచి, శిష్యుఁ డైననారయాదు లాభ్రష్టభాగములను బూరించిరనియు నొకకథ ప్రచారములో నున్నది. మొదటికథకంటె నిందుఁ గొంత సత్యముండవచ్చును. మొదటికథయం దున్నంత యస్వాభావికవిషయము లీకథయందు లేవు. కావున నీకథయందు సత్యమున్నదని విశ్వసింప వచ్చును. లోకములో నెన్నియో యుత్తమకావ్యములు కిట్టిగతి సంభవించె ననుట బహుజనవిదితము.

—: నర్వజ్ఞసింగమప్రభువును బోతనయు నేకకాలమువారుకారు :—

సైనివ్రాసినదానినిబట్టి భాగవతమునుసర్వజ్ఞసింగమభూపాలుఁడు పూర్తిపెట్టింపలేదని యూహచేతనుయు కిచేతనుసాధించితిమి. కాలముచేఁ

గూడ నీగాథయందు సత్యము లేదని నిరూపించెదను. అనేకశాసన వాఙ్మయసాధనములచే మొదటిసర్వజ్ఞసింగమనీడు క్రీ. శ ౧౩౭౦-౧౪౧౦ సంవత్సరములనడుమ నుండెనని శ్రీనాథచరిత్రమున నిర్ధారణ ము చేసియుంటిని. దానిని గాదనుట కవకాశములేదు. పోతనామాత్యునిజననము ౧౪౫౦ వ సంవత్సరమని పైనఁజెప్పితిని. దీనినిబట్టి సర్వజ్ఞసింగయప్రభువు చనిపోయిననలువదిసంవత్సరములకుఁగాని పోతనజన్మింపలేదు. శ్రీ వీరేశలింగముపంతులుగారు వ్రాసినట్లు పోతనజననము ౧౪౦౫ ప్రాంతమనుకొన్ననుగూడ, సర్వజ్ఞసింగమనాయని జీవితకాలములోభాగవతముపుట్టలేదని పైకాలనిర్ణయమునుబట్టిస్పష్టమగుచున్నది. భాగవతజననగాథ సత్యమనిచెప్పుటకుఁ బోతనామాత్యునిజననకాలమును నూఱుసంవత్సరములు వెనుకకు జరుపవలసియుండును. ఆకథ నెట్లయిన సత్యమనిచెప్పుటకుఁ బైనివంశవృక్షములలోఁజూపిన పోతన వేఱొనియు, భాగవతకర్త యగుపోతన మాపోతనకుఁ దాతయనియుఁ జెప్పెడి బుద్ధిమంతు లుండిన నుండవచ్చును ఈవాదమును గేసకవిమల్లకవులు దాక్షాయణీపరిణయమునఁ జెప్పిన:—

చ. "నెరిగుఱిగల్గుననన్నయమనీషినిఁ దిక్కన శంభుదాసునిన్
బరువడి మత్పితామహుని బమ్మెరపోతన భాస్కరాహ్వయున్
వరకవి సార్వభౌముని నవారితభక్తి నుతింతు మెప్పుడున్
గురుకరుణాధ్యలంధ్రికవికుంజరులం దగభూతిశోభిలన్.

అనుపద్యమును, భాగవతవీరభద్రవిజయములందుఁ బోతనామాత్యుఁడు తనపూర్వులనుగురించి చెప్పినపద్యములును, ఖండించుచున్నవి. ఇంకను నిట్టియపూర్వవాదములను జేయువారుందురేని, వారికొక్కవందనము. వారు ససాక్ష్యముగాఁ దమవాదములను ఋజువు చేయవలసియుండురు.

కవిపండితపోషకుఁడును బండితుఁడు నైనరావుసర్వజ్ఞసింగమభూపాలునిపై నారోపితమైన యీయపవాదమునుండి యీపండితప్రభువు విముక్తినందుఁగాక! నిరాధారమైనయీయపవాదమే యాధారముగా గల్పితమైనయొక దృశ్యకథ చలనచిత్రము (సినీమా) లోని కెక్కుట

విచారకరమైనవిషయము. ఈచిత్రమును బ్రదర్శింపకుండ నిషేధించుట యవసరము.

—:భాగవతము రెండవసర్వజ్ఞసింగమప్రభువు పాతివెట్టించెనా?:—

మొదటిసర్వజ్ఞసింగభూపతి నిర్దోషియని ప్రైచర్చలన స్పష్టమై నది. రెండవసర్వజ్ఞనృపతి యీదారుణకార్యమును జేసెనా యనువిష యమునుగూడఁ దేల్చవలసియున్నది. ఇతనిజననము క్రీ. శ. ౧౭౦౦ ప్రాంతమని శాసనసాహాయ్యమున శ్రీనాథచరిత్రమునఁ జెప్పియుంటిని. భాగవతారచనాకాలము క్రీ. శ. ౧౭౯౦ ప్రాంతమని ప్రైనివాసితిని. ఆకాలమునకు రెండవసర్వజ్ఞసింగనృపతి జీవించియుండఁడు. అతఁడు తొంబదియేండ్లు జీవించెననుట కాధారములులేవు. ఆతఁ డావయసున నిట్టియకార్యకరణ మొనర్చె ననుటకంటె నమ్మఁదగని విషయ మింకొ కటియుండదు. ఎటుచూచిన నీభాగవతఖననగాథ యసత్యమనియు నసంభవమనియుఁ ఖండితముగాఁ జెప్పవచ్చును.

—పోతన భోగినీదండకమునురచించెనా:?—

పోతనామాత్యుఁడు సర్వజ్ఞసింగమ భూపాలుని నాయకునిగా జేసి యొకవేశ్యావిరహమును వర్ణించు "భోగినీదండకము"ను రచించె ననిచెప్పుదురు. దండకములలోఁ బోతనపేరు లేదు. ఆగ్రంథాంతమున నున్న

"ఉ. పండితకీర్తనీయుఁ డగుబమ్మెరపోతన యాసుధాంశుమా
ర్తాండకులాచలాంబునిధితారకమై విలసిల్ల భోగినీ
దండకము నర్చించె బహుదానవిహర్తకు రావుసింగభూ
మండలభర్తకు న్విమతమానవనాథమదాపహర్తకున్"

అనుపద్యమునుబట్టి యీదండకకర్తృత్వము పోతనకారోపిత మైనది. ఇందుదాహృతుఁ డైనసర్వజ్ఞసింగభూపాలు డు రసార్ణవసుధాకరాది గ్రంథకర్త యగు సింగభూపాలుఁడే యని యనుచున్నారు. అది సత్యమైనచో, నీదండకము పోతనామాత్యరచితము కాదనుట నిశ్చయము. ఆదండకము నాపండితప్రభువు ప్రాయించుకొన లేదనుటకు దండకమునందే యాధారము లున్నవి. ఆదండకమునందలి

సర్వజ్ఞసింగమనాయని తండ్రి కుమారాన్నపోతభూపాలుఁడు; తల్లి పోచమాంబ; తాతసింగమనాయఁడు.

"కుమారాన్నపోతావనీనాథసూనున్ ..... పోచమాంబా ఉదగ్రగర్భసంజాతుఁడై..... రావు సింగఱమానాథపౌత్రిక సమీచీనచేర్లగోత్రాంబుజాతాత్మమిత్రిక సర్వజ్ఞసింగోర్వరాద్యక్షు..... కామినీలోక పాంచాలు డాసింగభూపాలుఁ డాబాల్క".

అనువాక్యములు పైయంశములను ధ్రువపర్చుచున్నవి. సర్వజ్ఞ సింగనామధేయు లిరువురున్నారు.

మొదటి సర్వజ్ఞసింగమనాయని (రసార్ణవసుధాకరకర్త) తల్లి అన్నమాంబ యైనట్లు రసార్ణవసుధాకరము నందలి

శ్లో. అన్నమాంబేతివిఖ్యాతా తస్యాసీ ద్గరణీపతేః
దేవీ శివా శివాశ్వేవ రాజమాళీ ర్మహోజ్వలా॥

అనియెడి శ్లోకమువలనను, రత్నపాంచాలికానాటక గద్యమువలనను దెలియుచున్నది. కావున నీదండకము పోచమాంబాసుతునిపైఁ జెప్పినది. కాని అన్నమాంబ కుమారుఁడైన మొదటి సర్వజ్ఞసింగమనాయని పైఁ జెప్పినది కాదని ఘంటాపథముగాఁ జెప్పవచ్చును.

ఇరువురు సింగభూపాలుర తండ్రిలును అనపోతానాయఁడులే. కాని మొదటి సింగభూపతి తండ్రికిఁ గుమారశబ్దము లేదు. ఉండుట కవకాశములేదు. అదివఱ కేవంశములో ననపోతానాయఁడులేఁడు. అందుచే నీదండకమందలి సింగభూపాలుఁడు రెండవసర్వజ్ఞ సింగమనాయఁడే యని చెప్పనొప్పును. దీని కింకొక యాధార మున్నది. దండకము నందే "వసంతావనీనాథ సంసేవితాంచత్పదాంభోజు" అని సింగ భూపాలుని కొక విశేషణ ముపయోగించినాఁడు. ఈ వసంతావనీనాథుఁడు రెండవసర్వజ్ఞుని రెండవసోదరుఁడు (శ్రీనాథచారిత్రమున నిచ్చిన రావువారి వంశవృక్షమును జూడుఁడు) వసంతనాయఁడనుపేరుగలవారింకొకరు బేతాళరెడ్డి వంశమున లేరు. ఆకాలమున వసంతరాయఁడను బిరుదు రెడ్డిరాజులలో ననవేమారెడ్డికిని ననపోతారెడ్డి తనయుఁడగు కుమారగిరిరెడ్డికిని గలదు. కాని యారెడ్డిరాజులు సింగమనాయని పదాంబుజములను సేవించువారుగా నున్నారనుట కాధారములు

లేవు. కావున నీవసంతావనీనాథుఁడు రెండవసర్వజ్ఞుని సోదరుఁడనుట నిశ్చయము. దీనినిబట్టి భోగనీదండకమునఁ బేర్కొనఁబడిన సింగభూపాలుఁడు మొదటి సింగభూపాలుఁడు కాఁడనియు, రెండవయాతఁడనియు నిస్సంశయముగాఁ జెప్పవచ్చును. సంశయమున కించుకేనియు కవకాశము లేదు.

ఈరెండవ సింగభూపాలుని జననము క్రీ. శ. ౧౪౦౦ సంవత్సరప్రాంత మని శ్రీనాథచరిత్రమున నిర్ణయము చేసియుంటిని. పోతనామాత్యుని జననము ౧౪౫౦ ప్రాంతము. అతని యిరువదియైదవ సంవత్సరమున నీదండకము వ్రాసెననినచో నప్పటికి సింగభూపాలునివయసు డెబ్బదియైదు సంవత్సరము లుండును. అతఁడప్పటికి జీవించియుండెనను కాధారములు లేవు. అట్టి వృద్ధావ్యవసాయం దీతఁ డట్టిశృంగార దండకమును వ్రాయించుకొనియుండఁడు. కావున నీదండకము పోతనామాత్యకృతము కాదు. పోతన జననము ౧౪౫౫ వ సంవత్సరమునకు గెంటినను (అందులకవకాశము లేదు) దండకరచనము నాటికి సింగభూపాలున కేఁబదియేండ్లుండును. అట్టివయసునఁగూడ నీతఁ డానందకము నకుఁ బోత్సాహకర్త కానేరఁడు. కేవల మీదండక కర్తృత్వాపాదనము నకై పోతనజననకాలము నానేకకారణములచే సిద్ధాంతమైన ౧౪౫౫ నుండి యేఁబదియేండ్లు వెనుకకుఁ దటిమి ౧౪౦౦ వ ప్రాంత మని చెప్పుట పొసఁగదు.

వీరేశలింగముపంతులుగారుకూడ మొదట నీదండకము పోతన కృతముకాదని యభిప్రాయపడియు, దానిం జదివినపిమ్మట శైలినిబట్టి యది యాతని కృతమేయని నిశ్చయించి యందలిశైలిం జూపుటకై యాకొందిభాగము నుదాహరించియున్నారు. "కామానలజ్వాలల న్వేఁగి చింతాభరక్రాంతమై యున్న యింతిం బరీక్షించి తన్మాత మాయాపరాభూతజామాతమిథ్యానయోపేత విజ్ఞాతనానావశీకారమంత్రౌషధావ్రాత లోకైక విఖ్యాత వారాంగనాధర్మశిక్షాదిసంఖ్యాత సమ్మోహితానేకరాజన్యసంఘాత వాచాలతాబద్ధనానామహాభూత యేతెంచి కూతున్ బరీక్షించి సీతి న్వివారించి బుద్ధి న్వివేకించి బాలన్ మిళత్తుం తలవ్రాతఫాలన్ గరాంభోజరాజత్కపోల్ సమందోష్ణనిశ్వాసజాలల్

విపర్యస్తసంవ్యానచేలన్ మహాందోళనప్రేంఖితస్వర్ణడోలన్ మృగేంద్రా
వలగ్నన్ దయావృష్టిమగ్నన్ మనోజాగ్నిభగ్నన్ .... విలోకించి
లోనం బరాయత్తమై చిత్తజాతాసిధారాచలచ్చిత్తమై విన్నమై ఖిన్న
మై భిన్నమై యున్నభావంబు భావించి నెయ్యంబు గావించి బాలాజి
తత్వంబు మేలా విచారింప వేలా వినోదింప వేలా వయోధర్మముల్
రిత్తగా బుచ్చ నీవృత్తికి న్మెత్తురే వత్తురే కాముకుల్ డాయగాయంబు
విన్యున్నికాయోపమేయంబు ప్రాయంబు ధారాధర చ్ఛాయ మెన్నేను
పాయంబుల్ విత్తమాయత్తముం జేయుమా రిత్తవారంబు నేరంబుగా
దీవిచారంబు వంశానుచారంబు సంసారసారంబు లాభాధికారంబు"

శైలినిబట్టి కాలనిర్ణయము సేయుట పరిమాద భూయిష్ఠ మని పలుమారులు నేననియున్నాఁడను. అందును విశేషించి యేకగణమాత్రా బద్ధ మగుదండకశైలినిబట్టి కవిని కాలమును నిర్ణయించుట మతిభ్రాంత పరిమాద మని నాయభిప్రాయము. పోతనరచించిన దశమస్కంధ మందలి యకూరదండకమునకును దీనికిని పోలిక లున్నమాట నిజము. ఇది సర్వవిధములఁ బోతనశైలిని బోలియున్నసంగతి కూడ వాస్తవము. మఱియు సప్తమస్కంధమందలి

"మందారమకరంద మాధుర్యమునఁ దేలు
మధుపంబు వోవునే మదనములకు
నిర్మలమందాకినీ వీచికల దోఁగు
రాయంచ సనునె తరంగిణులకు
లలితరసాలపల్లవళాదియై చొక్కు-
కోయిల సేరునే కుటజములకుఁ
బూర్ణేందుచంద్రికాస్ఫురితచకోరకం
బరుగునే సాంద్రనీహారములకు

గీ. నంబుజోదరు దివ్యపాదారవింద
చింతనామృతపానవిశేషమత్త
చిత్తమేరీతి నితరంబుఁ జేరనేర్చు
వినుతగుణశీల మాటలు వేయునేల.

అనుపద్యమందలిభావములే భోగినీదండకమున నీకిందిభాగములోఁ గన్పట్టుచున్నవి.

"నే నామరుఁడైన గౌరీవరుండైన లక్ష్మీశ్వరుండైన వాణీధరుండైన దేవోత్తముండైన నన్యున్ మదింగోరఁగా నొల్లనే యుల్లసత్ఫుల్లమందార రాజన్మరందంబునందంబునన్ గ్రోలుమత్తాళి దుత్తూరమున్ గ్రోలునే, హేమరాజీపరాజీరజోరాజితాకాశ గంగానదీలోలకల్లోలడోలానటద్రాజహంసంబుశైవాలబాల గండూపదీభక్షకక్షుల్లసంకులాసారకాసారమున్ జేరునే మండితాఖండలానీలజీమూతనిర్వృత్తయోధారణద్రావు సారంగి కుంభాంతరాళాంబుపూరంబులద్రావునేమాధవోజ్జాతచూతాంకురస్వాదులీలాలసత్కోకిలేందీబు ర్ఝుల్లీరవక్రూరభల్లాతకీశాఖకున్ బోవునే సింగభూపాలుబాహాపరీరంభసంరంభసంభోగమున్ గోరు యోషాశిరోరత్నమున్ గోరునే నీచసంభోగ మంబా"

ఈరెంటికిని శబ్దసామ్యమంతఁగాలేకపోయినను, భావసామ్యమున్నది. అందుచేఁ బోతనామాత్యుఁ డీదండకమును రచించెనని చెప్పుట తప్పదని కొందఱనుచున్నారు. కాని నాకది యంగీకార్యముగాఁ దోఁచుట లేదు. భోగినీదండకము భాగవతమునకుఁ దరువాత రచించెనని యెవ్వరు ననుటలేదు. "మందారమకరంద" మనుపద్యము నందలిభావములు సంస్కృతభాగవతమున లేవు. ఈదండకములోని భావములను బోతన శృంగారమునుండి భక్తిరసమునకు మార్చి తనభాగవతమున వ్రాసియుండెనని చెప్పవలసియున్నది. భక్తిశృంగారములు రెండిటికిఁ బ్రేమయే ప్రధానము. కావునఁ బోతనామాత్యుఁ డీదండకమునుండి యీభావములను గ్రహించిభక్తిరసమును బోధించుటకై వ్రాసియుండును, భాగవతమందలిశ్రీకృష్ణలీలలలో నీభావమే యిమిడియున్నది. కాని పోతనామాత్యుఁడీభావములను గ్రహించి నాడన్నంతమాత్రమున దండక మాతఁడు రచించెనని నిశ్చయింపరాదు. అది యెవరి రచనమైనను దానియందలి స్వారస్యమును గ్రహించి తనగ్రంథమునఁ జేర్చుకొనియెనని చెప్పవచ్చును. కావున నీభావసామాన్యమునుబట్టి యీదండకకర్త పోతనయని ధ్రువపడదు. పోతనామాత్యునకును నీదండకకర్తకును గూడ పాలకురికిసోమనాథునిబసవపురాణతృతీయాశ్వాసమందలి యీక్రిందిపద్యము లాధారములని న్యాయభిప్రాయము.

"క్షీరాబ్ధిలోపలఁ గ్రీడించుహంస
గోరుతే పడియలనీరు దాఁగవంగ ?
జూతఫలంబులు చుంబించుచిలుక
భ్రాంతి బూరుగుమానిపండ్లు గర్ణోనె ?
రాకామలజ్యోత్స్నఁ దాఁగుచకోర
మూకాంక్ష సేయునే చీఁకటిఁదాఁగ ?
విరిదమ్మివాసన విహరించుతేటి
పరిగొని సుడియునే బబ్బిలితరుల ?

ఈభావములకుదండకకర్తమెఱుఁగువెట్టి తనదండకమునఁబ్రకాశింపఁజేసినాఁడు. అందుపైఁ బోతనామాత్యుఁడాభావములకేవన్నెవెట్టి తనసస్తమస్కంధమున వెలయింపఁజేసినాఁడు.

శైలినిబట్టి యీదండకను పోతనదని శ్రీవీరేశలింగముపంతులుగారు నిర్ణయించియున్నారు. ఆనండకమందలి కొన్నివాక్యములను బైని వ్రాసియున్నాఁడను. ఈక్రిందిదండకభాగమును బరికింపుఁడు.

"సుస్నాతయై ధౌతపట్టాంబరం బొప్పుగాఁ గట్టి బంగారుటందెల్ల క్కణీఘంటికాకాంచిమానిక్యపుం గంకణా లుగరంబు ల్మణీహారముల్ ముత్యపున్నత్తు నాసామణీరత్నముం గర్ణభూషాళిముక్తాలలామంబు సూర్యేందుభూషావిశేషంబులున్ లోనుగాఁగల్గు నాత్మీయదివ్యాంబరాలంకృతిస్తోమమెల్లం జొకాటంబుగాఁ దాల్చి మేల్సున్నపున్ భూతిముభ్యంబునం గుంకుమంబు జగాజంపుబొట్టించి బంగారుటందెల్ రవాళింపఁ గాలాహిరీతింజడారేఖ మూగాడ లేగొనుజవ్వాడఁ గ్రొవ్వాడిచూపుల్ మదుల్గాడ బల్గబ్బిచన్గుబ్బలన్ హారముల్ నట్టువల్ దొక్కఁ బంగారపుం బైటు జీరాడ సొన్నా నిగారంపుశాల్కేల్ ముసుం గందమై రంగులు ప్పొంగ నెమ్మేనిజవ్వాదిదావు ల్లెలంగంగ భూషాపథల్ దిక్కులం చిక్కటిల్లంగ గ్రొక్కారెక్కిరుంగోయనన్ భూమికేతెంచు రంభావధూరత్నమో నాగ ముస్తాదు జెన్నారగా దీరుగా జగ్గుముగ్గుల్నిగారింపగా మందయానంబుతో నొక్కపూఁబోడికైదండఁ గైకొంచు.

"శయ్యపైఁజేసి కూర్చుండి హస్తారవిందంబు పైఁజేర్చి కోపింపనో నామనంబెల్ల శోధింపనో నవ్వుటాల న్వినోదింపనో యోరూపరేఖాళి

శాంకోపమా కోపమా యొక్కమూఁడితే నేరమా నేరమా చిన్నమై నట్లువర్తింపఁగా జాలమా జాలమా సుందరాకారఁ గానంబు నిస్సార ముగా సామమా యీచమత్కారమా...

"దళ్కవజ్రాలకంబాలు బంగారపు న్నిల్వుట్టద్దాలు మిన్నాప నల్ చిత్రపుంజిత్రపుంబొమ్మలుక్ దావుతాచందువాలందుఁ బూఁబొ నువుల్ పచ్చరాతోరణంబుల్ జగామత్యపుం జప్పరంబుల్ హారం గైనమానిక్యసింహాసనంబుల్ పదార్వన్నెబంగారపుందల్పులుక్ ద్వార బంధంబులుం బొల్పుగా సర్వతస్థాపితోద్యన్మణీథాగధగ్యంబులున్ ధైగ ధిగ్యంబులున్ నైగనిగ్యంబులున్ జాకచక్యంబులున్ వియ్యమందంగనం దొప్పుగాధారుణీనాయకుల్ గాయకుల్ వైణికుల్ దివ్యపౌరాణికుల్ సత్క వుల్ వేదవేదాంగవిత్పుంగవుల్ మంత్రిచంద్రుల్ బుధేంద్రుల్ మహాసూరు లేకాంగవీరుల్ పరీహాసకుల్ మాగధుల్ వందివైతాళికుల్ గొల్వఁగా థక్కతైధిక్కతై తద్దినాంతక్క తెయ్యంచు రంభాదిజంభారికుంభీంద్ర కుంభద్వయీసన్నిభోరోజకుంభాసదృగ్వారమత్తేభయానామణుల్ నా ట్యముల్ సల్పఁగా..."

"భల్లాణదండకము"

ఈదండకమును భోగినీదండకము నొక్కపోలికలో నున్నదని నాయభిప్రాయము. ఇంకను నిట్టిదండకములను గొన్నిటిఁజూపవచ్చును. శబ్దాలంకారమునుగూర్చ సమర్థుఁడైన యేకవియైనను నిట్టిదండకమును వ్రాయఁగలడనియు దంకశైలినిబట్టి కవిని నిర్ణయింపరాదనియుఁ దలం చుచున్నాఁడను. రెండవ సర్వజ్ఞసింగ భూపాలుని యాస్థానమున నాపాటి సామర్థ్యము గలకవి యెవ్వరైన నుండినేమోయనియు నాతఁ డీదండక మును రచించెనేమోయనియుఁ దోచుచున్నది.

రెండవ సర్వజ్ఞసింగభూపాలునితో సమకాలికుఁడై శ్రీనాథమహా కవిశిష్యుఁడైన దగ్గుబల్లి దుగ్గనకవి రచించిన దండకము పోతనామా త్యుని యకూరిదండకమును బోలియున్నది. పరికింపుఁడు. ఆ దండక మందలి కొంతభాగము నిట నిచ్చెదను. ఇతఁడు పోతనకుఁ బూర్వుఁడు.

"..... ప్రపంచంబు నీవొక్కఁడుం దక్క వేఱొక్కఁ డెవ్వాఁ డు సృష్టింప పాలింప మాయింప శక్తుండు భక్తానురక్తా చతుర్వక్త్ర నిన్నున్ సదా యజ్ఞతేందుర్ సదాభ్యస్తసందుర్ సదాచారయుక్తుల్

సదాయోగసక్తుల్ సదాసత్యవాదుల్ సదాబ్రహ్మవేదుల్ దయాధర్మ శీలుర్ తపోజ్ఞానలోలుర్ సదా సన్నిధిగానలే రట్టి నీ విష్ణు మాకుం బ్రసన్నుండవై తప్తహేమప్రభాభాసమాకాంగవర్ణంబుఁ గోటీరదీవ్య చ్చతుర్బాహ్యకంబుఁ బ్రసజ్జాచతుష్కాది తామ్రాయవరంబు... ...".

కొఱవి గోపరాజ కృతసింహాసనద్వాత్రింశికలో నొక నిరోష్ఠ్య దండకము ముక్తపదగ్రస్తాలంకారముతోఁ గూడినది కలదు. పోతనకని త్వమునకును గోపరాజుకవిత్వమునకును బోలికలుకలవని గోపరాజుచరి త్రమున వ్రాసియుంటిని. ఈదండకము నిరోష్ఠ్యము గాదేని పోతన యకూర్చిరదండకమును బోలియుండును. గోపరాజకవిపెదతాత కుమా రులు రెండవసర్వజ్ఞునికడ మంత్రులు. ఆపరిచయముచే నాతఁడా యా స్థానమునకువచ్చి భోగినీదండకమును రచియించె ననుకొనుట కవకాశ మున్నది.

ఎట్లయిన భోగినీదండకమును పోతనామాత్యుఁడు రచింపలేదని నిర్ధారణముచేయుట్కకై శ్రమపడుట నాయుద్దేశముకాదు. ఆదండకము ను రచించె ననినంతమాత్రమున నాతని స్వభావమునకుఁ గళంకము రాదు. యౌవనమునఁ బ్రభుప్రోత్సాహముచే నట్టిదండకము నాతఁడు చేసెననిన నందు దోషములేదు. ఈదండకమునకు నాయకుఁడు రెండవ సర్వజ్ఞుడనుట నిశ్చయము. ఆకాలమున నెందఱో ప్రభువులు మంత్రులు వేశ్యాలంపటత్వము దోషముగాఁ దలంపలేదు సరికదా గౌరవముగా భావించుచుండిరని మన కనేక కావ్యములవలనఁ దెలియుచున్నది. అది దోషమేయగునేని, యాసింగమప్రభువును దానినుండి తప్పింపలేము. కాల మంగీకరించెనేని యాదండకకర్త మఱియొకఁడు గన్పడకుండెనేని పోతనామాత్యుఁడా దండకమును రచించెనని నిర్ణయించుటకును నేను సందేహింపను.

రెండవ సర్వజ్ఞసింగమనాయఁడు పదియవతరము వాఁడని యం గీకరించినచో నాతఁడును బోతనయు సమవయస్కులై యాదండకము ను బోతనయే రెండవసర్వజ్ఞసింగమనాయకునిపై రచించెనని నిర్ణయిం చుటకుఁ గాల మాటంకము చేయదు. కాని యాతఁడు పదియవతరము వాఁడనుట పొసఁగకున్నది. ఎట్లయిన నీదండకమునకుఁ బోతనను కర్త గాఁజేయుట తప్పనిపని యగునేని సర్వజ్ఞుని జననము నయిదు లేక పది

సంవత్సరములు ముందునకుఁ దెచ్చి పోతన జననము నయిదు లేక పదిసంవత్సరములు వెనుకకు గొంటినచో నీసింగభూపాలున కఱువది లేక యేబదేండ్ల వయసునను బోతన కిరువదేండ్లవయసునను నీదండక ముత్పన్నమయ్యె నని తేలును. అది యొకపద్యములో నస్వాభావికమై ననునొకపద్యములో స్వాభావికము కావచ్చును. ఇంతకంటె దీనిని సమన్వయముచేయుటకు వేఱుమార్గము లేదు. భోగినీదండకకర్త పోతన యని యంగీకరించినను భాగవతఖననకథ యసత్యమే కాని నిజము కాదు. ఇందులకు హేతువులను బైనిజూపియే యున్నాఁడను.

—:వీరభద్రవిజయము పోతన రచించినదేనా:—

వీరభద్రవిజయము నాలుగాశ్వాసములు కలది. గద్యనుబట్టి యును గృతికర్తవంశాభివర్ణమునుబట్టియును సింగన్నభము పోతనామాత్య రచన మని స్పష్టమగుచున్నది. ఈగ్రంథ మందిచ్చినపోతనామాత్యుని వంశ వృక్షమిది:—



కేసనభార్య యైనలక్కమ్మతండ్రిపేరు మంచి. తల్లిపేరుమాచము. అన్నగారిపేరు గోపన. భాగవతమున నిచ్చినవంశవృక్షమునకును దీని కిని భేదములేదు. భాగవతమున పినతాతపెదతాతలను బినతండ్రిను బేర్కొనలేదు. ఇది పరిశ్రమగ్రంథమగుటఁ దీనియందు వారినిజెప్పియుం డును. ఇంతియే భేదము. వీరభద్రవిజయరచనమునాఁటికిఁ దండ్రిజీవించి యున్న ట్లీక్రిందిపద్యమువలనఁ దెలియుచున్నది.

ఉ. భూసురవంద్యునిన్ సుగుణభూషణు నాశ్రితకల్పవృక్షమున్
దాసజనప్రపన్ను శివతత్త్వమనోరథకౌతుకోన్నతున్
కేసనమంత్రి సత్యనిధిఁ గీర్తివిశాలుఁ జిరాయురున్నతున్
జేసి యుమామహేశ్వరులు చెన్నుగఁ గాతురు గాక సత్కృపన్.

ఈపద్యమునఁ దల్లినిఁ జేర్పకపోవుటచే నప్పటికిఁ దల్లి స్వర్గమునుజేరె నేమో యని సంశయము కలుగుచున్నది. కాని నిశ్చయముగాఁ జెప్ప లేము.

భాగవతమున "సహజపాండిత్య" యనివాసికొనినను, వీరభద్ర విజయమున "జనకశిక్షితవిహితాధ్యాయనుండన్నై"యని చెప్పకొనినం దునలనఁ బ్రథమమునఁ దండ్రియొద్దనే విద్యాభ్యాసముచేసి కొంతవఱకు జ్ఞానమును సంపాదించి పిదప స్వయంకృషివలనఁ బండితుఁడై భాగవత ము నాంధ్రీకరించియుండు నని తలంపవలసియున్నది.

పోతనామాత్యున కివటూరి సోమనాథుఁడు గురువైనట్లు వీరభ ద్రవిజయమునఁ జెప్పకొనియున్నాఁడు. ఆఱ్ఱపు పేరయలింగకవి తనకు సోమనాథుని మనుమఁడైన యివటూరి పెదబొరాపనారాధ్యుఁడు గురు వైనట్లును, కేసకవి మల్లకవులు పెదరామనారాధ్యుని కుమారుఁడు పర్వతాలు గురువైనట్లును చెప్పకొనియుండుటచేత బమ్మెరవారి కివటూరి వారు మొదటినుండియు గురువులైనట్లును శైవమతమును బమ్మెరవారు వారివలననే గ్రహించినట్లును నూహింపఁదగియున్నది. పేరయలింగ మునకు గురువైన సోమనాథుని తాతయగు సోమనాథుఁడే పోతనకు గురువైనట్లూహించి వైవంశవృక్షమును గనుపఱచితిని.

సోమనాథుఁడు తనశిష్యుఁడైన పోతనను బిలిచి
"వింతపండువుబోలెను వీరభద్ర
విజయ మెల్లను వినఁ గడువేడ్క యయ్యె
నది దెలుంగున రచియింపు మభిమతముగ.

ఆ. పిన్నవాఁడ ననియు బెక్కు-సంస్కృతులను
వినినివాఁడ ననియు నెఱపు మీఱు
మత్ప్రసాదదివ్యమహిమచే నెంతైన
కవిత చెప్ప లావు గలదు నీకు

వ. అదియునుంగాక వీరభద్రేశ్వర ప్రసాదంబుఁ గలదు. కావున వాయుపురాణసారం బగు నీకథావృత్తాంతంబంతయు దెలుంగున రచియింపు"మని యానతిచ్చినట్లు పోతన వ్రాసియుండుటచే వీరభద్ర విజయమునాఁటి కాతఁడు పిన్నవాఁడనియు విశేష గ్రంథపరిచయము లేనివాఁడనియు స్పష్ట మగుచున్నది. అప్పటికి భాగవతమును రచియించియుండలేదు. వీరభద్రవిజయమున "కుమ్మరి గుండయ్య, మడియూలు మాచిరాజు మొదలగు వీరశైవులను స్మరించియుండుటనుబట్టి భాగవతమును రచించువఱకును నీతఁడు శైవమతాభిమానియై యుండెననియుఁ బిమ్మట శివకేశవులయందు సమానబుద్ధిగలవాఁడయ్యె ననియు స్పష్ట మగుచున్నది.

ఈక్రిందిపద్యమునుబట్టి భాగవతరచనానంతరమున వీరభద్రవిజయమును రచించినట్లు గన్పట్టుచున్నది. కాని యది సత్యము కాదు.

ఉ. భాగవతప్రబంధ మతిభాసురత నర్చియించి దఱుచు
వ్యాఘకథాప్రసంగమున నల్పవచస్కుఁడ నైతి తన్నిమి
త్తాగతవక్ర్తదోషపరిహారముకై యభినైకశైవశా
స్త్రాగమవీరభద్రవిజయంబు రచించెద వేడ్క నామదిన్.

ఈపద్యము కొన్ని తాళపత్రప్రతులలో మాత్రమే కలదు. విలేఖకులెవరో యీపద్యమును రచియించి యందుఁ జేర్చియుందురు. కావున నీపద్యమును విడిచివేసి పోతనామాత్యుఁడే వీరభద్రవిజయకర్త యని

యు భాగవతమునకు ముందు దీనిని రచియించెననియు నిశ్చయింపవఁచి యున్నది.

ఇప్పుడు ముద్రితమై యున్నవీరభద్రవిజయమందలి నాల్గవయా శ్వాసము పోతనామాత్యనిరచితము కాదనియు నెవరోరచియించినభా గము నిండెవ్వరో జేర్చిరనియు శ్రీమానవిల్లిరామకృష్ణకవిగారు భారతి పత్రికలో (రక్తాక్షి-ఆషాఢము-పుష్పాంజలి) నీక్రిందివిధముగా వ్రాసి యున్నారు. "నాల్గవయాశ్వాసములోనిపద్యములు కొంచెము నీరసము లుగా నున్నవి. ఇది యేమనియాలోచించుచుండ వీరభద్రవిజయము తాటియాకులపత్రియొకటి లభించె. దానిఁ బరికించిచూడ నాల్గవయా శ్వాసము ముద్రితపాఠమున కంటె సర్వదా భిన్నమయి శివపార్వతీకై లాసవిహారవర్ణనమును కుమారజననమును దారకాసురసంహారమును జెలుపుకథాభాగము విస్తరించు నదిగా నున్నది. నూతనముగా లభిం చిన యీభాగమునను పూర్వాశ్వాసములలోవలెనే మహాస్రులకు వాయు దేవుఁడీకథ చెప్పినట్లున్నది. ఆశ్వాసాంతమునఁ గొన్నిపద్యములు లే నందున నీభాగము పోతనకృతమగునా కాదా యనునంశము స్పష్టము గాఁ జెప్పుటకు వీలులేకపోయినను, గవిత్వధోరణి ననుసరించియుఁ గథా నుస్యూతత్వమును జూచియు నిది పైమూఁడాశ్వాసములకు సంబంధించి యేకకవికృతమని తోఁచుచున్నది. ముద్రితమగుభాగము పరకవిపూరిత మగుటచేఁ గాఁబోలు నుత్పలమాలతోఁ బ్రారంభింపఁబడియె. ఇట్లిప్పుడు లభించినభాగములోనుండి కొన్నిపద్యము లుదాహరించుచున్నారము."

శ్రీకవిగారియొద్దనున్న తాళపత్రిప్రతిని నేను జూచుటతటస్థింప లేదు. ముద్రితప్రతిలోనినాల్గవయాశ్వాసమునకుబదులుగా నీతాళపత్ర ప్రతియందున్న గ్రంథము నాల్గవయాశ్వాసముగా నుండఁదగుననియు ముద్రితప్రతియందలి నాల్గవయాశ్వాస మైదవయాశ్వాసముగాఁదగున నియు నిశ్చయింపవలసియున్నది. అట్లుకాదేని గ్రంథమునకు వీరభద్ర విజయ మనుపేరు సార్థకముగాక పోఁగా గుమారసంభవమని పేరుపెట్ట వలసియుండును. ముద్రితప్రతియందలి నాల్గవయాశ్వాసమును దీసివైచి నచోఁ దక్కినగ్రంథములో వీరభద్రప్రశంసయే యుండదు. ముద్రిత

పరితి నాల్గవయాశ్వాసములోనిపద్యములు నీరసములుగా నున్నవని శ్రీ కవిగారనుచున్నారు. కాని నాకట్లు తోఁచుటలేదు. భాగవతములోని కవిత్వమునుబట్టి చూచినప్పు డిది కొంత నీరసముగాఁ గనుపట్టినను, వీర భద్రవిజయమందలి తక్కినభాగములతోఁ బోల్చిచూచినప్పు డిది నీరస ముగాఁ గాన్పింపదు. ఈనాల్గవయాశ్వాసమునందలి పద్యములతో భాగ వతమందలిపద్యములకుఁ బోలికకలదు. ఒక్కపద్యము నుదాహరించె దను.

క. పాపఁబని చింతింపక
పాపాత్ముని దక్షుఁ గూడి మతిమాలి వెసం
బాపపుఁజన్నముఁ జూచిన
పాపాత్ముల కింత వలఁదె పాపము ధరణిన్.

వీరభద్రవిజయము.

క. పాపాత్ముల పాపంబులఁ
బాపంగాఁ జాలునట్టి పద్మాక్షునిపైఁ
బాపము గలదని నుడివిన
పాపాత్ముని పాపమునకుఁ బారము గలదే.

భాగవతము.

ఈనాల్గవయాశ్వాసమందలి వీరభద్రిదండకమునకును భాగవత మందలి యకూరిదండకమునకును సామ్యమున్నది. కేవలమీసామ్య మునుబట్టి యీనాల్గవయాశ్వాసమును బోతనరచించెనని చెప్పఁజాలము. కాని యీశ్వాసాంతగద్యము పోతనదని చెప్పుచున్నది కావున నీసామ్య మాకర్తృత్వమును సాధించుటకొక బలవత్తరమైన కారణమగుచున్నది. ప్రథమాశ్వాసమున దక్షయాగకథఁజెప్పి నాల్గవయాశ్వాసమందు మరల దక్షయాగకథ నుడువుటచే, నీయీశ్వాసము పోతనది కాదని శ్రీరామ కృష్ణకవిగారు వ్రాసినారు. కాని యందు సత్యములేదు. దక్షుఁడు రెండు మారులు యజ్ఞముచేసినాఁడు. మొదటియజ్ఞకాలమున నీశ్వరునిభార్య దాక్షాయణి గౌరి. ఆమె యీయజ్ఞవాటికయం దాతనువునువీడి పిమ్మట పార్వతిగా జన్మించినది. ఆయజ్ఞమున వీరభద్రుఁడు జన్మింపలేదు. శివుఁ

డూనాఁడు దక్షునకు శాపం బిచ్చుటతోఁ దనకోపము నుపసంహరించు కొనినాఁడు.

మ. పుడమిన్ రాజ్యముఁ గోలుపోయి తగ నేడ్పుం బొంది శోకించున
జ్జడధీ (శాత్మఁజు) శాంతకుఁ డైనయిందునిని కిన్ జన్మించి రోషాం
బుధిం
బడ నైవస్వతమన్వనాఁడు ముదమొప్పన్ రాజ్యముం జేయఁగాఁ
గడతేర్చు న్నని పాపదక్షునకు వేగన్ శాపమిచ్చెన్ వడిన్".

ఈశాపానుసారముగా దక్షుఁడు వైవస్వతమన్వంతరమున జన్మించి నట్లు నాల్గవయాశ్వాసమందలి యీక్రిందిపద్యమువలనఁ దెలియ వచ్చి నది.

క. మఱి నైవస్వతమన్వం
తరమున నొకకాలమందు దక్షుఁడ దక్షుం
డురుతర పాపవిచక్షుఁడు
పరఁగన్ జన్మించె ఘోరపాపాత్మకుఁడై.

మొదటి యజ్ఞవృత్తాంతమును శివునకుఁ దెల్పినది నారదుఁడు. ఈరెం డవ యజ్ఞకథను దెలిపినవాఁడు దధీచి. ఈరెండవ యజ్ఞధ్వంసమున కై యీశ్వరుఁడు వీరభద్రుని సృష్టించినాఁడు. యజ్ఞము ధ్వంసమైనది. దక్షుఁడు చచ్చిబ్రతికినాఁడు. ఈయజ్ఞకథలోఁ బార్వతి సంబంధము లేదు.

ఈగ్రంథమున నీయజ్ఞద్వ్యయకథ యెందులకుఁ గల్పితమైనదో చెప్పఁజాలము. పరమేశ్వరునికుమారులలో వీరభద్రునికంటె గుమారస్వామి పెద్దవాఁడు. అతఁడు పార్వతీనందనుఁడు. మొదటియజ్ఞములోనే వీరభద్రుఁడు జన్మించియున్నచో నాతనికిఁ గుమారస్వామి తమ్ముఁడగును గాని యన్న కాఁజాలఁడు. ఈవ్యత్యాసమును దొలఁగించుట కొఱ కిరెండవయజ్ఞగాథ కల్పితమయ్యెనేమో. ఈయజ్ఞద్వ్యయకథ బ్రహ్మ పురాణములోఁగూడ నిక్షేపయున్నది. ఈగ్రంథకర్త యాపురాణము ననుసరించి యుండును.

భాగవతకవిత్వమునకు వీరభద్రవిజయకవిత్వము చాలదీసికట్టు గానున్నది. ఇదిపోతనకుఁ బ్రాఁక్యకవిత్వమగుటచే నిట్లున్నదని యనుకొనవచ్చును.

మాబంధువులును మిత్రులునగు కవిరాజహంస శ్రీబాలాంత్రపు వేంకటరావుగారు వీరభద్రవిజయము పోతనామాత్యకృతము కాదనియు దీనిని కేసకవి మల్లకవులు రచియించి, పోతనపేరుపెట్టిరనియు వారు చేసిన దాఁక్షాయణీపరిణయమును దామురచదివియుంటిమనియు, నీగ్రంథద్వయము నొక్కశైలిలో నున్నదనియుఁ బోతనకవిత్వశైలికిని వీరభద్రవిజయశైలికిని జాలభేదముకలదనియు నాతోఁజెప్పియుండిరి. దాక్షాయణీ పరిణయము నాకులభింపలేదు. అందుచే నావిషయమున నేనేమియు వ్రాయఁజాలనైతిని.

—: పోతనామాత్యుఁడు భాగవతమునెంతవఱకురచించెను :—

పోతనామాత్యుఁడు భాగవతమును బూర్తిగనే రచియించెననియు నేకారణముచేనైననేమి యదికొంత శిథిలముగాఁగా గంగయ సింగయ నారయలు పూరించిరనియు, నొకకథకలదు. ఇదియే లోకమున వ్యాప్తినందినది. దాని నటుండనిండు దశమస్కంధమునం దుత్తరభాగమున రుక్మిణితో విరసోక్తులాడుటవఱకే పోతన రచియించెననియు, నప్పటికాతనికిఁ గాలమాసన్నముకాఁగా నంతటితోనది యాగిపోయెననియు, నాతనియనంతరమున వెలిగందలనారయ దానినిఁబూరించెనని యొక వాదమున్నది. ఇందే సత్యమున్నదని నాయభిప్రాయము. వెలిగందల నారయ పోతనామాత్యుని శిష్యుఁడు.

భాగవతమును బోతనామాత్యుఁడు పూర్తిగరచియింపలేదనియు, గజేంద్రమోక్షము, వామనచరిత్ర, ప్రహ్లాదచరిత్రము, అంబరీషోపాఖ్యానము, ధ్రువోపాఖ్యానము, శ్రీకృష్ణలీలలు మొదలుగాభక్తిరసప్రధానములగు కథలనుమాత్రమే రచియించెననియుఁ దక్కినభాగములనితరులుపూరించి పోతనపేరుపెట్టిరనియు నింకనొకవాదమున్నది. ఈవాదము నాకు రుచింపలేదు. భక్తిరసావేశముచేఁ దన్మయుఁడైనయామహాభక్తుఁడాయాకథపట్టులను రచించినపద్యము లమృతగుళికలవలెనుండి మనలనుగూడఁ

దన్మయులనుగాఁ జేయుచుండుటవలనను, దక్కినకథపట్టుల యందట్టి తన్మయత్వము గలుగకపోవుటచే నంతరసవంతముగాఁ గన్పడకపోవుటయుఁ జూచి కొందఱీవాదమును జేయ మొదలిడిరని నాయూహ. భాగవతపురాణాంధ్రీకరణభాగ్యము తనకు లభించినదని పోతన మొదటఁ జెప్పియున్నాఁడు. ఆతఁడు భాగవతపురాణమును బూర్తిగాఁ దెలుఁగుఁ జేయ సంకల్పించి నాఁడు కాని, నడుమ నడుమ కథలను మాత్రమే వ్రాయఁదలపెట్టలేదు. (పైనివ్రాసిన పద్యములనుజూడుఁడు.)

పోతనామాత్యుఁడు షష్ఠస్కంధమును, నేకాదశద్వాదశస్కంధములను వ్రాయలేదనియు, నందుచేతనే పోతన కిరువది ముప్పదియేండ్లతరువాతనున్న హరిభట్టు, షష్ఠస్కంధమును, నేకాదశద్వాదశస్కంధములను రచియించియున్నాఁడనియు, కవులషష్ఠముకూడ షష్ఠస్కంధమును, సంజీవరాయఁడనుకవియేకాదశస్కంధమును జేసియుండునని యుఁ గొందఱనుచున్నారు. పోతనామాత్యుఁడు ఏకాదశద్వాదశస్కంధములను రచింపలేదనియే నాయుద్దేశము. అవిశిథిలములయ్యెనని కొంద ఱందురు కాని నాకది విశ్వసనీయముగాఁ దోఁచుటలేదు. నారయకవిత్వము రసవంతముగా లేదనియూ భాగమును హరిభట్టు మొదలగువారు మరల రచియించియుందురు. షష్ఠస్కంధమును పోతన రచింపలేదని నిశ్చయముగాఁ జెప్పఁజాలము. నడుమ నాస్కంధము నాతఁడేలవిడిచి పెట్టును? అది శిథిలమైనదనుటయే లెస్స.

కూచిమంచి తిమ్మకవి చెప్పినట్లు ర, ఱ, లకు మైత్రికల్పించిన పద్యములు పోతనవి కావనియే నిశ్చయింపనచ్చును. ఎచ్చటనైనఁ బ్రమాదవశమున నాలుగు మూఁడుశబ్దములనున్నను నవిభక్తిప్రమాదములచేఁ గలిగినవి కానియుద్దేశపూర్వకముగనుపయోగించినవై యుండవు.

—:పోతన నారాయణశతకమును రచించెనా?:—

"నారాయణా" యను మకుటముతో 103 మత్తేభశార్దూల వృత్తములుగల యొకశతకమును బోతనామాత్యుఁడు రచియించెనని ప్రతీతికలదు. శ్రీవంగూరి సుబ్బారావుగారిశతకమును ముద్రింపించిరి. ఈశతకము పోతనామాత్యునిది కాదని కడపమండలవాసులుప్రతిఘటిం

చిరి. ఈవిషయమున వాదోపవాదములు పెక్కులుజరిగినవి. వానినన్నిటి నిట ప్రస్తావించుట యనావశ్యకము. శతకాంతమునఁ గవిపేరుదాహరించు సద్యమొకటియుండుట చాలశతకములయందుఁగలదు. ఈశతకము నందట్టిపద్యములేదు. భాగవతమునందలి గద్యవంటి గద్య మీశతకాంతమున నున్నది. శతకాంతములయందుఁ బద్యముఁగాకుండ గద్యలను వ్రాసిన శతకము లున్నవని వానినుదాహరించుచు సుబ్బారావుగారీగద్యను బోతనామాత్యుఁడే రచియించెనని నిర్ణయించినారు. ఈగద్య తాళపత్రప్రతులలో లేదనియు, రెండుకాగితపు ప్రతులలో గ్రంథమంతయువ్రాయఁబడిన సిరాలోఁగాక వేఱుసిరాలో నున్నదనియు, శ్రీనాగేశ్వరరావుపంతులుగారు పీఠికలో వ్రాసియున్నారు. గద్యలు వ్రాసినశతకము లేవేని కొన్నియుండిన నుండుఁగాక! సంశయరాహిత్యముగా నీగద్యను బోతనామాత్యుఁడే వ్రాసినట్లుధారములేదు. కావునను, సాధారణసూత్రము ననువర్తింపక విశేషసూత్రముచే సమర్థింపవలసి వచ్చినది కావునను నీగద్యను వదలివైచి కవిని నిర్ణయింపవలసియున్నది.

—:శతకమందలి ౯౨ వ పద్యములో:—

మ. అపరాధంబులు నిన్ను నమ్మి వినుమే నాజన్మపర్యంతముఁ
బ్రపరీతంబుగఁ జేసినాఁడ నిఁక నీవేదిక్కు నాలోనికిన్
గపటం బింతయు లేక దండధరుకున్ గట్టిక రక్షింపుమీ
కృపకుం బాత్రుఁడనయ్య ధర్మపురి లక్ష్మీనాథ నారాయణా!

అని ధర్మపురి లక్ష్మీనారాయణస్వామిని బేరొక్కనియున్నాఁడు. ధర్మపురి నైజామురాష్ట్రములోనిది. సుప్రసిద్ధమైన పుణ్యక్షేత్రము గాతమీ నదీతీరము. అగ్రహారమున నున్న నృసింహస్వామిపై శేషప్పయనుకవి యొక సీసపద్య శతకమును వ్రాసియున్నాఁడు. అచ్చట లక్ష్మీనారాయణాలయముకూడ నున్నదని శ్రీనాగేశ్వరరావుపంతులుగారు వ్రాసియున్నారు. పోతనివాసమైన యోరుగల్లునకిది సమీపమందురు. అందుచేఁ బోతన యీ శతకకర్తయని యూహింప ననువగుచున్నది. కాని పోతన ధర్మపురినివాసుఁడనుట కాధారములు లేవు. ఆతని నివాసములు బమ్మెర, ఓరుగల్లు అని మాత్రమే యిదివఱ కనుకొనుచున్నా

రు. ధర్మపురినివాసుఁడైన మఱియొకకవియైన దీనిని రచింపఁగూడదా యని యనుమానమును గలుగుచున్నది. భాగవతమునకు బీజము లీశతకమునందున్న వనియు నీ బీజములనే భాగవతమున విస్తరించి రచించెననియు సుబ్బారావుగారు వ్రాసిరి. కాని యది శతకకర్తను నిర్ణయించుటకుఁ దగిన యాధారముకాదు. భాగవతమును జదివిన యే కవియైనను నందలి భావములను సంశ్లేషించి యీ శతకమును వ్రాసి యుండవచ్చు ననుట కవకాశమున్నది. నారాయణశతకమును రచించి తిననిచెప్పినకవి యెవ్వఁడైన నుండెనేమోయని పరిశీలించి చూచితిని గాని యింతవఱకు నాకట్టికవి స్ఫురింపలేదు. ముందుఁ గన్పడెనేని విమర్శించి యర్హుఁడైనచో నాతని కీకర్తృత్వము సీయవచ్చును.

అంతవఱకు నీశతకమును గవిపేరుతెలియనిశతకములలోఁ జేర్చుట మంచిదని నాయభిప్రాయము.

—:పోతన కవిత్వగుణము:—

పోతన కవిత్వమందలి యాధిక్యమును వర్ణించి చెప్పలేను. ఏకవి తయందును గానని మాధుర్య మీతనికవితయందుఁ బొంగి పొరలు చుండును. భాగవతమునందు భక్తిని వేదాంతమును బ్రిబోధించుకథలు విశేషముగాఁగలవు. ఈరెండును బొత్తకుని హృదయమున దృఢముగ నాటుకొనునట్లు చేయుటలో నీ మహాకవి కడునేర్పరి. అందులకుఁగావ లసిన పదజాల మీతని కవితయందు సహజముగా వచ్చిపడినది.

ఈతని కవిత్వము నందొక ప్రత్యేకలక్షణమున్నది. పద్యపాదాంతము సామాన్యముగా పదమధ్యమున నుండదు. అట్లే యతిస్థానము గూడ పదమధ్యమున నుండక సామాన్యముగాఁ బదాదియందుండును. మఱియు నంత్యనియమము నీకపి యెక్కువగాఁ బాటించుచుండును. ఈలక్షణములనుబట్టి యెవరైన పద్యమును జదివినప్పుడిది పోతన కవి త్వమని హృదయమునకు స్ఫురించుచుండును. పరిజ్ఞాసురీణులగు మహా కవు లెందఱో యున్నారు కాని యీలక్షణములలోఁ బోతన ననుకరించినవారులేరు

ఈకవి కవిత్వగుణమును భాగవతపీఠికాకారులు మువ్వురును జాలగఁ బ్రశంసించియున్నారు. అందు నాగపూడి కుప్పస్వామయ్య గారి వాక్యముల నిట నుదాహరించి తృప్తిఁ జెందెదను. "పోతనామాత్యుని శైలినిగూర్చి యెంతేని వ్రాయఁదగియున్నను బీఠికావిస్తరభయమున నింతకంటె నిట విపులముగాఁ బర్పింపనయితి కాదాయె. ఇమ్మహాకవి పదలాలిత్యమును, రచనాసౌకుమార్యమును, సరసపదప్రయోగవైచిత్ర్యంబును, నుభయభాషాపాండిత్యంబును, హరిలీలావర్ణనాపాటవంబును, వేదాంతార్థనిరూపణ వైవశ్యంబును నితని రచనలఁ జకువఁ బదువ గోచరించును.

ఇతనిపదము లతికోమలములు. అలంకారములు మనోజ్ఞములు. రచనలు సరసములు. పాకము మధురము. హరిభక్త్యగ్గలము. పాండిత్యము మిక్కుటము. లోకానుభవం బహీనము. వేదాంతార్థచింతనంబు మెండు."

ఇతనికి రామాయణము రచింపవలయుననికోర్కె విశేషముగాఁ గలదు. కాని యద్దానిని భాస్కరాదు లదివఱకే యాంధ్రీకరించి యుండుటచే నాతనిదృష్టి భాగవతముపైఁ దిరిగెనఁట. ఈసందర్భమున "బదిరెను భాస్కరుఁడు లేఁగా రామాయణము బండ్లకెక్కింపనా" యని పోతనామాత్యుఁ డనినట్లు చెప్పుదురు.

—:పోతన తత్త్వము:—

పోతనామాత్యుని తలిదండ్రులు శివారాధనతత్పరులు కాని వీరశైవులుకారు. పోతనకూడఁ గొంతకాలము శివభక్తుఁడే. క్రమక్రమముగ నాభావముపోయి శివకేశవులయందు సమాన ప్రతిపత్తి గల స్మార్తుఁడయ్యెను. వేదాంతవిషయము వచ్చినప్పుడీతఁ డద్వైతి.

పరమేశ్వరానుగ్రహమును సంపాదించుటకు భక్తియే ప్రధాన మని యీతని యుద్దేశము. ఆసందర్భము వచ్చినప్పుడు తన్మయుఁడై గ్రంథరచనమును గావించినాఁడు. ఆభాగమును జదువునప్పుడు పాఠకులుకూడఁ దన్మయులగుచుందురు. ప్రహ్లాదచరిత్రము, గజేంద్రమోక్షణ

ము, ధ్రువోపాఖ్యానము మొదలగు నుపాఖ్యానము లిందులకు నిదర్శనములు.

పోతన కేవల భక్తుఁడే గాక విరాగియున్నై యుండెను. పాపం చికవిషయములయం దాతనికిఁ గాంక్ష లేదు. దేహధారణమాత్రమున్నై యవసర మగు వృత్తిఁ జేసికొనుచుఁ గాలమంతయు భగవదారాధనయందే కడపిన మహాపురుషుఁడు. ఇతని మనోభావములు, ప్రహ్లాద చరిత్రమందలి "యెల్లశరీరధారులకు" వామనచరిత్రమందలి "కాశే రాజులు" అను నీ మొదలుగాఁగల పద్యములందువ్యక్తమగుచుండును. ఇతని మనస్తత్వమునుగూర్చి వ్రాయఁదలచిన నదియొక చిన్నగ్రంథ మగును విరమించెదను.

పోతనామాత్యుని ప్రభావమునుగూర్చి కొన్నికథలు ప్రచారములో నున్నవి. గజేంద్రమోక్షణమునందలి "అల వైకుంఠపురంబులో నగరిలో" అను నంతవఱకు వ్రాసి తక్కినభాగము నెట్లుపూర్తిచేయవలయునో తోఁపక యెచ్చటికో వెళ్లెననియు, భగవంతుఁడు పోతన రూపమున వచ్చి [redacted] యాతాటాకువిలె దీసికొని తరువాయిపద్యమును బూర్తిచేసిననియు దరువాత పోతనవచ్చి చూచుకొని యీపద్యమును వ్రాసినవాఁడెవరని కమాండ్రై నడిగి తెలిసికొని "అమ్మా! నాకంటె నీవుధన్యురాలవు. నీకుభగవంతుని దర్శనమైనది." అని యనియెననియుఁ జెప్పుదురు. వైపద్యమందలి తక్కినభాగము నిజముగా భగవంతుఁడు రచించినట్లే యున్నది. ఇట్టి కథలింకను గొన్ని కలవు. గ్రంథవిస్తరభీతి నిం దీయలేదు. భాగవతముద్రితప్రతి పీఠికలో నిట్టి వింకను గలవు.

అమృతమునువర్షించు నీతని కవితాశైలి యొకటిరెండు పద్యములలోఁ జూప నలవి గాదు. అయినను నానియమము ననుసరించి భాగవతమునుండి కొన్ని పద్యముల నిట నుదాహరించెదను.

ఉ. ఉత్తమకీర్తు లైన మనుజోత్తము లాత్మహితంబు లెన్నడుఁ
జిత్తములంధుఁ గోరరు హసించియు లోకుల కెల్ల నర్థసం

పత్తియు భూతియున్ సుఖము భద్రముఁ గోరుదు రన్యరక్షణా
త్యుత్తమ మైన మేను విభుఁ డూరక యేల విరక్తిఁ బొసెనో.

ప్ర. స్క-o.

ఉ. అక్కట ! పుత్రశోకజనితాకులభారవిషణ్ణచిత్తనై
పొక్కుచు నున్నభంగి నినుఁ బోరఁ గిరీటి నిబద్ధుఁ జేసి నే
డిక్కడి కీడ్చి తెచ్చుట సహింపనిదై భవదీయమాత నే
డెక్కడ నిట్టిశోకమున నేకీయ నేడ్చుచుఁ బొక్కుచున్నదో.

ప్ర. స్క-o.

మ. అణువో కాక కడుఁ మహావిభవుఁడో యచ్చిన్నుఁడో భిన్నుఁడో
గుణియో నిర్గుణుఁడో యటంచు విబుధుల్ గుంఠీభవత్తత్త్వమా
ర్గణులై యేవిభుపాదపద్మభజనోత్కర్షంబులం దత్త్వవీ
క్షణముం జేసెద రట్టివిష్ణుఁ బరమున్ సర్వాత్మ్క సేవించెదన్.

ద్వి. స్క-o.

చ. హరిఁ బరమాత్మ్క నచ్యుతు ననంతునిఁ జిత్తములం దలంచి సు
స్థిరత విశోకసౌఖ్యములఁ జెందిన ధీనిధు లన్యకృత్యము
ల్మఱచియుఁ జేయనొల్లరు తెలంచిన నట్టిద యేఁ సుశేందుర్గిడున్
బరువడి నయ్యి దర్విష్వనె పిపాసితుఁడై సలిలాభిలాషితన్. ద్వి.స్క-o

చ. పురుషుఁడు నిద్రలోఁ గలలఁ బొందు సమస్తసుఖంబు లాత్మసం
హరణ శిరోవిఖండనము లాదిగ జీవుఁకిం బ్రిబోధ మం
దరయఁగఁ దోఁచుచున్నగతి నాదిఁ బరేశుఁడు బంధనాదులం
బొరయక తక్కు లెట్లనుచు బుద్ధిని సంశయమందె దేనియున్.

తృ. స్క-o.

సీ. తలఁప బ్రాహ్మణు లుత్తములు వారికంటెను
వేదవేత్తలు వేదవిదులకంటె
నిలసిత వేదార్థవిదలు వారలకంటె
సమధిక శాస్త్రసంశయము మాన్పు

మీమాంసకులు మతి మీమాంసకులకంటె
నిజధర్మవిజ్ఞాననిపుణు లరయ
వారికంటెను సంగవర్జితచిత్తులు
దగ వారికంటె సద్ధర్మపరులు

తే. ధార్మికులకంటె ముత్తమోత్తములు వినుము
మత్సన్నుత సకలధర్మస్వభావ
మహిమములు గల్గి యితరధర్మములు విడిచి
సమత వర్తింపు నప్పుణ్యతముఁడు ఘనుడు. తృ. స్క-ం.

క. కొందఱు కర్మం బందురు
కొందఱు స్వాభావ్యమండ్రి కొందఱు కాలం
బందురు కొందఱు దైవం
బందురు కొంద ఱొగిఁ గామమండ్రి మహాత్మా! చ. స్క-ం.

చం. ఎనయఁగ జారకామిని నిజేశుని మ్రిచ్చిలి జారపూరుషుం
దనపతిగాఁ దలంచుగతిఁ దద్గయు మూఢమనస్కులై తన
ర్చిన నరపాలరూపము ధరించిన యీశ్వరు నన్నెఱుంగ క
న్యుని భజియింప మీ రిహపరోన్నతసౌఖ్యములంద రెన్నఁడుఁ.
చ. స్క-ం.

ఉ. ఎల్లశరీరధారులకు నిల్లను చీఁకటినూతిలోపలం
దెల్లిక మీరు మే మను మతిభ్రమణంబున భిన్నులై పృథ
ర్మిల్లక సర్వము న్నతనిదివ్యకళామయ మంచు విష్ణు నం
దుల్లముఁ జేర్చి తా రడవి నుంకట మేలు నిశాచరాగ్రణీ. స.స్క-ం

ఉ బాలకులార! రండు మనపాయపుబాలుసు కొంద ఱుర్విపైఁ
గూలుట గంటిరే గురుఁడు కూర్మిరుఁ డవర్ణచయంబు వంచు దు
శ్శీలత నర్థకల్పనముఁ జేసెడి గాహ్యముగాదు శాస్త్రములో
మే లెఱిఁగించెదన్ వినిన మీకు నిరంతరభద్ర మయ్యెడిఁ.
స. స్క-ం.

మ. సరఘుల్ గూర్చినతేనె మానవులకున్ సంప్రాప్త మైనట్లు లో
భరతుల్ గూర్చినవిత్తముల్ పరులకుం బ్రాపించుఁ బ్రాప్తాశిమై

తిరుగంబోని మహోరగంబు బ్రిదుకున్ దీర్ఘాంగమై యుండియుం
జిరకాలం బగువానివర్తనము నేఁ జింతించి యేకాంతినై. స. స్క-ం

శా. కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే
వా రేరీ సిరి మూట గట్టికొని పోవంజాలిరే భూమిపైఁ
బే రైనం గలదే శిబిప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీ రే కోర్కెలు వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా.
అ. స్క-ం.

మ. చెలియే మృత్యువు చుట్టమే యముఁడు సంసేవార్థులే కింకరుల్
శిలలం జేసెనె బ్రహ్మ దన్ను దృఢమే జీవంబు నోచెల్లరే
చలితం బాట యెఱుంగ రీకపటసంసారంబు నిక్కంబుగాఁ
దలఁచున్ మూఢుఁడు సత్యదానకరుణాధర్మాదినిర్ముక్తుఁడై.
అ. స్క-ం.

శా. సప్తద్వీపవిశాలభూభరము దోస్తంభంబునం బూన్చి సం
ప్రాప్తశ్రీయుతుఁడై మహావిభవసంపచ్ఛాతురిం గల్గి దు
ర్వ్యాప్తిం జెందక వైష్ణవార్చనల మేరం గాలముం బుచ్చుచున్
సుప్తిం బొందక యొప్పి సద్గుణ గరిష్ఠుం డంబరీషుం డిలన్.
న. స్క-ం.

ఉ. పాపుఁడ బాలఘాతకుఁడ బంధుపిరక్తుఁడ దుష్టచిత్తుఁడన్
గోపనుఁడన్ జరన్మృతుఁడఁ గూరిరుఁడ బ్రాహ్మణహంతభంగివి
పాపలఁ జంపితిం బయలిపల్కుల నమ్మితి సాధులార నా
పాపము లుగ్గడింపక కృపామతు లై కనరే శమింపరే.
ద. స్క-ం.

మ. మణి కంఠంబునఁ దాల్చి నేఁ డడవిలో మూవాఁడు వర్తింపఁగా
మణికై పట్టి వధించినాఁడు హరికి న్మర్యాద లే దంచు దూ
షణముం జేయఁగ వానిదూషణము గంసధ్వంసియాలించి యే
వర్ణము న్నాయెడ లేదు నింద గలిగెన్ వారించు టేరీతియో!
ద. స్క-ం.

నారాయణశతకము.—

మ. ధర సింహాసనమై నభంబు గొడుగై తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయములెల్ల వందిగణమై బ్రహ్మాండ మాగారమై
సిరి భార్యామణియై విరించి కొడుకై శ్రీగంగ సత్పుత్రియై
వసుస స్నిగ్ధనరాజసంబు నిజమై వర్ధిల్లు నారాయణా !

మ. వరదుగాబ్ధితరంగడోలికలలో వైకుంఠలోకంబులో
విరజావీథినయోధ్యలో మధురలో వేపల్లెలో ద్వారకా
పురిలో బ్రహ్మశివేశ్వరాదికహృదాంభోజంబులో నుండువై
ఖరి నాలోపలనుండు భాగవతనూత్రోక్తకార ! నారాయణా!

మ. ఏభావంబున నిన్ దలంచె గజయోధేంద్రుండు నాపన్నుడై
యేభావంబున ద్రౌప దాయెడ రమాధీశా యనెన్ వాయసం
బేభావంబున నీశరణ్యమనెనో యీశా కృపాదృష్టిచే
నాభావంబు దలంపు నేర్పు కృపసేయం బూడి నారాయణా !

84 వెలిగండలనారయ

ఇతఁ డాంధ్రమహాభాగవతమున నేకాదశద్వాదశస్కంధములను బూర్తిగాను, దశమస్కంధోత్తరభాగమున శ్రీకృష్ణుఁడు రుక్మిణీదేవితోఁ గేళీగృహంబున విరసోక్తులాడుకథ మొదలుగాఁ దుదివఱకును రచించిన పుణ్యపురుషుఁడు. ఇతఁడు భాగవతము నాంధ్రీకరించిన బమ్మెరపోతనామాత్యుని ప్రియశిష్యుఁడనని యీక్రింద నుబాహరించినగద్యలో వ్రాసికొనియున్నాఁడు. "ఇది శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్రి కేసన మంత్రిపుత్త్రి సహజపాండిత్య పోతనామాత్య ప్రియశిష్య వెలిగండల నారయనామధేయప్రణీతంబైన శ్రీమహాభాగవత మను మహాపురాణంబు"

దశమస్కంధోత్తరభాగమునఁ గవి కొంతభాగమును రచియించియున్ననుఁ, గద్యయందుఁ దనపేరు వ్రాసికొనక తనగురువునందలిగౌరవముచే నాయన రచియించినట్లే వ్రాసియుండెను. ఏకాదశద్వాదశస్కంధములగద్యలలో "ప్రియశిష్య వెలిగండలనారయ" అనువాక్యములను

మాత్రము చేర్చెను. తక్కిన భాగమంతయు బోతన గద్యనలేనే యుంచెను.

ఈనారయరచించినభాగ మంతయును మొదటబమ్మెరపోతనా మాత్యుఁడు రచించియుండె ననియు,నది శిథిలమై పోఁగా నీతఁడు మరల రచించెనని యుఁ జిరకాలానుగత మైనజనశ్రుతి కలదు.పోతన యీభాగ మునురచింపనే లేదనియు, నంతవఱకును రచించినపిమ్మట నాయన కాలధర్మమునందుటచే తరువాయిభాగమును నారయ పూర్తిచేసెనని యు నాయభిప్రాయము. ఈవిషయమై పోతనచారిత్రమున వ్రాసి యుంటిని.

భారతారణ్యపర్వశేషమును రచించినయెఱ్ఱాప్రెగ్గడ యీభాగ మును నన్నయరచించినట్లు గద్యలో వ్రాసియుండినట్లే దశమస్కంధో త్తరభాగమును బోతనరచించినట్లే నారయకవియు గద్యలో వ్రాసి యుండెను; పోతనరచనలోని తుదిపద్య మిది:—

సీ. సాల్వజరాసంధ చైద్యాదిరాజులు
చెలఁగి న న్వీక్షించి మఱయుచుండ
నదిగాక రుక్మి నీయన్నయు గర్వించి
వీర్యమదాంధుఁడై వెలయుచున్న
వారిగర్వంబులు వారింపఁ గాఁ గోరి
చెలువ నినొ్నడిచి తెచ్చితిఁగాని

ఇంతవఱకే పోతనరచనము. తక్కినపద్యభాగమును నారాయపూరిం చెను.

కాంతాతనూజార్థకామసులము గాము
కామమోహాదులఁ గ్రిందుకొనము

తే. విను ముదాసీనులము క్రియావిధహితులము
పూర్ణులము మేము నిత్యోత్కబుద్ధితోడ
వెలుఁగుచుందుము గృహదీపవిధము మెఱసి
నవలతాలన్వి మాతోడ నవయవలదు.

ఈనారయకవిచరిత్ర మీతఁడురచించినభాగవతగ్రంథభాగము వలననేమియుఁ దెలియుటలేదు. ఈతనిగృహనామమునుబట్టి యీతఁడు వెలిగందలనివాసియని యూహింపఁబడుచున్నది. వెలిగందలగ్రామము నిప్పుడు కరీమ్‌నగరమని పిలుచుచున్నారు. ఇదినిజామురాష్ట్రములోనిది. మడికిసింగనకవిచే గృతుల నందినవానసకందనామాత్యుని నివాసము కూడ నీ వెలిగందలయే ఈకందనను వెలిగందల కందనామాత్యుఁడనికూడఁ బిలిచెదరు. పోతన నిజామురాష్ట్రనివాసుఁ డనినిర్ధారణ మై నందున నాతనిశిష్యుఁ డైననారయకూడ నాపాంతమువాఁడై యుండు నని చెప్పుటకు సంశయ మక్కఱలేదు. ఈతఁడు బ్రాహ్మణుఁ డనుమాట నిక్కము. ఏశాఖకుఁ జెందినవాఁడో తెలియదు వెలిగందలకందనా మాత్యునివలెనే యితఁడును నియోగిబ్రాహ్మణుఁ డైన నయియుండును.

ఈతఁడు రచించిన ఏకాదశద్వాదశస్కంధములలోని పద్యముల లోఁ గొన్ని యీతఁడురచించినవికా వనియు, హరిభట్టురచించినపద్య ముల నింకుఁ జేర్చి ముద్రాపకులు ముద్రించిరనియుఁ దోచుచున్నది. రాజమహేంద్రవరమున గౌతమీపుస్తకభాండాగారమున నల్లనికాగిత ములపై వ్రాయబడిన వ్రాతప్రతియొకటి హరిభట్టుకృతమైనది యున్నది. హరిభట్టుకవిత్వమును నారయకవిత్వమును బోల్చిచూడవలయు ననును ద్దేశముతో నావ్రాతప్రతిని బరిశీలించిచూడఁగా ముద్రితప్రతిలోనున్న పద్యములే యందుండుట గాంచి, సంశయచిత్తుఁడనైయుండేదియో రహ స్యమున్నదనియుఁ దానిని బరిశీలింపవలయుననియు, నిచ్ఛ వొడమినది. నాయభిప్రాయమును దెలుపుటకు ముందుఁ గొన్నివిషయములను పాఠ కులకుఁ దెలుపవలసియున్నది.

పోతనామాత్యుఁడు భాగవతమున, వేదాంతఘట్టములయందును వర్ణనావసరములయందును వచనముల నెక్కఁగా వ్రాసియున్నాఁడు. కొన్నితావులలో వచనములు చాల నిద్దవిగా నున్నవి. ఆతనిశిష్యుఁడైన నారయకూడ గురువుననుకరించి యుండెను. నారయరచించినభాగము నందలిపంక్తులను లెక్కించిచూడఁగా దశమస్కంధోత్తరభాగమున మొత్తము 4200 పంక్తులలో 1810 పంక్తులలో వచనమున్నది. ఏకాదశస్కం

ధమున మొత్త మెనిమిదివందలపంక్తులలోను ఁరరంపంక్తులుమాత్రమే పద్యములు. మిగిలినదంతయు వచనము. ద్వాదశస్కంధమున మొత్త మైదువందలయఱువదిపంక్తులలోను ఎనుబదిపంక్తులుమాత్రమే పద్యములు. తక్కినదంతయు వచనము. ఈద్వాదశస్కంధమున పద్యములు ముప్పదిమాత్రమే యున్నవి. దీనినిబట్టి నారయకవిత్వమునఁ బద్యముల కంటె వచనభాగమే యెక్కువగాఁ గన్పించుచున్నది. నారయవచనముగా రచించినభాగమును హరిభట్టు పద్యములలో రచించియుండెను. హరిభట్టు ఏకాదశద్వాదశస్కంధములలోని కొన్నిపద్యములు వెలిగందలనారయ రచించిన ఏకాదశద్వాదశస్కంధములని మనకిప్పుడు లభించుచున్నముద్రితప్రతిలోఁ గన్పట్టుచున్నవి. హరిభట్టుకంటె నారయ పూర్వుఁడగుటచే నాతనియందు గ్రంథచౌర్య మారోపించుటకు వీలు లేదు. కొందఱు నారయపద్యములను హరిభట్టు తనగ్రంథమున వేసికొనెనని యాతనియందు గ్రంథచౌర్యము నారోపించుచున్నారు. నారయకవి వచనములుగారచించిన భాగములనుగూడ హరిభట్టు పద్యములనుగా రచించియుండఁగా నాతనిపద్యములను గొన్నిటిని దొంగిలించి తనగ్రంథమునఁ జేర్చికొనినాఁడనుటకంటె నన్యాయమింకొకటి యుండదు. హరిభట్టు సామాన్యకవికాఁడు. మూఁడుపురాణముల నాంధ్రీకరించిన మహాకవి. ఆతనియందు గ్రంథచౌర్యదోష మారోపింపరాదు.

ఈకవులిరువురును గ్రంథచోరులుకాఁగు. ప్రతివిలేఖకులు హరిభట్టురచించినపద్యములను గొన్నిటిని, నారయగ్రంథమునఁ జేర్చి యచ్చటి వచనభాగమునుసవరించి యిందురనితలంచుటయే యిప్పట్టున సమంజసముగా నుండును. హరిభట్టుగ్రంథములోనుండి నారయకవివని ముద్రితప్రతిలోఁ జేర్పఁబడినపద్యముల నన్నిటి నిటవ్రాయుట గ్రంథవిస్తర మనియెంచి వాని మొదళ్ళను గొన్నిటి నీక్రింద నిచ్చుచున్నాఁడను.

ఏకాదశస్కంధము.	ద్వాదశస్కంధము.
౨౨ వాలాయము	3. నరవర
౯౫ ధారలయందు	౨౭. మృతియును

ఏకాదశస్కంధము.

3ర వినుము.

ద్వాదశస్కంధము.

౨౬. ఏనుమృతుండ
౧౪ నరవర
౧౭ ఈజగంబేలు
౧౯ ఉత్తమశ్లోకు

ఈకవిపోతనామాత్యునిశిష్యుఁ డగుటచేనాతనికాలమున నాతనికంటె ఇరువదిముప్పదేండ్లు చిన్నవాఁడై యుండునని తలంపవచ్చును. ఈతని రచనము ౧౪౯౦-౧౫౦౦ ప్రాంతమునవై యుండును.

ఈతనిరచనమింకొకటి యేదియుఁ గన్పడలేదు. ఈతనికవిత్వము పోతనకవిత్వమునుబోలదు. కాని మొత్తముమీఁద సరసముగనేరచియించినాఁడని చెప్పవచ్చును. పోతనామాత్యుఁడు రచించినమిగిలినభాగములలో శిథిలములైనభాగములయం దీతనికవిత్వముండెనని తలంపలేము లేదు.

భాగవతములోని ౨,౩,౪ స్కంధములలోఁ గొన్నిభాగములు శిథిలములైననినియు, నాభాగములను నారయ పూరించెననియుఁ గొందఱియభిప్రాయము. ఏకాదశద్వాదశస్కంధములయందున్న వ్యాకరణదోషము లీస్కంధములయం దచ్చటచ్చటఁ గనుపట్టుచుండుటయే యందులకుఁ గారణము. ఈసందర్భమున "నారయ్యజీవించియుండగనే భాగవతము శిథిలమయ్యెనేని, పంచమషష్ఠస్కంధముల నీతఁడేల పూరింపలేదు? గంగనసింగన లేల పూరింపవలసివచ్చినది? యనుప్రశ్న యుదయించుచున్నది. గంగనసింగనలును నారయయును సమకాలీనులయి శిథిలావస్థలో నున్నభాగతమును జూచి వీరు మువ్వురును, దానిని బూరింపఁ బూనిరనియు నందు గంగన పంచమస్కంధమును సింగన షష్ఠస్కంధమును దక్కినభాగములను నారయయుఁ బూరించిరనియుఁ గాప్రశ్నలకు సమాధానములును దోఁచుచున్నవి. గంగనసింగన నారయులుసమకాలము వారనిచెప్పుట కాక్షేపణము లేమియులేవు.

పోతన మొదటిమూఁడుస్కంధములను నొకకవిలెఁగాను తుది మూఁడుస్కంధములను నొకకవిలెఁగాను గట్టి యొకపెట్టెలోఁ బెట్టియుం

దుననియుఁ బెదపురుగులు అడుగుభాగమునుండి పట్టి తినుటకారంభించి మొదటికవిలెలోఁ బంచమషష్ఠస్కంధములను (ఈభాగము అచ్చులో ౨౦౪పుటలు) రెండవకవిలెలో ఏకాదశద్వాదసస్కంధములను దశమస్కంధోత్తరభాగములో, గొంతభాగమును (ఈభాగము అచ్చులో ౧౭౬పుటలు) దినివేసియుండుననియు, నొకయూహ మొడముచున్నది. కాని యిదియూహమాత్రమే. ఈసందర్భమున నిదమిత్థమనినిర్ణయించుటకాధారములు గన్పట్టుటలేదు. మొత్తముమీఁద ఏకాదశ, ద్వాదశస్కంధములను, దశమస్కంధోత్తరభాగమునఁ దుదిభాగమును బోతన రచింపలేదనియు నారయదానిని రచించెను. గాని పూరింపలేదనియు నానమ్మకము. నారయ క్రీ.శ. ౧౫౧౦ ప్రాంతమున దీనిసరచించియుండును.

8వ గంగనార్యుఁడు

ఇతఁడు భాగవతమునందలి పంచమస్కంధము నాంధ్రీకరించి శ్రీకృష్ణున కంకిత మొనర్చెను. షష్ఠస్కంధమును రచించిన ఏర్ప్రోచరిసింగనవలె నీతఁడు తనకుఁ గోత్రనామాదుల నేమియుఁ గృత్యాదిని రచింపలేదు. వష్ట్యంతములను జెప్పలేదు. పంచమస్కంధమును రెండాశ్వాసములుగా విభజించి శ్రీకృష్ణపరముగా నాశ్వాసాద్యంతపద్యములను రచియించినాఁడు. గద్యలో "ఇది శ్రీసకలసుకనిజనానందకర బొప్పనామాత్యపుత్రి గంగనార్యప్రణీతం బైనశ్రీమద్భాగవత మహాపురాణంబునందు" అని మాత్రమే వేసికొనియున్నాఁడు. తండ్రికి, అమాత్యశబ్దము చేర్చుటచే నీతఁడు సియోగిబ్రాహ్మణుఁడని యూహింపఁదగియున్నది. ఇతఁడు పోతనామాత్యునకును దచ్ఛిష్యుఁడైన వెలిగందలనారయకును దఱువాతివాఁడనియు, ఏర్ప్రోచరిసింగనతో సమకాలికుఁడనియు, నిజామురాష్ట్రీవాసియనియు నేనుదలంచుచున్నాఁడను. ఇంతకంటె నీకవిని గూర్చినవిషయము లేమియుఁ దెలియరాలేదు.

ఇతనియాంధ్రీకరణము పోతన తెలిఁగింపువలె ప్రౌఢముగా లేదనియుఁ గొన్నితావుల మూలమునకు భిన్నముగను గొన్నిచోటుల నతి

న్యూనముగను నున్నదనియు సోదాహరణముగ భాగవతపీఠికాకారులు వ్రాసియున్నారు. కవిత్వవిషయమున " ఈతనికవన మంతరసవంతము కాదు. దానిని సింగనకవనముకంటె దక్కువయని చెప్పవచ్చును. అయినను మొత్తమునకు నితనికవిత్వము కొంత లలితముగాను సింగన దానికంటె సుకుమారముగాను నుండును" అనిపీఠికలో నుదాహరించి యుండిరి. పోతనకవిత్వమువలె నుండకపోయినను, సింగననారయల కవిత్వమునకుఁ దీసిపోదనియు, సింగనకవిత్వముకంటె నొక్కింత యిదియే వాసిగాంచుననియు నాయభిప్రాయము. సింగనకవిత్వమనందువలె నే యీతనికవిత్వమునందును. దోషములు గన్పట్టుచున్నవి.

శైలిక్రై పంచమస్కంధమునుండి కొన్నిపద్యముల నుదాహరించుచున్నాఁడను.

చ. కపువలిఁ బాయువస్త్రమును గట్ట నెఱుంగవు చూడ్కిదిక్కులం
బరపుచుఁ జంచరీకములభాతిఁ జెలంగెడుఁ గంధరంబు నం
బారలెడు ముక్కకేశభరముం దుఱుమంగఁ దలంప విప్పు డి
ట్లరుదుగ రత్నకందుకవిహారము సల్పెడు సంభ్రమంబునన్.

మ. భరతుం డల్లన యంత్యకాలము వెసం బ్రాపింపఁగా నప్పు డా
హరిణంబుం గడుభక్తి బుత్రగతి నత్యాసక్తి వీక్షింప నా
హరిణంబుం దనయాత్మలో నిలిపి జేహం బంతటం బాసి తా
హరిణీగర్భమునన్ జనించి హరిణంబై మొప్పెఁ బూర్వస్మృతిన్.

తే. అతులమృష్టాన్నమైన సుపాకన్నమైన
నెద్ది పెట్టిన జిహ్వాకు హితవుగానె
తలఁచి భక్షించుఁ గా కొండు దలఁచి మిగులఁ
బ్రీతిసేయఁడు రుచులందుఁ బొందుతోడ.

మ. జ్వరితార్తుం డగురోగి కౌషధ మతీష్టం బైనచందంబునన్
ధరలో నాతపతప్తదేహి కడుశీతం బైనతోయంబునున్
గరిమం గోరినకీర్తి నెంతయు ననాంకారాభిదవ్యుడనై
పరఁగు న్నాకును నీనచోమృతము దప్పన్ మంచు వేఱున్నదే.

ఉ: భారతవర్షజంతువులభాగ్యము లేమని చెప్పవచ్చు నీ
భారతవర్షమందు హరి పల్మ్రాయుఁ బుట్టుచు జీవకోటికిన్
ధీరతతోడఁ దత్త్వ ముపదేశము సేయుచుఁ జెల్మి సేయుచు
న్నారయ బాంధవాకృతిఁ గృతార్థులఁ జేయుచునుండు నెంతయున్.

ఆ. పార్థివేంద్రి నర్థుఁడు పాషండదర్శనుఁ
డగుచు ధర్మమార్గ మడఁచెనేని
వాఁడు నరకమందు నైతరణీనది
నుడుగ కెపుడుఁ బొరలి పడుచునుండు.

మ. ధనవంతుం డగుమానవుండు గడుఁకన్ ధర్మోపకారంబులన్
ఘనతం జేయక యుండెనేని, యమలోకంబందు సూచీముఖం
బనునాదుర్గతిఁ బట్టి తోర్చి యిది గాపై యున్నభూతం బట
న్నును బాశంబులఁ బట్టి కట్టి వడిలో నొప్పింతు రత్యుగ్రులై.

పంచమస్కంధమును బూర్తిగ రచియించినట్లు గంగనార్యుఁడు గద్యలో వ్రాసికొనియున్నను, నీస్కంధమునఁ బోతనామాత్యునికవిత చాలగా నున్నదని నాయభిప్రాయము. షష్ఠస్కంధమును రచించుటకు హరిభట్టుమొదలగువారు పూనుకొనిరి గాని పంచమస్కంధము నెవ్వరును రచియించినట్లు కన్పట్టదు. పోతనామాత్యుఁడు పంచమ,షష్ఠస్కంధములను రచియింపనే లేదనియొకవాదమున్నది. కాని యది యంగీకరింపఁదగినది కాదు. పంచమస్కంధాదిని ముద్రితప్రతిలోశ్రీకృష్ణసంబోధకమైన పద్యము గంగనార్యరచితమైనదికలదు. కొన్నివ్రాతప్రతులలో.—

క. శ్రీసీతానయనోత్పల
శ్రీసతిసహజాస్త్ర త్రిదశసేవితయోగా
వాసపరికాశజయ భా
స్వాసురపతి హారణరామచంద్రకృపాలా?

అనుశ్రీరామసంబోధకమైనపద్యమున్నది. ఇది పోతనవిరచితమే మో! పోతనరచనములో స్కంధాదిని మొదటిపద్యమునకుఁ బిమ్మట

'మహనీయగుణగరిష్ఠు లగునమ్మని శ్రేష్ఠులకు నిఖలపురాణవ్యాఖ్యాన వైఖరీసమేతుం డైనసూతుం డిట్లనియె'' అనియున్నది. పంచమస్కంధాదినిశ్లేయున్నది. కాని పంచమస్కంధద్వితీయాశ్వాసాదిని షష్ఠస్కంధాదిని యీగద్యరూపాంతరమును బొందియున్నది.

పంచమస్కంధమునం దేది పోతనకవిత్వమో యేది శిథిలభాగపూరణమో నిర్ణయింపలేము. కాని దానిఁ జదివిచూచినవారికది పూర్తిగా శిథిలము కాలేదనియు నంయఁ బోతనకవిత్వముగూడ నున్నిదనియు దోఁపకమానదు.

86 ఏర్చూరి సింగన

ఈకవి నియోగిబ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; శ్రీవత్సగోత్రుఁడు; కసువనామాత్య ముమ్మడాంబలకుఁ బుత్త్రుఁడు; నాదయామాత్యపోలమాంబలకుఁ బౌత్త్రుఁడు;

ఈకవి శ్రీమహాభాగవతమందలి షష్ఠస్కంధమును రచించి శ్రీకృష్ణున కంకిత మొనర్చెను. అందుఁదనవంశమునీకిందియెనుపద్యములలో వర్ణించియున్నాఁడు.

సీ. శ్రీవత్సగోత్రుండు శివభక్తియుక్తుఁ డా
ఆపస్తంబసూత్రుఁ డపారగుణుఁడు
నేర్చూరిశాసనుం డెల్లఁ బెగ్గడ
పుత్తుండు వీరన పుణ్యమూర్తి
కాత్మజుం డగునాదయామాత్యునకుఁ బోల
మాంబకు నందను లమితయశులు
కసువనామాత్యుండు ఘనుఁడు వీరనమంత్రి
సింగధీమణీయు నంచితగుణాఢ్యు

తే. లుగ్గవించిరి తేజంబు లూర్జితముగ
సారిది మూర్తిత్రయంబున శుభకీర్తి
బరఁగి రందులఁ గసువనపృథ్వీనకును
ముమ్మడమ్మను సాధ్వియిమ్మఁ దనఁ బెలసెఁ.

ఉ. ఆడదు భర్తమాట కెమురాడదు వచ్చినవారి వీడ్కొనం
నాడదు పెక్కు-భాష లెడనాడదు వంకలి వెల్లికల్లమా
టాడదు మిన్నకేని సుగుణావళి కింపిరగాక సాటియే
చేడియలేదు చూరికులశేఖరు కస్వయ ముమ్మడమ్మకున్.

క. ఆకసువయమంత్రికిఁ బు
ణ్యాకల్పమభాంగి ముమ్మడమ్మ మము న్న
వ్యాకులచిత్తుల నిరువుర
శ్రీకరగుణగణులఁ బుణ్యశీలుర గాంచెన్

క. అంగజసమలావణ్యము
భాంగులు హరిదివ్యపదయుగాంబుజవిలస
ద్భృంగాయమానచిత్తులు
సింగయ తెలగయలు మంత్రిశేఖరు లనఁగన్.

క. అం దగ్రిజుండ శివపూ
జం దనరినవాఁడ విష్ణుచరితామృత ని
ష్యందిపటువాగ్విలాసా
నందోచితమానసుండ నయకోవిదుఁడన్.

ఈవంశమునకు మూలపురుషుఁ డైనఎఱ్ఱనవెన్నిగడ పేర్చారిశాస నుండని సైపద్యములో నుండుటచే నాతని నేర్చారునకుఁ గరణమని మన మూహింపఁదగియున్నది. గాని మనామములే గృహనామములుగా నుండుటకూడ కలదుకావున నీకవి గృహనామము పేర్చారనియూహించి యితనిని పేర్చారిసింగనయని పిలుచుచున్నారు. దీని కొకయూహారముకూడఁ గన్పట్టుచున్నది. పైనివ్రాసినయుత్పలమాలలో గవి తండ్రిని "చూరికులశేఖరుఁడని చెప్పియున్నాఁడు. దీనినిబట్టి యాతని యింటిపేరు "చూరివార"ని తేలినది. ఇది యసంగతము. ఈచూరి యనుమాటకు ముందున్న "లేదు"అనుశబ్దమును "యేరు"అనిమార్చినచో "యేరుచూరి" కులశేఖరుఁడనియన్వయము కుదురును. ఆట్లు మార్చినం దువలన పూర్వవాక్యముల కర్థలోపమును రాదు. అప్పు డాపూర్వవా

క్కమిట్టుండును. "నుగుణావళికిందిరగాక సాటి యేచేడియ? యేరుచూ రికుల శేఖరుకస్వయముమ్మడమక్క" కవియుద్దేశ మిదియే యైయుండు ననియు, లేఖకప్రమాదముచే "యేరు" నకు బదులుగా "లేదు" అనుశబ్ద ముపడినదని కు నాయభిప్రాయము.

ఈవంశమునకు మూలపురుషుఁ డైనఎఱ్ఱనవెన్నిగడయే కవిత్రయ ములోని "ఎఱ్ఱావెన్నిగడ"యని కొందఱభిప్రాయపడుచున్నారు. కాని యది వాస్తవముకాదు. ఇతఁడేర్చూరునకుఁ గరణము. ఏర్చూరు నిజాం రాష్ట్రములోనిది. అయెఱ్ఱావెన్నిగడ గుఱ్ఱూరు, చెదలువాడ, గ్రామములు నివాసముగాఁ గలవాఁడు. అతఁడు కరణ మైన క్లిచ్చటను జెప్పఁలేదు.

ఈసింగనకవి తనవంశము వర్ణించుపద్యములో ఎఱ్ఱనవెన్నిగడను ఏర్చూరిశాసనుం డనిచెప్పనేకాని, కవియనిచెప్పలేదు. పూర్వకవులను వర్ణించినయీక్రిందిపద్యములోఁ గవిత్రయమునందలి యెఱ్ఱావెన్నిగడను వేఱుగా వర్ణించియున్నాఁడు. అం దాతఁడు తనవంశములోనివాఁడని చెప్పియుండలేదు. అతఁడే యీతఁడైనచో నావిషయమును దప్పక చెప్పియుండును.

సీ వరకవితోద్వేకి వాల్మీకిఁ గొనియాడి
భాగవతార్థవైభవము బలుకు
శుకమంజులాలాపు శుకయోగిఁ బొగ్డించి
బాణమయూరుల పటిభ నోడివి
భాస సౌమిల్లిక భారవి మాఘుల
ఘనసుధామధురవాక్యములఁ దలఁచి
కాళిదాసుఁ గవీంద్రకల్పవృక్షముఁ గొల్చి
నన్నపాచార్య వర్ణనలఁ బొగడి

తే. వెలయఁ దిక్కనసోమయాజుల భజించి
యెఱ్ఱనామాత్య భాస్కరు నిచ్చఁ గొల్చి
సుకవిసోమని నాచనసోము నెఱిగి
కవిమనోనాథు శ్రీనాథు ఘనత మెచ్చి.

ఎఱ్ఱనలిరువురకును నామసామ్య గోత్రసామ్యము లుండుటచే నాతఁడీతఁడని భ్రమపడిరి కాని యందు సత్యములేదు.

పోతనామాత్యుఁడు రచించినషష్ఠస్కంధము ఖిలమైపోఁగా దానిని తానురచించి నట్లీతఁడు చెప్పలేదు. కాని పోతనామాత్యుని బూర్వకవిని గా నీక్రిందిపద్యములో నుతించియున్నాఁడు.

ఉ. ఎమ్మెలు సెప్పనేలఁ జగమెన్న గఁ బన్నగరాజశాయికిన్
సొమ్ములు వాక్యసంపదలు సూఱలు సేసినవాని భక్తిలో
నమ్మినవాని భాగవతనైష్ఠికుఁడైన తగువాని బేర్మితో
బమ్మెరపోతరాజుఁ గవిపట్టపురాజుఁ దలంచి మ్రొక్కెదన్.

పంచమషష్ఠస్కంధము లొకకవిలె గాఁ గట్టియుండె ననియు, నీకవిలె, పోతనామాత్యునికాలములోఁగానియాతనిశిష్యుఁడైన వెలిగంద లనారయకాలములోఁగాని భక్తిముకా లేదనియుఁ, దరువాత నీసింగన కవియు, గంగనార్యుఁడును, భాగవతమునకుఁ బ్రతి వ్రాసికొనుటకై పోతనామాత్యునితనయు నొద్దకుఁ బోయిచూచునప్పటి కేకవిలె, పూర్ణ ముగ శిథిలమై యుండుటను జూచి, యీభాగమును వీరిరువురును బూరించియుందు రనియు నాకుఁ దోఁచుచున్నది. వీరిరువురును వెలిగందల నారయ కొక్కింత తరువాతివారై యుందురు.

ఈకవి విద్యార్థిదశయం దున్నప్పుడే వాణిస్వప్నమునఁ బ్రత్యక్ష మైనదఁట! నాఁటనుండియుఁ గవిత్వతత్త్వజ్ఞానంబు గోచర మైనదఁట! ఈకథ పైనిఁజెప్పిననాయూహ కొక్కింత సాహాయ్య మొసంగుచున్నది. ఈస్వప్నగాథను వర్ణించినపట్టున వ్రాసినగద్యపద్యములు నీక్రింద వ్రాయు చున్నాఁడను.

" నేను విద్యాభ్యాసంబునం దగిలి కొండికన్నె యుండ నొక్క నాఁడు! దివంబున

చ. కలితవిశేషవస్త్రములు గట్టి హిమాంబుసుగంధచందనం
బలఁది వినూత్నభూషణము లారఁగఁ దాల్చి వినోదలీల నిం
పుల మృదుశయ్య నిద్రిదగఁ బొందినచోఁ గనుపట్టెఁ బల్కలుం
దలమునఁ గ్రిమ్మికొన్ మెఱుఁగుతండము రూపున నిల్చిపోలికన్,

నీ ఉరవడిఁ బ్రాగ్దిశ నుదయించు మార్తాండ
కోటిబింబచ్ఛాయ గూడినట్లు
హరిహరబ్రహ్మల యాత్మలలో నుబ్బి
కరుణయొక్కట మూర్తి బెరసినట్లు
ఖరకరకరతీవ్రగతిని గరంగుచు
హేమాద్రిచెంత బె ల్లెగసినట్లు
ఫణిరాజఫణరాజిమణిగణవిస్ఫూర్తి
సుషిరంపువెలిఁదల చూపినట్లు
తే. లుడ్డిపడ్డట్లు కట్టెట్ట నూఁదినట్లు
తేజమెసఁగంగ నామోల దివ్యవాణి
పూని సాక్షాత్కరించి సంపూర్ణకృష్ణ
జూచి యిట్లనిపలెఁ మంజులముగాను.

ఉ. ఆటలు బాటలుం జదువు లద్భుతముల్ వినకొప్పవాఁడ్యను లో
సాటి తలంపరానిబల సాములు మున్నగునిద్య లెల్ల నీ
కాటలుఁ బాటలయ్యె విను మన్నిటికిన్ మెఱు. గిడ్డభంగి నా
చాటునఁ జాటుకారపదసాధుకవిత్వముఁ జెప్ప మింపుగనీ.

వ. అని యానతిచ్చుజగన్మాతృకృపావలోకనసుశ్లోకుండనై యేనొక్క
శ్లోకంబు నాత్మణంబ నుడివితి నది యెట్టిదనిన

శ్లో. హంసాయ సత్త్వనిలయాయ సదాశ్రియాయ
నారాయణాయ నిఖిలాయ నిరాశ్రియాయ
సత్సంగ్రహాయ సుగుణాయ సదీశ్వరాయ
సంపూర్ణపుణ్యపతయే హరయే నమస్తే.

వ. ఈశ్లోకం బద్దేవియంగీకరించె నంత మేలుకాంచి యానందభరితుం
డనై నాఁటనుండి చందాశ్రితగత యగుచందశ్రీకయుంబోలె నారా
యణాంకితంబైన కవిత్వతత్త్వజ్ఞానంబు గోచరంబయ్యె. దానికి ఫలం
బుగా గోపికావల్లభుని నుల్లంబున నిడుకొని

ఆ. పలుకఁగలిగె మొదల భాగవతార్థంబు
భర్త కృష్ణుఁ డయ్యె భాగ్య మెసవె

సమృతరసముఁ గోర నలరుచింతామణి
పాత్రి సంభవించు భంగినిపుడు.

షష్ఠస్కంధమంతయు నీతఁడు రచింపలేదనియు, శిథిలమైనపత్రిలో లభించిన కొన్నిపద్యములు పోతనవే యిందుఁ గవిసేకొనెననియు శైలిని బట్టివానిని గ్రహింపవచ్చు ననియుఁ గొందఱనుచున్నారు. ఆవిషయము నిదమిత్థమని నిర్ణయింపఁజాలము. అజామిళోపాఖ్యాన, చిత్రకేతూపాఖ్యానములలోఁ గొన్నిపద్యములు పోతనరచితములవంటివి గన్పట్టుచున్నవి. కాని మొత్తముమీఁద నధికభాగము సింగనకవిత్వమే.

సింగనకవిత్వమునుగూర్చి భాగవతపీఠికలో విపులమైన విమర్శన ముకలదు. ఈతనియాంధ్రీకరణము మూలమునకు సరిగా లేక విరుద్ధముగాఁ గొన్నియెడలను గొన్నిపట్టుల నతిన్యూనముగాను నున్నదనియు, వ్యాకరణమంగీకరింపనిప్రయోగములు సమాసదోషములు నీతనికవిత్వమునం దచ్చటచ్చటఁ గన్పడుచున్నవనియు నైనను "కేవలకవిత్వమును బట్టిచూడ నితఁడు గంగనన్నారయలకంటె నెక్కుడై పోతనవలె స్వకపోలకల్పితములగు వర్ణనములనుగూడఁ జేర్చి మధురముగాను మనోహరముగాను దనస్కంధమును దెలిగించినాఁడని చెప్పనొప్పును" అనిపీఠికాకారు లభిప్రాయ మిచ్చియున్నారు.

కనిత్వశైలి తెలియుట కిదివఱకు వ్రాసినపద్యములే చాలియున్ననుఁ, మఱియుఁ గొన్నిపద్యముల నిట నుదాహరించుచున్నాఁడను.

ఆ. పద్మనయనుమీఁది భక్తియోగం బెల్ల
ముక్తియోగమనుచు మొన లెఱుంగు
వారివారి వారివారిఁజేరిన వారి
తోవ దలఁపవలదు భూతలార.

చ. అరయఁగ నెల్లలోకములు నంకిలి నొంద మహార్ణవంబులో
నొరగి నిమగ్నమైనఁగర నుద్ధతిఁ గొమ్మన నెత్తినట్టియా
కిరిపతి యగ్నికల్పుఁడు మురుక్షోలుఁడు నూర్జితమేదినీమనో
హరుఁడు గృపావిధేయుఁడు సదాధ్వముల న్ననుఁ గాచుఁ గావుతన్.

ఉ. కందఁడు భీతిఁ గుందఁడు పరికింపము నొందఁడు పెద్దనిద్దురం
జెందఁడు తత్తఱింపఁడు విశేషముఁ దప్పఁడు వైష్ణవీజయా
నందపరైకవిద్యను మనంబున దాల్చుచుఁ నుండెఁ గాని, సం
క్రందనుఁ డానిశాచరునిగర్భములో హరిరక్షితాంగుఁడై.

క. సతులెవ్వరు సుతులెవ్వరు
పతులెవ్వరు మిత్రశత్రుబంధుప్రియసం
గతులెవ్వరు సర్వాత్మక
గతుఁడై గుణసాక్షియైన ఘనుఁ డొక్కనికిన్.

ఈకవి కృత్యాదియందు స్వప్నకథఁ జెప్పియు సంస్కృతశ్లోక మును రచించియుఁ దిక్కనసోమయాజి ననుకరించియున్నాఁడు. ఈతని షష్ఠస్కంధము తిక్కనభాగవతభాగమువలె లేదనికాఁబోలు హరిభట్టును కవులషష్ఠమును షష్ఠస్కంధమును మరల రచించియున్నారు. కాని వీరి కంటె సింగన పూర్వుఁడగుటచేఁ గాఁబోలు నాతఁడుర చించినషష్ఠస్కం ధము భాగవతములో భాగముగాఁ దాళపత్రప్రతులలోను ముద్రితప్రతు లలోనుఁజేరినది. హరిభట్టు పోతనామాత్యునికంటె నిరువదియేండ్లు చిన్న వాఁడు. గంగన, సింగనలు తమస్కంధములను క్రీ.శ. ౧౫౧౦ ప్రాం తమున రచియించి యుందురు.

ఈసింగనకవి కువలయాశ్వచరిత్ర మనుప్రబంధమునుగూడ రచి యించినట్లు కన్పట్టుచున్నది. అందలిపద్యములను బెదపాటిజగ్గనకవి తనప్రబంధరత్నాకరమున సమకూర్చియించినాఁడు. అగ్గింద మిప్పు డెచ్చటను లభించుట లేదు. ప్రబంధరత్నాకరమునుండి గైకొని కొన్ని పద్యము లీక్రిందఁ బొందుపఱుచుచున్నాఁడను.

ఉ. మీఱినభద్రనాగములమీఁదికి దూఁటి తదీయకుంభముల్
చూఱలువట్టి కేసరికిశోరనఖావళినుండి దాలి సాం
పారినమౌక్తికంబులు ప్రియంబున నేరి కిరాతబాలికల్
గీరనగింజ లాడుదురు గేలిఁ దలిర్పఁగ బక్కణంబులన్.

సీ. తిమిరమంతయుఁ బాసి దిక్కులు తెలివొందె
నమృతాంశువులు సెందె నభ్రవీథి

గువలయానందమై కోరిక లిగురొత్తె
విబుధులమదిలోన వెట్టి లొదివె
నక్తంచరశ్రేణి నయమెల్ల దిగజాఱెఁ
జిత్తజోల్లాసఁబు చెలువు మిగిలె
దివ్యసీరంబుల తేట లల్లనఁ బర్వె
భువనాధిపతి వేడ్కఁ బొంగి పొరలె

గీ. దీపికాజాల మెల్ల చిత్రించినట్టి
రమణఁ దోఁపంగ దృక్చకోరములు మెచ్చ
నమిత తేజోవిరాజమానాత్ముఁడైన
పుత్త్రచందుఁడు జననంబు నొందునపుడు

ఉ. పైరితమ స్తమంబడఁగ వంశమహార్ణవ ముబ్బ బొంధకో
ద్ధారచకోరసంతతి ముదంబునఁ దేలఁగ నర్థివర్గస
త్ప్రేరవజాత మెల్లను వికాసముఁ బొందఁగఁ బుత్త్రచంద్రిక
న్మారవచంద్రికానుభవ మబ్బినచిత్తము మిమ్ము ముట్టదే?

శా. ఆదిబ్రహ్మముఖాళిచాలక విహారార్థప్రయత్నంబుతో
వేదంబుల్ భువి-ధర్మపోషణకునై విఖ్యాతిగాఁ బుట్టెనో
కాదే నిట్టిమహత్త్వ మన్యులయెడం గానంబునాఁ బొల్తురా
భూదేవోత్తము లప్పురంబున మహాపుణ్యప్రభావంబులన్.

సీ. తనజన్మ మప్పులఁ దలముంక్ర లని రోసి
పులిన మీహాంకంబు బొందె నొక్కొ?
పరికింపఁ దనపట్టు తిరిగెడిపా టవి
పెన్నిధి సుడిమూర్తి బెరసె నొక్కొ?
బ్రతుకెల్ల గతి బట్టబయలాయె నని చూచి
గగన మీపుట్టువు గనియె నొక్కొ?
ఘనలోక పాసెడి పాపంబుఁ దలపోసి
జక్క వలీకీతి కెక్కె నొక్కొ?

గీ. యనఁగ లలన జఘన మంబుజముఖ నాభి
చామ నమము బాల చన్నుదోయి

మహితరుచులఁ దెగడి మానవపతికన్ను
దోయిపండువగుచు దొరసె నంత.

సీ. తమచూపు లొగిఁ బాంథతతులపైఁ బూనిన
భావజుకరవాలభాతు లనఁగఁ
దమకురుల్ యువమృగేంద్రములక్కె తీర్చిన
మరునసమానంపు టురు లనంగఁ
దమహాసములు విటోత్కరమానములఁ బట్టు
వలరాజుపూవులవల లనంగఁ
దమకాంతి పురుషులఁ దాపంబు నొందించు
రతిరాజుమోహనరస మనంగ

గీ. జలజకాహళికదళికాపులినగహన
కోకబిసశంఖచందాళికులముఁ దెగడు
పాదజంఘోరుకటిమధ్యపటుకుచోరు
బాహుగళవక్త్రికచముల పుణ్యసతులు.

---

87 ఈశ్వరఫణిభట్టు

ఇతఁడు వైదికబ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; గార్గ్యస గోత్రుఁడు; ఈశ్వరభట్టునకును రామమ్మకును బుత్త్రుఁడు; వెంగళార్య కొండమాంబలకుఁ బౌత్రుఁడు; ఫణిభట్ట లక్కాంబలకుఁ బ్రపౌత్రుఁడు. ఇతనికి ఫణీపతియని నామాంతరము కలదు. ఇతని గృహనామము "ఈశ్వర".

ఈకవి పరతత్త్వరసాయన మను నైదాశ్వాసముల వేదాంత పద్య పరిబంధమును రచియించి తనగురువైన సదానందావధూత కంకితము చేసెను. అం దీయనవంశావళి నీక్రిందిపద్యములలోఁ జెప్పుకొని యున్నాఁడు.

సీ. సురుచిరాపస్తంబసూత్రుఁ డీశ్వరవంశ
పాత్రుండు గార్గ్యసగోత్రుఁ డఖిల
వేదశాస్త్రపురాణవిఖ్యాతుఁ డభినవ
వ్యాసుండు సద్యశోభాసురుండు
ఫణిపతిభట్టనఁ బ్రఖ్యాతుఁ డతనికి
లక్ష్మమ్మ యను శుభలక్షణాంగి
పరమపాతివ్రత్యగరిమచే గిరిజాత
యన నుతిఁ గన్నయయ్యతివ పత్ని

గీ. వారి కుదయించి రఖిలవిద్యారసజ్ఞు
లైనవెంగళభట్టు, సూరార్యుఁ, డనఘుఁ
డైనగరుడాద్రిభట్టన నాత్రిమూర్తు
లంచుఁ బూర్వజుఁ డగువెంగనార్యమూళి.

క. అతనిసతి యన్నపాన
వ్రతయుక్తి హితార్థిబంధువర్గసమగ్రా
దృతి పత్యనురక్తియుఁ గల
యతిసద్గుణ కొండమాంబ యలరు ధరిత్రిన్.

క. ఆదంపతులకు సుతుఁడై
మేదిని వెలుఁగొందె విబుధమిత్రుం డనఁగా
వేదవిదుం డీశ్వరభ
ట్టాదరమున నరణులందు నగ్నియ పోలెన్.

గీ. అతని కొనఁగెను దోర్ణాలచతురుఁ డనఘుఁ
డమలవాఙ్మూలగోత్రతిరుమలభట్టు
అఖలవిధు. డలలక్ష్మమ్మయందుఁ గనిన
కన్య రామమ్మ నధికసౌజన్య నెలమి.

క. ఆమిథునమునకుఁ బుట్టితి
మేము త్రిమూర్తులను బోలి నిల ముప్పుర ము
ద్ధామయశుఁడు గొండయ శో
భామణి నారాయణయ్య ఫణిపతి యనఁగన్.

ఈకవికాలమును నివాసమును దెలిసికొనుట కాధారములు గ్రంథములోఁ గన్పట్టలేదు. పూర్వకవులను స్తుతించుటలో నన్నయను దిక్కనను మాత్రమే నుతించియుండుటచేఁ దిక్కనకుఁ దరువాతివాఁడ నుటమాత్రము స్పష్టము. ఆంధ్రభాగవతమునందలి సప్తమస్కంధము లోని ప్రహ్లాదచరిత్రమున పోతనమహాకవి రచించిన "కంజాక్షునకుఁ గాని కాయఁబు కాయమే పవనగుంభితచర్మభస్త్రిగాక" ఇత్యాది పద్యములవంటి పద్యములు కొన్ని యీగ్రంథమునఁ గానవచ్చుటచే నీకవి పోతనకుఁ దరువాతఁ బదునేనవశతాబ్ది చివరభాగముననుండి యుండు ననియు; మనుచరిత్రాదిధోరణి దీనిలో లేదు గాన నీకవి డంతకంటె ముందికి దిగఁ డనియు పరతత్త్వరసాయన ముద్రితప్రతిపీఠికలో బ్ర. శ్రీ లక్ష్మీపతిశాస్త్రిగారు వ్రాసియున్నారు. అనుకరణము నాధారముగాఁ జేసి కాలనిర్ణయముసకుఁ గడంగరాదనియు నది ప్రమాదభూయిష్ట మనియు నామతము. కొన్నియెడల నది సత్యమును గావచ్చును. బ్ర. శ్రీ వీరేశలింగము పంతులుగారు కవిని పూర్వకవులలోఁ జేర్చియున్నా రు. పీఠికాకారుల యభిప్రాయానుసారముగా నీకవిని బదిహేనవ శతము క్రీ.శ. ౧౪౫౦-౧౫౦౦ ప్రాంతమువాఁడని నిర్ణయింతము. ఇతఁడు తనగురు వైన సదానందయతికిని పరబ్రహ్మమునకు నభేదము గల్పించి కృత్యా దిపద్యమును మఱికొన్ని తావుల ననేకపద్యములను రచించియున్నాఁడు. మచ్చునకై కృత్యాది పద్యము నిట నుదాహరించుచున్నాఁడను.

శా. శ్రీకైవల్యరమావివాహమున కౌ చిత్రంపుభూపాళిగా
లోకంబుల్ పదమస్తకావధి సమాలోక్యంబులై మించు వి
శ్వాకారస్థితిఁ బొల్చు బ్రహ్మము దయాస్వాంతుండు నిత్యంబు దా
నా కిష్టార్థ మొసంగుఁ గావుత సదానందాదిదేవుం డిలన్.

ఈతఁడు రచించిన పరతత్త్వ రసాయనమందలికథ వేదాంతవిష యమ్మైనను, దీని నీకవి ప్రబంధముగాఁ జేయ సంకల్పించుకొని సందర్భో చితముగా పట్టణారణ్యాది వర్ణనములఁ గావించియున్నాఁడు. మోక్షసాధ నము నుపదేశింపుమని ధర్మరాజు భీష్ముఁడుగఁగా నాతఁడు హరసనత్సు జాతసంవాద మను నితిహాసమును ధర్మరాజునకు బోధించె నని సూ

తుఁడు శౌనకాదులకుఁజెప్పినట్లున్న భారతమందలి కథ నాధారముగాఁ గొని యీకవి యీగ్రంథమును రచించెను. భారతమున ననుశాసనిక పర్వమున నీ హరసనత్కుమార సంవాదమున్నది. సంస్కృతభారతమున దక్షిణహిందూదేశపు ప్రతులలోమాత్ర మీకథకలదనియు, నుత్తర హిందూదేశపు ప్రతులలో నీకథలేదనియు నంచుచే నీకథ నెవ్వరో రచియించి భారతమునఁ జేర్చియుందురని తలంపవలసియున్నదనియు నీ పరతత్త్వరసాయన పీఠికలో శ్రీకోరాడ రామకృష్ణయ్య పండితులు వ్రాసియున్నారు. ఈ హరసనత్కుమారసంవాదమును దిక్కనసోమయాజి యాంధ్రీకరించియున్నాఁడు.

ఈపరతత్త్వరసాయనమున కర్మయోగ, సాంఖ్యయోగ, యోగతంత్ర, రాజయోగవిషయములను గురువు తన కుపదేశించిన విధమునఁ గవి వివరముగా సుబోధక మగునట్లు రచియించినాఁడు. ఇం దుపదేశింపఁదగించినదికేవలాధ్యాత్మిక విషయమే యైనను, నచ్చటచ్చట శ్రీహరి స్మరణభజనాదులు మోక్షసాధనములని, భాగవతమునందువలెనే ఇందును భక్తియోగమును గవి బోధించియున్నాఁడు.

ఈతని కవిత్వమునం దచ్చటచ్చట వ్యాకరణ మంగీకరింపనిప్రయోగములు గన్పట్టుచున్నవి. అందుఁ గొన్ని బొలుకకుఁగూడఁ దెలియునట్టి "పదాదియందు వు, వూ, వొ, వో లుండవు" అనుసూత్రములకు విరుద్ధముగావొక,వక, యిత్యాదిప్రయోగములుకలవు. కవియజ్ఞానముచే వీనిని ప్రయోగించెనని చెప్ప వలనుపడదు. పండితలోకమునఁ బ్రచారములో నుండుటవలననివి ప్రయోగార్హములుగాఁ దలంచెనేమో. ఈప్రయోగములు యతిస్థానములందుండుటచే లేఖక ముద్రాప్రకదోషములుగాఁ దలంపరాదు.

గ్రంథస్థవిషయము కఠినమైనదైనను గవి సులభమైన పదములలో భావమును జక్కఁగాఁ బ్రదర్శించినాఁడు. ఈతనికవిత్వధోరణి తెలియుటకై కొన్నిపద్యముల నుదాహరించి యీతనిచరిత్రమును ముగించుచున్నాఁడను.

మ. చిరమై నిర్మలమై మహానిభవమై చిన్మాత్రమై సత్యమై
పరమై సంతతసంయమీశ్వరమనఃపర్యంకమై నిత్యమై
దురితారణ్యదవార్ధియై మదిని భక్తుల్గోరు నర్థంబు నై
స్థిరభావంబులఁ దోఁచుబ్రహ్మము మదిన్ సేవింతుఁ దత్త్వార్థినై ౧ఆ

ఉ. మోహమహాగ్రిహంబు వడి ముజ్జగముల్ కబళింప నెవ్వరున్
సాహసవృత్తి దీకొన రసాధ్యము గావున దాని నోర్చుఁ బ్ర
జ్ఞాహితరాగవర్జనతఁ గన్నడు నిర్మమతావిభూతిచే
నీహ దొలఁగి సద్గురుమహేశ్వరబోధితమాంత్రికుం డిలన్. ౨ఆ

ఉ. నే ననుఁ నాకు నే నన ననిత్యశరీరము దోఁచు భ్రాంతిచే ౩ఆ
నే ననుఁ నేన నేననిన నిర్మలనిత్యతఁ గల్గుఁ గావునన్
నే ననఁ దాని కాది యగునేఁగద యాత్మన దానిఁ గన్గొనం
బూని యొనర్చు మోగమునఁ బొందఁగవచ్చు సమాధిసౌఖ్యముల్.

చ. అలయక నాసికాగ్రమున నంటఁగఁ జూపులు గూర్చి భానుమం
డలగతచిత్ప్రకాశ మచటం గని చిత్తము దద్గతంబుగా
నిలిపి నిరంకుశక్రమనినిగ్రత వాయుని రోధనంబునం
దోఁగక మోగివొందుఁ బరితోషమహామృత వార్ధిమగ్నతన్. ౪ఆ

శా. భూదేవోత్తముఁడై నిజార్కరతుఁడై పూర్ణానుభావుండునై
మోదంబొప్ప సవర్ణుఁడై యకృతియై ముక్తాశ్రిమాచారుఁడై
భేదాభేదము లేనివర్తనలచేఁ బెంపొందియుం బూజ్యుఁడై
చోదల్ వాసి సదావధూతగతిఁ దోఁచున్ సద్గురుండెల్లెడన్. ౫ఆ.

సదానందశతకమునురచించిన సదానందవధూత యొకఁడున్నాఁడు. కాని యాతఁ డీఫణిభట్టునకు గురువైన సదానందుఁడగునో కాదో చెప్పఁ జాలము. ఆతఁడే యీతఁడైనను, శతకకర్తకాలమును నిర్ణయించుటకుఁ దగిన యాధారములును దొరకలేదు.

ఈకవి తనతండ్రి యీశ్వరభట్టనియు నతఁడు వేదవిదుఁడనియుఁ జెప్పియున్నాఁడు. మల్యాల గుండయ దండనాయకునిభార్య కుప్పాంబిక

వ్రాయించిన శా. శ. ౧౧౯౮ వ సంవత్సరపు శాసనకవి యీశ్వర భట్టోపాధ్యాయులు (గోనబుద్ధభూపతిచరిత్రమును జూడుము.) అతఁడు పదకవిమయుత యజుర్వేదపారగుఁడు. శబ్దవిద్యావిశారదుఁడు. కవీశ్వరుఁడు. పణిభట్టు తనతండ్రిని గనియనిచెప్పలేదు. అందుచే నాతఁడే యీతఁడని చెప్పుట కవకాశములేదు.

ఈకవి కృత్యాదియందు రచించిన విఘ్నేశ్వరస్తవమును అల్ల సానిపెద్దనకవి రచించిన వినాయకస్తుతియు నించుక పోలికకలిగియున్న వి. అవి యీకిందఁ వ్రాయుచున్నాఁడను.

శా. హస్తం బొక్కటఁ బట్టి యొక్కటుచ మన్యం బాత్మతుండాగ్రవి
న్యస్తప్రౌఢిమ దుగ్ధముల్ గొనుచు దివ్యామోదమా మోదకం
బస్తోకాకృతి మెక్కుచున్ జననినాహ్లాదించు విఘ్నేశుఁ డీ
పస్తోతవ్యమనీయకావ్యమున కాపాదించు నిర్విఘ్నమున్.

పరతత్త్వరసాయనము.

ఉ. అంకముఁజేరి శైలతనయాస్తనదుగ్ధము లానువేళ బా
ల్యాంకవిచేష్టఁ దుండమున నవ్వలిచన్గబళింపఁబోయి యా
వంక కుచంబుగాన కహినల్లభహారముగాంచి వే మృణా
ళాంకురశంక నంచెసు గజాస్యుని గొల్తు నభీష్టసిద్ధికిన్.

మనుచరిత్రము.

ఈపద్యములను బట్టియు వేదాంతగ్రంథమునందఁ బ్రబంధవర్ణనములను జేర్చుటంబట్టియు, నీతఁడలసానిపెద్దన కించుక తరువాతివాఁడేమోయని యనుమానము కలుగుచున్నది.

సంస్కృతభారతమునందలి శ్లోకములును దిక్కనసోమయాజి యాంధ్రీకరణపద్యములును పరతత్త్వరసాయనమందలి పద్యములు నేక ఘట్టములలోనివి. సమకూర్చి యీగ్రంథము దిగితపతి పీఠికలో నిచ్చి. యున్నారు. గ్రంథవిస్తరభీతిచే నిం దవి యుదాహరింపలేదు.

ఇతనిగురువైన సదానందమౌని తనయింటికివచ్చి తనకుబ్రహ్మో పదేశమును జేసెనని యీకింది పద్యమునను దానితరువాతి గద్యపద్యములలోను జెప్పియున్నారు.

సీ. తనమనోహరమూర్తి ధాళధళ్యంబుల
దిక్కా-మినీదేవదీప్తి బెనుపఁ
దనముఖచంద్రికాతతి దర్శనాగత
జనలోచనచకోరచయముఁ దనుపఁ
దనయానపదరేణు వనుగతాఖిలమాన
వావళీకల్మషవర్గ మడఁపఁ
దనకటాక్షేక్షణ ఘనసుధాధారాళి
భక్తౌఘపరితాపపటలినాఁపఁ

తే. తనదుసల్లాపరుచి పార్శ్వజనుల శ్రుతుల
దప్పి దీర్పంగ వేంచేసెఁ దగమదీయ
మందిరంబున కల సదానంద మూని
విభుఁడు మత్పూర్వభవ పుణ్యవిభవమునను.

---

88 సదానందయోగి

"నవ్యతరభోగి శ్రీసదానందయోగి" యనుముకుటముతో నొక శతకమును సదానందయోగి యనుకవి రచియించియుండెను ఇతనికాల ముగాని నివాసముగాని యేమియుఁ దెలియవు. పరతత్వరసాయనమను వేదాంతగ్రంథమును రచియించిన ఈశ్వరఫణిభట్టు తనగురువు సదా నందమూని యవి తనగ్రంథమునఁ జెప్పుకొని యాగ్రంథము నాతనికే కృతియిచ్చియున్నాఁడు. పరతత్త్వరహాయనమందలివర్ణనమునఁబట్టిచూచి నచో నాసదానందయతి తత్త్వవేత్తయు వేదాంతవిద్యాపారంగతుఁడని యుఁ గన్పట్టుచున్నది. కాని యాతఁడు కవియునిగాని కవిత్వముచెప్పఁగల వాఁడనికాని స్ఫురించుటలేదు. శతకకవులచరిత్రకారులగు శ్రీవంగూరి సుబ్బారావుగారు, ఫణిభట్టుగురువు శతకకర్తయగు సదానందయోగి యై యుండునని యనుమానించినారు. ఈతనికాలము నాకు సరిగాఁదెలి యరాకున్నను. నీతఁడే ఫణిభట్టుగురువని నిశ్చయించుటకుఁ దగినయాధా రములు నాకులభింపకున్నను భావిపరిశోధకుల కనుకూలముగానుండునని

తలంచి ఫణిభట్టునకుఁ దరువాత నీతనిఁజేర్చితిని. ఇతఁడురచించినశతకము నాకు లభింపలేదు. ఇతనిశైలికై శతకకవులచరిత్రము నందిచ్చిన పద్యములనైదిటి నీకిందనిచ్చుచున్నాఁడను.

గీ. శ్రీమహోన్నత విజ్ఞానసిద్ధి నొసఁగు
సద్గురుస్వామి చరణాబ్జములు దలఁచి
సకలతత్త్వార్థములనెల్ల సంగ్రహించి
గీతశతకంబు రచియింతుఁ గీర్తి వెలయ. ౧

గీ. బట్టబయలైన యాపరబ్రహ్మమహిమ
దేశికస్వామికృపఁగాని దెలియరాదు
యెన్నిచదువులు చదివిన నేమిసుమ్ము...నవ్య ౪

గీ. శివుఁడు జీవుఁడు రెండువస్తువులటంచు
నెంచు నెంచినసాయుజ్యమెట్లుగల్గు
జీవశివభేద మెన్నఁడు సేయరాదు...నవ్య ౧౩

గీ. తన్నుఁదెలిసిన జగమెల్ల తానెయయిన
మర్మమెఱుఁగఁగ జాలని మందమతులు
గడువఁజాలరు సంసారఘనపయోధి...నవ్య ౬౦

గీ. మట్టములు తల్లిదండ్రులు సుతులు సతులు
తాను బొమ్మేటిగతులకుఁ దగిలిరారు
వారు తోవనువచ్చేటివారు గారు...నవ్య ౯౮

---

89. పెనుమత్స వెంకటాద్రి

ఇతఁడు క్షత్రియుఁడు, ధనంజయగోత్రుఁడు. తండ్రి పద్మరాజు; తల్లి గన్నమాంబ; తాత తెలగరాజు; సర్వమ పితామహి.

ఈకవి "ఇందుమతీకళ్యాణ" మనుప్రబంధమును రచియించినట్లు బమ్మెరకేసకవి మల్లకవులు తాము రచించిన విష్ణుభజనానంద మనుగ్రంథమునఁ గృత్యాదియం దీక్రిందిపద్యములలోఁజెప్పియున్నారు.

సీ. ర్యాలి కేశవ దేవరమణీయ పదపద్మ
మహితభృంగీ భవన్మానసుండు
నాటకాలంకార్నైపుణీ రచితగీ
ర్వాణాంధ్ర కవితాప్రవర్తనుండు

* * *

గీ. చెలఁగె గీర్తిలతాసముజ్జ్వల దిగంత
రాంబరుండు పన్నగభూప జంభారికూర్మి
సుతుఁడు పెనుమెచ్చ వేంకటస్తితివరుండు
సకలబుధులందుఁ గల్పవృక్షం బనంగ.

గీ. ఇందుమతీ కల్యాణము
పొందుగ రచియించె సకలబుధులకు శ్రీతాఁ
నందంబుగఁ బద్మప్రభు
నంపనుఁడో వేంకటాద్రి నరపతు లెంచఁ

ర్యాలి గ్రామము గోదావరీమండలములో రాజోలుతాలూకా యందు గౌతమీనదీతీరమున నున్నది. ఇందుఁగేశవస్వామికలఁడు ఈవిగ్రహముమిగుల రమణీయస్థానది. దీనిని పేరూరుద్రావిడులు, దక్షిణదేశము నుండి యాంధ్రదేశమునకు వలస వచ్చినప్పు డిక్కడకుఁదీసికొని వచ్చిరని చెప్పుదురు.

ఈకవిసోదరుఁడైన గోపరాజు అంతర్వేదిమాహాత్మ్యమును రచియించియుండెను. వెంకటాద్రికవి రచించిన, ఇందుమతీకల్యాణ మిప్పుడెచ్చటను గానవచ్చుటలేదుఁ. ఈతనికాల నిర్ణయమునకుఁ దగినసాధనములు లభింపలేదు. కాని కేసరివిమల్లకవులు విష్ణుభజనానందమున నిచ్చిన వంశవర్ణనమును బట్టియీకవి క్రీ. శ. ౧౫౦౦ ప్రాంతమువాఁడనిచెప్పదగి యున్నది ఇతఁడు ర్యాలినివాసముగా నుండెడివాఁడు.

90. పెనుమత్స గోపరాజుకవి

ఇతఁడు క్షత్రియుఁడు ధనంజయగోత్రుఁడు. పద్మరాజుగన్న మామామాంబలపుత్రుఁడు; తెలగరాజు సర్వమలకుఁబౌత్రుఁడు. ఇందుమతీకళ్యాణమును రచించిన వెంకటాద్రికవికి సోదరుఁడు.

ఈకవి యంతర్వేది మాహాత్మ్యము మొదలగుకృతులను రచించి ర్యాలికేశవస్వామి కంకితముచేసినట్లు విష్ణుభజనానంద కృత్యాదిని కేసకవి మల్లకవు లీక్రిందిపద్యములోఁ జెప్పియున్నారు

సీ. మహిమనంతర్వేది మాహాత్మ్యమాది యీ
కృతులిచ్చె ర్యాలికేశవునకుఁ
గ్రిమ మొప్ప భూసురోత్తములకుఁ దగనిచ్చె
వర్షాశనంబుల వ్యాదిగాఁగ

* *

గీ. పాశి నొనరించెఁ బెనుమెత్స పద్మనాభు
తనయుఁడైనట్టి గోపభూధవ వరుండు.

ఈతఁడు రచించిన కృతులిప్పుడెచ్చటను గానవచ్చుట లేదు. ఇతనిరెండవకుమారుఁడైన అనంతరాజు అంబరీషచరిత్రాది కృతులను గృతినందినట్లును ర్యాలికేశవస్వామికి గోపురప్రాకారాదులను గట్టించినట్లును రచింపఁబడిన పద్యములను గేసకవిచారిత్రమునం దుదాహరించినాఁడను.

ఈకవినివాసము ర్యాలియేయై యుండును. ఇతఁడు క్రీ.శ. ౧౫౦౦ ప్రాంతమునాఁడు

91 అడిదము నీలాద్రికవి

ఈతఁడారువేలనియోగ బ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. భారద్వాజగోత్రుఁడు

ఈ కవినిగూర్చి శ్రీ అడిదము రామారావు, యమ్. ఎ. గారు. అడిదము సూరకవి చారిత్రమునందిట్లు వ్రాసియున్నారు.

"ఆంధ్రదేశమున గవితానృత్తిచే బ్రఖ్యాతిగాంచిన నియోగి కుటుంబములలో నడిదమువారి కుటుంబమొకటి యని చెప్పనగును. తొలుదొల్త వీరియింటిపేరు మోదుకూరువారు" ఈకుటుంబమునఁగొందరు ప్రసిద్ధకవులు తమగ్రంథములను నేనుంగులపైని వేసికొని దేశాటనముచేయుచు, రాజాస్థానములనుదర్శించి జీవయాత్ర గడపుచువచ్చుట చేత గొంతకాలము వీరికి "గ్రంథవారణము" వారని యు గృహనామము గలిగియుండెడిది. మరికొంతకాలమునకు బిదప నీవంశజులలో నొకఁడగు నీలాద్రికవి కళింగరాజులలో నొకనియొద్ద నాస్థానకవిగానుండి యొకానొకసమయమునఁ దన ప్రభువుతోఁగూడ యుద్ధమునకు నెడలెను. బ్రాహ్మణుడయ్యును, నపరద్రోణాచార్యునివగిది నీలాద్రికవి యుద్ధరంగమున వెల్లడించిన సాహసపరాక్రమంబులకు రాజెంతయు నాశ్చర్యమునొంది నీలాద్రికవి నుచితరీతిని గౌరవింప సంకల్పించుకొనెను. కవియు నాయుద్ధమునఁ దనచేలిక గాంచినవిజయము నుగ్గడించుచు "రణరంగవిజయ" మనుపేర నొక యాంధ్రప్రబంధమును రచించి రాజున కంకితమొనర్చెను. నిండుకొల్వున రాజీగ్రంథమును సాంతముగ విని యానందించికవికి దివ్యరూపమగు పసదన మొసఁగుటయేగాక నీలాద్రి యుద్ధరంగమున వెల్లడించిన ధైర్యసాహసములకుఁ దగిన పారితోషకమనియెంచి యొక గరవాలము (అడిదము)ను గానుకగా నొసంగికవిని గౌరవించెను. నాఁటనుండియు నీవంశజులకు అడిదము వారని యింటిపేరు కలిగెను

మీఁదియంశములను సప్రమాణముగఁ దెలుపుటకుఁ దగినయాధారములు గానరాకున్నను సంప్రదాయసిద్ధముగ వచ్చుచున్న విషయములగుటచే నిందుఁబొందుపరుపఁబడినవి."

* * *

ఈవాక్యములపై అడిదము సూరకవి చారిత్రపీఠికలో శ్రీబురాణ శేషగిరిరావు యమ్. ఎ. గారిట్లువ్రాసియున్నారు.

* * *

ఈసూరకవి జీవితమందలి యూహలనుగూర్చి అభిప్రాయభేదములకవకాశములేకపోలేదు. ఉదాహరణము:— "అడిదము" అను గృహనామమును గురించినయూహ శ్రీరామారావుపంతులుగారి వాక్యము లీసందర్భమున సమంజసమే యైనను కేవలము లోకవాడుక ననుసరించి యున్నది. 'ఆడిదము' అనునది పౌరుషనామమువుట లోకవాడుక, విమర్శించిచూడఁగా శాసనములం దడిదము నాడను మండలము పూర్వముండినట్లు కనఁబడుచున్నది. అడిదమను గ్రామము గలదు. సాధారణముగా దెనుఁగుబ్రాహ్మణుల గృహనామములు గ్రామనామములై యుండుటవలన నీయడిద మనునదియు గ్రామనామమే యైయుండును. కాని నీలాద్రికవినాఁడది యూతని పరాక్రమాతిశయముల వలన నన్వర్థనామమైయుండును. గ్రంథవారణ మనునది పామరులనోటబడి రూపు మారిన గ్రంథవారణయనుబిరుదము. ఇది నీలాద్రికవికి సేనాధిపత్యము వలన చెల్లియుండును. అతనితరువాతి వారు గ్రంథవారణులువార్లై యుందురు. అట్లేగోదావరి మండలమందలి మోదుకూరు కాపురము వచ్చిన యడిదము వారికుటుంబము మొదటమోదుకూరి యడిదములవారయి రానురాను మోదుకూరు వారయియుందురు. ఇట్లుగృహనామములు మారుట కెన్నియోనిదర్శనములు కలవు. కాని సూరకవిగారి కుటుంబము వారుమాత్రము నీలాద్రికవిగారి కోవలోని వారే.

ఈనీలాద్రి కవినేలిన పూసపాటివిభువు రాచిరాజుగారో అతని కుమారుఁడగు తమ్మిరాజుగారో కావలెను.

ఇందుముఖ్యముగా 'వసిష్టగోత్రావసీళకోటికిమేటికిరీటి విభుండు' గానుతింపఁబడిన శ్రీతమ్మిరాజ మహామండలేశ్వరుని కొలువునకే సన్నిధైై పరాక్రమముచూపి యడిదము నీలాద్రికవి 'యడిదము'ను గానుకగాఁ గొనుటయు రణరంగవిజయకావ్యమును (తనయేలిక విజయమునుగూర్చి) రచించుటయు జరిగియుండునని నాయూహ. శ్రీమన్మహా

మండలేశ్వరమహీమండల రాయమన్నసుల్తాన్ శ్రీపూసపాటి రాచిరాజయ్యదేవు మహారాజులుంగారి కుమారుఁడగు శ్రీతమ్మిరాజులుంగారు "స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు వేయిన్నిమున్నూటయనభైయగునా...యన్ తమపూర్వస్థానమైన బెజవాడకు తమబంధువులైన సూర్యసోమవంశపురాజులున్ను తాముఁను వచ్చిలక్కఁడయిందగికీలాద్రియందున పాండవులగళ్ళ దక్షిణభాగమందు కృష్ణవేణీ మల్లికార్జున నరసింహులు సాక్షిగాను విజయశాసన శిలాస్తంభంబు వేయించిరి.

అనఁగా క్రీ.శ. ౧౪౫౮ సం॥ పర్యంతమున నీయడిదమునీలాద్రి కవి పూసపాటిభూపతుల సన్మానమునకు పాత్రుఁడైన పోటరిము, కవియునై తనయేలికయగు తమ్మిరాజమహామండలేశ్వరుని విజయముల నుగ్గడించుచు "రణరంగవిజయ కావ్యము"ను రచియించి యుండెను. పూసపాటిభూపతులు కృతినందిన నవభారతాది గ్రంథములువలె నీరణరంగవిజయమును నామావశిష్టమై పోయినది. కాని యీతమ్మిరాజుగారినిగూర్చిమాత్రము చక్కనిపద్యములు గలవు. అందుఁగొన్నియైనను రణరంగవిజయములోనివై యుండవలెను. (సూరకవి తన యేలికను గూర్చిచెప్పిన పద్యములన్నీ భట్టుపద్యములైనవి) కాన నుదాహరణమునకై కొన్ని యీక్రిందచేర్చఁబడినవి.

సీ. హేమాచలముదాఁక నేకచక్రంబుగా
భువినేలె మీతాత బుద్ధవర్మ
మీతాత గురియించె మెరసి మాధవవర్మ
గరిమచే బెజవాడఁ గనకవృష్టి
పాండ్యకేరళచోళ పరవీరనృపతులఁ
దెగటార్చె మీతాత దేవవర్మ
పిసుగుముత్తునియగా వడినేసె మీతాత
భీకరంబుగ చిక్కభీమనృపతి

చండవిక్రమ యినవంశజలధిచంద్ర
బాపుమగధీర రణరంగ భైరవాంక

పొసఁగ నెవ్వరు నీసాటి పూసపాటి
పగర కనుదిమ్మ రాచభూధవునితిమ్మ.

మ. అతిశౌర్యుండగు పూసపాటి కులరాచాధీశ తమ్మయ్య కు
న్నతిగావింపుచు నాశ్రయించి రిలవర్నాటీ పరిచ్ఛేది శా
కితకోటి ప్రభులాత్మబాంధవతనో గెల్వంగలేకో మహా
చతురుండంచునో షట్ద్వీపాగ్నిశశభృచ్ఛాబ్దకాలఁబునన్
(శా. శ. ౧౩౮౦ క్రీ. శ. ౧౪౫౮)

ఉ. కొందఱురాజు ఱప్పనము కొమ్మనియయ్యఁగ బంధువర్గమై
కొందఱు గొల్వఁబేరులిడి కొందఱుమెచ్చికఁగ నూడిగంబులన్
ముందటఁ గొందఱుఁబిరుదు మ్రోవగ రాజులపూజలింగమై
యందునమించె రాచమనుజాధిపుతమ్మన రాజమాత్రుఁడే.

సీ. మెండొండరాజుల గుండెలో గాలాము
విరసించురాజుల వెన్నుతరటు
కలహించురాజుల కడుపులోపల కత్తి
గర్వించురాజుల కాలయముఁడు
మూర్ఖన్నరాజుల మత్తేభసింహంబు
మద్వైరిరాజుల మగలమగఁడు
కోపించురాజుల కొనమీసముల మిండ
నిరసించురాజుల నెత్తిపిడుగు

సకలసౌజన్యరాజన్య చక్రవర్తి
రాజుకబళేశ్వరస్వామి రాజ్యధుర్య
భూసురారామ తగువాటి పూసపాటి
రాచవిభుతిమ్మవుద్దండ రాచమాన.

(ఇవి భట్టుపద్యములు పాఠములు వికృతములై యున్నవి. కాని తిమ్మరాజు మహామండలేశ్వరుని వనుటస్పష్టము).

ఈసీలాదికవి తరువాతి వంశవృక్షమును అడిదము సూరకని చరిత్రయందిచ్చియున్నాఁడను. పూసపాటి తమ్మరాజునుగూర్చి పూసపాటితమ్మభూపాలుని చరిత్రమునందు గొంతవ్రాసియున్నాఁడను.

ఇతఁడు నియోగిబ్రాహ్మఁడు; శ్రీవత్సగోత్రుఁడు; సర్వయ రాచమాంబలకుఁ బుత్రుఁడు.

ఈకవి మైరావణచరిత్ర మను మూఁడాశ్వాసముల పద్యకావ్య మును రచియించి లేజెళ్ళగోపమంత్రి కంకితముచేసెను. కృతిపతి తనను గూర్చి పలికినట్లుగాఁ గవి రచించిన యీక్రింది పద్యములవలనఁ గవిసా మర్థ్యమును గవివృత్తాంతమును దెలియవచ్చుచున్నవి.

క. సర్వజ్ఞ పాదసేవక !
సర్వాగమ శబ్దశాస్త్రచతుర వివేకా !
సర్వయమంత్రి తనూభవ
సర్వేశ్వర మాడసుకవి ! సన్నుతచరితా !

సీ. మెప్పించినాఁడవు మెఱవడిఁ గర్ణాట
నరనాయకుని వీరనారసింహు
ధట్టించినాఁడవు తస్కరకవిరాజుఁ
గోటసింగనమంత్రి కొలువుగోనఁ
గాంచినాఁడవు కనత్కాంచనా భరణంబు
లేపార నందాపురీశుచేత
నందినాఁడవు నుత్తమాశ్వద్వయంబును
కిమిడి భూమండలరమణుచేత

నవమతిస్ఫూర్తిఁ బ్రోడించినాఁడ వఖిల
కావ్యలక్షణలక్ష్య సాగరము నెరయ
నిన్నువేర్వేర నింక వర్ణింపనేల
పోడ వన్నింట సర్వయమాడసుకవి.

క. నీతండి సర్వధీమ
నీతల్లి దయావిశుద్ధనియ మాదరణ
ఖ్యాతిని భూదేవికి నెన
యాతతమతి నైన రాచమాంబ ధరిత్రిన్.

క. నీయగ్రజుండు దక్షిణ
రాయన్నప ప్రివిమలాబ్ధిరమణీయుఁడు రా
మాయణపఠన వ్రిత ని
ర్వ్యాయత ఘనయశుఁడు మల్లనార్యుఁడు పేర్మిన్.

వ. నీవు మతీయును.

చ. రసములు తొమ్మిదిం గలుగురమ్యనవార్థసుశబ్దమాధురీ
విసరము లుల్లసిల్ల నతివిస్ఫుటలక్షణరూఢిఁ బ్రౌఢిమన్
రసికులనెమ్మనంబు లనురాగము నొందఁ దెనుంగుబాస నిం
పెసఁగఁగఁ జెప్పనేర్చు సరియెవ్వరు నీకును మాడధీమణీ!

క. నావియ్య మైనకాస
శ్యాపవిన తుని సుతున కెట్టమంతీంద్రునకున్.
దేవేంద్రిజ ము మనుకథ
శ్రీవెలయఁగ ద్విపద మీరు సెప్పితి రెలమిన్.

గీ. ధాత్రిలోన మనకు గోత్రంబు శాఖము
నొక్క-టగుట మంచి యోగ్య మయ్యె
గానఁ జెప్ప డంధ్రికవిత మైరావణ
చరిత మొప్ప నాకు జయకరముగ.

చ. అని దయఁజూచి భవ్యకనకాంబరగోపాయభృత్యవేదికా
ఘనఘనసారకుంకుమసుగంధవినూతనభూషణాలితో
వినయముతోడఁ గప్పురిపువీసియ మర్థిని భక్తి నిచ్చి న
న్నునిపిన మద్గృహంబునకు హర్షముతోడుత వచ్చి యెంతయున్.

చ. వలుగ నాత్మలోన గుడివాడపురాధిపు భీమలింగనిం
దలఁచి కరంబులెత్తి ప్రిమదంబున మ్రొక్కి- నుతించి భక్తి ని
శ్చలమతి నివ్వటూరిపుర శాసను మద్గురుమల్లికార్జునున్
గొలిచి తదాజ్ఞచేఁ బ్రికటకోమలకావ్యకళావివేకినై.

ఇన్ని పద్యములు చెప్పినను గవి తనగృహనామమును జెప్పలేదు. కవినామము 'మారయ' యని ఆంధ్రకవులచరిత్రమునఁ జెప్పబడినది. మాదయ యని కొందఱనెదరు. కాని, పైపద్యములలో "పోడ వన్నింట

సర్వయ మాడసుకవి" యని యతిస్థానమునం దుంచి మాడయ యని చెప్పుటచే నీతనినామము మాడయ యనుట నిశ్చయము. గుడివాడ భీమలింగని పైపద్యములోఁ దలంచియుండుటయే నీతనినివాసము కృష్ణామండలమందలి గుడివాడయో త్రిపాంతమో యయియుండును. గోదావరిమండలమున పిఠాపురమునొద్ద నొకగుడివాడయున్నది. కానియది కవినివాసమువలెఁ గాన్పింపదు. కవిగురువు ఇవటూరునకుఁగారణము.

ఈగ్రంథము అబ్బయామాత్యునిపుత్రుఁడైన గోపమంత్రి కంకితము చేయఁబడినది. "మనకుగోత్రంబు శాఖయు నొక్కటగుట" అని పైపద్యములోఁ జెప్పియుండుటచేఁ గృతిపతియు నియోగిబ్రాహ్మణుడును శ్రీవత్సగోత్రుఁడు నగుట స్పష్టము. కృతిపతిని వర్ణించినపద్యములు గలపతియొకటియు లభింపకపోవుటచేఁ గృతిపతినిగూర్చిన విశేషము లేమియుఁ దెలియరాలేదు. "లేజర్లయబ్బధీమణిగోపా" యని తృతీయాశ్వాసాదిపద్యమునను "లేజర్లయబ్బమంత్రిగోపయామాత్య" అనికృత్యాదియందును నుండుటచే, నీలేజర్లశబ్దము కృతిపతి గృహనామమని తోఁచుచున్నది, కాని యీకిందియాశ్వాసాంతపద్యములను బట్టి చూడఁగా నీతనియింటిపేరు కాండవవారయినట్లు కన్పట్టుచున్నది.

చ. కవిజనమిత్ర! బంధుజనకల్పమహీరుహ! సర్వధారుణీ
ధరవరసత్సభాంతర పరిభాననుతస్ఫుటధీవిచార! కాం
డవకులకంజభాస్కర! దృఢవ్రత! నిస్తురమంత్రిభీకరా
ర్ణవబడబాగ్నిరూప! సురరాజనుత పరితోషవికిమా!

చ. యవనకళింగవంగ మగధాంధ్రపులింద దశార్ణకోసల
దవిడవిదేహకుంతల విదర్భయుగంధరభోజమేదినీ
ధవవరమంత్రివర్గనిరతస్తుత చాయకవిత్వకార స
త్కవిమల వాగ్విలాస! ఘనబంధుర! కాండవవంశవర్ధనా!

మొదట 'కాండవ' యనుగృహనామము గలవారైపిమ్మట లేజర్ల యనుగ్రామనివాసులగుటచే లేజర్లవారైరేమో। కృతిపతితల్లిపేరు అబ్బమ్మ. భార్యరామాంబిక. ఇతఁడు వైష్ణవమతాభిమానియఁట. ఈవిషయములాశ్వాసాంతపద్యములనలనఁ దెలియవచ్చినది. గ్రంథవిస్తారభీతిచేఁ నిందుదాహరింపలేదు.

శ్రీరామచంద్రుడు రావణునివధించుటకుఁ బూర్వము కుంభ కర్ణాదులను సంహరించినపిమ్మట, రావణుఁడుపాతాళలంకానివాసు: డగు మైరావణునిఁ బిలిపించి మాయోపాయముచే రామలక్ష్మణులను దీసికొని పోయి సంహరింపు మని ప్రోత్సహించుటయు, నావృత్తాంత మెఱింగి విభీషణుఁడు రామలక్ష్మణులనిద్రలోనుండినప్పుడు రక్షింపుచుండుమనిహను మంతున కెఱింగింప నాతఁడు తనవాలమును బెంచి రామలక్ష్మణులకుఁ గోట గట్టుటయు, మైరావణుఁడు విభీషణవేషధారియై వచ్చి యాంజనే యుని మోసపుచ్చి లోనికేగిరామలక్ష్మణుల నెత్తుకొనిపోయి పాతాళ లంక యందుంచుటయు, నాయుదంతమును విభీషణునివలన నెఱింగి యాంజనేయుఁ డాలంకకేగి వానిని వధించి శ్రీరామచంద్రులను యథా స్థానమునకుఁ దీసికొనివచ్చుటయు నిందలికథ.

ఈతనికవిత్వము నిర్దుష్టము గాకపోయినను, సరసమై మనోజ్ఞము గా నున్నది. కవిత్వశైలి తెలియుటకై మూఁడు పద్యము లిట నుదాహ రింపఁబడుచున్నవి.

చ. పరులకు నవ్వుపట్టు తనబంధుజనంబుల కెల్ల నింద య
స్థిరముల కాలయంబు కడు సిగ్గులచేటున కాస్పదంబు స
త్వరమముతోడ గాక కడు భాసురకీర్తికి మూలహాని యె
వ్వరికిఁ బరాంగనం గలియ వర్తనయే బలమెంత గల్గినన్. ౧ ఆ.

ఉ. రావణుఁపు వూని కపిరాజుల నన్నును మోసపుచ్చి మై
రావణతస్కరుం డిపుడు రాఘవులం గొనిపోయె నేను వై
త్యావలితోడ వాని నురుమాడి పరాక్రమ మొప్పఁ గమ్మఱిన్
భూవరచంద్రులం గొనుచుఁ బోయెద నంచును నేనువచ్చితిన్. ౨ ఆ.

ఉ. కావున నేఁడు తుమ్మెదలఁ గక్కున నొక్కటఁ గూఁడఁబట్టు నీ
లావునఁ జంపితేని వికలత్వముఁ బొందుచు నాఁడి భూమి మై
రావణుఁ డీల్గి యంతకుపురంబున కేగుట గాక తక్కినన్
దేవనిశాచరాదులకుఁ దీరదు గెల్వఁగ వీని నావుడున్. ౩ ఆ.

ఈతఁడు రచించినదేవేంద్రవిజయ మను ద్విపదకావ్య మిప్పుడు చ్చటను గానవచ్చుట లేదు. ఈకవి కాలనిర్ణయమునకుఁ దగిన

యాధారములు గ్రంథమునస్పష్టముగ లేవు. నన్నయతిక్కనలనుమాత్రమే కవిస్తుతిలోఁ బేర్కొనియున్నాఁడు. కృతిపతివంశవర్ణనము గలపద్యములు లభింపలేదు. కృతిపతియు నాతనితండ్రియు సుప్రసిద్ధులు కారు. కవిపామర్థ్యమునుగూర్చి వర్ణించినసీసపద్యములోఁ గొంతయాధారము గన్పట్టుచున్నది. కర్ణాటకప్రభువగువీరనరసింహభూపాలు నీతఁడు మెప్పించినట్లుండుకలదు. ఆవీరనరసింహుఁడెవ్వరో తెలిసికొనవలసియున్నది. పైపద్యపాదము ముద్రితపత్రికలో "మెప్పించినాఁడవు మెఱవడిఁ గర్ణాటనరనాయకుని వీరనారసింహు" అనియున్నది. కాని యిందులోఁ గొంత లేఖకప్రమాద మున్నట్లు గాన్పించుచున్నది. "నరసనాయకు వీరనారసింహు" అనియుండవలయుననినా నాయభిప్రాయము. కర్ణాటప్రభువులలో నరసింహనామధేయులు మువ్వురున్నారు. ౧ సాళువనరసింగరాయలు ౨ తుళువనరసనాయకుఁడు 3 ఇతనికుమారుఁడైన వీరనరసింహరాయలు. పైపద్యములో నుదాహరింపఁబడిన వీరనరసింహరాయులితఁడే యని నాయభిప్రాయము. ఈమువ్వురు నరసింహులును క్రీ.శ. ౧౪౮౫-౧౫౦౨ నడుమఁ గర్ణాటరాజ్యసింహాసనము నధిష్టించినవారు. ఇందులోఁ బైపద్యమున నుదాహృతుఁడైనయాతఁడేతఁడైనను గవి యీనడుమకాలములోనున్నవాఁడని నిశ్చయింపవచ్చును. ౧౫౦౩-౧౫౦౮ నడుమ నీగ్రంథము రచితమైనదని నిశ్చయింపవచ్చును.

కవులచరిత్రకారు లీకవికాలనిర్ణయమును జేయక యధునాతనకవులలోఁ ననఁగా బదునెనిమిదియనశతాబ్దికవులలోఁ జేర్చియున్నారు. కాని యది పొరపాటు. బ్ర. శ్రీవేటూరిప్రభాకరశాస్త్రులుగారు రాజశేఖరచరిత్రను రచించినమల్లనకవితండ్రి యీతఁడే యనివ్రాసియున్నారు. ఇందలి నిజానిజములను మల్లనకవిచరిత్రమునఁ జర్చించెదను. ఇతఁడు మల్లనకుఁ దండ్రియైనను, నీతనికాలము పైనఁ జెప్పినదే యగును గాని మారిపోవదు.

ఈమాడయకవి, కోటసింగయమంత్రికొలువులో నున్నకవులను జయించినట్లు పైపద్యములోఁ జెప్పఁబడియున్నది. ఈసింగయమంత్రి ముప్పదియిద్దరుమంత్రుల సీసమాలికలో: —

"పట్టిసపువీరభద్రునిపేరిమచేఁ
జెన్నొందె శ్రీకోటసింగరాజు."

అని కొనియాడఁబడియున్నాఁడు. ఇతఁడు రావూరునకుఁ గరణమైన ట్లూహింపఁదగియున్నది. ఇతఁడు నిరతాన్నప్రదాత యైనట్లీకింది చాటుపద్యములవలనఁ దెలియుచున్నది. రావూరు గుంటూరుమండలము లోనిది. పట్టిసముగోదావరిమండలములోనిది. సింగరా జేమండలమువాఁడో తెలియదు. ఈపద్యమును మాప్రాంతముల భట్రాజులుచదువుచుందురు. పట్టిసపు వీరభద్రునిఁగల పెట్టియుండుట నీసింగరాజు గోదావరిమండలము వాఁడనితోఁచుచున్నది. అయిన నీవిషయమింకను బరిశోధనీయము.

సీ. పాయసాన్నపొర్లి పరిపాకమే చాలు
పిండివంటలరుచుల్ మెండుమేలు
ఆజ్యప్రవాహంబు రాజ్య మేమనిచెప్పఁ
బల్చని పెసరొల్లుబప్పుతెప్ప
మెత్తనై స్వచ్ఛమై మెదవెడు రాజాన్న
మెన్నఁ గైకొంటి మోయన్న నిన్న
బహువిధశాకపంచంబు మదిమెచ్చ
నూరుగాయలరుచు లొరవులొట్ట

గీ. అనుచు నీపంక్తి భుజియింతు రనుదినంబు
భూసురశ్రేష్ఠు లెలమి నుబ్బొంగి పొంగి
మహితచారిత్ర! కొండయామాత్యపుత్ర!
కుటిలదుర్మంత్రిమదభంగ! కోటసింగ!

సీ. రావూరుపురి డిల్లిరాజ్యంబులం దుండి
సింధుబర్బరకుడ్యసీమనుండి
పాంచాలమాళవ పాండ్యభూములనుండి
కటకకళ్యాచలగయలనుండి
ఘూర్జరోర్వ్వలనుండి ఘూర్జరోర్వ్వలనుండి
మళయాళకేరణమహులనుండి
భోజ కర్ణాట కాంభోజ భూములనుండి
సాల్వాంధ్రముఖ్య దేశములనుండి

గీ. చాల నేతెంచుసద్ద్విజసంఘములకు
నన్నదానంబు గావించు చున్నదొరవు
భవ్యచారిత్ర! కొండయప్రభుసుపుత్ర!
కుటిలదుర్మంత్రిమదభంగ! కోటసింగ!

క. నరజన్మంబునఁ బుట్టినఁ
గరణీకమె యుత్తమంబు కరణంబైనన్
పురుషార్థపరుఁడు గావలె
శిరసెత్తినఫలము కోటసింగనవర్యా!

చ. గడుసరిలోభియర్థ మది కన్నపుదొంగలబండిపోటుకున్
బుడమిని వారకాంతలకు భూపతికిం జనఁ గోటసింగ! నీ
పడసినయర్థ మార్తులకు బాంధవకోటికి యాచకాళికిన్
గుడికిని సత్కళాలకును గూపతటాకవనప్రతిష్ఠకున్.

గీ. కోటసింగరాజు మాటవాసియె కాని
గంగమాంబవలన ఘనత కెక్కె-
గంగమాంబ జగతి గయ్యాళి యైనను
సింగరాజుకేమి సేయఁగలఁడు?

ఈపద్యములు శీప్రభాకరశాస్త్రులుగారు ప్రకటించిన గ్రంథములోనివి.

కోటసింగరాజు కాలమేదియో తెలిసికొనుటకుఁ దగినయాధారములు నాకు లభింపలేదు. ఇతనియాస్థానమున తస్కరుఁడనెడికవి యుండెడివాఁడనియు, నాతని నీమాషయకవి వాదమున జయించె ననియుఁ బైపద్యములో నున్నది. ఈతస్కరకవి యెవ్వరో తెలియలేదు. సంస్కృతమున బిల్హణచరిత్రమును రచించినచోరకవి యొకండున్నాఁడు. కాని యాతఁడింతకంటెఁ బ్రాచీనుఁడని తెలియుచున్నది. ఈమాడయకవి నందాపురీశుచేతను, కిమిడిప్రభువుచేతను బహుసుతులనందినట్లు పైసీసపద్యములో నున్నది. నందాపుర మనఁగా నిప్పటిజయపురమే. కిమిడిసంస్థానము ప్రస్తుతపుగంజాముజిల్లాలోనిది. కృష్ణామండలనివాసి యగు

నీకవి యటు పద్మమటబల్లారిమండలమునకును దూర్పున గంజాముమండ లమువఱకురు బోయితనపాండిత్యమును గనుబఱచి బహుమతులనందెన నట శ్లాఘనీయమయినవిషయము.

---

93 పిడుపర్తి రెండవ బసవకవి.

ఇతఁడు వీరశైవాచార తత్పరుఁడైన నియోగిబ్రాహ్మణుఁడు ; పాల నార్యపుత్త్రుఁడు; ఈకవి పిడుపర్తిసోమనాథుఁడు రచియించినద్విపదపభు లింగలీలల నైదాశ్వాసములబద్యకావ్యముగాఁ జేసిన ట్లీక్రిందిపద్యముల లోఁ జెప్పియున్నాఁడు. సోమనాథకవి కీతఁడు తమ్మునికుమారుఁ డని శ్రీపీఠేశలింగముపంతులుగారికవిచరిత్రములోఁ జెప్పియున్నారు. ఈబం ధుత్వమును బసవకవి చెప్పియుండలేదు. కాని యితఁడు సోమనాథునకుఁ దమ్మునికుమారుఁడగుట నిశ్చయమే. సోమనాథునితఁడిగి బసవన. ఆతఁ డును గవియే. ఆతనిచరిత్రమును వేఱుగా వ్రాసియున్నాఁడను. ఈపిడ పర్తివారివంశవృక్షము నాచరిత్రమునం దిచ్చియుంటిని.

ఉ॥ చామరుసయ్య మున్ను పదసంఖ్యకు వేయును నూటపద్దఱొం
డై మఱి యిర్వదేనుగతులందును నీపభులింగలీల యెం
తేమహిమన్ రచించె నది తెల్లముగాఁ బిడుపర్తివాసుఁడౌ
సోమగురుండు దా ద్విపద చొప్పెడఁ జెప్పె విచిత్రవైఖరిన్.

క. ఆసోమగురుఁడు ద్విపదగ
జేసినపభులింగలీల క్షితి వెలయంగా
నాసక్తి పద్యకావ్యము
భాసురగతి పాలనార్యబసవన చేసెన్.

ఈగ్రంథమంగుఁ జెప్పబడినయొక్కొక్కవిషయమున కొక్కొక్క గతి యని పేరుపెట్టినాఁడు. కైలాసగతి, మాయోత్పత్తిగతి. బసవయ్య గతి, మొదలైనవి. ఇందు అల్లమపభునిలీలలు విశేషముగా వర్ణింపఁ బడుటచే నీగ్రంథమునకుఁ బభులింగలీల లని పేరువచ్చినది. ఈయల్లమ పభువు బసవనారాధ్యుఁడు మొదలగువారికి గురువైగొప్పశివభక్తుఁ డైన ట్లీక్రిందపద్యమువలనఁ దెలియవచ్చుచున్నది.

ఉ. పన్నినమాయ దోసి శివభక్తుని గగ్గయఁ బ్రోచి శిద్ధరా
మన్నకు బుద్ధి చెప్పి బసవన్నకు బోధ యొనర్చి శ్రీగిరిం
జెన్నెసలార మానులను జేకొని ధన్యుల నెల్ల ముక్తిసం
పన్నులఁ జేయునల్లమను బ్రస్తుతిఁ జేసెద సార్వకాలముఁ.

ఈకవి గ్రంథాంత గద్యలో "ఇది శ్రీమత్పాలకురికి సోమేశ్వర వరప్రసాదలబ్ధకవితాచాతుర్యధుర్యుఁడ ననియు, గ్రంథారంభపద్యము నందు.—

"శ్రీకర వీరశైవము ప్రసిద్ధముగా నొనరించి భక్తి భూ
లోకమునందు నించి, మదిలోపల శ్రీబసవేశు నిష్ఠతోఁ
జేకొని పద్యగద్యములఁ జిత్రగతిన్ రచియింపఁ మించున
స్తోకగుణాఢ్యుఁ బాల్కురికి సోమగురుఁ భజియింతు నెంతయుఁ."

అని "పాల్కురికి సోమగురుఁడనియు" వ్రాయుటచే నీతఁడు పాల్కురికిసోమనాథుని శిష్యుఁ డని స్ఫురించుచున్నది. కాని యీతఁడు సోమనాథునకుఁ బ్రత్యక్షశిష్యుఁడు కాఁడు. శిష్యపరంపరలోనివాఁడు. పదునాల్గవశతాబ్దియందున్న పాల్కురికి సోమనాథునకుఁ బదునాఱవ శతాబ్దియం దున్న యీతఁడు శిష్యుఁడు కాఁజాలఁడు. పిడపర్తి సోమ నాథునికంటె ముప్పదియేండ్లకుఁ బిన్నఁట నీకవియుండుట నిశ్చయము. కావున నీతని జననము గరిష్ఠం పర్యంతమై నీతనిరచనము క్రీ. శ. గఁగం పర్యంతమునంద్రై యుండును.

ఈతని కవిత్వము, అంతశ్రేష్ఠమయినదికాదు. వ్యాకరణదోషము లున్నవి. వ్యర్థపదప్రయోగము లధికము. శైలి తెలియుటకై కొన్ని పద్యముల నుదాహరించెదను.

మ. వినుమోయల్లమ! మాయ నిన్ను పతిగా వేడ్కఁ దగం జేసి మ
న్ననసౌఖ్యంబులు జెందఁగోరెఁ దగవౌ నా శ్రీ మహాలక్ష్మీరా
జను మోకాలికి నొగ్గనీవిరసముల్ బాలించి మే లెంచి నీ
వనుమానింపక మాయఁ జేకొనగదయ్యా నీకు నేమొక్కెఁదఁ.

ఉ. అక్క-మదేవి నన్ను శివునందును గూర్చఁగఁజాలు సద్గురుం
జెక్కఁడఁ గల్గునో యనుచు నేటితటంబుల సైకతంబులం
బెక్కు-వనంబులం గిరులఁ జేరఁగ భక్తులమందిరంబుల
న్మక్కు-వఁ జూడఁబోయి న సమస్తజను ల్వినుతింపుచుండఁగన్. ౨ఆ.

శా. ఎవ్వండో యొకఁడంగమయ్య యిటకై యేతెంచి మిమ్మెంతయున్
గొవ్వు స్నీఁఅఁగ నొడ్డెరాముఁడనఁగాఁ గోపించి యూధూర్తుచే
నొవ్వ న్వస్తి మి శిష్యులందఱము మానోమీఁఫలంబయ్యె మే
మీవార్తల్ సముఖానఁ దెల్పెదము మేమేమందుమో దేశికా.
3 ఆ.

క. బసవన్న మహిము యెవరికి
వళమే పొగడంగ నతనివలనను ధరలో
నసమాఁఅభక్తి పఱిబలెను
పొసఁగఁగ నని యల్లమప్రభుఁడు వినుతించెఁ. ౪ ఆ.

మ. వినఁకొండ న్దగరాళ్లు దెచ్చి ధరణి న్వేయించి యామ్రాద వ
జ్రినికాయంబులు మెట్లఁ గట్టి మణుల రంజిల్ల కుడ్యంబు దే
ర్చి నయం బొప్పగ రత్నముల్ దఱుచుగాఁ జెక్కించి సింహాసనం
బనురక్తిం బసవన్న యేర్పరచి యుద్య ల్లీల నాపీఠికన్. ౫ ఆ.

ఈబసవకవి రచించిన ప్రభులింగలీలల మొదిటిపఱితి యొకదానిని నేనుజూచితిని. అందుఁ గృతాద్యాదిలేదు. సృష్టిగతియందుఁ బాలకురికి సోమనాథుని స్తుతిచేయు పద్యముతో గ్రంథము ప్రారంభమైనది. ప్రథమాశ్వాసాంతపద్యములును, ద్వితీయాశ్వాసాద్యంత పద్యములును, చతుర్థాశ్వాసాంత పద్యములును మాత్రమే యందున్నవి. మిగిలిన యాశ్వాసాద్యంతపద్యములు లేవు. ఉన్నంతవఱ కాపద్యముల నీక్రింద వ్రాసెదను. వీనినిబట్టి యీగ్రంథకృతిపతిని నిర్ణయింపవచ్చును.

చ. గురుబుధమిత్రభృంగిరిట గోత్రయుగంధర నీతిపాత్ర! యం
తరరిపుజైత్ర! కీర్తి సముదంచితగాత్ర! గుణాభిరామ! బం
ధురకవిసార్వభౌమ! పటుదోర్బలభీమ! సమస్తభాగ్య ని
ష్ఠురసిజధామ! చల్లపలిశాసనవైభవ పాకశాసనా!

క. ఖండేందుధరకృపారస
మండితయుత! సకలభోగమహిమాతి శయా
ఖండలసన్నిభ! సుమనస
కాండపతిమానరూప! ఘనకులదీపా!

మాలిని. సరసగుణవిశేషా! సత్యవాచాభిలాషా!
నిరసభవవిమూరా! వీరశైవావిచారా!
శరణగణవరేణ్యా! సజ్జనస్తోమగణ్యా!
విరచితరవితేజా! వీరమాంబాతనూజా! ౧ ఆ.

క. శ్రీనగజాధీశ్వరకరు
ణానిత్యసమగ్రవిభవ నాళీకరుహా
జ్ఞానూనపరాయణ
మానస! యో చల్లవల్లి మల్యారాధ్యా!

చ. శరశరదిందుచందనవిహారిచందన కుందమరాళబృందభా
సురసురభూజరాజధర శుభ్రపయోరుహసారసాక్ష యిం
దిరదరహాస నిర్జరధునీరజనీకరకాంతకాంత వి
స్ఫురితయశోవిలాస! బుధపోషణ! సంతతసత్యభాషణా!

క. నిరతాన్నదాన! విద్యా
పరిచితబుద్ధి ప్రభావ! భావజహర వి
స్ఫురితమృదుచరణసరసిజ
సురుచిరమృదుభృంగ! ధైర్యసురగిరిశృంగా!

మాలిని. శ్రీగిరీశనానుధేయ చిత్తశాభిరంజనా!
యోగసుప్రసిద్ధవేది కార్తసాధనాంజనా!
రాగముఖ్యదోషహర విరాజమానసా!
నాగనాథవంశపావనా మహేశసేవనా! ౨ ఆ.

శా. జంభారాతిసమానవైభవ! శివాచారైకసంపన్న! దో
స్తంభప్రాభవశారభేశ! సకలశ్రోత్రాపాలజాలస్తుతా!
గంభీరార్ణవ! శాతకుంభగిరిశృంగఖ్యాతివైరోన్నతా!
శంభుద్వీరమహేశ్వరప్రథితసంస్తుత్యప్రభావోదయా!

క. కరుణాభరణా ! సద్గురు
చరణారుణపంకజాత సౌరభయుత మ
ట్చరణాశరణాగతవి
స్ఫురణా నిజశిష్యనిచయభూషితచరణా ! ర ఆ

ఈపద్యములన బట్టి చల్లపల్లిగ్రామకరణమును వీరమాంబాతనూ జుఁడును నైన మల్లారాధ్యున కీగ్రంథము నంకితముచేసినట్లు కన్పట్టు చున్నది. "నాగనాథవంశపావనా!" యని సంబోధించియుండుటచేతఁ గృతిపతి గృహనామము నాగనాథునివారని తోఁచుచున్నది. చల్లపల్లి కృష్ణామండలములో నున్నది. నైజామురాష్ట్రములోఁగూడ నున్నదని తెలియుచున్నది. కవి నివాసము నిజామురాష్ట్రము లోని పిడపట్లు గాని మము. కావునఁ గృతిపతి నివాసము నిజామురాష్ట్రమైయుండునని తలంపవచ్చును.

---

94 వేమన

ఆంధ్రదేశమునఁ గొంచెము చదువనేర్చినవారిలో వేమనపద్య ములఁ నెఱుంగనివారును అధమ మొకపద్యమునైనఁ గంఠస్థముచేయని వారునుండరు. వేమనశతకమనుపేర నూఱుపద్యములే యీకవి రచించి నవని మొట్ట మొదట ననుకొనిరి. కాని క్రమక్రమముగ ముద్రణసౌక ర్యము హెచ్చినకొలఁదిని నివి మైదువేలవఱకుఁ బెరిగినవి. ఇనిగాక వేమనపద్యము లింకను గలవనియు, మొత్త మాఱువేలవఱకు నుండ వచ్చుననియుఁ గొందఱనుచున్నారు.

వేమన రెడ్డికులోత్పన్నుఁడు. రెడ్డిశబ్దమును కాపు లని పిలుచు టయుఁ గలదు. వేమనపద్యములలో నితనికులమును సూచించు నీక్రింది పద్యపాదములు కలవు.

"ఎఱ్ఱి రెడ్డి కుల మదేమనిచెప్పుదు"
"విదితము గాఁగను వేమన రెడ్డీ!"

"కలియుగమున నున్న కాపుకులానకు
వేమన తనకీర్తి వికియించె"

దీనినిబట్టి ఇతఁడు రెడ్డికులమున జన్మించెనని నిశ్చయింపవచ్చును. ఒకచోట "వేమనృపాలశేఖరా" యనిసంబోధించియుండుటచే నితఁడు రెడ్డిప్రభువంశమున జన్మించినట్లు తలంపవచ్చును. కొండవీటిరెడ్డిరాజ్యమును రాజమహేంద్రవరరెడ్డిప్రభుత్వమును క్రీ శ. 1325 తో నంతరించినను గొన్నిచిన్నసంస్థానములు రెడ్డిసామంతులచే మఱికొంతకాలము పాలింపఁబడియున్నట్లు చరిత్రలవలనఁ దెలియుచున్నది. కావున నీతఁ డేదియేనిచిన్నసంస్థానప్రభువు లైనరెడ్డివంశమున జన్మించియుండవచ్చును. కాని యీసంస్థానమేదియో నిర్ణయించుట కాధారములు దొరకలేదు.

రెడ్లలోఁ, బాకనాటిరెడ్లు, పంటరెడ్లు, మొటవాడరెడ్లు, మొదలుగాఁ బెక్కు తెగ లున్నవి. వేమన యిం దేతెగకుఁ జెందినవాఁడో చెప్పఁజాలము. వేమనపద్యములకుఁ బీఠికవ్రాసిన శ్రీ శేషాద్రిరమణకవులు బాలవేమచక్రీశతకము నాధారముచేసికొని వేమనజన్మస్థానము దత్తమండలములోనఁ కటారిపల్లెయని వ్రాసి యాపాఠాంతములయందుఁ బాకనాటిరెడ్లు విశేషముగా నుండుటచే వేమన పాకనాటిరెడ్డికుల జుఁడై యుండుననివ్రాసినారు వేమన సిద్ధిపొందినస్థలము కటారుపల్లెయఁట. ఈసందర్భమున శ్రీశేషాద్రిరమణకవులు వ్రాసినవాక్యములివి.

"బాలచక్రవేమశతకములో వేమన నివాసాదికములు దెలుపు నీపద్యములు గలవు.

తే. కదిరి తూర్పుదిక్కు ఘనతశోభిల్లఁగాఁ
బరగ వరకటారుపల్లెయనఁగ
అచట మునికిఁ జేసి యముదియుండుదు రయా
బాలచక్రివేమ భవ్యనామ!

తే తల్లిదండ్రి యన్నదమ్ము లాత్మసఖులు
ఎలమి బంధువు లాది యెల్లజనులు
గలిగి వర్ధిల్లి రావూరు ఘనత మీఱి.

ఈపద్యములవలన వేమనకవి దత్తమండలములలోని దగు కదిరి చెంతఁగల కటారుపల్లెలోఁ బుట్టి యచటనే మరణించెనని తెలియుచున్నది. వేమనచరిత్రద్విపదగూడ నీవిషయమునే స్థాపించుచున్నది. కటారుపల్లెలో వేమనసమాధికలదు. సమాధిని గలుపుకొని యట నొక యిల్లు కట్టఁబడియున్నదనియు వేమనధరించినదుస్తులు పావుకోళ్ళు నా గృహమునఁ దద్వంశీయులచేఁ బూజింపఁబడుచున్నవనియుఁ దెలియుచున్నది. వేమన్నపేరుతో సమాధిచెంత నొక వికృతకట్టవిగ్రహము గల దనిక్యాంబెలుదొరగారు వ్రాసియున్నారు. వేమన శార్వరినామసంవత్సరశైత్రశుద్ధనవమిదినమున సిద్ధిపొందినటులఁ గటారుపల్లెవారు చెప్పుచుందురు. వేమనవంశీయులు ప్రతిసంవత్సరము నుత్సవాదులఁ జేయుచున్న తాశ్వాములనెక్కి వసపుగుడ్డలతో వేమన్నలమని చెప్పుకొనుచు నుత్సవాదులకు ధనము ప్రోవుచేయుచున్నారు." (కటారుపల్లె యేమండలమునం దేతాలూకాలోనున్నది నాకుఁ దెలియలేదు నాయొద్దనున్న గ్రామములపట్టికలోనీపేరుకన్పడలేదు.) "ఇతని సంతతివారు కదిరితాలూకాలోని నల్లచెరువు, కటారపల్లిగ్రామములలో నివసించుచున్నారు. సమాధికిఁబూజాదులనడుపుచు ధర్మకర్తలైయున్నారని వినుచున్నాను. ఇటీఁడు కర్నూలి యన వేమారెడ్డి కుటుంబమునకు సంబంధించినట్లునువాడుక కలదఁట" అని శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు పీఠికలోవ్రాసియున్నారు. కటారుపల్లె నల్లచెరువునకు శివారుగ్రామమేమో! విరాగియై దేశద్రిమ్మరియైన వేమన కటారిపల్లెలో సిద్ధిపొందినంతమాత్రమున నతనిజన్మస్థానము కటారిపల్లె యని నిర్ణయింపలేము. కటారిపల్లెప్రశంస వేమనపద్యములలో నెచ్చటను గన్పట్టదు. సరియేకదా యతనినివాసమునుగూర్చి యీక్రిందిపద్య మొకటి వేమనపద్యములలోఁ గనఁబడుచున్నది.

"గీ. ఊరుకొండవీను ఉనికిపశ్చిమవీథి
మూగచింతపల్లె మొదటియిల్లు
ఎడ్డి రెడ్డి కుల మదేమని తెలుపుదు"

అనుపద్యము నుదాహరించుచు శ్రీశేషాద్రిరమణకవులు "వేమన జన్మస్థానము వఁగవోలు తాలూకాలోని మూగచింతపల్లియనియుఁ గొండవీడు పిదపనివాసస్థలమనియుఁ దెలియుచున్నది" అనివ్రాసియు

న్నారు మూగచింతపల్లియనుగ్రామము వంగలోలు తాలూకాలోనున్న ట్లు కన్పట్టదు. నెల్లూరుమండలములోఁ బొదిలి తాలూకాలో నొకటియుఁ గందుకూరుతాలూకాలో నొకటియు "మూగచింతల" యనుపేరుగల గ్రామములున్నవి. ఇందేదియోయొకటి వేమనజన్మస్థానమనియుఁబిమ్మటఁ గొంతకాలమునకుఁ గొండవీడు నివాసముగాఁ జేసికొనెననియు "మొదటి యిల్లు" అనువాక్యమునుబట్టి నిశ్చయింపవచ్చును. ఆప్రదేశములలోఁ బంటరెడ్లున్నారు. కావున వేమన పంటరెడ్డియగునేమో! ఇతనినిగూర్చి పెక్కుకథలుప్రచారములోనున్నవి. అందుముఖ్యమైనదిది. వేమన కొక యగ్రసోదరుఁడు కలఁడు. ఆతనికిఁ దరువాత: జాలకాలమున కీవేమన జన్మించెను. ఈతనిచిన్నవయసుననే తలిదండ్రులు చనిపోయిరి. ఇతని యన్నయు, నాతనిభార్యయుఁ జిన్నవయసులో నున్నవేమనను గన్న పుత్రునివలె నతిగారాబముతోఁ బెంచుచుండిరి. వేమన యన్నగారి కాతనివృత్తియం దేమియు సాహాయ్యముచేయక యల్లరిగాఁదిరుగుచు నింటనున్నధనము వ్యయము సేయుచుండెను. ఇంతేగాక వేశ్యాలంప టుఁడై యింటనున్నవస్తుప్రలదొంగిలించి తీసికొనిపోయి వేశ్యకిచ్చుచుం డెను. ఈకనినడవడినిజూచి యగ్రజుఁడసహ్యించుకొనుచు నాగ్రహ ముతో జూపుచున్నను, నన్నభార్యసూత్రము పుత్త్రిప్రేమతోఁ జూచు చుఁ గోపమును జూపనిచో నెక్కడికేని లేచిపోవునేమోయనియు నన్ను ముఁ దినకపోవునేమోయనియు భయపడి యడిగినవెల్ల నిచ్చుచుండెను. ఒకనాఁడు వేశ్యకొఱకు ధనమిమ్మని వేమన వదినెగారి నడిగెను. ఆనాఁ డింట ధనమేమియు లేదు. లేదని యెంత బ్రతిమాలినను, వేమన విన లేదు. మంకుపట్టుపట్టి "నీమెడలో మంగళసూత్రమిమ్మని" నిరోధించెను. ఆమె "నేనుచెప్పినట్లు చేసెదవేని యిచ్చెద"ననెను. వేమన అట్లేచేసెద నని యంగీకరించెను. "ఈమంగళసూత్రమునునీవు గడపపైఁబెట్టి యా వేశ్యను దిగంబరియైవచ్చి వెనుకకు మొగ్గవైచి తీసికొనుమని చెప్పుము" అనిచెప్పి మంగళసూత్రమునిచ్చెను, వేమనదానిని దీసికొనిపోయి వేశ్యతోవదినె చెప్పినట్లు చెప్పెను. ధనమునం దత్యద్భుతశక్తి కలదు. అది మానవునిహృదయమున లజ్జాశంకలకునుచితానుచితములకు భయా నురాగములకుఁ దావు లేకుండఁ జేయఁగలదు. వేశ్య వేమనచెప్పినట్లే

చేసెను. ఆరూపము నుగాంచిన వేమన కేహ్యమును విరాగమును జని యించెను. గిఱ్ఱున వెనుకకుఁ దిరిగి యెటకో లేచిపోయెను. ప్రపంచమును విమర్శించి చూచుట కారంభించెను. ఈకథయందలిసత్యాసత్యవిమర్శ నముతో మనకుఁబని లేదు. మానవునిహృదయమున నేకారణముచేనైన నొకపరి సంపూర్ణవిరాగ ముదయించెనేని యాతఁడు సమస్తమును దృటి లోఁ ద్యజింపఁగలఁడు. వేమనదృష్టిపథము వేఱైనది. సన్యాసియై యావ జ్జీవము సన్యాసిగనె చరించినాఁడు.

వేమనకాలమునుగూర్చి భిన్నాభిప్రాయము లున్నవి. బ్రౌను పండితుఁడు ౧౭వశతాబ్దివాఁ డనియెను. క్యాంబెలుపండితుఁడు ౧౬ వ శతాబ్దివాఁ డనియెను. శతకకవులచరిత్రను రచించిన వంగూరి సుబ్బా రావుగారు వేమనకాలము క్రీ.శ. ౧౪౧౨–౧౪౮౦ నడుమవాఁడని నిర్ణ యించిరి. వేమనపద్యములకుఁ బీఠికవ్రాసినశేషాద్రిరమణకవు లీకవి క్రీ.శ. ౧౫౪౦–౧౬౦౦ నడుమనుండెనని వ్రాసిరి. శ్రీబండారు తమ్మ య్యగారు వేమన క్రీ.శ. ౧౬౫౨–౧౭౨౦ మధ్యకాలమునం దున్నాఁ డనిరి. (అక్షయ సంవత్సరాదిసంచిక) శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రులు గారు, మొదట క్రీ.శ.౧౪౦౦ ప్రాంతమువాఁడని యభిప్రాయపడియుఁ దరువాత వేమనపద్యములలోని రెండుపద్యముల నాధారముగాఁ గొని బడునేడవశతాబ్దిపూర్వార్ధమునం దున్నవాఁడనియు నంతకింకను దర్వా తికిఁ దెచ్చుట కాధారములు కానరావు సరికదా బాధకములున్నవి.” అనివ్రాసియున్నారు. “౧౯౨౫ సంవత్సరాదిసంచిక-కోధన”

సుబ్బారావుగారు వేమన కాలనిర్ణయమున కాధారముగాఁ గొ నినవిషయములను ముందుగ విమర్శించుచూతము. ఆయన వేమనను నుతించినకవుల నొకపట్టికగా నిచ్చియున్నారు. అందు ముఖ్యములైనవి రెండు.

“౧. తురగారామకవి నాగరఖండమునుబ్రాసెను. ఇతఁడు ౧౬వ శతా బ్దాంతమునం దుండవచ్చునని కవులచరిత్ర మనుచున్నది. నాగర ఖండము ౧౫౮౧ క్రీ. శ. నందున్నకుతుబుషాహీ కాలమునందుఁ బుట్టినది. ఈగ్రంథమునందు “శరభాంకు రాజశేఖరుని షేషు” అని

రామకవి పొగడియుండెను. కావున వేమన్న క్రీ.శ.౧౫౫౦కిఁ బూర్వుఁడై యుండవలెను."

౩. కృష్ణరాయలకాలమునం దున్న ఎడపాటియెఱ్ఱాపెగడ తనమల్లాణ చరిత్రమునందు వాసినపద్యములు రెండు చూపెదను.

ఉ. ఇట్టిమహాప్రధానపరమేశ్వరమూర్తివి గాని నీవు చే
పట్టితి మేలు చుండిపరిపాలక! కాళనమంత్రిచంద్ర! ము
న్నట్టిగఁ గృష్ణరాయజనకాంతున కీయక దాచినట్టియా
రట్టడి యైన యెఱ్ఱకవిరాజితమల్లాణకావ్యకన్యకన్.

ఈకవి కృష్ణరాయనికాలమువాఁడుకదా! ఈతఁడు వేమన్నను బొగడెను.

చ. వినుతు లొనర్తు నాంధ్రసుకవిప్రభు నన్నయ భట్టుఁ దిక్కయ
జ్వను, శివదేవు, భాస్కరుని, జక్కన, నాచనసోము. సర్వదే
వుని, భవభూరు, వేము, నలపోతనఁ బిల్లలమఱ్ఱివీరభ
ద్రుని, శరభాంకు, వీరకవి, ధూర్జటిఁ, గేతన, భట్టబాణునిన్.

కాబట్టి వేమన్న యీయెఱ్ఱాపెగడకంటెఁ బూర్వుఁడుకావలెను. అనఁగాఁ గృష్ణరాయనికిఁబూర్వుఁడు."

శ్రీసుబ్బారావుగారుచూపిన యీయాధారములను బట్టిచూచినచో వారుచూపినకాలము సరియైనదే యని యొప్పుకొనక తప్పదు. శ్రీశేషాద్రిరమణకవులు పీఠికలో "నాగరఖండములోని కవిస్తుతిలోని వేమనవ్రశంస యసంగతమని వంగూరి సుబ్బారావుగారే యొప్పుకొనిరి" అని వ్రాసి పైనవ్రాసిన మొకటియాధారమును దోసివేసిరి. ఆయాధారమును శతకకవులచరిత్రమున శ్రీసుబ్బారావుగారే వ్రాసియున్నారు. వారావ్రశంస యసంగతమని చెప్పలేము. అగ్రంథముక్రీ.శ ౧౯౨౨ వైశాఖమాసములోముద్రితమైనది. శ్రీశేషాద్రిరమణకవుల పీఠికాకాలము ౧౯౨౯-౧౯౩౫. ఈనడుమకాలములో శ్రీసుబ్బారావుగారియభిప్రాయమెచ్చటను నేనెఱిఁగినంతవఱకు ప్రకటితము కాలేదు ఇఁక రెండవయాధారమువిషయమై. —

"ఎంతయోకాలము కృష్ణదేవరాయల కావలనున్న యెడపాటి యెట్టాపెగడ వేమన్నను పూర్వకవిగాఁ బొగడుటవలన యెన్నటికిఁబూర్వుఁడు కాఁజాలఁడు. ఏమందురా? వేమన్ననటుండనిత్తము. ఎడపాటి యెట్టన శ్రీకృష్ణదేవరాయలయాస్థానమునన్న భూర్జటినేపూర్వకవిగా జెప్పియున్నాఁడు. అందువలన నెట్టన భూర్జటి కావలవాఁడని తెలియుచుండ వేమన్న నొకశతాబ్ది వెనుకకుదీసికొనిపోయి కూర్చుండఁబెట్టవలసినయవసరము కనుపింపదు..... రాయలకాలములోనున్న భూర్జటి పూర్వకవియగుటవలన ఎడపాటి యెట్టన, రాయల కావల భూర్జటి పశ్చిమ్ బొగుగా వ్యాపించినకాలములోనుండియుండును. అట్టివాఁడు పొగడినందున వేమనరాయలకంటెఁ బూర్వుఁడని సిద్ధాంతము చేయవీలుండదు. దీనినిగురించి యింకనువ్రాయవలసియున్నది. గాని విస్తారమగునని వదలితిమి."అనివ్రాసియున్నారు. వారువ్రాయఁదలఁచుకొనినదలిన విషయములనుగూర్చి నేనేమియుఁ జెప్పజాలను గాని వ్రాసినవాక్యములు శ్రీసుబ్బారావుగారి సిద్ధాంతమును బూర్వపక్షము సేయుటలేదు. ఎట్టనకవి శ్రీకృష్ణదేవరాయలకును భూర్జటికవికిని ఎంతయోకాలముతరువాతివాఁడని శ్రీశేషాద్రిరమణకవు లూహించిరి. కాని యది సరి కాదు. ఆతఁడు చాలతరువాతివాఁడైనచో దనకృతినికృష్ణరాయలకీయక దాఁచియుంచుట పొసఁగదు. ఎట్టనకవి కృష్ణరాయలకాలమువాఁడే యునియు, సమకాలికుఁడైనభూర్జటికవిని నంతకించుక పూర్వుఁడైనవేమనను పొగడియుండెనని యుఁ దలంచుటలోఁ దప్పలేదు. సమకాలమువారినిపొగడినకవులు పెక్కురున్నారు. ఎట్టనకవికాలము క్రీ.శ. ౧౬౦౦కుఁ బిమ్మటగని శేషాద్రిరమణకవులు ఋజువుచేయలేదు. పైపద్యములలో నుదాహృతుఁడైనవేమన వేఱొకఁడను వాదములేదు. కానున శ్రీసుబ్బారావుగారిసిద్ధాంతము నిర్బాధకముగా నిలిచియున్నది. సుబ్బారావుగారు తమకాలనిర్ణయమునకు వేఱొకమార్గమును జూపియున్నారు. అదియిది. వేమన్న యొకచోట నాదికవిస్తుతి నిట్లొనరించియుండెను.

భవదూరుఁడు, శరభాంకుఁడుశివ
శీలుఁడు వేయుగోటిసిద్ధేశ్వరుఁడున్

శివభృత్యుఁడు వటమూలుఁడు, శివమయ
చిన్మయుఁడు సోమశేఖరగురుఁడున్.

(గ్రా-గ-3౫౫ ఓ. వై.)

ఈసోమశేఖరగురుఁ డెవ్వరనిచూడ గ౫౫ వ శతాబ్దమునందు పోతన్నగురు వని వీరభద్రవిజయమునందుఁ జెప్పిన "సోమశేఖరుఁడు కన బడుచున్నాఁడు. ఈసోమశేఖరుఁడే వేమన్న, పోతన్నలను స్వతంత్రికవుల నిద్దఱ "శివాద్వైతుల" నొనరించి మనకుఁ బ్రసాదించె ననితోఁచుచున్నది. పోతన్నకాలముకూడఁ గృష్ణరాయని కించుకపూర్వమే గనుక నీ వేమన్నకవికూడ మన మూహించునట్లు గ౫౫వశతాబ్దమునందే పుట్టుట నిర్ధారణమగునేని క్రీ.శ.గ౮గ౭ సంవత్సరమునకు సరియైన నందననామ సంవత్సర కార్తికశుద్ధపున్నమినాడుపుట్టి క్రీ శ గ౮౮౦కి సరియైనశార్వరి నామసంవత్సర చైత్రశుద్ధనవమినాఁడు సిద్ధిపొందెనని యూహింపఁదగి యున్నది."

శ్రీసుబ్బారావుగారియీయూహల నెవ్వరును సహేతుకముగఁ గాదనలేదు. ఆయననిర్ణయించినకాలము సరికాదనువారు తమకాధార ముగాఁ గైకొనినపద్యములు మూఁడు. ఇవి వేమనరచించినవని వేమన పద్యముల వ్రాతప్రతులలోను ముద్రితప్రతులలోనుగూడ నున్నవి.

౧. అధముఁడైన మనుజుఁ డర్థవంతుండైన
నతనిమాట నడచు నవనిలోన
గజపతింటనెన్న గవ్వలు చెల్లవా ?

ఈపద్యములో గజపతిని దలపెట్టి యుండెను. కావున గజపతు లాంధ్రదేశమునఁ బరిపాలన మారంభించిపిమ్మట వేమన యుండవల యునని వారివాదము. కావచ్చును. గజపతులు క్రీ. శ. గ౮౫౦ మొద లుగ నాంధ్రదేశమును బరిపాలించునట్లు చరిత్రలు చెప్పుచున్నవి; శాస నములుసాక్ష్యమిచ్చుచున్నవి. (ద.హిం.శా.సం. ౮, సంఖ్య ౭౬౧.శా. శ.గ౩౮౭) క్రీ.శ. గ౮౮౦ వఱకు జీవించినవేమన గజపతులనుగూర్చి వ్రాసినాఁడనిననం దసంభవమేమియులేదు. అందుఁగొరకాతనిని గ౫౬౦

వఱకు దిసికొని పోనక్క-అయుండదు. కావుననీపద్యము శ్రీసుబ్బారావు గారిసిద్ధాంతమును బూర్వపక్షము సేయఁజాలదు.

3. పరఁగ రాయనికులబాచని ధన మెల్ల
భట్లపాలు కవులపాలు దలఁప
నొనర హీనజనునిధనము దాతాదుల
పాలు వారకాంతపాలు వేమ.

ఈపద్యమునుబట్టి వేమన రాయనిభాస్కరుని కాలమువాఁడని కొందఱివాదము. గతకాలమువారినైనను కవులు కీర్తికాయులనుగాఁజేసి యుండవచ్చును. కావున నీపద్యమునుబట్టి రాయనిభాస్కరుండువేమన వయ, సమకాలికుఁడని తలంపనక్క-అలేదని శ్రీబండారు తమ్మయ్యగారి యభిప్రాయము. అదియంగీకరింపఁదగినది. వారిరువురు సమకాలికులని యీపద్యమునుబట్టి ధ్రువపడదు. అయినను వదాన్యులైన భాస్కరులు పెక్కురున్నారు. శ్రీశేషాద్రిరమణకవులు పీఠికలో నొకచాటుపద్యమునుదాహరించి, యది క్రీ. శ. 1812లోనున్న రాయనిభాస్కరునిదని వ్రాసియున్నారు. కాని యందుల కాధారములు లేవు. అనవేమారెడ్డికాలములో (క్రీ.శ.1380పాంతము) నొకమహాదాత రాయనిభాస్కరుఁడున్నాఁడు. తమ్మయగారని నట్లాభాస్కరునుద్దేశించి వేమన యీపద్యమును జెప్పియుండవచ్చును. 1812లోనున్న రాయనిభాస్కరునిజననకాల మేదియో శ్రీశేషాద్రిరమణకవులు చెప్పలేదు. కానియంత్యము క్రీ.శ.1810అని చెప్పియున్నారు. 1812నాటి కాభాస్కరున కరువదియేండ్లున్నవనినచో నాతఁడు వేమనకాలమునం దేయుండెనని చెప్పుట కవకాశమున్నది. కావున నీపద్యమును సుబ్బారావుగారుచేసిన కాలనిర్ణయమున కభ్యంతరము సేయఁజాలదు.

3. ప్రాకటముగ ..... గుంటు
పల్లి ముత్తఁ డెన్నఁ బరమగుణుఁడు
అన్నదానమునను హరుపూజచేతను
హరుని లోనఁ గాంచె నరసి వేమ.

గుంటుపల్లిముత్తామాత్యుని వేమన యీపద్యములోఁ బేర్కొనియున్నాఁడు. శ్రీశైపాదిరమణకవులును తమ్మయ్యగారును బ్రిథాకర శాస్త్రులుగారును నీపద్యముపై నాధారపడి సుబ్బారావుగారు చేసినకాల నిర్ణయమును దోసిపుచ్చిరి. సుబ్బారావుగారు తమశతకకవులచరిత్ర మునం దీపద్యము నుదాహరించి దీనిని బ్రిథ్వీప్రమని తీసిపారవేసిరి. ఈసందర్భమున శేపాదిరమణకవులు వ్రాసినవ్యాఖ్యలివి.—

"పూర్వవిమర్శితనిర్ణయములనమ్మి వంగూరు సుబ్బారావుగారీ పద్యము ప్రిథ్వీపద్యమనిరి. తమకుబాధకమగుపద్యము ప్రిథ్వీపద్యమగుననుట స్వతంత్రులలక్షణము. మన వారుచూపుసాధనములలో నొకటి. గుంటుపల్లి ముత్తనామాత్యుఁడు సామాన్యుఁడుగాఁడు ఈతనివివరములుచాటుపద్య మణిమంజరిగ్రంథకర్తృకములేగాక ముత్తనామాత్యచరిత్ర మనుగ్రంథము వలనవిశదముగాఁదెలియ గలవు. ముత్తనామాత్యుఁడు దాతయై యడిగిన కవిగాయకభట్టుమూర్ఖులకు లేదనక దానములు గావించుచు వితరణకర్ణుఁడని ప్రశస్తివహించెను. ఇతఁడు గోలకొండనవాబులకుఁ బ్రితినిధియై సర్వాధికారములతో కొండవీడు వినుకొండ బెల్లముకొండ నాగార్జున కొండ యనునాలుగుదుర్గములకు నధ్యక్షుఁడై యుండి శ్రీశైలము మొదలు రామేశ్వరమువఱకు గలదేవస్థానములలో దానములఁ గావించెను. ఇతని ప్రశస్తిని చాటుపద్యము లుదాహరించెదము.

ఉ సంతత మారగించునెడ సజ్జనకోటులఁ బూజసేయుశ్రీ
మంతుఁడు గుంటుపల్లికులమంత్రిశిఖామణి ముత్తమంత్రి మే
ల్బంతియె బంతిగాక కడు వందగులామలమంత్రిపెల్ల నూ
ల్బంతులు దుక్కిఁ బెండ్లి నెడబంతులు విప్రవినోదిగారడీ
బంతులు దొంగవాండ్రిమలుబంతులు సుమ్ము ధరాతలంబునన్

మ. అని సీవైరులు మంత్రి లిట్లని రనీ న్నార్యుల్ కవుల్ పండితుల్
ఘనదానంబున మేఘునిన్ శిబిఘనున్ స్కంధీశ్వరున్ గర్ణునిన్
జనులెల్లన్ వినుతింపఁ గెల్చెనని విశ్వాసంబుగాఁ బల్కఁగా
మ్మను సీపేయుతఫంబు ఫెంపునను శ్రీముత్తప్రధానాగ్రణీ!

చ. కమలభవాండభాండ మనఁగిల్గిన నందవరంపుటిండ్లలో
పరిమళుఁడు రాయనపరిభునిభాస్కరుఁడే నెఱిదాత పిమ్మటన్
విమలచరిత్ర గుంటుపలివీరయముత్తఁడె దాత భట్టసం
భ్రమఘనదానరూఢి నొకపాటివదాన్యుల నెన్ననేటికిన్.

మ. అసమప్రాభవ గుంటుపల్లిసచివేంద్రా! ముత్తనామాత్య! నీ
ఘనహస్తాబ్జసు[illegible]ముదంగవ్యాప్త మైనప్పుడే
కనుగొంటిన్ జతురంతయానపదప్రఖ్యాతగొంటి మేల్వస్తువుల్
కనకస్నానము లబ్బె మాకు సెలవా? కర్ణాటకక్ష్మీశకిన్.

ఈపద్యములవలన ముత్తనామాత్యుఁడు అన్నదానమున మహని పూజయందు నసమానుఁడని చెప్పనచ్చును. అట్టిచో వేమన పెదకర్ణ లో నించుకేని వింతలేదు. ఇది ప్రక్షిప్తమని యనుకొనవలసినంతయవ సరము కానరాదు.

క. పొందుగ శరజలనిధి హరి
చందనతరు చంద్రసంఖ్య శకవర్షంబుల్
దుందుభినామాషాఢంబున
నందముగా వీరముత్తఁ డరిగెన్ దివికిన్.

అనుపద్యమువలన ముత్తనామాత్యుఁడు శా.శ. ౧౫౭౫ లకుసరి యగు క్రీ.శ.౧౬౫౩లోఁ బరమపదవి నలంకరించెను ఈచరిత్రాంశము లను సమన్వయించి చూచితిమేని వేమనయోగి రాయనిబాచని (భాస్క రునియంత్యము క్రీ.శ ౧౫౭౦) చివరకాలమునను గుంటుపల్లి ముత్త మాత్యుని మధ్యకాలమునను గజపతులరాజ్యకాలమున క్రీ.శ. ౧౫౭౫ మొదలు ౧౬౦౦ వఱకు నుండియుండునని తలంపవచ్చును" అని వా యున్నారు.

పెదపాటియెఱ్ఱన తనమ్మ్లాణచరిత్రమును కృష్ణరాయనికీయఁ దాఁచి యుంచితి నని చెప్పినపద్యమును సత్యమని నమ్మితిమేని వేమన పద్యములలో గుంటుపల్లిముత్తనమునుగూర్చి చెప్పినపద్యము ప్రక్షిప్తమని యనక తప్పదు ఎట్టనచెప్పినమాట యసత్యమనుటకుఁగాని, యీపద్యము ప్రక్షిప్తమనుటకుఁ గాని యవకాశమును నవసరమునులేదు. వేమనపద్య

ములలో బ్రతిష్ఠము లధికముగానున్నవని పండితుల యభిప్రాయము. ఈ రెండుపద్యములలోను నేదియో యొకటి ప్రక్షిప్తమని నిర్ధారణచేయవలసి వచ్చినప్పుడు వేమన పద్యమునే ప్రక్షిప్తమని తలంచుట న్యాయము. కావున సుబ్బారావుగారు చేసినకాలనిర్ణయమే సరియైనదని నాదృఢనమ్మకము. శ్రీశైలపాదిరమణకవులు.—

"ఆ తిరుమలకును బోవఁ దురక దాసరిగాఁడు
కాశీ బోవ లంజె గాదు గగిలో
కుక్క సింహా [illegible] గోదావరికిఁ బోవ."

దమకాలనిర్ణయమున కాధారముగాఁ గొని దాన్నై అనుపద్యాన్యములను వ్రాసియున్నారు.

"తిరుపతికిఁ బోయినంతనఁ దురక దాసరికాఁడని చెప్పుటవలన మహమ్మదీయు లాంధ్రదేశము నాక్రమించి దేవస్థానముల ముట్టడించినకాలమున వేమన యున్నటుల నూహింపవీలగును. రెడ్డిరాజులు కొండవీటి, రాజమహేంద్రవరము పాలించువఱకుఁదురకలు తెలుఁగు దేశములోఁ బ్రవేశించి నిలువలేదు. తురకలు తెలుఁగుదేశములో క్షేత్రములలోఁ బ్రవేశించి కఱకుఁదనము జూపినది రెడ్డిరాజ్యానంతరమున నేఁగాని మహమ్మదీయవిజృంభణకాల మగు క్రీ. శ. ౧౫౭౨ పాఁతములలో వేమన పైనుడిఁ వాకొనియుండును."

పైపద్యపాదములో శ్రీశైలపాదిరమణకవు లూహించినంతయర్థ మిమిడియుండలేదు. పాతివ్రత్యమునందునమ్మకములేని కులట పుణ్యక్షేత్రమగుకాశి కేఁగినను నిల్లాలుగానేరనట్లే విగ్రహారాధనమునందు నమ్మకములేనితురక తిరుపతికిఁబోయినను దాసరి కానేరఁడనునంత వఱకే యీపద్యార్థము. దేవస్థాననాశనముతోఁగాని తురక లాంధ్రదేశమున నిలుకడగా నుండుటతోఁగాని యీపద్యమునకు సంబంధము లేదు. తురకలు విగ్రహారాధనకు వ్యతిరేకులనుభావము పదునాఱవశతాబ్దియందుగాని యాంధ్రులకుఁగలుగలేదని తలంపరాదు. పదునైదవశతాబ్దిలోఁ దురకలాంధ్రదేశమునకు రాలేదని చెప్పలేముకదా! పదునాల్గవశతాబ్దియందే ఆంధ్రదేశములోని వరంగల్లుదేవాలయమును

మహమ్మదీయులు ధ్వంసము చేయలేదా? దక్షిణహిందూదేశమున మహమ్మదీయులు పదునాల్గవశతాబ్దిప్రారంభముననే ప్రవేశించి యనేక దుండగములు చేసినట్లు చరిత్రలు చెప్పుచున్నవి. కావున నీపద్యమును బట్టి వేమనకాలమును పదునాఱవశతాబ్ది వఱకు దీసికొని పోరాదు.

ఈసందర్భములనన్నిటిని విమర్శచేసి చూచినచో శ్రీ సుబ్బారావుగారినిర్ణయమే సరియైనదిగా తోఁచినది. కావున యట్లే నిర్ణయింతము.

వేమనకవిత్వము మిగుల మనోహరమైనది. విధాత వేమనలలాటమున "ఈతఁడాటవెలఁదీపియుఁడు" అనివ్రాసియుండెనేమో. యీవనమునఁ గానియైయీయాటవెలఁదీపియుఁడై గడపెను. విరాగిత్వసంగపరిత్యాగియయ్యును వేదాంతబోధ చేయునప్పుడును విధాత్రినాథబలమునఁగాఁబోలు ఆటవెలఁదీపియుఁడేయయ్యెను. ఈతనిపద్యములలో నూటికి తొంబదివంతులు ఆటవెలఁదులు. ఈపద్యముల నీతఁడాత్మసంబోధనము చేయుచుఁ జెప్పెను. వీనిలోఁ జాలభాగము నాల్గవపాదము "విశ్వాభిరామ వినురవేమ!" అనియుండును. చెప్పఁదలచినవిషయము మూఁడుపాదములలో నిముడక నాల్గవపాదమునకు మిగిలియున్నప్పుడు తుదను "వేమ" అనిమాత్రమే సంబోధించుచుండును.

ఇతఁడొకశతకమునుగాని శతకములనుగాని వ్రాయవలయునని సంకల్పించుకొని యీపద్యములను వ్రాసినట్లు కనుపడదు. గంటము తాటియాకులనుగైకొనిగాని కలమును గాగితమును గైకొనిగాని యీపద్యములను వ్రాయలేదు. ఆతఁడు పద్యము నాశువుగాఁ జెప్పినప్పుడచ్చటనున్నశిష్యుఁడో భక్తుఁడో యీపద్యమును వ్రాసికొనియుండునని తలంపవలసియున్నది. ఈతనిమత ముపనిషదీరితమైన యద్వైతమేయైనను వేదాంతగ్రంథములయంసలిభావముల నన్నిటి నీతఁడు వరుసగాఁ జెప్పవలయునని సంకల్పించుకొనలేదు. ఎప్పుడేభావ మాతనిహృదయమునకుఁ దట్టునో యాభావమును సులభములైన చిన్నమాటలతోలోకమునఁ గన్పడు నుదాహరణములతోఁ జేర్చి యెంతమాత్రమో హృదయమునందైనను గట్టిగా నాటుకొనునట్లు చెప్పఁగలశక్తి యీతఁ

కీ దక్క– మతియొకరికి లేదు. పోతనకవిత్వమువలెనే పద్యమధ్యమున
యతిగాని పాదాంతముగాని యుండక యాస్థానములయందు పదాంత
ముగ ట్లేతఁడు దనపద్యములను రమ్యముగా రచియించెను. ఈతనిపద్య
ములలో వెక్కు–లు విమర్శనాత్మకములు. ఈతఁడు గొప్పవిమర్శకుఁడు.
ని యీతనివిమర్శనములు సామాన్యులుచేయువిమర్శనములవంటివి
కవు. ఇతఁడు విరాగి. పాపించికవిషయభోగవిముఖుఁడు. ఆదృష్టితో
డ పతివస్తువును విమర్శించుచుండును. అందువలన నీతనిసృష్టికిఁ బ్ర
తీర్యమునందును లోపములే కాన్పించుచుండును. ఇతఁడు అద్వైత
సిద్ధాంతమునందిన మహాజ్ఞానియగుటచే జ్ఞానసంపాదనమున్కై సామాన్యవ్యక్తి
కిన్నిసాధనము లన్నియు నీతనికంట్లకు కథమకార్యములవలె గన్పించి
నిరసించుచు బద్యములను జెప్పెను. వానిని జదివి కొందఱు
మతిరవ్యవహారములను నిర్ణయించుటకు ప్రమాణములనుగా నెంచు
చున్నారు. కాని వేఱు యాపద్యముల నేసందర్భమున నెవరికొఱకుఁ
జెప్పెనో అతఁడెంతజ్ఞానియై యేదృష్టితోఁబరిపంచమును జూచుచు నా
ద్యములను రచియించెనో యోచించుకొనుట లేదు. అట్టివానిఁ జూచి
వేమన విచారము నొందును గాని సంతసింపఁడు. వేమనపద్యములందుఁ
బరస్పరవిరుద్ధధర్మప్రతిపాదకములైనపద్యములు కలవనియు నట్టిపద్య
ముల నాతఁడురచించియుండఁడనియు నవిప్రక్షిప్తములనియు గొందఱు
దలంచుచున్నారు. వేమనపద్యములలోఁగొన్ని ప్రక్షిప్తములున్నమాట
నిజమే. కొందఱు కవులు "విశ్వదాభిరామ వినురవేమ" యనుమకుట
మును జేర్చి తక్కి–నమాఁడు పాదములనల్లియుండుటయు నని వేమనపద్య
ములలోఁ జేరుటయు సంభవమే "వీఁడిశిల్లిమొగుఁడు వీఁ డెంతవాఁడ
యా విశ్వదాభిరామ వినురవేమ" అనునంతవఱకుఁగూడ నట్టిపద్యములు
పయలు దేరినవి. వానిమాటయటుండనిండు. వేమన కేవలజ్ఞానులకొఱకే
కాక సామాన్యమానవులకుఁగూడ ననుసరణీయము లైనకొన్నినీతులను
క్రమములను నప్పుడప్పుడు బోధించుచుండెడివాఁడు. మానవులహృద
యస్థితులనుబట్టి యాధర్మము లుపయోగపడుచుండును. కేవలమూఢ
నించుకజ్ఞానవంతునకు, నభ్యాసస్థితిలోనున్నజ్ఞానికి, పరిపక్వస్థితినం
దున్నవానికి, సంపూర్ణసిద్ధునకుఁగూడ నుపకరించుధర్మములను వేమన

యుపదేశించెను. కావున యీయుపదేశములరహస్యము నెఱింగిఅధికా
తాతత్పర్యముకొలఁది వానిని బాటింపవలయును. వేమన కొకజాతిఁ
గానియొకకులముపైఁగాని యొకయాచారముపైఁగాని యొకధర్మముఁ
గాని ద్వేషములేదు. మానవులందఱును నాత్మజ్ఞానులై యద్వైతభా
నంది తరింపవలయుననియే యాతనికోర్కె.

ఆత్మజ్ఞానసంపాదనమునకే ప్రయత్నింపవలయునని తఱుచు
నీతనిపద్యములు బోధించుచుండును. ఆత్మజ్ఞానసంపాదనమున కాటం
కము గలుగఁజేయు కామక్రోధమోహలోభాదులను వానినిబట్టిచేయఁ
ర్యములను, వానికి లొంగినమానవులను వేమన యతినిశితముగ నిర్మ
గమాటముగ విమర్శించుచుండును. స్థూలదృష్టిచేఁ జూచువారి
బ్రాహ్మణద్వేషియు, వేదశాస్త్రహాసకుఁడనియుఁ దోఁచునన్ని
యుఁ గాని యీతనికి నిర్హేతుకద్వేషము లేదు. అతఁడు చెప్పినబోధనలు వేదశాస్త్ర
ములు కావు. జ్ఞానప్రదములు. వేమన శూద్రుఁడు గాఁడు, వేదము
ఉపనిషత్తులను జదువలేదనియుఁ గొందఱు నిరసింతురు. వివేకానం
దుఁడు కాయస్థుఁడుకాఁడా? అతఁడు వేదములను వల్లించెనా? వేమన శూ
ద్రుఁడైనను బూర్వపుణ్యవశమునఁబలన నాతనికిఁ బ్రహ్మజ్ఞాన ముదయిం
చినది. అతఁడుచేసినబోధనలాదరణీయములు. తర్క-వేదాంతాదిశాస్త్ర
ములను, జదివి యనుభవజ్ఞానమును సంపాదించిన మహామహుల కీతని
పద్యములయవసరము లేకపోవచ్చును. కాని, సామాన్యమానవుల కీ
యుపయోగకరములే యగును. ఎవరైనను వీనిని జదివినందులనే
బ్రత్యవాయముండదు.

వేలకొలఁదిగల యీతనిపద్యములనుండి శైలికై నేను పద్యము
నెన్నిటి సీయఁగలను? పదిపద్యములనిచ్చి తృప్తిఁ జెందెదను.

"తఁడు బాగుఁ గోరి ధర్మంబుఁ జెప్పిన
దిట్టుచుందు మెఱుకు లెట్టయెదుట
గడ్డివేయ బోల్లగొడ్డుకొమ్మాడించు ... వి.
కావిపంచెగట్టి కడుయోగిపలెనుండి
వెలికిఁ గోరుక-లెల్ల విడిచిపెట్టి
లోఁగి తిరుగువాఁడు దొంగసన్యాశిరా ... వి.

ఏమహాత్మునందు నిజ్జగములు పుట్టు
నామహాత్మభజన యనువుమీఱి
నియమనిష్ఠ నెఱపి నెమ్మదిఁ గనవలె ... వి

పూర్వజన్మమందుఁ బుణ్యంబుసేయని
పాపి తా ధనంబుఁ బడయలేఁడు
విత్త మబ్బి కోయ వెదకినచందంబు ... వి

కొండగుహలనున్నఁ గోవెలలందున్న
మెండుగాను బూది మెత్తియున్న
దుష్టబుద్ధులకును దుర్బుద్ధిమానునా ... వి

అతులవైరాగ్యబోధోపరతుల నెఱిఁగి
సతులవలపునఁ జిక్కక సత్య మెఱిఁగి
మతిని జెదరక పట్టుట మాన్యరీతి ... వి.

చీఁకటగర్భమందు శ్రీశుకుఁ డుదయించి
మునివరేణ్యులందు ముఖ్యుఁడయ్యెఁ
బ్రీతికాయఁ జితిపటములు పుట్టవా ... వి.

ఎఱుకలేమిఁ జూచి వేఁడ్చెడువారికి
భాగ్య మెటులఁ గూర్చఁ బరమగురుఁడు
తనదుపూర్వకర్మ మనుభవ మెఱుంగఁడా ? ... వి.

ఊర్విజనులు పరమయోగీశ్వరునిఁజూచి
తెగడువారె కాని తెలియలేరు
అమ్మహత్ముగుణులను హాస్యమెఱ్ఱిఱుగును ... వి.

భక్తియున్నచోటఁ బరమేశ్వరుం డుండు
భక్తిలేనిచోటఁ బాపముండు
భక్తి కలుగువాఁడు పరమాత్మఁ డగునయా ... వి.

దానధర్మములను దయ మఱి సత్యము నీతి
వినయధైర్యశౌర్యవితరణములు
రాజపాలిటి కివి రాజయోగంబులు ... వి.

వేమనకు బంగారముచేయువిద్య తెలియునని యీతఁడు చినపద్యములనుబట్టి తెలియుచున్నది. అందుఁ గొన్నిపద్యముల నీకిచ్చుచున్నాఁడను.

"ఇంగిలీకమహిమ హేమింపనేరక
చిత్రపటమువాసి చెఱిచినారు
బొంతచెముడుపాల, బొసఁగింప నేరు... వి.

తాళకంబు తెచ్చి తాటికమ్మరసాన
వండునిపుణతెఱుఁగ వెండియగును
కల్లగాదు నిజము కరకంఠనీయాన...వి.

ఇంటివెనుకతీఁగ యింగ్లీక ముండంగ
పారదంబు గలుగఁ బసిఁడి యేల
సత్తు బొత్తు చేసి సాధింపవచ్చుగా... వి.

ఇంకను నిట్టిపద్యములు మఱికొన్నియున్నవి. గనులనుండి స్వాభిముగా నుత్పత్తియయ్యెడిబంగారమువంటి బంగారమును బొదరసము సత్తు ఇంగిలీకము మొదలగుకొన్నివస్తువులసంయోగముచే జేయవచ్చునని మనదేశములోఁ జిరకాలానుగతమైనవాడుక కలదు. దీని నిప్పటి విద్యాధికులు పరికృతిశాస్త్రజ్ఞులు నమ్మరట. కాని, వేమనపద్యములనుబట్టియు మఱికొన్నికథలనుబట్టియు నిట్టివిద్యకలదని నమ్మువారును నమ్మి దానికై ప్రయత్నించి విఫలులైనవారును నిప్పుడు నున్నారు.

ఈ హేమవిద్యనుగూర్చి యనేకకథలు ప్రచారములో నున్నవి. వసిష్ఠమహర్షికడ నందినియనుకామధేనువున్నదనియు, నాయన దాని వలనఁ గోరినవస్తువుల నెల్లఁబడుకుచుండెడివాఁడనియు, పురాణములయందొకకథగలదఁ. ఆకామధేనువే హేమవిద్యయనియు హేమముపలన లభింపనివస్తువుండదనియుఁ జెప్పుదురు. ఆవిద్యను దన కిమ్మని విశ్వామిత్రుఁడు నిర్బంధించినను రాజుల కీవిద్య నీయరాదని వసిష్ఠుఁ డీయదనియు నందుపైఁ గోపించి విశ్వామిత్రుఁడు పరిశ్రమచేసి (Experiment) యావిద్యను సంపాదించెదననియు, నైనను వసిష్ఠుఁడు బరీక్షించి యదిసరియైన కనకమగునో కాదోనిర్ణయింపవలయుననను నుద్దేశముతో "వ

డు తనను బ్రహ్మర్షి యనినఁగాని తానంగీకరింప"నని చెప్పెననియు
ష్ఠుఁడు విశ్వామిత్రుఁడు తనంతవాఁ డయ్యెననియంగీకరించెననియు
కథచెప్పెదరు. విశ్వామిత్రుఁడు హేమవిద్యను సంధ్యావందనములో
మూఁఁమాటలతో నిమిడ్చిచెప్పియుండెననియు గాయత్రీమంత్రమున
హేమవిద్యకీలకమున్నదనియుఁ గొంద ఱందురు. విద్యారణ్యునకీ హేమ
విద్య తెలియుననియు సంగమవంశజులగుహరిహరరాయ, బుక్కరాయల
కిట్టికృతిమబంగారమును విశేషముగాఁ జేసియిచ్చెననియుఁ జెప్పెదరు.
ఈవిచారహస్యమును గ్రహించినవారొఁరులకుఁ జెప్పరు. చెప్పుటయుచి
తమునుగాదు. ఆహారాదుల్గకెవస్తువులయుత్పత్తి కావలయును గాని
కేవలహేమోత్పత్తినలన నయ్యెడుపయోజనము లేదు. అంచేతనే
వేమనయు హేమవిద్యను బహిరంగము చేయక మాఁఁమాటలతో
చెప్పియుండెను. ఈమాటలనుబట్టి యెంతపరిశ్రమచేసినను నీవిద్య లభిం
చ్ఛ గురుముఖమున నారహస్యము నెఱుంగవలసియున్నది. దానిని
హింపఁజాలక యీవిద్యయే లేదనితలంచుట యశక్తతకుఁ దార్కాణ
గును. ఏయమెరికాపండితుఁడో జర్మనుశాస్త్రవిజ్ఞాతయో కనిపెట్టి
నీవిద్యను బ్రకటించినచో మనవా రప్పుడు "ఈవిషయమును మన
పూర్వులు పూర్వమే చెప్పియున్నారు" అని చెప్పనారంభింతురు. సీస
మునకు యోగశ్రేష్ఠ మని వపి మని పేర్లు కలవు ఈశబ్దములకర్థము
బంగారముచేయుయోగమునం దుపయోగించునదియని నామలింగాను
శాసనమున వ్యుత్పత్తి వ్రాసియున్నాఁడు. ఇట్లే పాదరసము మొదలగు
కొన్నివస్తువులకునిట్టి వ్యుత్పత్త్యర్థములున్నవి. నాగశబ్దము పామున
కును సీసమునకునుగూడవర్తించును. శుద్ధిచేసిననాగ మనిచెప్పుటకు
వేమన పాముకుబుసమని యొకపద్యములోఁజెప్పియున్నాఁడు. ఈరహస్య
మును దెలియకుండ పాముకుబుసమును దెచ్చి నూరి పుటము పెట్టిన
బంగారము లభింపదు.

హేమవిద్యను సంపాదింపుఁడని పోత్సహించుటకై నేనీ వాక్య
ములను వ్రాయలేదు, వేమన వెఱ్ఱివాఁడని తలంపరాదనియు, నట్టివిద్య
కున్నదనితలంచుట వెఱ్ఱితనమని భావింపఁగూడ దనియుఁ దెలుపుట
మాత్రమే నేనీవాక్యములను వ్రాసితిని. మనయింటిపెరటిలోనున్న

కాక రాకుపసరుచే స్వర్ణరజము భస్మమై యౌషధయోగ్యమగుచున్నది. ఆయుర్వేదమున నిట్టియౌషధీరహస్యము లనేకములున్నవి. నాగార్జునుఁడు, మీననాథుఁడు మొదలగు రససిద్ధులు పూర్వము ండెడివారట ఇప్పుడుకూడ నట్టివారుండవచ్చును. మనకుఁ దెలియకునివన్నియునసత్యములనరాదు.

వేమననుగూర్చిన కథ లనేకములున్నవి. వాని నిటవ్రాసి వాని సత్యాసత్యములను జర్చించుటకిందుఁదావులేదు. అందువలన నయ్యెడు ప్రయోజనమును లేదని చెప్పుచు వేమనచారిత్రమును ముగించుచున్నాఁడను.

శ్రీ రాళ్లపల్లిఅనంతకృష్ణశర్మగారు' వేమనచరిత్రము నొకగ్రంథముగా వ్రాసియుండిరని తెలిసినది. నేనాగ్రంథమును జూచుట తటసింపలేదు.

---

95 రేవణూరి తిరుమలకొండయార్యుడు

ఇతఁడు నందవరీకబ్రాహ్మణుఁడు; శ్రీవత్సగోత్రుఁడు. సంకీర్త్తనాచార్యుఁడనిప్రఖ్యాతిం గాంచినతాళ్ళపాక యన్నయాచార్యునకితఁడల్లుఁడు' శకుంతలాపరిణయకావ్యమును రచించిన రేవణూరివెంకటార్యుడీకవికిఁ గుమారుఁడు. ఆతఁడు గద్యలో "రేవణూరివంశపయఃపాథోధిసుధాధామ, రామచంద్రోపాఖ్యాన ప్రబంధసంధాన, విద్వత్ప్రచండతిరుమలకొండయాభిధబుధాగ్రణీతినూభవ" అని వ్రాయుటచే మనమీతనిరామచంద్రోపాఖ్యాన మిటుంగఁ గల్గితిమి.

ఈగ్రంథ మిప్పు డెచటను గన్పట్టుట లేదు. ఈకవినిగూర్చిన విషయము లేమియుఁ దెలియవు అన్నయాచార్యుఁడు క్రీ.శ. 1450–1503 నడుమనున్నవాఁడు. కావున నీకవి 1450 పూర్వమున నున్నవాఁడనిచెప్ప నొప్పును. కర్నూలుమండలమునఁ గోయిలకుంట్ల తాలూకాలో రేవణూరు అనుగ్రామ మున్నది. ఆగ్రామమునుబట్టి యీకవి గృహనామ మేర్పడియుండును ఈకవినివాసముకూడ నాపూర్వమని యనుకొనవచ్చును.

కాకినాడ :—జార్జిప్రెస్ వఁదు ముద్రింపఁబడియె—1949.